కాపరుల ప్రపంచ తరగతి

# పరిచర్య

# నాయకత్వం

- డా॥ స్టీఫెన్ గిబ్సన్

*Paricharya-Naayakatvam* (Telugu)

© 2019
All rights reserved.
*First edition 2019 - 1000 Copies*

వ్యాపార, వాణిజ్యపరంగా పంపిణీ చేసుకోవటానికి మా లిఖితపూర్వక అనుమతి తప్పక తీసుకోవాలి.

ఇందులో ఉపయోగించిన బైబిల్ వచనాలు బైబిల్ సొసైటీవారు ప్రచురించిన పరిశుద్ధ గ్రంథంలో నుంచి ఉపయోగించబడ్డాయి.

**Published by:**

**for more Copies Please Contact :**

**DTP & Designing :**

# నాయకత్వపు పరిచర్య

## కోర్సు యొక్క అంశములు (విషయాలు)


| | | |
|---|---|---|
| | కోర్సు వివరణ మరియు లక్ష్యాలు | ..... 05 |
| | తరగతి నాయకులకు మార్గములు | ..... 06 |
| 1. | నాయకత్వమును నిర్వచించుట | ..... 09 |
| 2. | నాయకత్వము కొరకైన బైబిల్ సంబంధమైన అర్హతలు | ..... 17 |
| 3. | నాయకత్వము యొక్క ప్రాముఖ్యత | ..... 27 |
| 4. | నాయకున్ని తయారు చేయుట | ..... 36 |
| 5. | సేవాపరమైన నాయకత్వం | ..... 45 |
| 6. | వ్యక్తిత్వ ఆధారిత నాయకత్వము | ..... 56 |
| 7. | వ్యక్తిగత (ప్రాముఖ్యతలు) ప్రాధాన్యతలు | ..... 67 |
| 8. | నాయకత్వం యొక్క స్థాయిలు | ..... 78 |
| 9. | సంబంధము మరియు ఒడంబడిక | ..... 91 |
| 10. | జట్టుగా కట్టబడుట | ..... 104 |
| 11. | ఉద్దేశము తో కూడిన పరిచర్య | ..... 113 |
| 12. | నాయకత్వములో మార్పు | ..... 125 |
| 13. | నాయకులను ఎదిగింపజేయుట | ..... 135 |
| 14. | సంస్కృతులను అధిగమించుట | ..... 147 |
| 15. | ప్రదర్శనకు స్పందన | ..... 157 |
| 16. | ప్రజలు మాట్లడుట | ..... 167 |
| 17. | వ్యక్తిగత విషయాలు : ధనము, సమయము & దుస్తులు | ..... 176 |
| | దర్శనమును వ్రాయుట, నాయకత్వమును గుర్చిన ప్రసంగమును | |
| | సిద్ధపడుటకు అనుకూలమైన వనరులు | |
| | నమోదు చేయుటకు అప్పగించిన పని | |
| | కాపరుల ప్రపంచ తరగతి నుండి సర్టిఫికేట్ కొరకు అర్జన | |

# నాయకత్వపు పరిచర్య

## కోర్సు యొక్క వివరణ మరియు లక్ష్యాలు

**కోర్సు యొక్క వివరణ :**

ఈ కోర్సు ప్రత్యేకముగా క్రైస్తవ పరిచర్య నాయకుల కొరకు తయారు చేయబడింది. కాని ఈ పద్ధతులు ఏకనాయకత్వమునకు అయినా అన్వయించు కోవచ్చు. ఇది విశ్వాసమనేది (నిశ్చయత) నాయకత్వము యొక్క పూనాది ఎందుకో సూచిస్తుంది. ఒక సామర్ధ్యం గల నాయకుడు ఒక మంచి స్ధాయి లోనికి చేరుటకు తన వ్యక్తిత్వాన్ని, సామర్ధ్యాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోగలడో ఆ విధానాన్ని నేర్చుకుంటాడు. ఆ నాయకుడు ఏ విధంగా తన వ్యవస్ధను నడిపించాలో,విలువలను కనుగొనుట ద్వారా, ఉద్దేశాలను తెలుసుకోనుట ద్వారా, దర్శనమును పంచుకొనుట ద్వారా గురిని ఏర్పాటు చేయుట ద్వారా, వ్యూహంను రచించుట లేక ప్రణళిక కలిగి ఉండుట ద్వారా, చర్యను తీసుకొనుట ద్వారా మరియు అనుభవాలను పొందుకొనుట ద్వారా నేర్చుకుంటాడు.

**కోర్సు యొక్క లక్ష్యాలు :**

1. వ్యక్తిగతంగా ప్రభావితం వలె నాయకత్వంను నిర్వచించుటకు.
2. విశ్వాసమనేది (లేక) నిశ్చయత ఏవిధంగా నాయకత్వనికి పూనాదో నేర్చుకొనుట.
3. నాయకుని కొరకైన బైబిల్ పరమైన అర్హతలను నేర్చుకొనుట.
4. నడిపించిన వారి కొరకు నడిపించుట నేర్చుకోనుటకు.
5. విజయము కొరకు వ్యక్తిగత ప్రాముఖ్యతలను నిర్వహించుటను నేర్చుకొనుట.
6. ప్రజలను తమ గురి విషయమై సమర్పణ కలిగి ఉండునట్లు ఎలా పురికొల్పాలో నేర్చుకొనుట.
7. జట్టు (లేక) బృందమును అభివృద్ధి చేసి నడిపించుట నేర్చుకొనుట.
8. ఒక వ్యవస్ధ యొక్క దర్శనమును, గురిని, వ్యహమును అభివృద్ధి చేయుటను నేర్చుకొనుట.
9. సాంస్కృ తిక విధానాలు నాయకత్వంలో కొన్నిటిని చూచుట.
10. మాట్లాడుటను, సమయము, ధనము, మరియు వస్త్రధారణ విషయములలో కొన్ని

పద్ధతులను అన్వయించుకొనుట.

**తరగతి నాయకులకు సూచనలు :**

ప్రతీ పాఠమునకు సూచనలు ఇవ్వబడుతాయి.

'?' గుర్తు ప్రశ్నలు చర్చించుటకు ముందు వస్తుంది. తరగతి నాయకుడు ప్రశ్నను అడిగి జవాబు చర్చించుటకు సమయమును ఇవ్వాలి. సాధారణంగా కొంతమంది విద్యార్థులు మొదటగా సమాధానమిస్తారు, మరికొందరు వేంటనే మాట్లాడరు. నాయకుడు ఆ సమయంలో వేరొకనికి ఆ ప్రశ్నను మరల్చవచ్చు. ఈ ప్రశ్నకు జవాబు ఎలా ఇస్తారు.

ఈ కోర్సులో ఎక్కువగా లేఖనాలను వాడుతాము. ఎప్పుడైతే తరగతి వాక్యభాగమును చదువవలెనో సూచనలను చెపుతారు, ఉదా:- ఒక గుంపులో ఉన్న విద్యార్థి రోమా 6 వ అద్యాయం చదువాలి అనుకోండి, వేరే చిన్న బ్రాకెట్‌లో ఆ వాక్యభాగముయొక్క రిఫరెన్స్ ఇవ్వబడుతుంది, ఉదా:- 1కొరిం 12:15, ఈ రిఫరెన్స్ ఇవ్వబడిన వాక్యమునకు బలముగా ఇవ్వబడుతుంది. ప్రతీసారి, చిన్న బ్రాకెట్స్‌లో ఉన్న రిఫరెన్స్‌ను చదువుట అంత అవసరమైనది కాదు.

ప్రతి పాఠమునకు అసైన్‌మెంట్స్ పాఠము యొక్క చివరలో ఇవ్వబడుతుంది. ఈ అసైన్‌మెంట్స్ తదుపరి పాఠములోకి వెళ్ళబోయే లోగా పూర్తిచేసి అప్పగించవలెను. ఒకవేళ ఏ విద్యార్థి చేయలేక పోయినట్లయితే తరువాత పూర్తిచేయవచ్చు. ఏది ఏమైనా తరగతి నాయకుడు విద్యార్థులను తరగతి పాఠములలో నుండి ఎక్కువగా నేర్చుకొనునట్లు ప్రోత్సహించవలెను.

పాఠముల చివరలో అయిదు క్లుప్తమైన వివరణలు ఉంటాయి. విధ్యార్థులు ఈ వివరణను, తరువాయి పాఠముకు ముందు కంఠస్తం చేస్తే చాలా మంచిది, తరగతి నాయకులు బోధనా పఠిమలను  అభివృద్ధిచేసికొనుటకు విద్యార్థులకు అవకాశం ఇవ్వవలెను, ఉదా:- తరగతి నాయకులు అప్పుడప్పుడు విద్యార్థులు తమ నైపుణ్యతను పెంచుకొనుటకు చిన్నచిన్న ప్రసంగములు తరగతులలో చేయుటకు అవకాశం ఇవ్వవలెను.

కొన్ని సార్లు తరగతి నాయకులు అనవసరమైన విషయాలు మనలను పరీక్షించుటకు బోదిస్తారు దీనిని పాఠించనవసరం లేదు, అయితే వాటినుండి కూడా కొన్ని పాఠాలు నేర్చుకొనగలము అనే విషయాన్ని గుర్తించాలి. పాఠం అయిపోయిన తరువాత వర్తమానము యోగ్యమైనదిగా ఉండునట్లు నాయకత్వమును గూర్చిన ప్రసంగమును వారి హృదయములలో

దర్శనముగా  పోయవలెను. ఆయన వర్తమానము ఆ కోర్సులోని ఏ ఆలోచననుండియైన ఉపయోగించుకోవచ్చు అది సంఘములలో గాని నాయకుల బృందములలోగాని పంచుకొనుటకు యోగ్యమైనదిగా ఉండాలి, ఒక వేళ విద్యార్థి కాపరుల తరగతి నుండి సర్టిఫికెట్ పొందుకోవాలంటే తాను అన్ని క్లాసులకు తప్పక హాజరై ఇవ్వబడిన అసైన్‌మెంట్స్ పూర్తిచేయవలెను. ఆ తరువాత సర్టిఫికెట్ కొరకు ఒక అప్లికేషన్ పెట్టుకోవాలి.

## పాఠము - 1
# నాయకత్వపు నిర్వచనము

ఎప్పుడైతే ఈ కోర్సులో '?' గుర్తు వచ్చిందో తరగతి నాయకుడు విద్యార్థులను తాను అడిగే ప్రశ్నకు జవాబు ఇవ్వనివ్వండి.

కొంత మంది పిల్లలు గ్రూపుగా ఆడుకుంటున్నారు వారిలో ఒకరు ఫుట్ బాల్ ఆడుకుందాం రండి అన్నాడు. ఆ మాటను ఎవరూ వినలేకపోయినారు. మరియొక వ్యక్తి జార్జ్ నీవు వెళ్ళి ఆ పిల్లలను తీసుకొనిరా! మనము సైనికుల ఆటను ఆడుకుందాము అని చెప్పినాడు. వెంటనే ఆ బాలుడు కఱ్ఱపుల్లలు తీసుకొని రాగా వారందరూ సైనికునిగా కూడి ఆటను ప్రారంబించినారు.

**? నాయకుడు అంటే ఏమిటి?**

**? నాయకత్వం అనేది ఒక స్థాయిలో ఉన్న అధికారం అని అర్థంచేసుకోవలసిన అవసరం లేదు?**

కొన్ని సమయాల్లో ఒక వ్యక్తి అధికార స్థాయిలో ఉన్నాడు కాబట్టి వ్యక్తులు తన స్వాధీనంలో ఉన్నారు అని అనుకోలేము. కొన్ని సార్లు అధికారికంగా ఒక స్థాయిలో లేనప్పటికి అతనిని వెంబడిస్తుంటారు.

**నాయకుని యొక్క నిర్వచనము :** ప్రజలు వెంబడించు వ్యక్తినే నాయకుడు అని అంటారు.

**నాయకత్వం యొక్క నిర్వచనము :** నాయకత్వం అనేది "ప్రభావితం" (చేయుట)

ఏ సమయంలోనైనా నీ యొక్క ఆలోచనలను ఇతరుల వ్యక్తిగత జీవితంలోకైననూ, అధికారిక జీవితాలలోకైననూ ప్రభావితం చేయగలిగినట్లయితే ఆ నాయకుని గురి నెరవేర్చబడినట్లే. ఆ వ్యక్తి నాయకుడిగా ఉండినట్లే.

**కొన్ని సాధారణ సందర్భాలు :**

ఒక ఫ్యాక్టరీ యజమాని నూతన సిద్ధాంతాలను కలిగి ఉండి తాను విడచి వెళు తున్నప్పుడు పని చేయువారిలో ఒకరు మరి యొకనికి తానేమి చెయ్యాలో చెపుతుంటాడు.

కొంతమంది వ్యక్తులు ఒక బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ బస్సువిరిగి పడిపోయింది ఒక వ్యక్తి దానిలోనుండి బయటకు వచ్చి వేరే వారిని తరలిస్తున్నాడు.

ఒక పాస్టర్ గారు తాను తన సంఘము ఏమిచేయ్యాలి అని అనుకుంటున్నాడో దానిని వారికి వివరిస్తున్నాడు. ఆ సంఘస్తులు విన్నారు. అయితే సరియైన ఖచ్చితమైన జవాబు తిరిగి ఇవ్వలేదు. ఎందుకనగా వారు ఏమి చెయ్యాలో చెప్పు వ్యక్తి ఇంకా రాలేదు. ఆ వ్యక్తి వారి మధ్యలేదు.

ఒక వ్యాపారి ఈ విధంగా ఫిర్యాదు చేస్తున్నాడు. నేను ఎప్పుడైతే బయటకు వెళ్ళినానో పనివారు నేను చెప్పిన నియమాలు పాఠించుటలేదు.

మనము నాయకత్వాన్ని నిర్వచిస్తున్నాము. ఇప్పటివరకు నిజమైన మంచి నాయకుడు ఎవరు అని నిర్వచించలేదు. లేక ఎక్కువ సమయం పనిచేసే నాయకుని గూర్చి చెప్పుకోలేదు.

ఒక వ్యక్తి నిర్ణయాత్మకమైన చర్యను జరిగిస్తున్నప్పుడు. ప్రజలు దానిని వెంబడిస్తున్నపుడు ఆ సమయంలో అతనే నాయకుడు.

నాయకుని యొక్క నిర్ణయము సరియైనదిగా ఉండవచ్చు. ఉండకపోవచ్చు. మంచిఫలితాన్ని ఇవ్వవచ్చు ఒక వేళ ఇవ్వకపోవచ్చు.

ఒక వ్యక్తి ఒక సమయంలో ఉండవచ్చు కొన్ని సమయాలలో ఉండకపోవచ్చు. ఎందుకనగా ఆ సందర్భాలను బట్టి ఆ వ్యక్తి ప్రత్యేకమైన సామర్థ్యం కలిగి ఉంటాడు.

ప్రజలు వెంటనే వెంబడించునట్లు ఒక వ్యక్తి నాయకుడు కావచ్చు కాని ఆ వ్యక్తి ప్రజలు అనుకున్న అంచనాలమేరకు నెరవేర్చకపోవచ్చు. అతను కొన్ని సార్లు నూతన వ్యక్తులను ఆకర్షించవచ్చు కాని త్వరగా వారిని కోల్పోవచ్చుకూడాను.

**యేసుప్రభువు :**

మనము నాయకున్ని ప్రభావితంగా నిర్వచించినట్లయితే, యేసుప్రభువు అన్ని సమయాలలో గొప్పనాయకుడుగా ఉన్నాడు. కోట్లాది మంది ప్రజలు ఆయన బోధను వెంబడిస్తున్నారు. ఆయన యొక్క ఆజ్ఞలకు లోబడుట నేర్చుకొనుటకు అనేక శిక్షణా శిభిరాలు ఏర్పడ్డాయి.

ఆయన ప్రణాళికలో ఒక దృష్టించ వలసిన విషయం ఏమంటే ఆయన వ్యక్తిత్వాన్ని మరియు విలువలను ఒక చిన్న గ్రూపులో ఉన్నవారు కలిగి ఉండునట్లు చేయుట.

యేసుప్రభువు నాయకత్వాన్ని సేవగా నిర్వచించినాడు (మత్త.20:25-28). ఈ నిర్వచనమును బట్టి యేసుప్రభువు గొప్పనాయకుడు. ఎందుకంటే ప్రజలందరికి రక్షణ ఇచ్చునట్లు గొప్ప సేవను ఆయన చేసినాడు.

అధికారిక స్థాయి ఆధికారాన్ని చెలాయించటానికి అర్హతను ఇస్తుంది. కాని అది నిన్ను

నాయకునిగా చేయదు.

నీవు స్థాయిని కలిగి ఉన్నావు కాబట్టి నడిపిస్తున్నాను అని అనుకోవద్దు. మరి ప్రత్యేకముగా నీవు నడిపించుచున్న ప్రజలచేత ఎన్నుకొనబడిన ఆ స్థాయిలో ఉండలేదు.

స్థాయి అనేది నాయకత్వానికి ద్వారము లాంటిది. నీవు నాయకునివి అవుటకు అవకాశములు ఉన్నాయి.

**? ఈ మాటను వివరించండి : "స్థాయి అనేది నాయకత్వానికి ద్వారము లాంటిది"**

ఎప్పుడైతే ఒక వ్యక్తి తాను నడిపించుచున్న ప్రజలతో నేను పాస్టర్‌ని అనిగాని లేక నాయకుడనని లేక అధికారిని అని లేక డైరెక్టరునని లేక తండ్రిని అని చెప్పుకుంటున్నట్లయితే తాను నడిపించు ప్రజలు అతనిని నాయకునిగా గుర్తించలేదని అర్థం. ఆ వ్యక్తి ఒక స్థానంలో ఉన్నాడు కాని ప్రజలు అతనిని వెంబడించుట లేదు. తాను ఉన్న స్థానము యొక్క అధికారాన్ని ఉపయోగించుకుంటున్నాడు. ఎందుకంటే బలంగా ఇతరులను ప్రభావితం చేయలేకపోతున్నాడు.

**? ఈ మాట యొక్క అర్థం ఏమిటి? "నీవు వారి నాయకుడవని వారికి తెలియజెప్పకూడదు".**

**సమూయేలు :**

ఇశ్రాయేలీయులకు రాజు లేని సమయములలో సమూయేలు ప్రవక్తగాను. యాజకునిగాను వ్యవహరించినాడు. మరియు ప్రజలకు న్యాయాధిపతిగా కూడా సేవ చేసినాడు. అతని కుమారులు తన నీతిని అనుసరించినడుచుకొనలేదు. కాబట్టి ఎప్పుడైతే సమూయేలు ముసలివాడిగా ఉన్నప్పుడు ప్రజలు తమకు రాజునిమ్మని అతనిని అడిగినారు (1సమూ. 8:5).

ఇక్కడ మనము సమూయేలు యొక్క ప్రభావితం చేయటం మనము చూడగలము. అదేమనగా ప్రజలకు తెలుసు సమూయేలు మాత్రమే వారికి రాజును ఏర్పాటుచేయగలడని. వేరే విధంగా రాజును ఏర్పాటుచేసుకొనుటకు వారు ప్రయత్నము చేయలేదు. ఎప్పుడైతే అతను సౌలు రాజుగా ఏర్పాటుచేస్తామని చెప్పినప్పుడు అందరూ అతనిని ఒప్పుకోలేదు. అయితే తాను కాక ప్రభావితం చేయగలిగినవారు వేరే ఎవరూ లేరు.సమూయేలు యొక్క ప్రభావం అనేది జీవితాంతం జ్ఞానమును వ్యక్తిత్వమును చూపించుటయే! సమూయేలు వ్యక్తిత్వం తన కుమారులు కలిగి లేనందున ప్రజలు వారిని అంగీకరించలేకపోయినారు. మంచి వ్యక్తిత్వం లోపించిందంటే ఎలాంటి ప్రభావితం చేసే నాయకత్వంను కలిగి ఉండలేరు.

ఎవరూ ఎవరికి ఇవ్వలేరు.

**నాయకత్వము యొక్క ముందున్న నిర్వచనము :**

నిర్మాణకుడు తన పని విషయంలో చక్కగా నిర్వహిస్తూ తన గురిని నెరవేర్చుకొనువాడు. నాయకుడు అనే వ్యక్తి తాను చేయగలిగిన పనిని ఇతరులను ప్రభావితం చేయుట ద్వారా చేయించుట. నిర్మాణకుడు తన పని విషయంలో భాధ్యతగా వ్యవహరిస్తాడు. నాయకుడు ఇతరులచేత ఏమి చేయించాలో దాని విషయమై బాధ్యతను కలిగి ఉంటాడు. ఎందుకంటే అతనికి తెలుసు తాను ఇతరులను ప్రభావితం చేయగలడని. నిర్మాణకుడు తన పని విషయమై తన శక్తి కొలది ప్రయత్నమును చేస్తాడు. నాయకుడు అందరిని ఒక చోట చేర్చి తన ప్రభావముచేత ఇతరులచే పనిని చేయిస్తాడు. నాయకుడు తన బృందముచేత ఎంతో పనిని చేయిస్తాడు. నిర్మాణకుడు ఎంతో విలువైనవాడు. ప్రతీ సంస్థ నిర్మాణకుడు మీదనే ఆధారపడుతుంది. ఏది ఏమైనా ఒక నాయకుడు నిర్మాణకునిపై దృష్టి పెట్టినట్లయితే తాను తన బాధ్యతను నెరవేర్చువాడు కాడు. అతని పని మంచిపనిచేయుట మాత్రమే కాదు. ఇతరులను కూడా మంచిపనులు చేయునట్లు పురికొల్పుట. నీకు ఎక్కువగా నీ పనిని చేయుచున్నట్లయితే అది నీ సంస్థ ద్వారా చేయుచున్నట్లు. అయితే నీకు నడిపించుట అనే విషయంలో ఓడిపోయినవానిగా ఉండిపోతావు.

**? వివిధ తరగతి వ్యక్తులను ఈ ప్రశ్నను గూర్చి మాట్లాడుకోనిద్దాం! నీ పనిని. గురిని గూర్చి పరీక్షించు. నిర్మాతలో ఎలాంటి వ్యక్తిత్వాలు ఉన్నాయి? నాయకునిలో ఎలాంటి వ్యక్తిత్వాలు ఉన్నాయి?**

ఎంతో మందికి నాయకుడు తన సమయాన్ని ఎలా గడుపుతాడో అర్ధంకాదు. ఒక వేళ అతను పెద్ద సంస్థలను నడుపుచున్నట్లయితే. కొన్ని ప్రత్యేక పనులు తనకు ఉండి ఉండవచ్చు.

**ఉదా :** పెద్ద వ్యాపారి యొక్క సాధారణ అధికారిని చూసినట్లయితే! ఎక్కువ మంది పనివారు తనకు ఉండరు. ఎందుకంటే అతను కొంతమందికి ఆ బాధ్యతలను ఇచ్చినాడు. అతనొక్కడే దానిని నడిపించలేడు. అతను సరుకులను ఒక్కడే కొనలేడు. తానొక్కడే భవనమును బాగుచేయలేడు. అతనొక్కడే సరుకును అమ్మలేడు. అనేక మందికి అతనొక్కడే ఫోన్‌లు చేస్తూ అన్నీ చూసుకుంటున్నాడని అనుకుంటారు. ఒక వేళ అతను కొన్ని దినాలు వ్యాపారమును వదిలినా అది బాగానే ఉంటుంది.

కాని ఈ అధికారి అన్ని పనులు ఎలా జరుగుతున్నాయో. ఎలా సంబంధం కలిగి

ఉన్నాయో చూడగలడు. తాను ఒక్కో భాగములో ఒక్కో అధికారిని ఏర్పాటుచేసి వారందరూ సరిగా వారి పని చేస్తున్నారో లేదో చూడగలడు. అతను ఈ వ్యాపారము యొక్క నాణ్యతను తరిగి పోకుండా చూడగలడు మరియు ఏది ప్రాముఖ్యమో తెలియజేయుటలో సహాయ పడుతుంటాడు. అతను వ్యవస్థను అభివృద్ధిచేసి స్థిరమైన ఫలితమును ఉండునట్లు చూడగలడు మరియు వ్యాపారము యొక్క రూపమును మార్చగలడు. అతను లేకపోయినా లేక అతని స్థానములో మరోకరు వచ్చినా వ్యాపారము పడిపోతుంది.

ఒక చిన్న సంస్థలో ఒక నాయకుడు ఏమేమి జరగాలో అవి జరుగునట్లు చేస్తాడు. కాని అతను ఎల్లపుడు ఒకరైతే శిక్షణ పొందినారో. బాధ్యతగా ఉంటారో. పనిచేయుటకు ఇష్టపడతారో వారికోసం చూడాలి.

ఒక సంస్థలో ఇది మారుతూ ఉంటుంది. నాయకుడు ప్రతీ భాగములోకి కలుగజేసుకొని ప్రజలందరూ మార్పును అర్ధంచేసుకొని సంస్థయొక్క విలువలను అనుసరించువారిగా ఉండాలి. కాని ప్రతీసారి నాయకుడు లేకున్ననూ వారే ఆ పనులన్నీ చూసుకొనులాగున వారిని అభివృద్ధిలోకి తీసుకొనిరావలెను.

కాపరి ఇతరుల అవసరతల విషయంలో సేవచేయుటకు ఇష్టపడుతుండాలి. ఏ పనిని కూడా తన కంటే తక్కువదిగా ఎంచుకొనకూడదు. ఏది ఏమైన తాను ప్రతిఒక్కరిని వారి వారి బాధ్యతలలోకి నడిపిస్తూ. సంఘములలోని విషయాలలో నాయకత్వమును తీసుకోవాలి. లేక పరిచర్య అనేది తాను చేయగలిగినదానికంటే ఎక్కువ ఎదుగదు.

**? నడిపించుటలో విరామం లేకుడండుట అనగా నాయకునికి దీని అర్ధం ఏమిటి?**

నాయకత్వను ప్రభావముగా ప్రాధమికంగానే ప్రారంభములో నిర్వచించుకున్నాము. కొందరు వెంబడించు వారిని కలిగి ఉండే వ్యక్తే నాయకుడు. ఒక వ్యక్తి ఒక బృందానికి నాయకుడుగా కొనసాగుతున్నప్పుడు. కనీసం నాలుగు ఇతర వ్యక్తిత్వాలు కూడా కలిగి ఉంటాయి .

**1) నాయకుడు అధికారిన్ని కలిగి ఉంటాడు :** అధికారము అనగా ఇతర వక్తులు తమ ఇష్టాలని ఇష్టానుసారముగా గాని అయిష్టముగా గాని అతని ఇష్టానికి సమర్పించుకుంటారు. ప్రజలు ఎవరినైతే ఇష్టానుసారుముగా వెంబడిస్తారో ఆ వ్యక్తే శక్తివంతుడు. ఎందుకంటే ఏదైనా పని చేయవలసివచ్చినప్పుడు తమ గురిని చేరుకొనుటకు తమ శక్తికొలది చేయరు.

**2) నాయకుడు బాధ్యతను కలిగి ఉంటాడు :** అతను తన బృందము విజయవంతముగా పనిచేయుటకు జ్ఞానమును. సామర్ధ్యమును. నైపుణ్యతను కలిగి ఉండుటకు అవసరమని

అనుకుంటాడు. ఒక వేళ వాని బృందము ఓడిపోయినట్లయితే దానికి బాధ్యుడు నాయకుడే! నాయకుడనే వాడు ఓటమిని చవిచూసినప్పుడు ఇతరులపై ఆ తప్పును మోపుటకు ఇష్టపడడు. తాను తప్పులో పడకుండునట్లు ఇతరులను నిర్ణయములు తీసుకొనుటకు అవకాశం ఇచ్చువాడుగా ఉండకూడదు.

**పొంతి పిలాతు :**

పొంతి పిలాతు యూదయా దేశపు పైన రోమా అధిపతిగా ఉన్నాడు. అతను పరిపాలించుటకు. మరిముఖ్యముగా మంచివారిని బాదించుటకు నియమించబడినాడు. తాను పరిపాలించుచున్న సమయములో సమస్యలు అనేకముగా ఉన్నాయి. మరియు పిలాతు తప్పులు చేసినాడు. రోమా ప్రభుత్వము తన పరిపాలనను నిర్ధారించదు అని అనుకున్నాడు. ఆసమయంలో యేసుప్రభువు నేరారోపణ చేయబడి తన యొద్దకు తీసుకొని వచ్చినారు. యేసుప్రభువు తప్పుచేసినాడంటే పిలాతు నమ్మలేదు. అయితే యూదు నాయకులు పిలాతు తమ పరిపాలనా విషయంలో తప్పిపోయినాడని ఫిర్యాదు చేస్తాము అని చెప్పినారు.

(యెహాను. 19:12) తన మీద దోషారోపణ చేయబడినట్లయితే అది చాలా పెద్ద సమస్యగా మారుతుందని పిలాతుకు తెలుసు. కాబట్టి ఏ నేరము చేయని యేసు ప్రభువుపై దోషారోపణ చేయుటకు తెగించినాడు. ఇది తన నిర్ణయం అని తృణీకరించుటకు ప్రయత్నించినాడు. తాను ఏ తప్పుచేయలేదు అని అనుటకు గుర్తుగా పిలాతు తన చేతులను కడుగుకున్నాడు. నిజమైన విషయము ఏమంటే నాయకులు తమ నిర్ణయాలను బట్టి తాము చేసిన తప్పులను ఇతరులపై వేయకూడదు. తన కొరకు ఇతరులను నిర్ణయము చేయుటకు అవకాశమిచ్చినా అదికూడా ఆ నాయకుని తప్పే అవుతుంది. నాయకుడు ఇతరుల యొక్క ప్రతి భాద్యతకు తానే ప్రతినిధిగా ఉంటాడు కాని ఒక సంస్థ విజయంకు పూర్తి భాధ్యతకు ప్రతినిధిగా ఉండలేడు. ఒకవేళ ఆ సంస్థ ఓటమిని కలిగి యున్నట్లయితే దాని భాధ్యత విస్మరించకూడదు.

తన సంఘములోని వాయిద్యముల విధానము విషయమై ఆ నాయకుడు అనేకమైన నేరారోపణలు ఎదుర్కొనప్పుడు. ఆ నాయకుడు ఈ తప్పునాదికాదు. ఆరాధనను నడిపించే వ్యక్తిదే అనిచెప్పవచ్చు. అప్పుడు ఆ నాయకుడు ఆలా భాద్యతను విస్మరించుట తప్పు. ఎందుకంటే ఆరాధనను నడిపించే వ్యక్తిని నడిపించక పోవటం నాయకుని తప్పు.

3) తాను నడిపించుచున్న వ్యక్తులను గూర్చిన పూర్తి భాధ్యత ఆ నాయకునిదే. తన నాయకత్వము ఆ ప్రజలు తనతో నిలబడే విషయముపై ఆధారపడుతుంది. ఆతని

నాయకత్వములో సరియైన ఫలితము లేకపోతే తాను తన ప్రభావమును కోల్పోతాడు. తాను తన స్థానమును కాపాడుకున్నప్పటికి. ప్రజలు వేరే ఒకరిని వెంబడిస్తుంటారు.

**? నాయకుడు తన అధికారమును కలిగిఉండి భాద్యతను విస్మరించితే ఏమి జరుగుతుంది?**

4) ఒక నాయకుడు విశాలమైన దృక్పదాన్ని కలిగిఉండి చిన్న చిన్న విషయాలు తన గురిని చేరనీయకుండా ఉండుటకు అవకాశమీయ్యడు. తాను నిరుత్సాహపడునట్లు ఏ విసుకుదలకు తాను చోటివ్వడు. తాను త్యగము చేయగలడు. ఒక వేళ తాను త్యాగముచేయుటకు ఎక్కువ గర్వమును కలిగి ఉన్నట్లయితే తాను గొప్ప గొప్ప విజయాలను పొందలేడు.

ఈ కథ పురాతనమైన చరిత్రనుండి వచ్చింది.

తనను ఆక్రమించే సైన్యమును ఒక రాజ్యము తానే ఎదుర్కొంటుంది. ఆ రాజ్యము యొక్క రాజు ఎన్నో సంవత్సరములనుండి ఏలుచూ తన రాజ్య ప్రజలయొద్దనుండి ఎంతో నమకత్వమును. ప్రేమను పొందుకున్నాడు. ఈ రాజును ఎదుర్కొంటున్న సైన్యము రాజుకు ఒక వర్తమానము పంపింది. అదేమనగా ఆ రాజు వ్యక్తిగతంగా తన కుమారులతో తమ పైకి యుద్దానికి రావలసినదిగా సవాలు విసిరినది. ఒకవేళ రాలేని పక్షములో మాకు లొంగిపోవాలి అని వారి యొద్దనుండి వర్తమానము వచ్చింది. ఈ సవాలును స్వీకరించకపోయినట్లయితే తనకు అవమానము కలుగుతందని భావించినాడు. తన శక్తిని ఋజువు చేసుకొనే సమయం వచ్చింది అని అనుకున్నాడు. ఆ రాజు మరియు అతని కుమారులు ఒక వంతెనపైన వారిని ఎదుర్కొన్నారు. ఆ యుద్దములో రాజు అతని కుమారులు చంపబడినారు. అప్పుడు ఆ రాజ్యము ఆ సైన్యమునుండి విజయము పొందుకొనుటకు నాయకత్వము లేకుండా పోయింది. అప్పుడు ఈ కథను వ్రాసిన కవి ఆ రాజ్యము రాజును. మరియు స్వాతంత్ర్యమును కోల్పోయినందుకు రోదించినాడు. ఆ వ్యక్తి ఈ విదంగా అంటున్నాడు రాజు గర్వముచేత నడిపించబడి తప్పుచేసినాడు. అతని పని రాజ్యమును నడిపించుట. అతను ఎప్పుడైతే ఒంటరిగా యుద్దమునకు వెళ్లినాడో అప్పుడే నడిపించే బాధ్యతను విడచిపెట్టనాడు.

*ఈ పాఠము ద్వారా విద్యార్ధులు తమ గురిని ఏవిధంగా ఎదుర్కొంటారో విద్యార్ధులను తమ అభిప్రాయాలను పంచుకోనివ్వండి. ఈ ప్రశ్నకు జవాబు అందరు ఇవ్వవలెనన్న నియమమేమియు లేదు. వారి అనుకూలతకు భంగంకలిగించు విధముగా వారిని జవాబులు ఇవ్వమని ఒత్తిడిచేయవద్దు. అసైన్మెంట్ తమ ఆలోచనలు వ్రాయుటకు వారికి అవకాశము ఇస్తుంది.*

**5) ప్రకటనల సారాంశము :**

1) ఎవరినైతే ప్రజలు వెంబడిస్తారో ఆ వ్యక్తినే నాయకుడు అని అంటారు.

2) నాయకత్వము అనగా ప్రభావితం

3) స్థానము అనేది నాయకత్వమునకు ద్వారము.

4) నాయకుడు అనే వాడు నిర్మాణకుడై కూడా ఉంటాడు.

5) నాయకత్వమునకు అధికారము. బాధ్యత. జవాబుదారి తనము మరియు విశాలమైన దృక్పదము.

*తరువాత తరగతి మొదటిలో విద్యార్థులు తమకు జ్ఞాపకము ఉన్న సారాంశముతో కూడిన 5 ప్రకటనలు వ్రాయవలెను. ఆ తరగతి నాయకుడు ఆ సారాంశ ప్రకటనలు వ్రాయుటకు కొంత సమయము ఇవ్వవలెను. ఆ తరువాత వాటి ప్రాముఖ్యత అందరికి అర్థమగునట్లు వాటిని చర్చించవలెను. ప్రతీ తరగతికి ముందు ఇవ్వబడిన ఎసైన్మెంట్‌లు పూర్తికావలెను. ఈ క్రింద ఇవ్వబడిన ఎసైన్మెంట్‌ను 2 వ పాఠమునకు ముందు పూర్తిచేయవలెను.*

**అసైన్మెంట్ ఎ :** జీవితాన్ని మార్చే ఒక ఆలోచనను ఆ పాఠములోనుండి క్లుప్త వివరణను నాలుగు లైన్లు వ్రాయవలెను. అది ఎందుకు ప్రాముఖ్యమో వ్రాయవలెను దానివలన కలుగు మేలు ఏమిటి? దానిని తెలుసుకొనకుండుట వలన కలుగు నష్టము ఏమిటి?

**అసైన్మెంట్ బి :** నీ వ్యక్తిగత జీవితానికి ఈ పద్దతులను ఏవిధంగా అన్వయించుకుంటావో వివరించుము. ఈ పాఠము ఏవిదంగా నీ గురిని మార్చుతుంది? నీ క్రియలు మార్చుకొనుటకు ఏవిధంగా ప్రణాళికలను రూపొందించుకుంటావు?

**అసైన్మెంట్ సి :** తరువాత తరగతికి వెళ్ళేముందు. 1తిమోతి 3:1-13. తీతు 1:5-11 మరియు అపో.కా. 6:1-6 చదువవలెను. నాయకత్వపు పరిచర్యకు ఉండవలసిన అర్హతలను కొన్నిటిని వ్రాయుము.

# పాఠము -2

## నాయకత్వము కొరకు బైబిల్ పరమైన అర్హతలు

విద్యార్థులు వ్రాసిన ఇంతకుముందు పాఠము యొక్క ఎసైన్మెంట్‌ను ఉపాధ్యాయుడు అందరి యొద్దనుండి తీసుకోవాలి. అతను చర్చించుటకు ఆ ఎసైన్మెంట్ లో నుండి కొన్ని అంశములను ఎన్నుకొనవచ్చు. ప్రతీ విద్యార్థి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. ఆ తరువాత కూడా విద్యార్థులు వ్రాయుటకు తరగతి ఉపాధ్యాయు అవకాశమివ్వాలి. ఆ ప్రకటనల ప్రాముఖ్యత అర్థమగునట్లు అ క్లుప్తముగా చర్చించుకొనుటకు అ విద్యార్థి బృందముకు అవకాశమియ్యవలెను. ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో విద్యార్థులు ప్రశ్నలకు జవాబు ఇచ్చుటకు ఆ తరగతినాయకుడు వారికి అవకాశమియ్యవలెను.

**పరిచయము :**

కొంతమంది ఈ విదంగా నమ్ముతారు. దేవుని దృష్టికి అందరూ ప్రాముఖ్యులే కాబట్టి సంఘములో వేరే ఎవరు అధికారము చేయుటకు ఉండకూడదు. అనేకమంది నాయకత్వమును నమ్ముతుంటారు. కాని ఆత్మీయనాయకత్వము నుండి స్వతంత్రులుగా వారు ప్రవర్తిస్తుంటారు.

? **సంఘములో నాయకత్వమును గూర్చి పరిశుద్ధ గ్రంథము నేర్పుతుందా? ఉదాహరణలను ఇవ్వండి.**

నాయకత్వమును గూర్చి పరిశుద్ధగ్రంథములో అనేక చోట్ల మనము చూడగలము. కొన్ని ఉదాహరణలు :- హెబ్రీ 13:7. తీతు 1:5. రోమా 12:8. 1కొరింథి 14:40 మరియు 1తిమో 5:17.

*ఆ బృందములో ఎవరైన బైబిల్ పరముగా నాయకత్వము అవసరంలేదు అని చెప్పినట్లయితే. ఆ బృందము తప్పక ఈ క్రింద ఇవ్వబడిన వాక్యములను పరీక్షించాలి. ఈ విషయము కొరకు సమయాన్ని వృధాచేయుటను మానుకోవాలి.*

నాయకత్వము యొక్క నిర్వచనమును ప్రభావముగా చెప్పుకున్నప్పుడు బైబిల్‌లో ఇవ్వబడిన నాయకత్వపు నియమములు చూచుటకు సహాయపడుతుంది. దేవుడే కొంతమంది నాయకులను పిలచి బలపరచి వాటి ఉద్దేశము నెరవేరునట్లు నియమములను సంఘములో ఏర్పాటుచేసినారు. విద్యార్థులు ఎఫెస్సి 4:11-12 చదువవలెను. అన్ని పరిచర్యల నియమములు ఆ పట్టికలో ఉండకపోవచ్చు. ఉదాహరణకు. ఒక వాయిద్యములు వాయించువాడు లేక ఆరాధనను

నడిపించు నాయకుడు వీటిలో ఉండకపోవచ్చు. ఏదియేమైనా నాయకత్వము యొక్క ప్రతీ నియమము వాటి ఉద్దేశము నెరవేర్చుటకు సంఘమునకు సహాయపడుతుంటాయి. సంఘములో ఉన్న బాధ్యతలను జరిగించుటలో నడిపించుటకు పరిచర్య నాయకత్వము తోడ్పడుతుంది. దీని అర్థం నాయకుడు సంఘములో ప్రసంగించుట. సువార్తప్రకటించుట. నేర్పించుట మాత్రమే అనికాదు. సంఘము యొక్క బాధ్యతలు దానికన్నా ఎక్కువే! అవసరాలు తీర్చబడునట్లు సంఘమంతా కలసి పనిచేయవలెను. సంఘము యొక్క ఉద్దేశము నెరవేరునట్లు సంఘమును కాయుటకు నాయకుడు వారికి కావలసిన పరికరాలు అందించవలెను. సంఘ భవనములో ఏమిజరుగుతుందో నాయకత్వపు అనేక రకములైన నియమములను బట్టి ఆ సంఘ బాధ్యతలును చేయగలుగుతుంది.

**నాయత్వమును ఎన్నుకొనుటలో ఉన్న సవాలు :**

ఈ పాఠములో మనము చదువబోయే అంశములు కాపరులకు మరియు పెద్దలకు సంబందిచినవిగా ఉంటాయి. ఏదిఏమైనా అనేక అర్హతలు సామర్థ్యమును బట్టి కాదు గాని వ్యక్తిత్వమును బట్టి ఉంటుంది. ప్రతీ క్రైస్తవుడు ఇక్కడు వ్యక్తిత్వమును నిర్వచించవలెను. వ్యక్తిత్వము సరియైనదిగా ఉన్నట్లయితే ఏ రంగములోనైనా నాయకత్వము అనేది ప్రభావితంగానే ఉంటుంది. నీవు ప్రతీ వ్యక్తిత్వాన్ని చూసినప్పుడు ఆ వ్యక్తి యొక్క ప్రభావము ఏవిధంగా ఉంటుందో చూడవచ్చు.

ఎప్పుడైతే కొంతమంది దేవునిని అంగీకరించి కొంత బృందముగా ఉన్నారో అప్పుడు పౌలు భక్తుడు క్రొత్త నాయకులను నియమించుట మనము చూస్తాము. (అపో. 14:23) వీరిలో అనేకమంది కొంత కాలానికే నాయకులుగా మారిపోయినారు. నిజంగా చెప్పాలంటే ఈ అర్హతలన్నీ వీరు కలిగిలేరు. కాని పౌలు భక్తుడు వారిలో శ్రేష్టమైనవారిని. సమర్థులను నియమించినాడు. వీరు అభివృద్ధిపరచుటకు సామర్థ్యం కలవారు. ఎవరైతే దేవునికి ఆయన సంఘపరిచర్యకు సమర్పణ కలిగి ఉంటారో వారిలో అర్హతలు అన్నీ లేనప్పటికి సంఘ అభివృద్ధికై దేవుడు వాడుకుంటాడు.

విద్యార్థుల బృందము 1తిమోతి 3 1-7 వరకు చదువవలెను.

లేఖనములలో మనకు రెండు భాగములు కాపరుల మరియు పెద్దల అర్హతలు గూర్చి వ్రాయబడిఉంది. ఇవి అపోస్తులుడైన పౌలు. తిమోతి. తీతు చేత వ్రాయబడి ఉన్నది. తిమోతి ఎఫెస్సి సంఘము పైన తీతు సంఘనియమములపైన వ్రాసినారు. లోపల ఉన్న గ్రామాలలో కాపరులను నియమించే భాద్యత వారిపై ఉన్నది.

**నాయకుని యొక్క అర్హతలు :**

**1) నిందారహితుడు :**

కాపరి తప్పుచేయుటలో అపరాధబావము కలవాడుగా ఉండకూడదు. సమాజము చేత మంచి సాక్ష్యమును కలిగి సంఘము నమ్మగలిగే వ్యక్తిగా ఉండుట. కాపరి సరియైనది చేయనట్లయితే ఇతరులకు సరియైనది చేయమని చెప్పే హక్కులేదు. కాపరి తన సమయములో మంచి క్రైస్తవ ప్రవర్తనను చూపించగలిగి ఉండాలి. సంఘము ఎక్కువ కాలం నిలబడని స్థలములో కాపరి ఎక్కువకాలం క్రైస్తవుడుగా ఉండలేదు. అతను పరిపక్వత చెందిన వ్యక్తిత్వమును కలిగి ఉండలేదు. కాని దేవునికి తన జీవితాన్ని సంర్పించుకొనిన వ్యక్తిగా చూపించవచ్చు. అతను తన తప్పులను అంగీకరిస్తూ సరిచేసుకొను మనస్సు కలవాడై ఉండవలెను. కొన్ని సంవత్సరాలుగా ఒక కాపరి ఒక గ్రామములో ప్రత్యేకమైన రీతిలో ప్రభువు సేవలో వాడబడినాడు. అతని విజయము తనలో గర్వము కలుగునట్లు శోదించింది. దానితో ఆత్మీయ నిర్లక్ష్యములోకి వెళ్ళిపోయినాడు. కొన్ని దినాల తరువాత ఒక యౌవన స్త్రీ తనతో కలుసుకోమని చెప్పినప్పుడు. ఆ కాపరి తనకు అది సమాజంలో చెడ్డపేరు తీసుకు వస్తుంది. ఇది దేవుని దృష్టిలో సరియైనది కాదు అని తెలిసినప్పటికి. తాను ఒప్పుకున్నాడు. ఈ విషయం ఆ సంఘ ప్రజలకు తెలిసినప్పుడు ఆ నాయకుని యదార్థతను తమ హృదయాలలో తీసివేసినారు. కాని నెమ్మదిగా మరలా తన పరిచర్యను కొనసాగించినాడు. కారణం దేవుని యెదుట తనను తాను తగ్గించుకొని చేసినది ఒప్పుకొని. తన ద్వారా గాయపరచబడిన వారికి క్షమాణను అడిగి. తనను ఆత్మీయకంగా క్రమపరచిన వారి మాటలను అంగీకరించినాడు. క్రమంగా నమ్మకత్వాన్ని తిరిగి సంపాదించుకున్నాడు. అప్పుడు అతని పరిచర్య గొప్పగా కొనసాగింది.

? **నాయకుడు నమ్మకస్తుడుగా లేకపోతే ఏమిజరుగు తుంది?**

**2) ఏకపత్నీ పురుషుడై ఉండవలెను :**

ప్రపంపచములోని అనేక దేశాలలో బహుభార్యత్వం అనేది ఆచరణగా కొనసాగుతుంది. కాని దేవుడు ఒక పురుషునికి ఒక భార్యను మాత్రమే కలిగి ఉండాలని నిర్ణయించినాడు. దీనిని బట్టి సేవకులు ఒక మాదిరిని చూపించవలసిన అవసరత ఎంతైనా ఉంది. అంతమాత్రమే కాదు సేవకుడు ఒక మంచి భర్తగా కూడా ఉండునట్లు ఇతరులకు మాదిరిగా చూపించాలి.తన భార్యను ప్రేమించుటలో నమ్మకస్తుడుగా ఉండాలి.

**3) జాగ్రత్తగలవాడు (శ్రధ్ధగలవాడు) :** కాపరి తన గొర్రెలను శ్రద్దతో కాపాడుకొనువాడై ఉండాలి. కాపరి తన సంఘమును బాగుగా కాయువాడుగా ఉండాలి. అతను తప్పుబోధలనుండి.

చెడ్డ ప్రభావమునుండి కాపాడుకోవాలి. మరియు తన సిద్ధాంతాల విషయంలో స్థిరులుగా ఉండునట్లు వారికి బోదించుకోవాలి. ఆత్మీయ జాగ్రత్త విషయములో తన వారిని హెచ్చరించువానిగా ఉండాలి. హానిని కలిగించే సిద్ధాంతాలను తన సంఘములోకి అనుమతించకూడదు.

**4) నమ్మకస్తుడు :** కాపరి తన పరిచర్య విషయమై నమ్మకస్తుడుగాను. పట్టించుకొనువాడుగా ఉండాలి. ఏ విషయములోనైనా నిర్ణయాలు తీసుకొనుటకు తొందర పడకూడదు. తాను ప్రాముఖ్యమైన విషయాలను గూర్చి ఆలోచించినవాడై ఉండవలెను. ఏవిధము చేతనైనూ తన మనస్సు చెదరిపోకుండునట్లు చూసుకోవలెను. లేక శోధనకు గురి కాకుండా చూసుకోవలెను.

**5) మంచిగా ప్రవర్తించువాడై ఉండవలెను :** కాపరి క్రమమైన ప్రవర్తన కలిగినవాడై ఉండవలెను. అనవసరమైన ప్రవర్తనను కలిగి ఉండకూడదు. తాను బోధించు దైవీకమైన వాటి విషయములో తగుమాత్రపు ప్రవర్తన కలిగి ఉండాలి. తాను సేవచేయు స్థలముల యందు తాను ఏవిధంగా ప్రజలను వారి అలవాట్లను గౌరవించాలో నేర్చుకోవాలి. తాను ఎవరి విషయములోనైనా తప్పుచేసినట్లు తానకు తెలిసివచ్చినప్పుడు ఆ తప్పును ఒప్పుకొనుటకు. వినయముతో క్షమించమని చెప్పుటకు వెనుకాడకూడదు.

**6) ఆదిత్యమిచ్చువాడై ఉండవలెను :** ఆదిత్యము అనగా నిజమైన అర్ధము అనగా ప్రయాణములో ఉన్నవారికి ఆహారము మరియు తగిన అవసరములు తీర్చుట.

కాపరి ఇతరుల అవసరతలకు స్పందించువాడై ఉండవలెను. ఇతరులకు ఇచ్చుటకు ఇష్టపడువాడై ఉండవలెను. మొదటిసారి సహాయము చేస్తున్నప్పటికి స్నేహపూర్వకంగా వారికి సహాయం చేయువారమై ఉండాలి.

**? ఈ లక్షణం నాయకునికి ఎందుకు ప్రాముఖ్యమైనది?**

**7) బోధించుటకు సమర్ధుడై ఉండవలెను :** ప్రజలు సత్యమును అర్ధంచేసుకొనునట్లు . దానిని వివరించ సమర్ధుడై యుండవలెను. తన్ను తాను చదువుకుంటూ విద్యావంతుడుగా మారే బాధ్యత కలిగిఉండాలి.

**8) మద్యపానియము చేయువాడుగా ఉండకూడదు :** కాపరి తనను మద్యము చేత ప్రభావితం చేయువాడుగా ఉండకూడదు. తన స్వభావము తాగుబోతు స్వభావము వలె ఉండకూడదు. ఈ విధంగా దేనిచేతను కాపరి ప్రభావితం చేయబడకూడదు.

**9) ముక్కోపియై ఉండకూడదు :** కాపరి ఇతరులను పట్టించుకొనకుండా బలవంతముగా

తన దారి తాను వెళ్ళువాడై ఉండకూడదు. ఇతరులకు అటంకము కలిగించువాడుగా ఉండకూడదు. తనను ఎదిరించువారిని గాయపరచేవాడుగా ఉండకూడదు.(2తిమో. 2:24.25).

**? సరియైన కోపమును ఏ ఏ రీతులలో కాపరి చూపించాలి?**

**10) స్వలాభాపేక్షి కాకూడదు :** లాభముకోసం లోకములోని ప్రజలు తమ మాటలను ఏవిధంగానైనా మార్చివేస్తుంటారు. వ్యాపారము చేయు ప్రజలు. రాజకీయనాయకులు. లాయర్లు. ప్రజలను సంతోషపెట్టుటకు సత్యమును మార్చుతుంటారు. కాపరి కూడా వీటి విషయమై శోదింపబడవచ్చు . ఎందుకంటే దేవుని సత్యము ప్రజలను సంతోషపెట్టదు. తనకు ఆర్ధికంగాను. మరి ఏవిధమైన లాభముకొరకు కాపరి ఆశించక సత్యవిషయమై నమ్మకస్తుడుగా ఉండాలి.

**11) ఇంటిని బాగుగా ఏలువాడై ఉండవలెను :** కాపరియొక్క నాయకత్వం తన ఇంటిలో బాగుగా జరిగించువాడై ఉండాలి. తన పిల్లలు తన ఆధీనములోనే ఉంచుకొను వాడై ఉండవలెను. ఒక వేళ తన ఇంటిని ఏలలేనివాడు సంఘమును ఏలలేడు. అలాగని తన పిల్లలు పరిపూర్ణులుగా ఉంచుకుంటాడని కాదు. కాని తన పిల్లలను మంచి విధానములోకి శిక్షణ ఇచ్చువాడై ఉండవలెను. ఇది ఎదిగిన తన అధికారమునుండి వెళ్ళిపోయిన పిల్లలకు వర్తించదు. ఎందుకంటే కాపరికి వీరి విషయంలో ఎలాంటి బాధ్యత లేదు.

**12) క్రొత్తగా రక్షించబడినవాడై ఉండకూడదు :** ఒక వ్యక్తిని అధికార స్ధానంలో త్వరగా పెట్టినట్లయితే. అతను గర్వముతో శోదించబడవచ్చు.గర్వము అనేది పాపములో పడిపోవుటకు సాతాను సాధనమై ఉన్నది. ఎదుగుదల అనేది క్రమముగా అనుభవముతో కూడినదై ఉండాలి.

**? మంచిగా పని జరిగించని వ్యక్తిని త్వరగా అధికారములో ఉంచితే ఏమిజరుగుతుంది?**

**13) మంచి సాక్ష్యం కలిగినవాడై ఉండవలెను :** ఒక వ్యక్తిని కాపరిగా పెట్టుటకు ముందు. అతను సంఘములో నుండి సంఘ వెలుపటి నుండి మంచి సాక్ష్యం కలిగినవాడై ఉండాలి. తాను చేయువాటన్నిటిలో యదార్ధవంతుడై. నమ్మకస్తుడుగా ఉన్నట్లు ప్రజలు చెప్పగలగాలి. ఒక వేళ తాను మారుటకు ముందు చెడ్డ సాక్ష్యంను కలిగి ఉన్నట్లయితే. తాను కాపరిగా ఉంచుటకు ముందు యదార్ధతను. మంచి సాక్ష్యం కలిగి ఉండువరకు వేచి ఉండవలెను.

ఆఫ్రికాలోని ఒక పాస్టర్‌గారు. తన ఆదివారపు వర్తమానము తరువాత తన ఇంటికి వెళ్ళుటకు బస్సు ఎక్కినాడు. టిక్కెట్టుకి డబ్బులు ఇచ్చిన తరువాత ఆ బస్సు కండక్టర్ తనకు

ఇవ్వవలసిన దానికంటే ఎక్కువ డబ్బు ఇచ్చినట్లు గుర్తించినాడు. ఆ కాపరి యదార్థవంతుడు గనుక తనకు ఇచ్చిన ఎక్కువ డబ్బును తిరిగి బస్సు కండక్టర్‌కు ఇస్తూ ఇలా అన్నాడు. సార్ మీరు నాకు అనుకోకుండా ఇవ్వవలసిన దానికన్నా ఎక్కువ డబ్బును ఇచ్చినారు. అప్పుడు ఆ కండక్టరు- లేదు నేను అనుకోకుండా ఆ డబ్బును నీకు ఇవ్వలేదు. ఈ రోజు ఉదయం మీ సంఘములో మీరు యదార్థతను గూర్చి బోధించుచున్న వాక్యమును విన్నాను. ఆ వాక్య ప్రకారం జీవించుచున్నావా లేదా అని తెలుసుకొనుటకు నిర్ణయించుకున్నాను. "బైబిల్ చెపుతుంది. మంచి పేరు. మంచి సాక్ష్యం గొప్ప ధననిధి (సామె. 22:1). కాబట్టి గొప్ప పేదరికము అనేది ప్రశ్నార్థకమైన పేరు ద్వారా వస్తుంది. నీ పేరు పలికిన వెంటనే ప్రజల మనస్సులలోకి ఏమి వస్తుంది.

*విద్యార్థులు ఒక బృందముగా తీతు 1:5-11 వరకు చదువవలెను.*

కాపరి యొక్క అర్హతలు ఎక్కువగా తీతు పత్రికలోను మరియు 1తిమోతి పత్రికలోను తెలుపబడినవి.

**? తీతు పత్రికలో అదనంగా ఉన్న కాపరికి ఉండవలసిన అర్హతలు ఏమిటి?**

ఈ పత్రికలో తప్పుడు సిద్ధాంతాలకు స్పందించే సామర్థ్యంను కాపరి కలిగి ఉంటాడు. కాపరి సత్య సిద్ధాంత విషయమై సరియైన శిక్షణ పొందినవాడై దానిని మంచిగా వివరించువాడై ఉండవలెను. దీని ఉద్దేశము ఏమిటంటే తప్పు సిద్ధాంతాలు కలవారిని సరియైన దారిలోకి తీసుకు వచ్చువాడై ఉండగలగాలి. దీనికన్నా ముఖ్యంగా ఈ తప్పుడు సిద్ధాంతాల నుండి కాపాడుకొనుటకు సమర్థుడై ఉండాలి. ఒక వేళ ఏ కాపరియైన తగిన విద్యలేనట్లయితే. తాను దినదినము దేవుని వాక్యము చదువుచూ వాక్యములో ఎదుగువాడై ఉండవలెను.

**పెద్దల యొక్క అర్హతలు :**

*అపో. 6:1-6 వాక్య భాగమును విద్యార్థులు బృందముగా కలసి చదువవలెను.*

***?* ఈ వాక్యభాగములో ఉన్న సమస్య ఏమిటి?**

పెంతెకోస్తు దినము తరువాత వెంటనే పెద్దలను నియమించినారు. ఎందుకనగా సంఘములోని అనేక విషయములను చూచుటకు అవసరమై ఉండెను. ప్రార్థించుటకు. బోధించుటకు అపోస్తులులు అవసరమై ఉండెను. ఏడుగురు ఎన్నుకొనబడినారు. ఆ తరువాత గొప్ప పరిచర్య జరిగింది. ఒక సంఘపెద్ద పరిచర్య విషయంలో సహాయకుడుగా ఉంటాడు. ఈ సంఘపెద్ద వాక్యపరిచర్య చేయగలిగి ఉంటే మంచిది. అయితే తప్పనిసరి కాదు.

**? మొదటిగా పెద్దలకు ఏమేమి అర్హతలు ఉండాలి?**

పెద్దల యొక్క అర్హతలు ఏమనగా యధార్ధవంతుడని మంచిసాక్ష్యము మరియు పరిశు ద్ధాత్మపూర్ణుడై ఉండాలి మరియు జ్ఞానము గలవాడై ఉండాలి. సంఘ ఆర్ధిక విషయాలను బాగుగా చూసుకొనువాడై ఉండాలి. కాబట్టి యదార్ధవంతుడై ఉండుట తప్పనిసరి. ఎంత కఠినపరిస్థితులలోనైనా ఆర్ధిక పరిస్థితులను చక్క పెట్టువాడై ఉండాలి. కాబట్టి జ్ఞానము అవసరం. వారి పని సంఘములో ఆత్మీయ ప్రభావమును చూపిస్తుంది. కాబట్టి పరిశు ద్ధాత్మతో నింపబడుట తప్పనిసరి. కారణం ఆ దేవుని నడిపింపు. అభిషేకము మరియు పరిశు ద్ధత అవసరము.

అపోస్తులుడైన పౌలు కొన్ని పెద్దల అర్హతలను తెలిపినాడు.

*విద్యార్థులు 1తిమోతి 3:8-13 వరకు ఉన్న వాక్యభాగమును చదువవలెను.*

**1. మర్యాదస్తుడు :** ఒక సంఘపెద్ద తాను సంఘపెద్దగా మారుటకు ముందు తన కుటుంబములో. సమాజములో తన స్నేహితులచేత మర్యాదను పొందుకొనువాడునై ఉండాలి.

**2. యదార్ధవంతుడు :** ఈ వ్యక్తి ఏమి చెప్పినా యదార్ధముగాను. నమ్మదగినదిగాను. ఆధారపడదగినదిగా ఉండాలి. తాను సంఘమునుండి అనేక విధములైన విమర్శలను వినవచ్చు అదేవిధంగా సమస్యలయొక్క పరిష్కారాలను కూడా వినవచ్చు. కాబట్టి తాను చెప్పినదంతయూ యదార్ధంగా ఉండునట్లు చూసుకోవాలి.

**3. మద్యపాని కాకూడదు :** సంఘపెద్దగా ఉండువాడు మద్యపానీయమునకు బానిసకాకూడదు మరియు అతను అందరికి అనుకూలంగాను. గౌరవింపదగిన వానిగాను ఉండవలెను.

**4. దుర్లాబాపేక్షలేకుండుట :** సంఘమునకు డబ్బులను ఖర్చుపెట్టుటలో భాధ్యతకలిగి ఉండాలి. మరియు సంఘస్తుల అవసరాలను తీర్చు విషయములో బాధ్యతను కలిగి ఉ ండవలెను. ఇతను పరిచర్యనుండి లాభము పొందుకొనువాడుగా ఉండకూడదు.

**5. మంచి మనసాక్షిని మంచి సిద్ధాంతమును కలిగి ఉండవలెను :** ఒక వ్యక్తి పాపములో పడిపోయినప్పుడు తాను సాధారణంగా తన సిద్ధాంతములో తప్పిపోయినవాడుగా ఉంటాడు.

**6. అనుభవము గలవాడు :** సంఘపెద్దగా ఒక వ్యక్తికి స్ధానం ఇచ్చుటకు ముందు తాను పరిచర్యకు సహాయము చేసినవాడు. మరియు జ్ఞానము కలిగి నమ్మకస్తుడుగా పేరు పొంది ఉండాలి. జ్ఞానముగల నాయకులు ఒకరికి బాధ్యతను స్ధానమును ఇచ్చుటకు ముందు ప్రజలకు సహాయము చేసే అవకాశాన్ని పొందుకుంటాడు.

? ఒక వ్యక్తి తాను స్థానము మరియు అధికారము పొందుకొనుటకు ముందు ఉదాహరణగా ఏ ఏ మార్గలలో పరిచర్యలో సహాయపడవచ్చు?

**7. నమ్మకస్తురాలైన భార్యను కలిగి ఉండుట :** ఒక క్రైసవారాలిగా మంచి మాదిరిగా లెకుండా సనిగే భార్య వల్ల సంఘపెద్ద యొక్క పరిచర్యలో నష్టము కలుగుతుంది.

**8. తన కుటుంబం బాగుగా ఎలువవాడై ఉండాలి :**

కాపరివలె సంఘపెద్ద తన కుటుంబంను బాగుగా ఎలువాడై ఉండాలి.

<u>**మంచిగా నడిపించే నాయకుని యొక్క లక్షణాలు :**</u>

తరగతి ప్రాముఖ్యమైన ప్రతి అంశమును చర్చించుకొనవలెను. మొదటిగా ప్రశ్నతో ప్రారంభిచాలి. "లక్షణమనేది ఎందుకు ప్రాముఖ్యం"?

1. అతని యదార్ధత ఇతర సంస్ధల మధ్య విభాగింపబడలేదు.

2. అతను పరిచర్య బృంధాన్ని ఏర్పాటు చేసి ఇతర ప్రజల తలాంతులును ఉపయోగించుకోవాలి.

3. ఒక ఆత్మీయ కుటుంబము వలే జీవన్ని పంచుకుంటూ నడిపించాలి. వారి అవసరతలను కూడ పరిగణలోకి తిసుకోవాలి.

4. దేవుని కొరకు ప్రజల కొరకు ప్రేమతో తన సంఘంలో పరిచర్య చేస్తాడు.

5. తన పరిచర్యలో ఆరాధన. సువార్త ప్రకటించుట. మరియు ఆత్మీయ ఎదుగుదల ప్రాముఖ్యమై ఉండాలి.

6. తాను తన ప్రజల నమ్మకత్వమును. నిశ్చయతను కలిగి ఉండాలి.

7. తనకు సొంతము కాని సంఘము వలె స్దిరమైన శిక్షణాలయము వలె కట్టవలెను.

8. తాను సంఘమును పరిపక్వతలోకి నడిపించవలెను. బోదించుట. దశమభాగమునిచ్చుట. సహవాసము చేయుట. మరియు ప్రజల అవసరతలు తీర్చుట.

9. తాను అన్నిటిలో యదార్ధవంతుడిగా ఉండవలెను. డబ్బువిషయములో కూడా.

10. తాను తన తోటివారిని నడిపించుటకు డబ్బు విషయములో బాగుగా పాలించువాడై ఉండాలి.

<u>**మంచి వ్యవస్థ కలిగిన నాయకుని యొక్క లక్షణాలు :**</u>

సంఘమును నడిపించుటకు ఎన్నుకొనబడిన ఒక వ్యక్తి ఈ లక్షణాలు కలిగి ఉండాలి. ఒక నాయకుడు ఈ లక్షణాలను ఇతరులు తన పరిచర్యకు బాధ్యతతో ఉపయోగపడు నిమిత్తము మరియు వారిని నాయకత్వములో కలుపు నిమిత్తము వారిలో  అభివృద్ధిపరచుకొనుటకు

నిరంతరం కృషిచేయవలెను.

*తరగతి దీనిలోని ప్రతీ ప్రాముఖ్యమైన అంశమును* చర్చించుకోవలెను. ప్రశ్నతో ప్రారంభించాలి. "ఈ లక్షణం ఎందుకు ప్రాముఖ్యం"?.

1. తాను తన స్థానిక సంఘమునకు నమ్మకస్తుడుగా ఉండవలెను : ప్రతీ సారి ఆరాధనకు వచ్చువిషయములో. దశమభాగం యిచ్చు విషయములో. పాల్గోను విషయములో. మంచి మర్యాదతో కూడిన సాక్ష్యమును కలిగి ఉండాలి.

2. తాను ఇంతకు ముందునుండి తన సామర్థ్యమును స్థానిక సంఘములో వ్యయపరచువాడై ఉండాలి.

3. సంపూర్ణమైన నైతిక విలువలు. యదార్థతను కలిగి ఉండాలి.

4. తాను కలిగి ఉన్న వాటిలో ఇతరులను మరియు తన సామర్థ్యము కొలది పనిచేయువాడిగా ఉండాలి.

5. తాను వ్యక్తి గత క్రమ శిక్షణ కలిగి ఉండి. తనకు తానే ప్రోత్సహించబడుచూ. అభివృద్ధిచెందుతూ ఉండవలెను.

6. ఇతరులను నడిపించుటలో తన సామర్థ్యమును కలిగిఉండాలి. ఇతరులు చెప్పినట్లు చేయుటకు సామర్థ్యము కలిగి ఉండుట కాదు.

7. వ్యవస్థలో తన పనివిషయంలో తనకు పోటీ ఉన్నట్లు పనిచేయవలెను.

*ఈ పాఠమును బట్టి వారు ఏవిధంగా మార్పును కోరుకుంటున్నారో తెలియజేయవలెను.*

**5) ప్రకటనల సారాంశము :**

1. ఆత్మీయ నాయకత్వము క్రింద నడిపించబడునట్లు దేవుడు ఒక ప్రణాళికను రూపాన్ని కలిగిఉన్నాడు.

2. సంఘము యొక్క బాధ్యతల విషయమై అనేక నాయకత్వపు విభాగములు అవసరమై ఉండవలెను.

3. నాయకత్వము యొక్క ఎక్కువ అర్హతలు మంచి వ్యక్తిత్వము మీదనే ఆధారపడి ఉంటాయి.

4. కాపరి గాని లేక ఇతర పరిచర్య నాయకుడు ఎల్లప్పుడు తన వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకుంటూ ఉండాలి.

5. పరిచర్యనాయకుడు అధారపగదగినవ్యక్తిగా ఉండాలి. ప్రోత్సహించువానిగా. నమ్మకస్తుడిగా ఉండవలెను.

_ఎసైన్మెంట్. ఎ._ ఈ పాఠమునుండి జీవితంలో మార్పుతెచ్చే అంశము యొక్క సారాంశమును వ్రాయవలెను. అది ఎందుకు ప్రాముఖ్యమో కూడా వివరించవలెను. అది ఏ మంచిని చేస్తుంది? దానిని తెలుసుకొనకపోతే ఏమి నష్టం కలుగుతుంది.?

_ఎసైన్మెంట్. బి._ నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్దతులను ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము నీ గురిని ఎలా మార్చగలదు? నీ కార్యములు మార్చుకొనుటకు నీకు ఏమి ప్రణాళికలు వేస్తావు?

_ఎసైన్మెంట్. సి._ తరువాత భాగములోకి వెళ్ళుటకు ముందు. 1సమూ. 2:22-36 వాక్యభాగముఉ చదువవలెను. ఏలీ నాయకత్వములోనుండి కొన్ని విషయాలను వ్రాయవలెను.

# పాఠము - 3

# నాయకత్వము యొక్క ప్రాముఖ్యత

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్న దానిలో నుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్ధమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులను ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

జాన్ మాక్స్‌వెల్. వ్యాపారంలో ఓడిపోయినా మరలా తిరిగి మొదలుపెట్టి లాభాలను గడించిన ఒక వ్యక్తితో మాట్లాడుతున్నాడు. ఈ వ్యాపారాన్ని నష్టంలోకి తీసుకొచ్చే ఒక కార్యమును గూర్చి చెప్పండి అని అన్నాడు. అప్పుడు ఆ వ్యాపారి నేను ఎప్పుడు మేనేజర్‌ని తిడుతుండేవాడిని. అతను మంచి మేనేజరేనా కాదా అని వేచి చూడలేదు. మాకు ముందే తెలుసు అతను మంచి మేనేజరు కాదు అని. ఎందుకంటే వ్యాపారం నష్టపోయింది.

నాయకత్వం అనేది ఆ బృందము యొక్క విజయాన్ని నిర్ణయిస్తుంది.

ఒక వేళ మంచి క్రీడాకార బృందము ఓడిపోయినట్లయితే. నాయకుడు నూతన ఆటగాళ్ళను మాత్రమే చూడడు. వారు నూతన కోచ్‌ని కూడా చూస్తారు.

చెడ్డ నాయకునితో వ్యవస్థ విజయము సాధించదు.

నిజమైన. యదార్థమైన నాయకుడు వ్యవస్థ ఓడిపోయినప్పుడు సహించడు. అది ఓడిపోయింది అంటే తాను ఓడిపోయినట్లే.

<u>**ఏలీ :**</u>

ఏలీ ఇశ్రాయేలీయులలో ప్రధానయాజకుడు. ఎందుకంటే వారికి రాజు లేదు. గోత్రములన్నియూ ఒకటిగా లేవు.. ఈ ప్రధానయాజకుడు ఆ రాజ్యమంతా మంచి నాయకుడుగా ఉన్నాడు. అనుకోకుండా ఏలీ బలహీనమైన నాయకుడుగా మారిపోయినాడు. అతనికి మంచి

వ్యక్తిగత స్వభావం ఉన్నది. కాని తన కుమారులను కూడా మంచి మార్గములో నడిపించలేకపోతున్నాడు. తన కుమారులు లైంగికంగా చెడిపోయినవారు. ఆరాధన విషయాలలో నిర్లక్ష్యమును కలిగి ఉన్నారు. దుర్లాభాపేక్ష గలవారు. వారిని బట్టి అనేకమంది ప్రజలు ఆరాధనను మానివేశారు (1సమూ. 2:12-17.22.29). ఏలీ తన కుమారులను ఆ స్థానమునుండి తీసివేయవలసింది. కాని వారు అభిషేకించబడిన భాద్యతకన్నా వారి కోరికలే అతనికి ముఖ్యముగా తోచింది. ఏలీ తన ప్రజలను ఆత్మీయ ఆరాధనలోకి మరియు పరిశుద్ధ జీవితంలోకి నడిపించవలసింది. కాని తన కుమారులతో పాలనను పొడిగించవలసింది పోయి అతని కుమారుల వద్ద అతని ప్రభావము ఆగిపోయింది.

వారు చేసిన వాటిని చేయకుండుటకు ప్రజలు చూపించు నాలుగు కారణములు

1. వారు చేయవలసినది ఏమిటో వారికి తెలియదు.

సమాచారము సరిగా లేకపోవుట. నాయకుడు సరియైన సమాచారాన్ని అందించవలసిన బాధ్యత ఉన్నది. అతనికి అన్నిటికి సరిపోయే జ్ఞానము లేకపోయినట్లయితే

తనకు సహాయము చేయువారిని ఇంకొరిని కనుగొనాలి.

2. ఎలా చేయాలో తెలియదు

సరియైన శిక్షణ లేకపోవుట. ఒక వ్యవస్థకు సంబందించి అవసరమైన నైపుణ్యత లేకపోవచ్చు. కాని అతను తప్పనిసరిగా శిక్షణ నొందుకోవాలి.

3. వారు ఎందుకు చేయాలో వారికి తెలియదు.

సరియైన ప్రోత్సాహంలేకపోవుట.కొన్ని సార్లు ఆ వ్యవస్థలో ఉన్న ప్రజలకు ఆ వ్యవస్థ యొక్క లక్ష్యము లేక గురి వారికి అర్ధంకాలేదు. ఒక వేళ వారికి అర్ధమైనప్పటికి వారు దానిపై లక్ష్యముంచలేదు. శ్రద్ధ చూపలేదు. నాయకుడు ప్రజలకు తన గురిని లేక లక్ష్యమును పంచుకోవాలి.

4. దానిని చేయుటను బట్టి సమస్య తలెత్తుతుంటాయి.

సరియైన సిద్దపాటు మరియు వ్యవస్ధ లేకుండుట. ప్రజలు తమ సమస్యలను తామే పరిష్కరించుకొనుటకు సహాయము నాయకుడు చేయవలెను. అప్పుడు వారు విజయము పొందుకుంటారు. ఈ వ్యవస్థలో వారు చేయవలసినవి చేయని 4 సాధారణ కారణాలు ఉన్నాయి. ఓడిపోయిన నాయకత్వంలో ఈ నాలుగు కారణాలు చూడగలము.

ఎప్పుడైతే ప్రజలు చేయవలసినది చేయలేదు అని నాయకుడు ఫిర్యాదు చేస్తున్నాడో. తాను నాయకుడుగా ఓడిపోయినానని చెప్పుకుంటున్నాడు.

**ఉదా :** ఒక కాపరి తన సంఘము సువార్త చెప్పటంలేదని ఫిర్యాదు చేస్తున్నపుడు ఈ ప్రశ్నను పరిగణలోకి తీసుకోవాలి. వారు సువార్త ఏవిధంగా చెప్పాలి అని నేను వివరించానా? వారు ఏవిధంగా సువార్త చెప్పాలో నేను బోధించానా? వారు చేస్తున్నప్పుడు వచ్చిన సమస్యలను ఎలా ఎదుర్కోవాలో చెప్పానా?

రెండు సైన్యములు ఒకే సైజులో ఒకే సిద్ధపాటుతో గెలుచుటకు కలిగి ఉంటే మంచి నాయకుడు కలిగిన సైన్యం గెలుస్తుంది. రెండు సమాన నైపుణ్యత గల జట్టులు ఉన్నట్లయితే. ఏ జట్టు గెలుస్తుంది? మంచిగా నేర్పించువాడు ఉన్న జట్టు మాత్రమే గెలుస్తుంది.

**ప్రోత్సాహము యొక్క సవాలు :**

**? ఒక పాత సామెత ఈ విధంగా చెప్పబడింది. "కత్తి కన్నా కలము గొప్పది" దీని అర్థం ఏమని నీవు అనుకుంటున్నావు?**

ఆయుధము కన్నా వ్రాయబడినది ఎంతో ప్రభావితం చేస్తుంది. దీని అర్థం ఏమంటే ఆలోచనలో శక్తి ఉన్నది. సంభాషణ మరియు సంబంధం ఉన్నది. కలము వ్రాయటం ద్వారా సంబాషణను కలిగి ఉంటుంది. దానిని కలిగి ఉండుట అనేది ప్రజల ఇష్టాలను ఎదుర్కొనే విషయంలో శక్తి వంతమైనదిగా ఉంటుంది. నీవు ప్రజలను ఒత్తిడి చేసినట్లయితే వ్యక్తిగతముగా ఉన్నప్పుడు ప్రభావితం చేయునప్పుడు కన్నా ఎక్కువగా ప్రభావితం చేయుట చాలా కష్టతరమౌతుంది. ఒత్తిడి చేయబడుచున్న ప్రజలు తమ శక్తికొలది చేయలేరు. వారు తమ ఆలోచనలను. దైవత్వాన్ని. శక్తిని పూర్తిగా పనిలో నిమగ్నంచేయలేరు. ఒత్తిడి చేసి పని చేయించుకొనుటకంటే వారిని ప్రోత్సాహపరచుట ద్వారా ఎక్కువగా పని నెరవేర్చుకొనవచ్చు. ఒక ఆలోచన – ఒక విధానము– అనేక మంది ప్రజలకు ప్రోత్సాహకరముగా ఉంటుంది.

మాటలలో ఉన్న శక్తి విషయమై ఒక మంచి ఉదాహరణ 2వ ప్రపంచ యుద్ధం.

రెండవ ప్రపంచ యుద్దము మాటల యుద్ధము. ఆలోచనలలో దాడి. కొన్ని సార్లు ప్రజలు మాటలు ఎలాంటి ప్రమాదాన్ని తీసుకురావు అని అనుకుంటారు. కాని ఇది మాటల యుద్దమై అనేక వేల మంది మరణానికి కారణమైంది.

ఈ మాటల యుద్దము ఎందుకు? అడోల్ఫ్ హిట్లర్ అనే వ్యక్తి ఉన్నాడు. అతను శక్తి వంతమైన మాటకారి. తాను జర్మనీ కొరకు ఒక దర్శనమును కలిగి ఉన్నాడు. మరియు జర్మనీ అతనిని నాయకునిగా చేసింది. అతను జర్మనీ దేశస్తులు ప్రపంచమును పాలించేవారు చేయాలని. దానికి వారేమి తక్కువ కాదు అన్నట్లు వారిని ప్రేరేపించినాడు. దానివిషయమై అదరిని ఒప్పించాడు. దేవుని సంఘములు ఆయనను ఒక మెస్సయ్యగా ప్రకటిస్తూ వారి

దేశము దేవుని రాజ్యముగా సైన్యము అతని లక్ష్యము కోసం కట్టబడుచున్నట్లు చెప్పుకున్నారు. కాని అతను వారిని గొప్పతనములోనికి నడిపించలేక పోయినాడు. కాని చరిత్రలోనే చెడ్డదేశముగా నిలిచి ఉండునట్లు వారిని నడిపించినాడు. దానిని హిట్లర్ మాటలద్వారానే జరిపించినాడు.

ఎప్పుడైతే హిట్లర్ తన శక్తిని పెంచుకుంటున్నాడో ఇంగ్లాండులోని కొంతమంది ప్రజలు తమకు ఏమి హాని ఉండదు అని అనుకున్నారు. కాని ఎప్పుడైతే క్రొత్త ప్రధానమంత్రిని ఎన్నుకొను సమయము వచ్చిందో. కొంతమంది ప్రజలు వారు సమాధానముతో ఉంటారని వాగ్దానము చేసినారు. కాని ఇంగ్లాండు ప్రజలకు ఇది అంత సులువుగా పరిష్కారము కాదని అర్ధమైనప్పుడు. ఒక వ్యక్తి విన్‌టన్ చర్చిల్ . తన ప్రసంగములో అతని నాయకత్వము ఏమి తీసుకువచ్చిందో చెప్పినాడు. అది హిట్లర్ రక్తమును. చమటను. కన్నీటిని మిగిల్చినాడని చెప్పినాడు. తాను ఎన్నుకొనబడింది తనక సమస్యలు తలెత్తినాయి కాబట్టి.

చర్చిల్ అందరికి పరిచయమైన వ్యక్తి కాదు. ఇతనుకు పరిచయమైన శత్రువైన ఒక రాజకీయ స్త్రీ ఈ విధంగాచెప్పింది. నేను నీ భార్యనైతే నేను నీవు త్రాగే కాఫీలో విషంకలిపి ఉండేదానిని. అప్పుడు చర్చిల్ ఈ విధంగా సమాధానమిచ్చినాడు. నీవు నాభార్యవైనట్లయితే నేను తప్పక త్రాగేవాడిని.

చర్చిల్ ప్రసంగాలు అన్నియూ ఇంగ్లాండును జర్మనీకి వ్యతిరేకముగా ఒకటి చేసినాయి. ఒక ప్రసంగములో ఈ విధంగా చెప్పనాడు. మనము సముద్రముపై గాలిలో యుద్ధముచేద్దాం! మనము సముద్ర తీరములో యుద్ధము చేద్దాము. ప్రతీ గ్రామములోను. పట్టణములలో యుద్ధము చేద్దాము. మనము విడచిపెట్టవద్దు. మనము లోబడవద్దు. హిట్లర్ మరియు చర్చిల్ ల ప్రసంగాల ద్వారా మాటలు ఎంత శక్తివంతమైనవో చూడగలము. అనగా ప్రతీ యుద్ధము మాటల యుద్ధమే!

**? ప్రతీ యుద్ధము మాటల యుద్ధమే అనే ప్రకటనను వివరించండి. ఇది నాయకత్వమును గూర్చి ఏమిచెపుతుంది?**

వ్యాపారములో పనివారికి డబ్బులు ఇచ్చినారు. కొన్నిసార్లు యజమాని తన పనివారిని ప్రోత్సహించుకొనుటకు డబ్బు అవసరము అని అనుకుంటాడు. కాని డబ్బు మాత్రమే సరిపోదు. ఒక వేళ డబ్బే అవసరమైతే వాపారము యొక్క గురి కోసం పని చేయరు. వారు నాణ్యత విషయమై పట్టించుకోరు. మరియు వారు చేసిన పని విషయమై గర్వపడరు. అందరూ ఒక గురి కోసం పనిచేయనిదే దానిని అర్ధంచేసుకొని. మంచిగా చేయుటకు గురిని పంచుకోరు.

కాని అది సరిపోదు. నీవు ఎంత వరకు నీ గురిని చేరుకున్నావు అనేదే విషయం. నీవు తప్పకుండా మంచి విలువలతో వారిని నడిపించాలి. నీవు అక్కడికి ఎలా చేరుకున్నావు అనే విషయంలో మరియు నీ గురి విషయమై గర్వించగలగాలి.

**? నీవు అక్కడకు ఎలా చేరుకొనుచున్నావు మరియు నీ గురి విషయమై నీవు గర్వించుచున్నావు అంటే అర్థం ఏమిటి?**

ఒక వ్యాపారస్తుడు కూలీలకు డబ్బు చెల్లించుట ద్వారా ఒక కర్మాగారాన్ని కట్టలేడు. అతను తప్పకుండా ఒక గురి వైపునకు విలువలతో నడిపిచాలి. చాలా ప్రాము

ఖ్యమైన విషయాలు డబ్బుద్వారా జరుగవు. ప్రజలు వారి కుటుంబాలకొరకు పనిచేస్తారు అన్న ఆలోచన కలిగి ఉండాలి. డబ్బు కొరకు కాదు వారు పనిచేసేది. కాని వారికి విలువలు ప్రాముఖ్యం. ప్రజలు వారి విలువలన బట్టి ప్రోత్సహించబడతారు. కొన్నిసార్లు ప్రజలకు డబ్బు ద్వారా సహాయపడుటను బట్టి ప్రోత్సహించబడతారని నాయకుడు అనుకోవచ్చు. అతను అనుకుంటాడు ప్రజలకు ఎక్కువ డబ్బులు

ఇస్తే వారు ఎక్కువగా పనిచేస్తారు అని. అయితే సాధారణంగా అది సత్యము కాదు. ప్రజలు సంస్థలకు సహాయపడేది వారు దానిని నమ్మినారు కాబట్టి. వారు ఎక్కువ పని చేసేది వారు వారి గురిని చేరుకోవాలి కాబట్టి.

పరిచర్యలో లోకములోని నాయకత్వము కన్నా నాయకత్వపు నైపుణ్యత చాలా ప్రాముఖ్యమైనది. ఎందుకంటే సంఘములోని పనివారు స్వచ్ఛందంగా పనిచేయువారు. వారిలో అనేకులకు ఉద్యోగులకు ఇచ్చినట్లు ఇవ్వకూడదు. సంఘములో పనిచేయువారు సంఘములో వారు విశ్వాసముంచినారు కాబట్టి వారు పని చేస్తారు. ఒక వేళ స్థానిక సంఘాలు డబ్బు పరంగాను మరియు శక్తి పరంగాను సహాయం చేయకపోతే ఆ నాయకుడు అపజయంపాలైనట్లే.

**? నీ సంఘములో పనిచేయువారు ఎవరు? వారు ఎందుక పనిచేయుచున్నారు?**

ఈ విధంగా నాయకుని యొక్క పని యొక్క సారాంశమును తెలుపవచ్చు.

పని ఎంత ప్రాముఖ్యమో ప్రజలను తెలుసుకోనివ్వండి. నీవు ఎక్కడికి వెళ్లుచున్నావో నిర్ణయించుకో! బృందము నీ గురిని పంచుకోనివ్వండి. విలువలను ఏర్పరచుకొనుటక సహాయపడండి. స్థలాలలో సంపదను పొందుకోండి. నియమముల విషయంలో జాగ్రత్త వహించండి. సంస్థ లోపల బయట నీకు కావలసిన అవసరత పొందుకొనునట్లు చూసుకొనండి. భవిషత్తులో రాబోయే సమస్యలను ఎదుర్కొని దిశ మళ్లుటకు నీ దృష్టిని కేద్రీకరించాలి.

**నాయకత్వము మరియు ఇతర సామర్థ్యములు :**

ఒక వ్యక్తిలో ఒక పనియొక్క సామర్థ్యము కలిగి ఉండి నాయకత్వపు నైపుణ్యత లేకపోతే అతను ఒక్కడే పని చేస్తాడు. లేక మరి ఒకరి సమక్ష్యంలో పని చేస్తాడు. కాని ఒక వ్యక్తి మంచి నైపుణ్యత కలిగి ఉండి నాయకత్వపు లక్షణాలు ఉన్నట్లయితే అతను ఎక్కువ పనిని పూర్తిచేయువాడుగా ఉంటాడు.

**పౌలు :**

అపోస్తులుడైన పౌలు పెద్దపట్టణాలలో తన పరిచర్యను ప్రారంబించాడు. అతను అన్ని స్థలాలలో నాయకులను నియమించినాడు. ఎందుకంటే అతనికి తెలుసు సంఘము ఎదుకగుటకు అనేక మంది నాయకులు కావలెను. పౌలు భక్తుడు తనతో కొంతమందిని పరిచర్య యాత్రకు తీసుకు వెళ్ళుట ద్వారా వారికి శిక్షణ ఇచ్చినాడు (అపో. 16:3, 19:22).

పౌలు భక్తుడు తిమోతీకి నాయకులను తయారు చేసి ఎదిగింపచేయమని చెప్పినాడు. మరియు ఎవరైతే ఉపదేశించుటలో సమర్ధతను నమ్మకత్వమును కనపరుస్తారో వారిని నియమించమని చెప్పినాడు (తిమో. 2:2).

ఉదాహరణకు, ఒక ఆటో మెకానిక్ నాయకత్వపు లక్షణాలు కలిగి ఉన్నట్లయితే తాను తనకొరకు పనిచేయు మరియొకరితో వ్యాపార లావాదేవీలు చేసుకుంటాడు. ఇక వేళ నాయకుడు కాకపోతే తాను ఒక్కడే పనిచేస్తాడు లేక వేరేవారికొరకు పనిచేస్తాడు.

అలెక్స్‌కి ప్రతివిధమైన గృహనిర్మాణమును గూర్చి తెలుసు. అతను యార్ధంగా మంచిగా పనిచేస్తాడు. ఆతని యొద్దకు వచ్చువారు అతనికి వేరే వారితో పరిచయం చేసినారు. మరియు అతని కొరకు ఎప్పుడు పని వేచి ఉంటుంది. అలెక్స్‌కి వేరే పనివారు లేరు కారణం అతనికే అన్నీ తెలుసు మరియు తనవలె ఎకరు పనిచేయరు. ఎందుకంటే అలెక్స్ నాయకుడు కాదు. అతను ఒక్కడే చేయుదానికన్నా ఎక్కువ ఏమి చేయలేడు.

నాయకత్వము ఒక వ్యక్తిలో విలువలను మరియు ఇతర సామర్థ్యములను పెంపొందింపచేస్తాయి. ఆ ప్రాంతములో ఎవరైనా ఉన్నత ప్రాముఖ్యమును తన నాయకత్వపు నైపుణ్యతను పెంపొందించు కొనుటద్వారా పొందుకొనవచ్చు.

**నాయకుని యొక్క భరోసా :**

నమ్మకస్తుడైన నాయకుడు ప్రజలు విజయం సాదించుటకు అవసరమైన దానిని అందిస్తాడు. నాయకుడు వారి విజయానికి కావలసినవి సృష్టిస్తాడు. వారు తెలుసుకోవలసిన విషయం ఏమంటే అతను తన భాద్యతలను నెరవేర్చుతాడు అప్పుడు వారు కూడ తమ బాధ్యతలను నెరవేరుస్తారు. నాయకుడు నమ్మకస్తుడుగా లేనట్లయితే. ప్రజలు ఆ సంస్థయొక్క

గురిని సాధించలేరు. కాబట్టి వారు వారి గురి విషయంలో అపనమ్మకస్తులుగా ఉండిపోతారు.

నమ్మకస్తుడుగా లేని నాయకుడు అప్పుడప్పుడు వారు చేయవలసినది చేయలేనిదానిని వివరిస్తుంటాడు.

నాయకుడు తాను వస్తాయి అనుకునే సమస్యలను ఎదుర్కొనే విషయంలో సిద్ధపడకుండా ఉండకూడదు. తాను అటంకములను ఎదుర్కొని వాటి విషయమై ఎప్పుడూ సిద్ధపడి ఉండాలి. పరిస్థితులు ఎప్పుడూ మారుతాయని నాయకునికి తెలుసు. ఆ మార్పులు సమస్యలును తీసుకువస్తాయనికూడా తెలుసు. కాబట్టి అతను తప్పక సిద్ధపడి ఉండాలి. ముందున్న సమయములో ఏ సమస్య ఉండదు అన్నట్లు ఇతర ప్రజలు ఉండవచ్చు. కాని నాయకుడు అట్లా ఉండకూడదు. ఎల్లప్పుడూ నడిపించుటకు సిద్దపడి ఉండాలి.

అలెన్ అనే వ్యక్తి బిల్డింగ్‌లు కట్టే వారి బృందానికి నాయకుడుగా ఉన్నాడు. అతనికి సూపర్‌వైజర్ ఈ దినము లోగా ఆ గోడలను కట్టవలెనని చెప్పినాడు. కాబట్టి అలెన్ తన బృందముతో ఏది ఏమైనా పరికరములు మన యొద్దకు రాలేదు కారణం. సూపర్ వైజర్ పంపించుటకు మరచిపోయినాడు. అలెన్ తన బృందానికి వారి పని ముగించలేమని వివరించినాడు. ఇలా కొన్ని సార్లు జరిగిన పిమ్మట. అలెన్ తన పనివారికి త్వరగా పనిచేయమని చెప్పుట చాలా కష్టతరమైంది.

జోయాన్ స్కూలులో ఉపాధ్యాయురాలు. ఒక రోజు తాను స్కూలుకు వచ్చిన వెంటనే తన తరగతి వేరే ఇతర బృందము వాడుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పినాడు. ఆమె ఇతర స్థలములో బోదించుటకు సిద్ధపడలేదు. మరియు తన తరగతి పరికరములు మార్చుటకు సమయము లేదు.

**పరిచర్యలో నాయకత్వము :**

దేవుడు అపోస్తులులను. కాపరులను. ఉపదేశకులను. ప్రవక్తలను. సువార్తికులను పిలిచినట్లు బైబిల్ చెపుతున్నది. (ఎఫెస్సి. 4:11-12) దేవుడు వారికి కావలసిన సామర్థ్యమును అనుగ్రహించినాడు.

దేవుని పిలుపు ఒక వ్యక్తికి నడిపించే అవకాశమును ఇస్తుంది. కాని విజయము అనేది చెప్పలేము. ఒక వ్యక్తి యొక్క ప్రభావము ఎక్కువగుటకు బదులు తగ్గిపోతున్నట్లయితే అతను విజయం పొందుకోలేడు.

ఎఫెస్సి పత్రిక 4:11 లో ఇవ్వబడిన పరిచర్యయొక్క నియమములను చూడుము. ఆయనను ప్రజలు నమ్మకపోతే తన పరిచర్యలో ఏలా విజయం పొందుకున్నట్లు?

ప్రజలు తమ తప్పులను ఉపదేశకుని పాఠముల ద్వారా తెలుసుకొనలేకపోతే ఆ ఉపదేశకుడు ఏల విజయం పొందుకున్నట్లు? ప్రజలు తన వలను ఆశీర్వాదములు పొందుకొనకపోతే తానెట్ల విజయం సాదించినట్లు?

నాయకుడు ప్రభావితం చేయనిదే తన పరిచర్యలో విజయం సాదించలేడు. ఈ పరిచర్య నియమములు నాయకుని నియమములు. ఎందుకంటే వారు ప్రభావితం మీద ఆధారపడి ఉన్నారు.

**నాయకత్వము విషయమై కొన్ని అపోహలు :**

*ప్రతీ విషయాన్ని చదివిన తరువాత మరియు వివరించక ముందు ఈ ఆలోచనకు సంబందించి తప్పు ఏమిటి?*

1) నాయకుడు ఇతరుల చేత సేవ చేయించుకునే వాడు.

నాయకుడు అనేవాడు ఇతర వ్యక్తులచేత తన బృందము యొక్క అవసరతలు తీర్చువాడు. అందునిమిత్తమే అతనిని నాయకుడుగా వారు అంగీకరించినారు. యేసుప్రభువు చెప్పినాడు నాయకుడు అనే వాడు సేవచేయువాడు అని. గొప్పవాడు అందరి సేవకుడై ఉండాలి. నాయకుడు ఇతరుల నిమిత్తమై తన ఇష్టాలను కూడా త్యాగం చేస్తాడు.

2) ఒక పరిచర్య యొక్క నాయకుడు తనను వెంబడించువారి కన్నా ఎక్కువ ఆత్మీయంగా . దైవీకంగా ఉంటాడు. సత్యమేమిటంటే అనేక సంఘాలలో కాపరి కన్నా విశ్వాసులే ఎక్కువ ఆత్మీయంగాను. దైవీకంగాను ఉంటారు. నాయకత్వపు సామర్థ్యము ఆత్మీయతను రుజువు పరచదు.

3) పరిచర్యలో నాయకునిగా ఎన్నుకొనబడటం వ్యక్తిగత సామర్థ్యం మరియు క్రమము పై ఆధారపడుతుంది. మానవుని ప్రయత్నము సాధారణంగా ఏన్నుకొనబడుటకు సాధ్యపడదు. మనము మన బాధ్యతలను మన శక్తికొలది యదార్ధంగా చేస్తాము. మరియు మనలను సరియైన స్థలములో ఉంచుటకు దేవుడు చేయుచున్న దాని విషయములో జాగ్రత్తగా ఉండాలి. నీకు నాయకుని స్థానములోకి ఎన్నుకొనబడుటకు దేవునిని అగౌరవపరచే ఏ పనిని చేయుటకు ప్రయత్నించకూడదు. నీకు అక్కడ ఉండుటకు దేవుని చిత్తం కాకపోతే. నీకు అక్కడ దేవుని ఘనపరచలేవు.

కొన్ని సార్లు దేవుడు స్థానము కోసం వెతకని వారిని నాయకులుగా ఎన్నుకుంటాడు. జాన్ క్రిసోస్తమ్ గారు క్రీ.శ. 397లో కాన్‌స్టాంటెన్ నోపుల్‌లో దేవునిచేత ప్రధాన బిషప్‌గా ఉండుటకు ఎన్నుకొనబడినాడు. మొదటిగా అతను దానిని తిరస్కరించినాడు. ఎందుకంటే

దానికి తాను అనర్హుడని. ఆ తరువాత పరిచర్య స్థానముల విషయములో సరియైన విధానమును వ్రాసినాడు. అతను ఈ విధంగా చెప్పినాడు– ఒక వ్యక్తి తన స్థానాన్ని తిరస్కరిస్తున్నాడు అంటే అది అతనికి సరిపోనిది అని గమనించాలి. ఒక వ్యక్తి రాజుగా ఉండుటకు తిరస్కరిస్తున్నాడు అంటే ఒక వేళ ఆ స్థానము అతనికి చాలా పెద్దది అయి ఉంటుంది. ఒక వ్యక్తి పరిచర్య స్థానాన్ని తిరస్కరిస్తున్నట్లయితే ఒక వేళ వేరే కారణం ఏదైనా అయి ఉండవచ్చు. ఎందుకంటే అది అతని స్థానానికి పెద్దది అయిఉంటుందని కాని లేక

చిన్నది అయి ఉంటుందని కాని అది అతని ఆలోచనపై ఆధారపడి ఉంటుంది. (క్రిసోస్తమ్ యాజకత్వం 3 వ పుస్తకం).

*ఈ పాఠము ద్వారా విధ్యార్థులు తమ క్రియలను. లక్ష్యములను ఏవిధంగా మర్చుకోవాలనుకుంటున్నారో వివరించనివ్వండి.*

**అయిదు ప్రకటనల సారంశము**

1) సంస్థ అపజయం పాలైనట్లయితే. నాయకుడు ఓడిపోయినట్లే.

2) శిక్షణ మరియు ప్రోత్సాహపరచడం అనేది నాయకుని పనులు

3) ప్రజలు వారి లక్ష్యములవిషయమై మరియు వాటిని సాధించు విషయంలో గర్వించాలి.

4) నాయకత్వపు నైపుణ్యత విలువలును అభివృద్ధి పరచి ఒక వ్యక్తిలోని సామర్థ్యమును పెంపొందిస్తాయి

5) నాయకుని యొక్క నమ్మకత్వము సంస్థయొక్క నమ్మకత్వాన్ని నిర్ణయిస్తుంది.

*ఎసైన్మెంట్. ఎ:* ఈ పాఠములోనుండి జీవితమును మార్చే ఆలోచనను ఒక భాగము సారాంశమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వివరిచుము. అది ఏ మంచి చేస్తుంది? అది తెలుసుకోపోవటం వలన కలుగు నష్ట ఏమిటి?

*ఎసైన్మెట్. బి :* నీ జీవితానికి ఈ పాటపు పద్ధతులను ఏలా అన్వయించుకుంటావు? నీ లక్ష్యమును ఈ పాఠము ఏవిదంగా మారుస్తాయి?నీ క్రియలను మార్చుకొనుటకు ఏవిధంగా ప్రణాళికను సిద్ధపరచుకుంటావు?

*ఎసైన్మెట్ సి:* తరువాత పాఠములోనికి వెళ్ళబోయే ముందు 1రాజు. 19: 19–21. మరియు 2రాజు. 2: 1–15 చదువవలెను. నాయకత్వమును గూర్చి మార్పు నుండి నూతన నాయకత్వపు ప్రవక్త.

# పాఠము -4
# నాయకున్ని తయారుచేయుట

విద్యార్థుల యొద్దనుండి ఇంతకు ముందు పాఠము యొక్క ఎసైన్మెంట్ ను తరగతి ఉపాధ్యాయులు తీసుకోవలెను. చర్చించుటకు అతను కొన్ని పాఠ్యభాగములను ఎన్నుకొనవచ్చు.

ప్రతీ విద్యార్థి తాను గుర్తుండిన దానిలోనుండి అయిదు ప్రకటనల సారాంశమును వ్రాయవలెను. తరగతి నాయకుడు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయము వారికి కేటాయించవలెను. ఆతరువాత విద్యార్థుల బృందము ఆ ప్రకటనల ప్రాముఖ్యతను తెలిసికొనునట్లు క్లుప్తంగా వాటిని చర్చించుకొనవలెను.

ఎప్పుడైతే '?' గుర్తు కనిపిస్తుందో తరగతి నాయకుడు ఆ ప్రశ్నలకు జవాబులు చెప్పనివ్వండి.

ఇతరులను ప్రభావితం చేయుటలో ఏదో విధంగా ప్రతి ఒక్కరు నాయకులే. ఉదాహరణకు ప్రతీ తల్లిదండ్రులు వారి పిల్లలను నడిపిస్తుంటారు. ఈ కోర్సులోని పద్ధతులను చదువుతున్నప్పుడు సాధారణ నాయకత్వ స్థాయిలను తెలుసుకొనవచ్చు. ఏది ఏమైనా ఈ కోర్సు సాధారణ నాయకత్వమునకు మించి నాయకత్వపు పద్దతులు ఒక వ్యక్తి కలిగిఉండవలసినవి నేర్పిస్తుంది.

**శిక్షణ యొక్క ముప్పు :**

ఒక వ్యక్తి నాయకుడు అవుటకు వివిధ రకములైన కోరికలు కలిగి ఉండవచ్చు. సరియైన కోరిక అనేది సేవచేయాలి అనే కోరిక.

శిక్షణ అనేది జ్ఞానములోను. సామర్థ్యములోను ఇతరులకన్నా పైవారిగా ఉండేవారిగా చేయవచ్చు. విలువ పుచ్చుకొనుటలో ఇతరులకంటే గొప్పవాడు అని తప్పుగా అనుకొనవచ్చు. మరియు ఇతరులకన్నా తనను ప్రత్యేకముగా చూడాలి అనే ఆశ తనకు కలుగవచ్చు. తన స్థానమును గౌరవించుట మాత్రమే కాదు. తానే పెద్దవాడిని అనే ఆలోచనలో ఉండిపోయే ప్రమాదం ఉంది. అపోస్తులుడైన పౌలు ఈ విధంగా చెపుతున్నాడు "జ్ఞానము ఉప్పొంగజేయును" (1కొరిం. 8:1). అలాగని జ్ఞానము చెడ్డదని కాదు. చివరకు అది హానికలిగిస్తుంది అని కాదు. ఇక్కడ చెపుతున్న సందర్భం ఏమంటే జ్ఞానమును ప్రేమతో వాడే విధానము లేకుండుటను గూర్చి చెపుతుంది. శిక్షణ అనేది దేవుని రాజ్య విస్తరణకు ఎక్కువ ప్రభావంతో పని చేయుటకు

తోడ్పడుతుంది. కాని అది వినయముతో సేవించు కోరిక ఉండినప్పుడు మాత్రమే.

**నాయకునిగా మారుట :**

ఒక వ్యక్తి నాయకుడు ఎలా అవుతాడు? మనము మాట్లాడుతుంది స్థానమును గూర్చిమాత్రమే కాదు అని గుర్తుంచుకోవాలి. నాయకుడు అనేవాడు. అనేకులను వెంబడించునట్లు ప్రభావితం చేయువాడుగా ఉంటాడు. కొంతమంది సాధారణంగానే ఇతరులను ప్రభావితం చేయు సామర్థ్యంతోనే పుడుతుంటారు. వారు ప్రభావితం చేయువారు. వారు వెంటనే సమస్యలకు పరిష్కారమును చూపుతారు. మరియు ప్రజలు కూడా సహజంగానే అతనిని వెంబడిస్తుంటారు.ఎందుకంటే ఆ వ్యక్తిత్వాలు కలిగిఉన్నాడు. కొంతమంది అనుకుంటూ ఉంటారు కొంతమంది నాయకులుగా పుడుతుంటారు. మరికొందరు నాయకులుగా పుట్టరు. ఏది ఏమైనా నాయకులు అనేవారు వివిధ కారణాలను బట్టి తయారు చేయబడతారు.

ఒక ముసలి ఉక్రేనియన్ ప్రకారం, ఒక యౌవనస్తుడు ఒక యాజకుని యొద్దకు వెళ్ళి నేను 10.000 మందికి నాయకుడుగా ఉన్నట్లు కలవచ్చింది. ఇది నిజమేనా అని అడిగినాడు. అప్పుడు ఆ యాజకుడు ఆ 10.000 మంది నీవు నాయకుడుగా కలగనేవారు లేరు.

ఒక వ్యక్తి ఇవ్వబడిన కారణాలలో దేనిని బట్టి అయినా నాయకుడు అయి ఉండవచ్చు.ఏది ఏమైనా ఒక వ్యక్తి ఎక్కువ కాలం నాయకునిగా ఉండుటకు ఈ కారణాలు చాలు. ప్రభావ వంతమైన నాయకుడు ఎన్నో కారణాలు ఉండనక్కరలేదు.

**నాయకులుగా చేయుటకు వివిధ కారణాలు :**

1) స్పష్టమైన సహజ సిద్దమైన సామర్థ్యములు.

ఒక వ్యక్తి తాను ఎక్కడికి వెళ్ళినా తాను నాయకుని లక్షణాలతో నిశ్చలంగా ఉంటాడు. ఏది ఏమైనా తాను సృష్టించినదాని అంచనాల మేరకు తాను నెరవేర్చలేకపోయినట్లయితే తాను ఒడిపోయినట్లే. తాను ఇక నడిపించకూడదు. తాను సహజసిద్దమైన నాయకుని లక్షణాలు కలిగి ఉన్నప్పటికి తన పనిలో తాను ప్రభావవంతముగా పనిచేయాలి అంటే కొన్ని పద్ధతులు అనుసరించుట అవసరం.

2) సంక్షోబాలలో భాద్యత

అనేక మంది నాయకులు సమస్యలవిషయంలో భాద్యతను కలిగి ఉన్నట్లు కనపడతారు. గొప్ప సంక్షోబాలు నాయకున్ని బయలు పరచవచ్చు.సంక్షోబాలకు స్పందించుట అనేది పిలుపునుండి వస్తుంది. తాను పరీక్షించి ఫిర్యాదుకు వ్యతిరేకముగా ఉండి తాను కలిగి ఉండిన దానిని బట్టి మాత్రమే పరిష్కరించగలడు అని అనుకుంటాడు. గొప్ప సంక్షోబాలు

అనేవి నాయకునికి వచ్చే ఒక అవకాశము. ఆ సంక్షోబాలు వెళ్ళిపోయిన తరువాత సామర్థ్యము అనేది తన నాయకత్వమును పెంచుకొనుటకు అవసరమైనది. కొన్నిసార్లు మంచిగా నడిపించే వ్యక్తి కొన్ని కొన్ని సందర్భాలలో సంక్షోబాలను బట్టి సరిగా నడిపించలేదు.

3) దీర్ఘకాలిక బాధ్యతలు

కొన్ని సార్లు ఒక వ్యక్తి నాయకుడుగా ఉంటాడు. కారణం కొన్ని సంవత్సరాలుగా అతను నమ్మకస్తుడుగా ఉంటున్నాడు. ప్రజలు అతనిని నమ్ముతారు ఎందుకంటే అతను సంస్థకు నమ్మకస్తుడుగా ఉంటాడు.

4) నైపుణ్యతను సంపాదించినవాడు

ఒక వ్యక్తి ఒక ప్రత్యేక విషయంలో జ్ఞానమును. చాలా నైపుణ్యత సంపాదించినవాడు కాబట్టి అతను నాయకుడు అయి ఉండవచ్చు. అతను కొన్ని సందర్భాలలో కొన్ని సమస్యలను పరిష్కరించి ఉండవచ్చు.

5) నాయకుని నియమములు లేక పద్ధతులు నేర్చకొని ఉండుట.

ఒక వ్యక్తి నడిపించుటకు కొన్నిపద్ధతులు ఈ కోర్సులో నేర్చుకొని ఉంటాడు. ఏది ఏమైనా ఒక వ్యక్తికి సహజంగా కొంత సామర్థ్యము లేకపోతే శిక్షణ అనేది పరిపూర్ణత ఇవ్వలేదు.

**దైవీకమైన పిలుపు :**

దేవుడు కొందరిని అపోస్తులులుగాను. ప్రవక్తలనుగాను. కాపరులనుగాను. ఉ పదేశకులునుగాను.సువార్తికులునుగాను పిలిచినాడు ( ఎఫెస్సి.4:11). ప్రపంచములోని సమాజములు. దేవుడు మాత్రమే ఒకరిని హెచ్చించగలడు. ( కీర్త.75:7.దాని.2:21).

కొన్ని సార్లు దేవునియొక్క పిలుపు ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది. ఎప్పుడైతే ఒక వ్యక్తినిపిలుస్తాడో వాని సామర్థ్యములను చూసి కాదు. కాని దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చుకొనుటకు వ్యక్తులకు సామర్థ్యములను ఇస్తుంటాడు.

ప్రజలు ఎప్పుడైతే నాయకుడు ఒక విషయానికి అంకితం చేయబడి దేవుని చేత సహాయంపొందుచున్నప్పుడు. వారు నమ్ముచున్న దానిని బట్టి వారు అతనిని వెంబడిస్తుఉ ండవచ్చు. వారి యదార్ధతను ఉంచుకొనునట్లు పోటీతత్వమును. నమ్మకత్వమును మరియు వ్యక్తిత్వమును చూపిచుకొనుట అవసరం.

*పరిశుద్ధగ్రంధములో నాయకత్వమును ప్రారంబించిన కొంతమందిని చూద్దాం .*

**ప్రసిద్ధి చెందిన ప్రవక్త :**

ఏలియా తరువాత దేవుడు ఎలిషాను ఇశ్రాయేలీయులను నడిపించే ప్రవక్తగా ఎన్నుకున్నాడు. ఇది రాజులగ్రంథములో వ్రాయబడింది (1రాజు. 19:19-21 మరియు 2రాజులు 2:1-15).

దేవుని యొక్క పిలుపు స్పష్టంగా అతనిని నాయకునిగా చేసింది. ఏది ఏమైనా మరికొంత ప్రాముఖ్యమైన వివరణకూడా ఉన్నది. ఎలిషా కూడా తన పనిని విడచి దేవునిపనికి అంకితం చేసుకున్నాడు. ధనము అనేది దేవుని పిలుపుకన్నా ఎక్కువ ఏమి కాదు. గెహజీ ఎలిషాకు సహకారుడిగా ఉన్నప్పటికి ఆ తరువాత ఆ అవకాశమును ధనముపై ఆశను కలిగి ఉండుటను బట్టి పోగొట్టుకున్నాడు. (2రాజు. 5:20-27). ఎలిషా మాత్రం అనేక సంవత్సరాలుగా తన శిక్షణలో భాగముగా దేవుని సేవకుడిగా ఉండుటకు ఇష్టపడినాడు. తనకు ఇష్టములేకుండా తన సేవలో విజయం సాదించేవాడే కాదు. ముందున్న ప్రవక్త దేవుని శక్తిచేత ఆశ్చర్యమైన కార్యములు చేసినాడని ఎలిషాకు తెలుసు. అతను దేవుని శక్తిచేత 3సం॥రాలు వానకురియకుండా చేసినాడు. రాజు మరియు రాణి యొక్క మరణమును ముందుగానే ఎరిగియున్నాడు. అతను ఆకాశమునుండి అగ్ని కోసం ప్రార్ధించగా అది జరిగింది. మరియు మానవ పద్దతులలో శిక్షణ పొందకుండా తన భవిష్తత్తులోని భాద్యతలను నెరవేర్చలేడని తనకి తెలుసు. తన విజయానికి దేవుని ఆత్మ యొక్క అభిషేకము అవసరమని తనకు తెలుసు కాబట్టి దానిని ఇవ్వమని అడిగినాడు.

దేవుని చేత ఎలియా కొనిపోబడినపుడు. ఎలియా యొక్క దుప్పటిని ఎలిషా తీసుకొని నీటిపై కొట్టి ఎలియా దేవుడు ఎక్కడ అని చెప్పినాడు. మిగిన యువ ప్రవక్తలు నూతన నాయకుని యొక్క పరిచర్య దేవుని శక్తితో ఉన్నదో లేదో చూస్తున్నారు. ఏది యేమైనా దేవుని శక్తి అంత సులువుగా బదిలీ కాదు. విశ్వాసము లేకుండా నూతన నాయకులు మానవ పద్దతుల ద్వారా దేవుని శక్తిని అనుభవించలేరు.

**విమోచకుడు :**

గిద్యోను తన దేశములో లేక తన గోత్రములో నాయకుడు కాదు. తన దేశములో పంట వచ్చు సమయానికి అది దొంగిలించబడుతుంది. గిద్యోనుకు పరిస్థితులను మార్చు అవగాహనలేదు. దేవుని వర్తమానికుడు అతని యొద్దకు వచ్చు సమయానికి తాను తన ఆహారము దాయుచూ ఉన్నాడు. అతను నాయకునికి ఉండకూడని లక్షణాలతో తన పరిస్థితులను ఏదోవిదంగా గడిపివేయుటకు ప్రయత్నిస్తున్నాడు.దేవుడు తనను ఎన్నుకున్నందుకు గిద్యోను ఎంతో ఆశ్చర్యపోయినాడు. మరియు దానిని నిర్ధారించుకొనుటకు ఎన్నో ఆధారాలు అడిగినాడు.

దేవుడు గిద్యోనును బలాఢ్యుడా అని పిలచినాడు ఎందుకంటే దేవునికి తెలుసు గిద్యోను దీనిని చేయగలడని. న్యాయాదిపతులలో గిద్యోను చరిత్రను చూడవచ్చు. తాను విగ్రహాలను పగులగొట్టి దేవునికి బలి యిచ్చుటను బట్టి గిద్యోను దేవునికి లోబడినాడు. అది తన జీవితానికి ఎంతో ఇబ్బందిని కలుగజేసినప్పటికి. అతని కార్యములు ఆ సమయములో మతపరమైన ఉజ్జీవమును దేశములో తీసుకొనిరాలేదు. కాని ప్రజలు ఆ విగ్రహాలలో శక్తి లేదని తెలిసికొనునట్లు చేసింది.

గిద్యోను పూర్తిగా దేవునిపై ఆధారపడినాడు. చివరకు సైన్యమును దేవుని నడిపింపును బట్టి తాను దేవునిపై ఆధారపడినాడని అర్ధమౌతుంది. ఒక అసాధారణమైన విధానములో యుద్ధమును జరిగించగా దేవుడు అతనికి గొప్ప విజయమిచ్చినాడు.

గిద్యోను విజయమును సాధించిన తరువాత. అతను ప్రజలు దేవునిని సేవించుటకు నడిపించుటలో విఫలమైనాడు. కాని తిరిగి మరలా విగ్రహారాదనకు మళ్లినారు.

**తిరిగి కట్టువాడు :**

నెహెమ్యా యూదుడై తన గృహమునకు దూరముగా ఉన్నాడు. అతను బబులోను రాజుకు పనిచేసినాడు. నెహెమ్యా యెరుషలేము యొక్క పరిస్థితిని గూర్చి విన్నాడు. ఆ పట్టణము ఎన్నో రోజుల క్రితం పట్టబడినది. కొంత మంది పేదప్రజలు మాత్రమే దానిలో నివసించుచున్నారు. గోడలు కూలిపోయినాయి. ఆ సమయంలో అక్రమణదారుల దయ మీద జీవిస్తున్నారు. ఆ సమయములో నెహెమ్యా దాని విషయమై వ్యక్తిగత భాధ్యతగా తీసుకున్నాడు. గోడలు కూల్చివేసినారని అనేక మంది విని ఏడ్చినారు గాని ఎలాంటి స్పందన వారికి లేకపోయింది. ఎందుకంటే వారు ఆ పరిస్దితులను మార్పుకొరకు వారు ఎదురు చూడలేదు. ఒక నాయకుడు ఆ పరిస్థితులను మార్చగలను అనే నిశ్చయతను కలిగి యుండినాడు. ఎందుకంటే అతను చేయగలడు. అతడు తప్పక చేయాలని తనకు తెలుసు. పట్టణము తిరిగి కట్టబడుటకు ముందు ప్రజలు తిరిగి కట్టబడాలి. దేవుడే ఆకారమును ఇచ్చువాడు కట్టువాడు. ఆ ప్రణాళికకు పాపపు పారిపోయింది. పశ్చాత్తాపము తిరిగిదేవుని యొద్దకు ఈ ప్రణాళిక పనిచేస్తుంది.

నెహెమ్యా దేవునిని ఈ విషయమై కలుగజేసుకొనమని ప్రార్ధనచేసినాడు. క్రైస్తవ నాయకుని ఆదారము మానవునిపై కాదు. నెహెమ్యాకు తెలుసు తిరిగి కట్టుట అనేది మానవుని ప్రయత్నమును బట్టి కాదు అని. దేవుడు కలుగజేసుకున్నట్లయితే విజయము సాధ్యమవుతుంది. దేవుడు కలుగజేచుకొనుట అనేది అప్పటి పరిస్థితులకు దేవుని చిత్తమేమిటో

కూడా అర్ధమౌతుంది. క్రైస్తవనాయకుడు తన దర్శనాన్ని ప్రపంచము ఇముడ్చుకొనుటకు కాదు గాని దేవుని ప్రణాళిక లేక దర్శనములో ఉండటకు ఇష్టపడతాడు.

దేవుడు ప్రత్యేకమైన అవకాశమును ఇచ్చినాడు. నెహెమ్యాకు ఉన్న సమస్య విషయమై రాజు ఎంతో ఆసక్తిని కనపరచాడు. సహాయము చేయుటకు శక్తిగలవారు కావాలి అనేది కాదు కావలసినది. దేవు తన లక్ష్యాన్ని మనము చేరుకొనుటకు దేవుడు మనకు మరియొక అవకాశమును ఇచ్చినాడు.

మరికొంత మందికి ఈ దర్శనమును పంచుకున్నాడు. నెహమ్యా యెరుషలేముకు వచ్చి తన దర్శనాన్ని అక్కడి నాయకులతో పంచుకున్నాడు. ఈ దర్శనము ఒక్క వ్యక్తితో ప్రారంభమైది. కాని ఇతరులు కూడా దీనిని పంచుకొనుటకు త్వరపడినారు. ప్రతి ఒక్కరూ వెంటనే తన దర్శనాన్ని అర్థంచేసుకుంటారని నాయకుడు అనుకోకూడదు. మొదట కొందరి సహకారముతో అది మొదలవుతుంది.

తన దర్శనమును పంచుకొనుటకు కొంతమంది కావలెను. లేనట్లయితే నాయకుడు ఎవరిని నడిపించనట్లే.సమర్పణ కలిగిన బృందము ద్వారా మాత్రమే దర్శనమును తమదిగా భావించగలరు. తమది అని అనుకొనుట అంటే దర్శనమునకు అందరూ అంగీకరించుట జరింగించుట కాదు. అందరూ ఇది తమది అని భావించాలి.

వారు విశ్వాసముతో ఒక బృందాన్ని ఏర్పరచినారు. కలసి జీవిచుట ఎలాగో తెలుసుకొన్నారు. ఒకరికొకరు బలపరచుకున్నారు. దర్శనవిషయంలో నమ్మకస్తులుగా ఉన్నారు.

నిజానికి ఈ సమస్యకు ఏ భాద్యతలేకుడానే తన బాధ్యతగా తీసుకొని నాయకుడుగా నెహెమ్యా ఒక మాదిరిని చూపిస్తున్నాడు. అతను స్థానం దగ్గరనుండి మొదలు పెట్టలేదు. కాని మార్పుకోసం ఆసక్తి కలిగి ప్రారంబించినాడు.

**మొదటి రాజు :**

సౌలు ఇశ్రాయేలీయులకు మొదటిరాజు. అతను తన ముందున్న రాజును అనుసరించి నడువలేదు. తనకు ఏ విదంగా పాలించే అనుభవము మాదిరి తనకు లేదు. ఎప్పుడైతే తాను ఎన్నుకోబడ్డాడో తనకు ఎలాంటి సైన్యములేదు. ఎలాంటి ప్రభుత్వము లేదు. అనుభవము కలిగి మంచిగా తీర్పును ఇచ్చే న్యాయాదిపతులు లేరు. ప్రభుత్వంలో పనిచేయువారు లేరు. అధికారులు లేరు. ప్రభుత్వము ఖర్చుచేయుటకు ఏలాంటి పన్నుతో కూడిన రుసుమము లేదు. రాజుగా ఎన్నుకొనబడిన తరువాత. ఒక వ్యవసాయకునిగా పనిచేయుటకు ఎలాగు

పనిచేయాలో తెలియజేయబడలేదు. ఒక క్లిష్టపరిస్థితి వచ్చింది. ఇశ్రాయేలీయులను అసహించుకొనే రాజ్యము ఈ రాజ్యముపైకి దండెత్తి వస్తుంది. ఈ వార్త అందరికి ప్రాకింది. కాని ఈ వార్తను క్రొత్తరాజుకు చెప్పుటకు ఆ స్థలమునకు ఎవరూ వెళ్లలేదు. ఎందుకంటే ఆ ప్రజలు తనను ఏదో చేయాలి అని అనుకోవటం లేదు. సౌలు తాను ఇంటికి రాబోయే ఆ రోజు సాయంత్రం యుద్ధ వార్త తెలియవచ్చింది.

సౌలు బలముతో కార్యముల విషయమై నిర్ణయము తీసుకున్నాడు. అతను ఎద్దులు ఉన్న ప్రతీ ఇశ్రాయేలు గోత్రముల స్థలముల హెచ్చరికను పంపినాడు. ఊహించండి నడిచే ఒక వర్తమానికుడు ప్రతీ గోత్రము ప్రధానియొద్దకు వస్తున్నాడు. తాను రక్తముతో ఉన్న ఎద్దుయొక్క కాలును విసరి ఈ విధంగా చెపుతున్నాడు. నేను రాజైన సౌలు యొద్దనుండి ఒక వర్తమానమును తీసుకొచ్చాను. ఇప్పుడున్న అత్యవసర పరిస్థితిలో సహాయము చేయుటకు రాకపోయినట్లయితే మీరు ఈ విధంగానే మారుతారు అని హెచ్చరించినాడు. అప్పుడు వేలమంది వచ్చినారు. విజయము సొంతమైంది. ఆ సమయములో సౌలు రాజు మంచి స్థిరమైన రాజుగా ఉన్నాడు.

సౌలు స్థానముతో ఉన్న నాయకునికి ఒక ఉదాహరణగా ఉన్నాడు. నిజానికి అతను రాజుగా ఉండాలని అనుకోలేదు. కాని తనకు స్థానము ఉన్నందున తాను బాధ్యతగా బావించినాడు.

**? గిద్యోను పరిస్థితికి సౌలు పరిస్థితికి తేడా ఏమిటి?**

**పని చేయు శక్తిగల నాయకుని ఉండు లక్షణాలు ఏమిటి?**

నీకు నీవు పనిచేయు శక్తిగల నాయకునిగా ఏ విధంగా అంచనా వేసుకొనగలవు? పనిచేయుటకు శక్తిగల నాయకుడు కొన్ని లక్షణాలు కలిగి ఉంటాడు. నీవు ఈ క్రింది ఇవ్వబడిన విషయాలలో బలహీనుడవైనట్లయితే. దేవుని సహాయముతో నీకు బలము పొందుకొనవచ్చు. నీవు పూర్తిగా ఇవి అన్నియూ కలిగి లేనట్లయితే నీ నాయకత్వం చాలా బలహీనముగా ఉన్నట్లు.

1) తాను ఎరిగిన వ్యక్తులను ప్రభావితం చేయగలిగి ఉంటాడు. 2) వ్యక్తిగత క్రమ శిక్షణ కలిగి ఉంటాడు. 3) ముందున్న బాధ్యతలను నెరవేర్చినవాడిగా ఉంటాడు. 4) ప్రజలతో మంచి సంబంధాన్ని కలిగి ఉంటాడు. 5) సమస్యలను పరిష్కరించువాడిగా ఉంటాడు. 6) ప్రస్తుత పరిస్థితులను బట్టి తృప్తి చెందడు. 7) పెద్ద దర్శనమును కలిగి ఉంటాడు. 8) ఒత్తిడిని తట్టుకోగలడు. 9) మంచి వైఖరిని (మంచిగా ఆలోచించే విధానం) కలిగి

ఉంటాడు. 10) ప్రజలను అర్థం చేసుకుంటాడు. 11) వ్యక్తిగత సమస్యలకు బలహీనుడుగా మారిపోడు. 12) నూతన బాధ్యతలు తీసుకొనుటకు ఇష్టపడుతుంటాడు. 13) కోపమును తనపై విజయము పొందనివ్వడు. 14) మార్పును తీసుకువచ్చుటకు ఇష్టపడుతుంటాడు. 15) నిజాయితిని కలిగి ఉంటాడు. 16) దేవునికి ఎల్లప్పుడూ దగ్గర అవుతుంటాడు. 17) తరువాత ఏమి జరగాలో ఆలోచిస్తుంటాడు. 18) నేర్చుకొను సామర్థ్యమును కలిగి ఉంటాడు. మరియు నేర్చుకొనుచూనే ఉంటాడు. 19) ప్రజలను ఆకర్షించే ప్రవర్తనను కలిగి ఉంటాడు. 20) ధృడమైన విశ్వాసమును కలిగి ఉంటాడు. 21) ఇతరులను సేవించుటకు ఇష్టపడుతుంటాడు. 22) నిరుత్సాహమునుండి తిరిగి దైర్యమును తెచ్చుకుంటాడు. 23) చొరవ తీసుకుంటాడు. 24) విధేయతను కలిగి ఉంటాడు.

మొదలౌతుంది

నీవు పని చేయుచున్న సంస్థలో నీవు మొదటి నాయకుడవు కాకపోతే ఏమిటి?

ఈ పాఠములో నీవు నేర్చుకొనుచున్న పద్ధతులనుండి తన సంస్థలో నాయకునికి హద్దులు కలిగి ఉంటే ఏమిటి?

కొన్ని సార్లు యౌవనస్తుడైన, ఎదుగుతూ ఉన్న ఒక నాయకుడు తనకు తెలిసిన పద్ధతులను పాటించలేకపోయినప్పుడు చాలా విసుగు చెందుతుంటాడు. తన సామర్థ్యమునకు హద్దులు పెడుతున్నట్లు తాను భావిస్తుంటాడు. కారణం తాను అధికారస్థానంలో లేడు కాబట్టి. నాయకత్వమును కోరుకునే వ్యక్తి. తన పద్ధతులను పాటించుటకు అధికారముతో కూడిన స్థానముగూర్చి ఎదురుచూడకూడదు. తన భాధ్యతలు నెరవేర్చుకొనుటకు తనకు తెలిసిన నియమములను అమలు చేయాలి. ఇతరులు తనపై కలిగిఉన్న నమ్మకమును కట్టుకోవాలి. జ్ఞానమును ఎదిగింపజేసుకొనుట. సామర్థ్యములకు పదును పెట్టుట. భాద్యతలను నెరవేర్చువిషయములో ఆసక్తిని కనపరచుట. తన సొంత లాభము కొరకు కాక సంస్థయొక్క ప్రయోజనంకొరకు పనిచేయవలెనతివి అన్నియూ ఇతరులను మరియు తన పైవారిని ప్రభావితం చేయుట ద్వారా జరుగుతాయి. నాయకుడు అనేవాడు ప్రభావముతో కూడిన వాడని జ్ఞాపకముంచుకోవాలి. అధికారికంగా నీకు ఒక స్థాయిలో లేనప్పటికి అనేక విషయాలు నీ యొక్క ప్రభావమును పెంచుతాయి.

నీవు నాయకుడనిపించకొనుటకు ఒక సంస్థను ఏర్పాటుచేయుటకు తొందరపడకూడదు. నీవు ఉన్న చోటనే ఎంతో చేయుటకు ఉన్నది.

నీ స్థానం ఏదైనప్పటికి నీ దగ్గర ఉన్నవారిని ప్రోత్సహిస్తూ వారిపై దృష్టి నిలుపవచ్చు.

మొదట నాయకులు అన బడినవారు బృందములో సభ్యులు. ఒక సంస్థలో ఇది నామకార్ధంగా జరుగుతూ ఉండవచ్చు. లేక నీ సంబందంను సహాయమును పొగిడే వారు జరిగించవచ్చు.సంస్థ లోపలగాని బయటగాని నడిపిచువారి కోసం వెతకాలి. చాలా మంది నాయకులు తమ జ్ఞానమును అడిగి పంచుకొనుటకు ఇష్టపడుతుంటారు. నీవు ఒక ప్రత్యేకమైన విషయాలలో నాయకత్వమును వహించవచ్చు. పైవారుగా ఉండువారు అన్నిటిలో పరిపూర్ణ మాదిరిగా ఉండాలి అని లేదు. మీ పైన ఉన్నవాడు నీకన్నా చిన్నవాడై కొన్ని విషయాలలో మంచి నేర్పరితనము కలిగినవాడై ఉండవచ్చు.

ఈ పాఠముద్వారా విద్యార్ధులు ఏవిధమైన మార్పును కోరుకుంటున్నారో లేక వారి లక్ష్యముల విషయములో ఏవిధమైన మార్పును కోరుకుంటున్నారో వారిని పంచుకోనివ్వండి.

ఈ పాఠము రెండు విధములైన విషయములను తెలుపుతుంది: “వివిధ రకములైన కారణములు నాయకుడు అవుటకు తోడ్పడుతుంది”.మరియు “మంచి నాయకుని లక్షణాలు”. ఈ విషయాలను ప్రతీ విద్యార్ధి చదివి తరువాత పాఠములోనికి వెళ్ళుటకు ముందు వారికి గుర్తుఉన్నవాటిని వ్రాయమని చెప్పవలెను.

*ఎసైన్మెంట్ ఎ: ఈ పాఠములోనుండి నీ జీవితాన్ని మార్చే కొన్ని విషయాలను క్లుప్తంగా వ్రాయవలెను. అది ఎందుకు ప్రాముఖ్యమో వివరించవలెను. అది ఏమంచి చేయగలదు. దీనిని తెలుసుకొనకపోవటం వలన కలుగు నష్టం ఏమిటి?*

*ఎసైన్మెంట్ బి: నీ సొంత జీవితానికి ఈ పద్ధతులు లేక నియమాలు ఏవిధంగా అన్వయిస్తావో వివరించుము. నీ లక్ష్యాలను ఈ పాఠము ఏవిధంగా మార్చగలదు. నీ చర్యలను మార్చుకొనుటకు ఏవిధంగా ప్రణాళికను కలిగి ఉంటావు?*

*ఎసైన్మెంట్ సి: తరువాత భాగములోకి ఎళ్ళబోయే ముందు యోహాను.13: 1-17 వచనాలు చదువ వలెను. ఈ భాగము మనకు నాయకత్వమునుగూర్చి ఏమి చెపుతుందో వ్రాయవలెను.*

## పాఠము -5

# సేవా నాయకత్వము

విద్యార్థుల యొద్దనుండి ఇంతకు ముందు పాఠము యొక్క ఎసైన్మెంట్ ను తరగతి ఉపాధ్యాయులు తీసుకోవలెను. చర్చించుటకు అతను కొన్ని పాఠ్యభాగములను ఎన్నుకొనవచ్చు.

ప్రతీ విద్యార్థి తాను గుర్తుండిన దానిలోనుండి కొన్ని ప్రకటనల సారాంశమును వ్రాయవలెను. ఎప్పుడైతే ?

వివిధ కారణాలను బట్టి నాయకులు తయారుచేయబడతారు. మరియు మంచినాయకుని లక్షణాలు. వ్యక్తిగతంగా వీటిలోనుండి వారు ఎంత వరకు వ్రాయగలుగుతారో వ్రాయనివ్వండి. ఎక్కువ గుర్తు ఉంచుకున్నవారిని ఆజ్ఞ ఇస్తూ ఒకరి ఒకరు సహాయము చేసుకోనివ్వండి.

ఎప్పుడైతే '?' గుర్తు కనిపిస్తుందో తరగతి నాయకుడు ఆ ప్రశ్నలకు జవాబులు చెప్పనివ్వండి.

**గొప్ప నాయకత్వము యొక్క మాదిరి :**

పస్కా పండుగ సందర్భముగా యేసుప్రభువు తన శిష్యులతో చివరిగా బోజనము చేసినాడు. ఇది రాత్రిభోజన సమయములో సేవకులు తమ అతిధుల పాదములు కడుగుట అనేది ఒక అచారముగా ఉండేది. ఈ పని సేవకులలో అతి తక్కువ స్థాయిలో ఉన్నవారు చేస్తారు. ఈ భోజనములో యేసుప్రభువు మరియు అతని శిష్యులు మాత్రమే ఉన్నారు. మొదటిలో ఎవరూకూడా పాదములు కడిగే పనిచేయలేదు. ఏ శిష్యుడు తమకు తాముగా ఈ పనిచేయుటకు

ముందుకు రాలేదు. కారణం ఎవరూకూడా సేవకునిగా ఉండుటకు ఇష్టపడలేదు. ప్రతీ ఒక్కరూ క్రొత్తరాజ్యములో ఒక మంచిస్థాయి కోసము ఎదురుచూచువారే!

మనము ఈ విధంగా ఊహించుకుందాము– పేతురు మెల్లగా ఎవరో ఒకరు పాదములు కడగాలి అని యోహానుతో అని ఉండవచ్చు అని అనుకుందాం! నీవు చేయి నేను మాత్రం చేయనని చెప్పిఉండవచ్చు. ఎవరూ సేవకుని యొక్క పాత్రను తీసుకొనుటకు ఇష్టపడలేదు. భోజనము చివరిలో యేసుప్రభువు లేచి నీరును మరియు పైవస్త్రము తీసికొని పని ప్రారంబించినాడు. తప్పకుండా శిష్యులు సిగ్గుపడి ఉండవచ్చు. పేతురు మొదటిగా తిరస్కరిస్తూ ఈ విధంగా అన్నాడు నీవు ఎన్నడూ నాకాళ్ళు కడుగరాదు. ఈ పని నీకు తగదు. వెంటనే

యేసుప్రభువు ఈ విధంగా బదులిచ్చినాడు. నేను నిన్ను కడుగని ఎడల నాతో నీకు పాలు లేదనెను. తాను ఈ తక్కువ పనితో తన అవతారములోని ఉద్దేశాన్ని తెలియజేయుచున్నాడు. ఒకసారి యేసుప్రభువు ఈ విధంగా అన్నాడు. మనుష్యకుమారుడు

సేవ చేయించుకొనుటకు రాలేదుగాని సేవచేయుటకు అనేకులకు క్రయదనముగా తన ప్రాణమును ఇచ్చుటకు వచ్చెను అని చెప్పినాడు.(మత్త.20:28). తన సేవ తన మరణము విషయములో కూడా అనేక సేవాకార్యక్రమాల విషయములో మరి ముఖ్యముగా పాదములు కడిగే విషయంలో కూడా తెలియజేయబడుతుంది. యేసుప్రభువుని సేవ ఎవరరైతే అంగీకరించరో వారు ఆయన రాజ్యములో పాలిభాగస్తులు కారు. ఆ తరువాత యేసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు దీనిని నేను వివరిస్తాను. లోకము సేవ చేయించుకొనుటను కోరుకుంటుంది. నిజమైన నాయకత్వము యొక్క లక్షణము అందరికి సేవచేయుట. ఏ వ్యక్తి అయితే ఇతరుల అవసరాలను గమనిస్తూ వాటిని తీర్చుటకు మార్గాలను వెదకుతారో తానే నాయకుడిగా మారుతాడు. ప్రజలు తమ గురించి శ్రద్ద తీసుకొనువారి కొరకు మరియు తమను నడిపించుచూ తమ అవసరాలను తీర్చువారికొరకు ఎదురుచూస్తున్నారు. వారి కొరకే తన అధికారాన్ని ఉపయోగించు వానికే అధికారం ఇచ్చుటకు ప్రజలు చూస్తున్నారు. ఒక సైనిక బృందము మొద్దులతో ఒక ఇల్లును నిర్మించుచున్నారు. వారు ఒక బరువైన మొద్దును ఎత్తుటకు చాలా కష్టపడుతున్నారు. మరియు వారి అధికారు వారిపై మండి పడుతున్నాడు. ఒక వ్యక్తి ఆ త్రోవను వెళుతూ దానిని చూచుటకు ఆగి ఆ అధికారితో ఈవిధంగా అన్నాడు. నీవు ఎందుకు వారికి సహాయము చేయకూడదు? అప్పుడు ఆ అధికారి ఆ సలహాకు నేను అధికారిని అని అతని మీద కోపపడినాడు. అప్పుడు ఆ వ్యక్తి ఆ మొద్దును ఎత్తుటకు వెళ్ళి వారికి సహాయము చేసినాడు. అప్పుడు తన కోటును విప్పి తన యూనిఫామును చూపించినాడు. ఆయన ఈ వ్యక్తికన్నా పైఅదికారియైన జార్జ్ విషింగ్టన్ ఆతరువాత అతను అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ప్రెసిడెంట్ అయినాడు.

లోకరీతిగా కూడా మనము గమనించినట్లయితే పై స్థాయిలోకి వెళ్ళుటకు నాయకులు సేవ మరియు నడిపిస్తుంటారు.దీనిని గుర్తించుటకు వారి స్థాయికి తగిన పేర్లును బట్టి తెలుసుకోవచ్చు. ఉదాహరణకు బ్రిటన్ గవర్నమెంట్ లో అతి పెద్ద స్ధానము ఏమనగా ప్రధానమంత్రి. దీని అర్ధం మొదటి సేవకుడు. చరిత్రలోని

గొప్ప గొప్ప నాయకులందరూ ప్రజలకు అవసరాల విషయమె సేవలు చేసినవారే! ప్రపంచములోని నాయకులు ఎల్లప్పుడూ సరియైన ఉద్దేశములతో సేవచేయరు. కాని

యేసుప్రభువును వెంబడించువారు మాత్రం తప్పక సేవచేయుటకు నియమింపబడినవారు.

ఒక కాలేజి అధికారి తన ఆఫీసుకు వెళుతున్నప్పుడు తన యొద్ద కొన్ని సంచులు తీసుకు వెళ్ళుటకు ఉన్నాయి, కాబట్టి ఒక విద్యార్ధిని సహాయం కోసం అడిగినాడు. అప్పుడు ఆ విద్యార్ధి ఈ విధంగా అన్నాడు “నేను సేవకుడును కాదు”. వేరే విద్యార్ధి దగ్గరగా ఉండి ఈవిధంగా అన్నాడు నేను సహాయం చేస్తాను. నేను సేవకుడ్నే అని అన్నాడు. కొన్ని సంవత్సరాల తరువాత ఈ రెండవ వ్యక్తి ఆ కాలేజీకే ప్రసిడెంట్ అయినాడు.

సేవా నాయకత్వం అంటే ఏమిటి? ఇక్కడ ఒక సులభమైన నిర్వచనము నడిపించబడిన వారి నిమిత్తమై నడిపించుట. 1పేతురు 5:1-4 ని చూడండి. పరిచర్య నాయకత్వమును ఏవిధంగా అన్వయించుకొనవచ్చు.?

**నడిపించుట అంటే వారు నీకు సేవచేయరు :**

సాధారణంగా నా అనుభవమును బట్టి చెపుతున్నాను. నిజమైన సంస్థల నాయకులందరూ సేవా నాయకత్వం కలవారే! వారు ఎంతో వినయము గలవారు. మర్యాదస్తులు. ఎంతో శ్రద్దవహించువారు మరియు గురికలిగినవారు. కొన్ని సంఘటనలను అంగీకరించుటకు సాధారణంగా కొంత మంది ప్రజలు తమ అధికారాన్ని లేక స్థాయిని ప్రక్కనపెడతారు. వారి నైతిక అధికారం ఎక్కువ అవుతుంది. ఎందుకంటే వారు వారి అహంకారాన్ని ప్రక్కనపెట్టి దానికి బదులు కారణంను, గ్రహించుటను, దయను, కనికరమును మరియు నమ్మకమును కలిగి ఉంటారు.

ఒక వ్యక్తి తన కుక్క చేస్తున్న మంచునులాగే పనిని గూర్చి ఈ విధంగా చెప్పుచున్నాడు. కొన్ని కుక్కలు ముందంజలో ఉన్నాయి. అవి వాటి కణాలను బట్టి అవి ఎంతో బలముగాను చురుకుగాను జ్ఞానముతో ఉన్నాయి. ఆ తరువాత కుక్క ఒక నాయకుడిగా మారిన తరువాత అతను ఏ కవచమును కలిగి ఉండనక్కరలేదు. ఇక్కడ సమస్య ఏమిటంటే కుక్కకు ముసలితనము వచ్చేసరికి అది ముందంజలో ఉండలేకపోతుంది. వేరే స్థానములో సేవచేయగలుగుతుంది. కాని అది తిరస్కరిస్తుంది. కొన్ని సార్లు అవి ముసలివి అయినందున మరియు వేరే స్థానములో పనిచేయుటకు అంగీకరించనందున వాటి అధికారి వాటిని చంపివేస్తాడు.

**మాదిరి (ఫిలిప్పీయులు) :**

అపోస్తులుడైన పౌలు నాయకులను తయారుచేయుటలో మరియు వారిని ఎదిగించుటలో దృష్టిని నిలిపినాడు. తాను అనేక స్దలాలలో పరిచర్యను ప్రారంభించినాడు. కాని అతనికి తెలుసు నాయకులు లేకుండా ఈ పరిచర్య విస్తరించదు. వ్యాపించదు మరియు

కొనసాగింపబడదు అని. (పిలిప్పి. 2:19-21) వచనాలను పరిశీలిద్దాం!!

**? పరిచర్య భాధ్యతను అప్పగించుటకు పౌలు భక్తునికి ఎందుకు వ్యక్తులు తక్కువ అయినారు?**

కొన్ని సార్లు పరిచర్య భాద్యతను అప్పగించుటకు పౌలుకు వ్యక్తులు కరువైపోయినారు. కారణం - ప్రజలు తమ సొంత లాభాల విషయంలోనే ఆసక్తి చూపిస్తూ వచ్చారు. ఈ ప్రజలు ఏదో ఒక సంఘ విషయాలలో సహాయపడుచున్నారు. కాని వారు సేవకులుగా పనిచేయుటకు నమ్మకస్తులుగా లేరు. ఈ సమస్య బాధ్యతగా ఉండవలసిన విషయాలలో ఉపయోగంలేని వారిగా చేసింది.

తమ లాభముకొరకు ఎలాంటి ఉద్దేశము లేక పనిచేసిన అనేక మంది ప్రజలను గూర్చి ఫిలిప్పి పత్రికలో చెప్పబడింది.

(2:25-30) ఎపఫ్రోదితు తనకు అనారోగ్యము కలిగేంతగా ప్రభువు పరిచర్యలో కష్టపడినాడు. మరియు ఆయన ప్రాణాపాయ స్థితి వరకు వెళ్ళినాడు. పౌలు తనను గూర్చి ఈ విధంగా చెప్పినాడు ఈలాంటి దైవభక్తి గలవారిని మనము ప్రసంసించవలసి యున్నది అన్నాడు. అలాగని మన ఆరోగ్యములను గూర్చి పట్టించుకోవద్దు అని కాదు. కాని అతని భక్తి తన సంఘములో ఉన్నవారికందరికి ఒక మాదిరిగా ఉంచింది. పౌలు ఈవిధంగా అన్నాడు తాను ఎలాంటి లాభమును ఆశించక తనకు తానే దేవునిని సేవించుటకు సమర్పించుకొనినాడు. (2:19-22) మరియు పౌలు ఈ విధంగా అన్నాడు. తిమోతి కూడా ఈ విలువలనే కలిగి ఉన్నాడు అని.

ఈ పత్రికలో అంతిమ మాదిరిగా యేసుప్రభువును చూపించినాడు. (2:5-8) తాను పొందదగిన ఘనతను పొందుకొనుటకు చూడలేదు. కాని తన స్థాయిని ప్రక్కన పెట్టి సేవకునిగా దిగివచ్చినాడు. మరణమునకు తన్నుతాను పూర్తిగా సమర్పించుకున్నాడు.

గెహజీ ఇశ్రాయేలీయులలో ఘనత వహించిన ప్రవక్తయైన ఎలిషా యొక్క సేవకుడు. ఒక వేళ అతను ఎలిషా స్దానంలో వేరే వారిని ఉంచాలనుకున్నాడేమో. ఎందుకంటే ఎలిషాకు ముందు ఎలియా సేవచేసినాడు కాబట్టి.

ఎప్పుడైతే నయమాను స్వస్థపడి చాలా డబ్బును ఇచ్చుటకు ప్రయత్నించినాడో. అప్పుడు ఎలిషా తిరస్కరించినాడు. గెహజీ విసుకు చెందినాడు. ఎందుకంటే అంత డబ్బును వారు పొందుకోలేకపోతున్నారు. అప్పుడు అతను రహస్యముగా నయమాను వెంట వెళ్ళి ఆ డబ్బులో కొంతభాగమును తెచ్చుకొన్నాడు. ఎలిషా అతనితో ఈ విధంగా చెప్పినాడు. అతను పరిచర్య

మీద కాక డబ్బు మీదనే దృష్టి ఉంచినాడు. (2రాజు. 5:26) గెహజీ. నాయమానుకు వచ్చిన కుష్టును పొందుకున్నాడు. మరియు తాను ప్రవక్త కాలేకపోయినాడు.

కొంత మంది పరిచర్యలోకి తమ వ్యక్తిగత విజయము కోసం వస్తారు. పరిచర్య అనేది నాయకత్వపు స్థాయిని పొందుకొనుటకు అవకాశం ఇస్తుంది అని అంటారు. వారు ఎవరికి లోబడరు. వ్యక్తిగత ఇష్టము మరియు దేవుని ప్రేమకొరకు వెంబడించుటకు బదులు తమ సొంత ఇష్టములను వెంబడిస్తూ వారి సేవ వారు చేసుకుంటారు.

సేవచేయు కోరిక ప్రజలకు సేవచేయుట ద్వారా దేవునికి సేవచేస్తున్నాము అనే ఆలోచన ద్వార కలగాలి. ఈలాంటి ఉద్దేశము కలిగిన వారు సేవచేయుటను మంచి అవకాశముగా భావిస్తారు. (1తిమో. 3:1). దేవుడు అతనిని మంచిస్థాయిలోకి తీసుకువెళు తుంటారు. తాను విజయంపొందుటకు కలిగి ఉండే ఆసక్తి దేవునికి నమ్మకస్తుడుగా ఉ ండుటకు ఆసక్తి కలిగిఉంటాడు. దేవునికి పూర్తిగా సమర్పించుట అనేది వినయమును కనపరుస్తుంది. దేవునితో వినయముతోకూడిన సంబంధంను కలిగి ఉండకపోతే మనము సరియైన రీతిలో దేవుని ఘనపరచలేము.

ఎందుకంటే దేవునియందు భయభక్తులు కలిగి ఉండుట వినయమునకు సూచన. దేవుని యందు భయభక్తులు కలిగి ఉండుట అనగా.....

1. దేవుడు మహిమపరచబడునట్లు నేను దేవుని శక్తి మీద ఆధారపడుతున్నాను.

2. దేవునిని గాక నా సామర్థ్యము వలన నాకు ఘనత కలిగినట్లయితే నాకు సంతోషముండదు.

3. నేను తక్కువస్థాయిలో మరియు కఠిన ప్రాంతాలలో పనిచేయుటకు ఇష్టపడుతుంటాను.

4. నా మనస్సును అర్థంచేసుకోని ప్రజలను నేను సహనముతో భరిస్తాను.

5. నేను లోక విషయాలను బట్టి ప్రోత్సహించబడను వాటిని అనుసరించను.

6. నేను మరి పై స్థాయివి వెళ్ళు విషయములో దేవునిపై నమ్మకముంచుతాను.

క్రీస్తుయొక్క ఆత్మ లేకుండా క్రీస్తు సంఘము యొక్క పనిచేయలేవు. అనగా క్రీస్తు యొక్క శరీరమైన సంఘముయొక్క పని క్రీస్తు ఆత్మచేత నడిపించబడువారు మాత్రమే చేయాలి. దేవునియొద్దనుండి వినకుండా దేవునికొరకు మాట్లాడలేవు. కేవలం ప్రేరేపించబడుట. నడిపించబడుట మాత్రమే కాక ఒక ఆకారములోనికి మలచబడుటకు అనగా రూపాంతరము పొందుటకు వినవలెను.

**నాయకత్వపు పరిచర్య కొరకైన మొదటి అర్హతలు**

**? నాయకత్వపు పరిచర్యకొరకైన మొదటి అర్హత ఏమిటి?**

దేవుని ప్రేమ మనలను ప్రోత్సహిస్తుంది (2కొరిం. 5:14-15).

ప్రజలు అనేక కారణాల నిమిత్తం మంచిపనులు చేస్తారు. కొన్నిసార్లు వారు మంచివారిగా మంచి కారణాలతో ఉంటారు. కాని అవి శ్రేష్టమైన కారణాలు కావు.

**పేతురు :**

సంఘములో గొప్పనాయకుడుగా పేతురును ఉంచుటకు దేవుడు ప్రణాళికను కలిగి ఉన్నాడు. పేతురు యేసుప్రభువును తిరస్కరిచిన తరువాత యేసుప్రభువు పేతురును మరలా తన సంబంధంలోనికి మరియు పరిచర్యలోనికి తీసుకువచ్చుటకు ఒక సంభాషణను కలిగిఉ న్నాడు. పేతురును యేసుప్రభువు ఈవిధంగా ప్రశ్నించినాడు. నీవు నన్ను ప్రేమించుచున్నావా? ఈ ప్రశ్న పరిచర్య చేయుటకు చాలా ప్రాముఖ్యమైన ప్రశ్న కాబట్టి మూడుసార్లు అడిగినాడు. (యోహా. 21:15-17) మానవ సామర్ధ్యము అంత ప్రాముఖ్యమైనవి కావు. ప్రజలకొరకు ప్రేమ అనేది చాలా ప్రాముఖ్యము. కాని అదికూడా అంతగా ప్రాముఖ్యము కాదు. పరిచర్యనాయకత్వమునకు అర్హత మరియు చాలా ప్రాముఖ్యమైనది క్రీస్తుకొరకైన ప్రేమ.

నీవు నిజంగా యేసుప్రభువును ప్రేమించినట్లయితే నీవు అతనిని అనుకరిస్తూ ఆయన వలే మారతావు. నీవు ఆయనను ప్రేమించినట్లయితే ఇతరులను కూడా అయనను తెలుకొనునట్లు చేస్తావు. వారుకూడా ప్రేమ ఆయనయందు ప్రేమ కలిగి ఉండునట్లు చేస్తావు. పరిచర్య యొక్క ఒక మంచి ఉద్దేశము ఏమంటే ఇతరులను దేవునితో సంబందమును కలిగి ఉండునట్లు చేయుటలో ఆసక్తిని కలిగి ఉంటావు.

పరిచర్య చేయుటకు మొదటి ప్రాముఖ్యమైన విషయము దేవుని పట్ల ప్రేమను కలిగి ఉండుట. ఈ దేవునియందలి ప్రేమ ప్రజలకు సేవచేయుటలో కనపడుతుంది. దేవునికి శరీర సంబంధమైన ఏ అవసరతలు అవసరంలేదు. ఆయన యొద్ద అన్ని వనరులు, శక్తి ఉన్నది. కాని యేసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు. ఎప్పుడైతే మనము ప్రజల అసరతలు తీర్చామో మనము ఆయనను సేవించుచున్నట్లు (మత్త. 25:40).

**నాయకత్వము యొక్క భావన**

**? నీవు ఎవరి పనిచేస్తావు?**

ప్రతీ కాపరి తాను దేవుని కొరకు పనిచేయుచున్నానని గ్రహించాలి. మరియు మనము దేవునికే లెక్క అప్పుజెప్పవలసిన వారమై ఉన్నాము (1కొరి. 4:1-5).

అయినప్పటికి మనము ప్రజలకు సేవచేయుటద్వారా దేవునికి సేవచేయుచున్నాము. ఎందుకంటే అది దేవుడు మనకు మనకు ఇచ్చిన భాధ్యత.

పరిశుద్ధగ్రంథంలో నాయకత్వం అనే మాట నాయకత్వపు పరిచర్యలో ఉన్న వానికొరకు వాడబడినది (1కొరిం. 4:2).

కొన్ని భాషలలో నాయకత్వం అను మాట సాధారణంగా తర్జుమా చేయలేదు. నాయకత్వం అనేది ఒక వ్యక్తి ప్రజలను మరియు వనరులను సరియైన విధానంలో మరియొకరికి వినియోగించువాడు. ప్రజలను నడిపిస్తూ సేవిస్తూఉండేవాడు. వారి అవసరాల విషయమై శ్రద్ధ కలిగిఉంటాడు. ఎవరైతే తనను నాయకునిగా చేసినారో వారికి ఆ నాయకుడు లెక్క అప్పజెప్పువాడుగా ఉంటాడు.

అల్‌బర్ట్ మోహీర్ పరిచర్య నాయకత్వంను గూర్చి ఈవిదంగా నిర్వచించినాడు.

ప్రజల జీవితాల విషయమై మరియు వారు మేలుకొరకు మనము నాయకులమై ఉన్నాము.

మనము సమయము మరియు అవకాశము యొక్క నాయకులమై ఉన్నాము.

మనము అస్తులకు మరియు వనరులకు నాయకులమై ఉన్నాము.

మనము శక్తికి (ఇంధనమునకు) మరియు శ్రద్ధకు నాయకులమై ఉన్నాము.

మనము కీర్తికి మరియు వారసత్వమునకు నాయకులమై ఉన్నాము. మనము సత్యమునకు మరియు ఉపదేశమునకు నాయకులమై ఉన్నాము.

**గొప్పనాయకుని యొక్క ప్రాముఖ్యమైన విశిష్ట లక్షణము :**

కొంతమంది గొప్పగా అనేక సంవత్సరాలుగా ఎందుకు ఉంటారు అని జిమ్ కొల్లెన్స్ వ్యాపారమును గూర్చి చదివినాడు. ఏ వ్యవస్థకైనా అన్వయించే కొన్ని పద్ధతులను తాను కనుగొన్నాడు. ఈ వ్యాపారములో ఒక ప్రాముఖ్యమై విషయము ఏమంటే. అయిదవ అంతస్తు నాయకుడు.

కొల్లెన్స్ యొక్క నిర్వచనం ప్రకారం మొదటి స్థాయిలో ఉన్న నాయకుడు మంచిపనులు చేయువాడుగా ఉంటాడు. అది అతనిని ప్రభావితం చేస్తుంది.

ఒక మంచి బృందములో సభ్యుడు రెండవ స్దాయిలో ఉన్న నాయకుడు. ఎందుకంటే తాను బృందముతో పనిచేయుచున్నాడు.

సమర్ధవంతమైన నాయకుడు మూడవ స్దాయి. తాను కలిగి ఉన్న ప్రజలను. వనరులను సక్రమముగా నడిపిస్తుంటాడు. కాబట్టి తనకు ఇవ్వబడిన లక్ష్యాలను తాను చేయగలుగుతాడు.

నాల్గవ స్థాయి నాయకుడు. ఆ సంస్థలోని ప్రజలు కలిగి ఉన్న దర్శనమును చేరుటకు ప్రజలను ప్రోత్సహిస్తుంటాడు.

అయిదవ స్థాయి నాయకుడు. తన వ్యక్తిగత వినయమును బట్టి గురిని బట్టి సమర్ధవంతముగా ఒక గొప్ప సంస్థను స్థాపిస్తాడు.

ఈ స్థాయిలో ఉన్నవారందరూ విలువైనవారే! మరియు ఏ సంస్థ అయినా ఈలాంటి వారిని కలిగి ఉండుటకు ఇష్టపడుతుంది.

నాల్గవ స్థాయి నాయకుడు ప్రజలు కోరకొనే నాయకుని లక్షణాలను కలిగి ఉంటాడు. ఆయన ఎక్కడ ఉంటాడో వాటిపైనే దృష్టి ఉంచి చూసుకొనేవాడు మాత్రమే కాదు. నాల్గవ స్థాయిలో ఉన్న నాయకుడు ప్రజలను ప్రోత్సాహపరుస్తాడు. స్పష్టంగా దర్శనాన్ని పంచుకుంటాడు. లక్ష్యాలను పంచుకొనునట్లు నడిపిస్తాడు.

నాల్గవ స్థాయి నాయకునిలో లేని వ్యక్తిత్వము అయిదవ స్థాయిలో ఉన్న నాయకునిలో ఉండకపోవచ్చు. అయిదవ స్థాయి నాయకుడు వ్యవస్థను గొప్పగా చేయవచ్చు. తాను తనకన్నా సంస్థనే గొప్ప అన్నట్లు తనను తాను తగ్గించుకొని సంస్థ ప్రాముఖ్యమైనదిగా ఎంచుతాడు. తన్ను తాను ఎదుగుటకు సంస్థను వాడుకోవటం లేదు. కాని తనకు తానే సంస్థకు అప్పగించుకొంటున్నాడు.

వినయము అనగా పిరికితనమో లేక నిశ్చయతలేకుండుట కాదు. వినయము అనేది నిజంగా ఆ వ్యక్తిని బలవంతునిగా చేస్తుంది. మరియు ఒక గురి కలిగి

ఉండునట్లు కూడా చేస్తుంది ఎందుకంటే తనకంటే తాను సంస్థకే విలువనిస్తాడు.

తమ సామర్ధ్యమును బట్టి కొంతమంది గొప్పవారిగా కనబడుట మనము చూస్తాము. వారు సంస్థను ఎదుగునట్లు చేస్తారు. వారు అనేక మార్పులను తీసుకొస్తారు. ఏది ఏమైనా వారు తమ సామర్ధ్యమును ప్రదర్శించుకొనుటకు సంస్థను వేదికగా చేసుకుంటారు. ఈ వాహనమే వారిని ప్రసిద్ధిచెందినవారిగా చేస్తుంది. వారి నాయకత్వం సమయము తరువాత ఆ సంస్థ గొప్పదిగా కొనసాగదు. ఎందుకంటే వారి సామర్ధ్యమును మించి దానిని నిర్మించలేకపోయినారు. ఈ పద్ధతి సేవాతత్వముకు ఏలా సంబందించినది అవుతుందో చూద్దాం! అయిదవ స్థాయిలో ఉన్న నాయకుడు ప్రజల మంచిని నెరవేర్చే సంస్థకొరకు పనిచేస్తునట్లు భావిస్తాడు. సంస్థ మంచి చేస్తుంది కాబట్టి తాను చేయగలిగినదంతా సంస్థకు చేస్తాడు. ఈవిధంగా తాను ప్రజలకు సేవచేస్తాడు.

జిమ్ కొల్లిన్స్ క్రైస్తవ పద్దతులను నేర్పుటకు ప్రయత్నించటం లేదు.కాని అతని

వెతుకులాట నిరంతరం యేసుప్రభువుని ఉపదేశములతో నిండిఉన్నది. నిజమైన గొప్ప నాయకుడు తన్ను తాను సేవకు సమర్పించుకుంటాడు.

ఒకానొక సమయంలో విదేశాలనుండి యేసుప్రభువును చూచుటకు వచ్చినారు. శిష్యులు ఎంతో సంతోషిస్తున్నారు. ఒక వేళ వారు అనుకొని ఉండవచ్చు వారి పరిచర్య తొందరలోనే దేశవిదేశాలలో విస్తరిస్తుంది అని అనుకొని ఉండవచ్చు. కాని యేసుప్రభువు తాను ఎందుకు వచ్చినాడో దానిపైనే తన దృష్టిని నిలిపినాడు.

యైసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు "గోదుమ గింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే ఉండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును (యోహా. 12:24).

యేసుప్రభువు మత నాయకుడుగా ప్రసిద్ధిచెందుటకు ఇష్టపడలేదు. తాను వచ్చింది ప్రజలకు సేవచేయుటకు.)

**మనస్సు మార్చబడుట :**

సేవా నాయకత్వం అనేది హృదయములో మొదలవుతుంది. సమస్య ఎక్కడ ఉంటుంది అంటే మనము స్వార్థముతో కూడిన మనస్సుతో మన సేవను ప్రారంబిస్తాము. మనము అన్నిటికన్నా మన సొంత లాభాలు వెతుక్కొనే ఆతృతలో ఉండిపోతాము. ఎవరైతే నాయకత్వపు పరిచర్యను కలిగి దేవునిని సంతోషపెట్టాలి అని అనుకుంటారో వారు తమ అలోచనలు చనిపోవునట్లు ఆత్మీయ విధానంగుండా నడిపించబడతారు. ఒక వేళ తాను దేవునికి లోబడుటకు ఇష్టపడకపోతే తన సొంత లాభముకొరకే ఎదుగుటకు నాయకత్వమును ఉపయోగించుకుంటారు.

*ఒక బృందముగా విద్యార్థులు 1కొరిం. 13:1-8 వరకు చదువవలెను. ఈ వాక్య భాగములో ప్రేమను ఆధారము చేసుకొని నాయకత్వం ఎలా ఉంటుందో విద్యార్థులు అందరూ చర్చించుకోవాలి.*

నాయకుడుగా ఉండుటకు తన మనస్సు మార్పుచెందినదిగా ఉండాలి అని దేవుడు కోరుకుంటున్నాడు. ఇప్పటి వరకు నీవు చూసినట్లు నాయకత్వం స్వార్థముతో నిండినదిగా ఉన్నది అని గ్రహించాలి. స్వార్థమును బట్టి మనము కలిగి ఉన్న ప్రత్యేకమైన లక్ష్యాలు తప్పు అని తెలుసకోవాలి. మనము మన సొంత విషయాలకు ప్రాధాన్యత ఇస్తున్నాము కాబట్టి ఇతరుల పట్ల మనము తప్పుగా ఉంటున్నామని గుర్తెరగాలి. నీవు ఇతరుల విజయాన్ని కోరుకుంటున్నావా?

నీవు ఎప్పుడైతే విజయము కోసం కోరుకుంటావో. అది నీయొద్దకు వస్తుందని నీవు అలోచిస్తున్నావా? లేక నీవు ఇతరులకు సహాయపడుటద్వారా అని అనుకుంటున్నావా?

కొన్ని ప్రత్యేకమైన పనులు వివిధ రకాలుగా ఉన్నాయని గుర్తించు. నీవు చేసిన పనులకు మరియు మాటలకు క్షమాపణ పొందాలని అర్ధచేసుకో. చేసినవాటినన్నిటిని

ఒక చిట్టాను తయారుచేసుకో. నీవు విధానమును నీవు నడిపించేవారికి వివరించు. నీవు బహిరంగముగా చెప్పుటద్వారా నీవు చిన్నవానివిగా ఉండకపోగా నీవు మారినావని అందరికి అర్ధమై నీవు చేయు ప్రతీ పనులలో ప్రభావితం చేయువానిగా ఉంటావు. కొంతమంది నీ నూతన విధానములను అనుకరించకపోయినా కోపపడవద్దు. వారిని ఒప్పించుటకు ప్రయత్నము చేస్తూనే ఉండు. నీ సొంత శక్తి మరియు ఘనత కొరకు వెతకాలి అనే శోదన కలిగినప్పుడు దేవునికి ప్రార్ధించు. నీ మనస్సు మారితే సరిపోతుంది అని అనుకొనుటకు బదులు. నీ మనస్సు రూపాంతనము పొందుటకు దేవునిని నమ్మవలెను. నీవు తప్పు అని తెలుసుకొనినంత మాత్రాన నీ విధానం మారదు. దేవుడు మాత్రమే నీ స్వభావమును మార్చగలడు.

*ఈ పాఠమును బట్టి వారు ఏవిధంగా తమ లక్ష్యాలను మార్చుకుంటారో విద్యార్ధులను పంచుకోనివ్వండి.*

అయిదు క్లుప్త ప్రకటనలు

1. సేవా నాయకత్వము నడిపించబడుచున్నవారి నిమిత్తము నడిపించుట.

2. వారికొరకే పనిచేయువారికి అధికారమును అప్పగించుటకు ఇష్టపడుట.

3. దేవుని యందలి ప్రేమను ప్రజలను ప్రేమించుట ద్వారా మరియు వారికి సేవనందించుట ద్వారా తెలియజేయబడుతుంది.

4. అయిదవ స్ధాయి నాయకుడు సంస్ధను గొప్పచేయుటకు తనను తాను అప్పగించుకుంటాడు.

5. నీవు యదార్ధంగా సేవచేయుటకు దేవుడు మాత్రమే నీ వ్యక్తిత్వమును మార్చుతాడు.

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్దతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు?*

*నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెంట్ సి: తరువాత పాఠములోకి వెళ్ళబోయే ముందు దాని. 1:8-15 వరకు చదివి దానియేలు లోని వ్యక్తిత్వాలు తాను భవిష్యత్తులో నాయకుడు అవుటకు ఏవిధంగా సహాయపడినాయో వ్రాయుము.*

# పాఠము -6

# వ్యక్తిత్వము ఆధారమైన నాయకత్వము

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్థమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే '?' గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులను ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**విశ్వాసం యొక్క శక్తి :**

విశ్వాసం అనేది సత్యమును గూర్చినది. విశ్వాసం యార్థతను గూర్చి నమ్ముట. విశ్వాసం మన నిర్ణయాలను నడిపిస్తుంది. ఎందుకనగా ఒక వ్యక్తి దేనిని సత్యమని నమ్ముతాడో దానినే అనుకరిస్తాడు. స్పందిస్తాడు.

విశ్వాసం అనేది మతసంబంధమైన సత్యమును మాత్రమే నమ్మదు. ఒక వ్యాపారి తాను అమ్మేది శ్రేష్టమైనది అని నమ్మినట్లయితే. మరియు అది అందరికి అవసరమైతే అతను ఒప్పుకుంటాడు. ఈ విశ్వాసం అనేకులను ఒప్పించునట్లు ప్రభావితం చేస్తుంది.

(ఒక బృందము ఎడారిలో తప్పిపోయింది. వారు తమ పరిస్థితిని మరియు వారి అభిప్రాయములను పంచుకున్నారు. ఒక వ్యక్తి తన వివరణతో అందరిని అస్థితిని బట్టి ఒప్పింపజేయుచున్నాడు. అతను వారిని మరియు వారు ఏమిచేయాలో కూడా కనిపెట్టినాడు. అతను నాయకుడుగా మారిపోయినాడు.)

విశ్వాసం ఒక వేళ తప్పుకావచ్చు. ఒక వ్యక్తి నిజము కాని వాటిని కూడా నమ్మవచ్చు. విశ్వాసం కూడా ఒక సమయములో నాయకునికి శక్తిగా మారుతుంది.

ఉదాహరణకు ఒక వ్యక్తికి తాను ఎక్కడికో ఒక చోటికి వారిని తీసుకెళ్ళుతానన్న నమ్మకం ఉండవచ్చు. తన విశ్వాసంను బట్టి ప్రజలు అతనిని వెంబడించవచ్చు.

నెమ్మదిగా వారు నిరుత్సాహపడవచ్చు. మరియు అతని ప్రభావము గొప్పగా తగ్గిపోతుంది. తనను వెంబడించువారు నెమ్మదిగా తగ్గిపోతారు.

నాయకత్వము అనేది విశ్వాసం మీద ఆధారపడుతుంది. ఎందుకనగా నాయకుడు సత్యమును చూపిస్తూ వారిని నడిపిస్తాడు. మరియు సత్యమునకు సరియైన భాద్యత వారు వహించునట్లు చేస్తాడు. "అతను ఇలా ఉంటుంది మనము ఇలాగు చేయాలి అని చెపుతుంటాడు."

ఒక వ్యక్తి జనసమూహము ఉన్న బిల్డింగ్‌లో ఉండి ఆ భవనము మంటపైన ఉన్నదని గ్రహించినాడు. అతనికి తెలుసు ఆ సత్యమును అందరూ తెలుసుకొని దానికి స్పందిచవలసిన అవసరత ఉన్నది. అతనికి అందరితో సంభాషించగలను అనే నమ్మకం ఉన్నది. ఈ సమాచారము నమ్మిన ప్రతీ ఒక్కరు కార్యం చేయుటకు ప్రోత్సహించబడతారు. కొన్ని సెకెన్లకు తన విశ్వాసము బట్టి సంభాషించుట చేత అనేకులను ప్రభావితంచేయుట ద్వారా నాయకుడిగా మారుతున్నాడు.

వారు ఏమిచేయాలో తనకు తెలుసు అని వారు నమ్మనంత వరకు అతను నాయకుడుగా కొనసాగలేడు. తనపై విశ్వాసము ఎపుడైతే కోల్పోతుందో అప్పుడే అతని నాయకత్వం కూడా ముగిసిపోతుంది.

ప్రజలు తమకు కలిగే ఆర్ధికంగా, ఆరోగ్యపరంగా, రాజకీయ పరిస్థితినిబట్టి చారిత్రక పరంగా సైన్స్‌పరంగా కనుగొనిన దానిని బట్టి సంస్కృతిని బట్టి నైతిక విలువలను బట్టి మరియు మతపరమైన అత్యవసర పరిస్థితులను బట్టి నమ్మకం కలుగుతుంది. వారు తాము నమ్మిన సత్యాలను బట్టి నిర్ణయాలను చేస్తారు.

తమ నమ్మకాలు సత్యమును ఆధారము చేసుకొని లేనప్పుడు వారి విశ్వాసములు తప్పుకావచ్చు. వారి విశ్వాసములు సత్యమైనప్పుడు దేవుడు సర్వసత్యమును ప్రత్యక్షపరుస్తాడు.

అడోల్ఫ్ హిట్లర్ జర్మనీని గొప్పగా చేస్తాను అని చెప్పుట ద్వారా హిట్లర్ శక్తివంతుడైనాడు. జర్మనీ ప్రపంచమంతటిలో గొప్ప దేశముగా చేస్తానని అతను చ్పెనాడు. ఆ జర్మనీలో ఉన్న అనేక క్రైస్తవ సంఘాలు కూడా ఆయన మెస్సయ్య అని అతనికి అండగా నిలబడినారు. ఆ దేశపు అధికారాన్ని దాదాపు 1000 సంగరాల వరకు స్థాపిస్తానని చెప్పినాడు. హిట్లర్ ఆజ్ఞను బట్టి తమ జాతి కొరకు కారణం ఏమిలేకున్నా అనేక వేల మందిని చంపినారు. అనేకులు ఏదో తప్పు చేసారు అని ఈ విధంగా చేయలేదు గాని వారందరూ అతని మాటను నమ్మినందున అలా చేసినారు. దాదాపు యాభై మిలియన్ల మంది ప్రజలు హిట్లర్ మొదలు పెట్టిన యుద్ధము

ద్వారా చనిపోయినారు.

హిట్లర్ యొక్క నాయకత్వము వారి విశ్వాసానికి బలమునిచ్చింది. ఎందుకంటే తాను చేసేది మంచిది అని తాను నమ్మినాడు మరియు ఇతరులు కూడా అతనే సరియైనవాడని నమ్మినారు కాబట్టి. అయితే హిట్లర్ విశ్వాసము తప్పు.)

ఒక క్రైస్తవునికి ఇతరులకన్నా కొన్ని గొప్ప సత్యాలే ప్రాముఖ్యం. దేవుని ఉనికి అతని స్వభావము. ప్రపంచము యొక్క సృష్టి మానవునిలో దేవుని పోలిక. మానవుని నిత్య గమ్యం. పాపము మరియు అపవాది యొక్క సత్యము మరియు రక్షణతో సహా.

సువార్త సత్యము సువార్తికుని బలవంతము చేస్తూ సంఘమును ఒక ఆకారములోనికి మార్చుతుంది. మరియు ఎప్పుడూ నాయకత్వపు పరిచర్యను నడిపిస్తుంది.

క్రైస్తవునికి దేవుని మాట యొక్క సత్యము మరియు ఆయన మన కోసము అనేది ప్రతీ సంస్థయొక్క పునాది. పరిచర్య వ్యవస్థ మాత్రమేకాదు దేవుని మాటకు వ్యతిరేకమైన వ్యాపారమును ఏ క్రైస్తవుడు చేయకూడదు.

బలమైన నాయకత్వానికి ధృడమైన విశ్వాసం అవసరం. చారిత్రికంగా గాని లేక లేఖనాలపరంగా గాని ఒక గొప్ప క్రైస్తవ నాయకునిగూర్చి అలోచించండి. దృఢమైన విశ్వాసంగాని. గొప్ప సామర్ధ్యం గాని లేకుండ అలోచిచండి.

*చరిత్రలోని ప్రతీ నాయకుడు బృందంలోని ఒకరిని ఒకరిని గూర్చి చెప్పనివ్వండి. అతరువాత ధృడమైన విశ్వాసం లేకుండా ఏలా ఉంటుందో అలోచించమని చెప్పడి. మోషె. యెహోషువా. పౌలు. మార్టిన్ లూధర్. అబ్రహాం లింకన్. మహాత్మ గాంధీ. విస్టన్ చర్చిల్ మరియు బిల్లిగ్రహాం. (వీరందరూ గొప్పగా అనేకులను ప్రభావితం చేసినారు అయితే వీరిలో అందరూ క్రైస్తవ నాయకులు కాదు.)*

విశ్వాసము అనేది జరగవలసిన సత్యాన్ని అర్ధంచేసుకొనుట. ఒక వ్యక్తి మంచిగా సంభాషించువాడు. మరియు ఏర్పాటుచేయువాడు అయితే. విశ్వాసము లేకుండా ఎక్కువ కాలం నడిపించలేడు.

విశ్వాసము అనేది ఎదురులేని నాయకుడుగా ఉండాలి. అతడు విశ్వాసమును బట్టి విజయము కలుగజేయువాడుగా ఉంటాడు. కాబట్టి విజయము కొరకు ఏవిధంగాను రాజీపడడు.

విశ్వాసము అనేది కొంత సమయము మాత్రమే ఉండకూడదు. ఒక వేళ ఒక వ్యక్తి వేరే విశ్వాసమును బట్టి తన విశ్వాసమును మార్చుకొనినట్లయితే అతను బలమైన నాయకుడు

కాదు.

నాయకుడు సత్యముకోసం ఆసక్తి గలవాడుగా ఉండాలి. ఎందుకంటే అతను విశ్వాసమును బట్టే నడిపించబడతాడు. అతను ఎల్లప్పుడు సత్యమేమిటో తెలుసకోవటం కోసమే ఆసక్తి చూపుతాడు. తాను తప్పులో ఉండిపోవుటకన్నా సరిచేయబడుటకే ఇష్టపడతాడు.

తన వ్యక్తిత్వముకన్నా విశ్వాసము బలమైన వ్యక్తిగా చేస్తుంది. ఒక వ్యక్తి ఘర్షణను. వాదమును మరియు విమర్శించుటను అసహించుకొనినూ తన విశ్వాసమును బట్టి అతను గొప్ప నాయకుడు కావచ్చు.

విశ్వాసమనేది ఒక వ్యక్తిని ఉత్తమమైన జ్ఞానమును ప్రదర్శించునట్లు చేస్తుంది. జ్ఞానముతో కూడిన విశ్వాసముతో అనేక అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోలేదు కాబట్టి అనేక నిర్ణయాలు చేయవచ్చు. ఇది ఒక వ్యక్తి ఏది సత్యమో త్వరగా తెలుసుకొనునట్లు చేస్తుంది. విశ్వాసము లేని వ్యకి మూర్ఖుడుగా ఉంటాడు.

**? నీకు వ్యక్తిగతంగా తెలిసిన గొప్పనాయకుడు ఎవరు? ఏవిధంగా విశ్వాసము అతనికి బలము నిచ్చింది.**

**దానియేలు :**

దానియేలు మరియు ఇతర యూదులు అన్య రాజుదగ్గర దేశంలోని ఇతరులతో పాటు శిక్షణలో ఉన్నారు.

శిక్షణను ఇచ్చే వానిని సంతోషపెట్టుట చాలా ప్రాముఖ్యమైన విషయం. కాని అతని విశ్వాసానికి వారు ఇచ్చే ఆహారము ద్వారా పరీక్షచేయబడింది. ఎందుకనగా యూదులు అలాంటి ఆహారము తినరాదు. ఈ లాంటి పరిస్ధితులలో వారి విశ్వాసము ఆ స్ధాయి కన్నా తక్కువ దని అనిపించినప్పుడు. అనేకమంది వారి విశ్వాసవిషయమై రాజీపడినారు.

ఆ శిక్షణా అధికారి అప్పటికే దానియేలు మంచి ఆత్మగలవాడని గమనించినాడు. మంచి వివేకముతో దానియేలు అతనిని చేరుకొని తన విన్నపాన్ని వినయముతో

విన్నవించుకున్నాడు. తనకు ఏవిధంగా హాని జరుగని ఒక క్రొత్త విధానాన్ని ప్రయత్నిస్తున్నాడు. దేవుడు దానియేలు నమ్మకత్వమును ఘనపరచి తనకు మంచి విజయాన్ని ఇచ్చినాడు(దాని. 1:8-15).

**యదార్థతను అర్థంచేసుకొనుట :**

విశ్వాసము అనేది ఎప్పటికి తన ప్రవర్తనకు మరియు యదార్ధతకు అన్వయించబడినది. వ్యక్తిగత యదార్ధత అనేది ఎల్లప్పుడు నీతోనే ఉండాలి. నీ నమ్మకాలతో విలువలతో ముందకు

కొనసాగాలి.

యదార్థత లేకుండా నీవు నెరవేర్చలేని కోర్కెలను సృష్టించుకుంటావు. నిజాయితీ లేకుండా వెంటనే కలుగు స్పదనకు గెలువవచ్చు. కాని అవిషయంలో కూడా వారు నీకు యదార్థత ఉంది అని అనుకున్నారు కాబట్టి. ఎప్పటికి వారు నిన్ను వెంబడించాలి అంటే నిజంగా నీవు నిజాయితీని కలిగి ఉండాలి.

నిజాయితీ లేకుండుట నిలకడను లేకుండుటను సూచిస్తుంది. ఒక వ్యక్తి యొక్క పనులు స్వభావము విలువలు కలిగి నిలకడగా లేనట్లయితే తనకు తక్కువ నిజాయితీ ఉన్నట్లు.

ఒక క్రైస్తవునికి నిజాయితీ అంతగా లేనట్లయితే తాను యదార్థవంతుడు కానట్లు. స్వార్థానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు. ఎవరైతే తనకు సహాయము చేస్తారో వారితోనే స్నేహంచేస్తాడు. అపవిత్ర కోర్కెలు కలిగి ఉంటాడు. రహస్యపాపములు కలిగి ఉంటాడు.

తప్పు వ్యక్తిత్వాన్ని మంచిగా చేయుటకు నాయకుడు అనేక శోధనలు ఎదుర్కొంటాడు. తానేమిటో మరియు ప్రజలు తనని ఏమి అర్థంచేసుకుంటున్నారో మధ్య వ్యత్యాసముతో ఎదుగుతుంటాడు.

**ఆకాన్ :**

ఆకాన్ అనుకున్నాడు తన పాపము రహస్యము మరియు వ్యక్తిగతము అని అనుకున్నాడు.ఎవరికైనా ఇది ప్రభావితం అవుతుందని అతను అనుకోలేదు. అతని పాపము ఇశ్రాయేలు వారిలో 36 మంది చావుకు కారణం అయింది. మరియు తన కుటుంబము అంతటి మరణమునకు కారణమైనది (యెహోషు 7:24-26).

నాయకునికి చిన్న తప్పులు అంటూ ఏమీ ఉండవు. నాయకుని ద్వారా ఏ తప్పు జరిగినా అది అనేకమంది పై ప్రభావం చూపుతుది.నాయకుని పాపాలకు కొన్ని కారణాలు: తనకు కావలసిన ఆత్మీయ పరిశుద్ధత. శక్తి తనకు ఉండదు. నాయకత్వము విషయమై దేవుని యొద్దనుండి తక్కువ ఆశీర్వాదమును కలిగిఉంటాడు.

తన వివేకము మందగిల్లుతుంది. మరియు తన ప్రాధాన్యతలు తప్పుగా ఉంటాయి. ఈ సత్యాలన్నీ తన నాయకత్వపు హద్దులు నడిపించుచున్న ప్రజలపై ప్రభావితమును చూపుతాయి.

**వ్యక్తిత్వము :**

ఎల్లప్పుడు విశ్వాసమును క్రియలలో మరియు ప్రవర్తనలో అన్వయించుట అనేది

యదార్ధత.

యదార్ధతతో కూడిన విశ్వాసమును కలిగి ఉండు వ్యక్తిత్వమే ఒక వ్యక్తి యొక్క స్వభావము.

జాన్ మెక్స్‌వెల్ తన మాటలో వ్యక్తిత్వము యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఈవిధంగా చెప్పినాడు. ఒక వ్యక్తి "బాహ్యంగా కన్నా అంతరంగికంగా గొప్పగా

ఉండాల్సిన అవసరత ఉంది. ఇదే ఒక వ్యక్తి యొక్క కీర్తి కన్నా యదార్ధమైన వ్యక్తిత్వము. ప్రజలు కొన్నిసార్లు కొన్ని కారణాలను బట్టి నడిపించబడతారు మరియు ఒక వ్యక్తి తన ఆలోచనలను వ్యక్తీరించుట ద్వారా అలోచనలకు వారు అప్పగించబడతారు. దానికి వారు కట్టుబడునట్లు రక్తములో మరియు మాంసములో వాటిని రూపొందుటను కనుగొనువలెను.( మార్టిన్ లూధర్ రాజు)

రాజు ద్వారా ఇవ్వబడిన ప్రకటన వ్యక్తిత్వము యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది. నాయకుడు తన సొంత కారణాలను నమ్మవలెను. అది తన వ్యక్తిత్వమును బట్టి ఉన్న కారణాలు. ఈ విధమైన ప్రోత్సాహము వలన ప్రజలనందరు తమ్మును తాము సమర్పిచుకొనునట్లు చేయును. కొన్ని సార్లు బలహీనమైన వ్యక్తిత్వము కలిగిన నాయకుడు తన అంతరంగిక లోపాలను చూడకుండా తనను వెంబడించవలెనని కోరుకుంటాడు. అతను అనైతికంగా ఉన్నప్పటికి సరియైన విధంగానే నాయకత్వం చేయవలెనని అనుకుంటాడు. ప్రజలు తన వివరణతో కాక మాదిరితో ప్రభావితంచేయాలని వారు గమనిస్తుంటారు. వివరించుట అనేది ప్రాముఖ్యమే

కాని ఆ వివరణ మాదిరికి (ఉదాహరణకి) వ్యతిరేకముగా ఉంటే వినువారు అయోమయ స్థితిలో ఉండిపోతారు.

ప్రజలు తన దర్శనమునకు కట్టుబడి ఉండుటకు నాయకుని వ్యక్తిగత స్వభావము ప్రముఖ పాత్ర వహిస్తుంది. వారు తన యొక్క కారణాలనన్నిటిని అర్ధంచేసుకొక పోవచ్చు.లేక వాస్తవాలను అర్ధంచేసుకోకపోవచ్చు. కాని అతని వ్యక్తిత్వాన్ని నమ్మినట్లయితే అతనిని వెంబడిస్తారు.

**? విశ్వసనీయత అనగా ఒక వ్యక్తి నమ్మదగినవాడు అని అర్ధం. ఒక వ్యక్తిని నమ్మదగినవాడుగా ఏమి చేస్తుంది?**

కొన్ని సార్లు నాయకుడు నమ్మకత్వమును గూర్చి విలువలను గూర్చి తన ప్రజలు తనను వెంబడించునట్లు మాట్లాడుతుంటాడు. కాని ఆ విలువలను అతను కలిగిఉండడు.అ విలువలు తన ప్రజలు కలిగి ఉన్నప్పుడు. మరియు అనగా యదార్ధమైన సేవ తనకు

లాభముగా ఉంటుంది. ప్రతీ నాయకుడు తన ప్రజలు అలానే ఉండాలని కోరుకుంటాడు. అతని ప్రాధాన్యత కూడా అతని లాభం కొరకే. తాను చేయని విలువలు ఇతరులకు ప్రభావవంతముగా ఉపదేశించలేడు.

నాయకుడు విలువలను రూపొందించినపుడు. సరియైన ప్రజలను ఆకర్షిస్తాడు.

దృఢమైన విశ్వాము మీద కట్టబడిన వ్యక్తిత్వము ఒక వ్యక్తి సాదారణ బలహీనతలు ఉన్నప్పటికి బలమైన నాయకుడ్ని తయారుచేయుటకు సాధ్యమౌతుంది. ఉదాహరణకు. మోషె. అతను బలమైన నాయకునికి ఉండవలసిన సాధారణ సామర్థ్యములు లేవు కాని దేవునితో తనకు ఉన్న సంబంధము మరియు ప్రజల పట్ల తనకు ఉన్న ప్రేమ ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా మార్చింది. అతని వ్యక్తిత్వము ఆ విలువలకు కట్టుబడి ఉన్నది.

**అహరోను :**

ఇశ్రాయేలీయులలో మోషె నాయకుడుగా ఉన్నప్పుడు మొట్ట మొదటి యాజకుడుగా అహరోను ఉన్నాడు. ఎప్పుడైతే మోషే ధర్మశాస్రమున పొందుకొనుటకు సీనాయి పర్వతము మీద ఉన్నాడో ప్రజలు అహరోనుయొద్దకు వచ్చి మతపరమైన మార్గమును చూపమని అతనిని అడిగినారు.

వారికి కనపడే విగ్రహము కావాలని అహరోనుకు తెలుసు. కాబట్టి వారి కోరిక మేరకు వారికి ఒక బంగారు దూడను చేసినాడు.(నిర్గ.32:4) అతని బలహీనతను బట్టి ప్రజలు విగ్రహాన్ని పూజిస్తూ వచ్చినారు. అదే వారిని ఐగుప్తునుండి విడిపించింది అని చెప్పుకున్నారు. అప్పుడు దేవుని తీర్పును బట్టి కొన్ని వేలమంది చంపబడినారు. నాయకునిగా ఉండుటకు అహరోను సరిపోడు ఎందుకనగా అతను తన విశ్వాసవిషయంలో చాలా బలహీనుడుగా ఉన్నాడు. అతను చేయునది తప్పుఅని తెలిసినప్పటికి అనేకులు వెంబడించు దానినే చేసినాడు.)

**ఆదాము :**

ఎప్పుడైతే హవ్వ సాతాను శోధనకు పడిపోయిందో పండు తీసుకొని తిన్నది. మరియు తనతో ఉన్న తన భర్త ఆదాముకు కూడా ఇచ్చింది (ఆది 3:6). బైబిల్‌లో ఇవ్వబడిన శోదనను బట్టి సాతనుకు మరియు హవ్వకు మద్య సంభాషణ చేసుకున్నట్లు అర్థమౌతుంది. ఎందుకు ఆదాము ఒక్కమాటకూడా మాట్లాడలేదు? తనకు ఆ ఫలము తినుట తప్పు అని తెలిసినప్పటికి తిన్నాడు అని లేఖనాలు చూపుతున్నాయి. హవ్వ మోసపోయినట్లు ఆదాము మోసపోలేదు.

ఆదాము శోధనను గూర్చి విని పడిపోవుటకు ఇష్టపడినాడు. కాని నిర్ణయం హవ్వకే వదిలిపెట్టినాడు. నడిపించుటకు అతను బాద్యుడుగా ఉన్నాడు.కాని ఆ సమయములో నడిపించలేదు. ఎందుకంటే తాను తప్పు జరుగుటకు అనుమతించినాడు.

ఇతరులు నిర్ణయాలు తీసుకొనునట్లు నాయకుడు బలహీనుడై నడిపించలేకపోయినాడు. ఎందుకంటే తనకు తెలిసిన సత్యమును ఇతరులకు తెలియజేయుటకు ఇష్టపడలేదు. అతను తప్పుజరుగుటకు ఇష్టపడినాడు. అయితే తాను తప్పుడు వాడుగా ఉండుటకు ఇష్టపడలేదు.

మంచుకొండ నీటిలో తేలియాడుతూ రహస్యముగా ఉండి. కొంత భాగము మాత్రమే కనపడుతుంది. ఆ కనపడే భాగమును నాయకుని ప్రదర్శనతో పోల్చవచ్చు.

కనపడని ఆ భాగము నాయకుని వ్యక్తిత్వముతో పోల్చవచ్చు. వ్యక్తిత్వం అనేది ఒక వ్యక్తిలో అతి ప్రాముఖ్యమైన. పెద్దదైన భాగము. అనేకమంది ప్రజలు తమ వ్యక్తిత్వవిషయమును ఋజువు చేసుకొనకుండా తమ సామర్ధ్యాన్ని ప్రదర్శించాలని అనుకుంటారు. తమ ప్రదర్శనను మంచిగా చూపించుటకు తమ వ్యక్తిత్వాన్ని కూడా లెక్కచేయరు.

అనేకమంది నాయకులు అందకారము యొక్క మొదటి స్ధాయిలో ఉంటారు. నాయకుడు గడచిన సం॥రాలన్ని ప్రాముఖ్యమైనవిగా భావించడు కారణం తాను సాధించినవి చిన్నగా ఉన్నాయి కాబట్టి. ఏది యైమైనా ఆ సం॥రాలన్ని తనను మార్చినాయి. ఎందుకంటే తాను ఎలా ఉండాలను కున్నాడో అలానే మారినాడు. చిన్న నాయకుడు తాను ఎదుర్కొనిన ఇబ్బందులు. కష్టసమయాలు తన వ్యక్తిత్వమును ఎదిగించుకొనుటకు వాడుకోవాలి.

కొన్నిసార్లు ఉన్నత స్ధాయిలో ఉన్న నాయకులు వ్యక్తిత్వ సమస్యలను కలిగి ఉండవచ్చు.కాని వాటిని వారు పట్టించుకోరు.తనతో ఉన్న ప్రజలు కూడా వాటిని చూడనట్లు నటించవలసినదే! సౌలు రాజు తన సొంత వ్యక్తిత్వ విషయాలను నిర్లక్ష్యం చేసినాడు. మరియు తనను వెంబడించువారు కూడా నిర్లక్షం చేసినారు. తాను తన వ్యక్తిగత తప్పులను అపజయాల విషయమై పట్టించుకోలేదు.

లోపాలు గల నాయకత్వం రెండు మార్గాలలో ప్రభావితం చూపుతుంది. మొదటిగా ఒక వ్యక్తి తప్పు వ్యక్తిత్వం కలిగి బలమైన పోటీతత్వమును కలిగి ఉన్నట్లయితే

అతను నడిపిస్తాడు ప్రజలు వెంబడిస్తారు. కాని అతను చివరికి తప్పు మార్గంలో ముగిస్తాడు. (బలమైనవాడే కాని నిలకడలేని పద్దతులను ప్రదర్శిస్తాడు స్టాలిన్ వలె). రెండవదిగా చెడ్డ వ్యక్తిత్వము నాయకత్వము యొక్క ప్రభావమును పోటీతత్వము పై మూత పెట్టినట్లు ఉండును. ప్రత్యేకముగా కొన్ని తప్పులు దీని ప్రభావమును కలిగిస్తుంది. ఒక వ్యక్తి

క్రమశిక్షణ కలిగి లేకపోతే సమర్పణ కలిగి ఉండడు. నిలకడగా ఉండడు. ఏదో కోల్పోయిన వాడిలా ఉండుట. కోపము కలిగి ఉండుట. చెడగొట్టువాడుగా ఉండుట. మొదలగునవి. మంచిగా వెంబడించువారిని ఎక్కువ కాలం ఉంచుకోలేదు. ఏవ్యక్తిని కూడా ప్రభావవంతముగా ప్రోత్సహించలేడు..

గాంధీ ఈవిధంగా చెప్పినాడు– మనలను పాడుచేసేవి ఏడు ఉన్నాయి. మనము వాటిని నెమ్మదిగాను శ్రద్ధగా చదువునపుడు. ప్రతీ ఒక్కదాని ముగింపు పద్ధతి లేకుండా అర్థతలేనిదిగా ముగించుటకు ఎంత శక్తివంతముగా పనిచేసినాయో చూడవచ్చు.

*విద్యార్థులను క్రింద ఇవ్వబడిన వాటిలో ప్రతీ ఒక్కదానిని చర్చించుకోనివ్వడి.*

పని లేని సంపద

మనస్సాక్షి లేని ఆనందం

వ్యక్తిత్వం లేని జ్ఞానం

నైతికత లేని వ్యాపారము

మానవత్వం లేని విజ్ఞానం

అర్పణ లేని ఆరాధన

పద్ధతులు లేని రాజకీయాలు

బలహీన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు తన సామాజిక పనులలో నటించేవాడిగా ఉండవచ్చు. (తప్పు స్నేహతత్వం మరియు శ్రద్ధ) తన ఆత్మీయ నాయకత్వములో నటన (తప్పుడు ఆత్మీయ ఆసక్తి మరియు భావోద్రేకము) లోకపరముగా నేర్పరిగా ఉండుట.(లోకపరమైన అంతస్తు కొరకు ప్రాకులాడుట) మార్పులు చేస్తూ ఉండుట (వాస్తవము తెలిసినట్లయితే చేయని వాటిని చేయమని ప్రభావితం చేయుట) . తన పరిచర్య విషయంలో సోమరిగా ఉండుట. (సామర్థ్యమును ఎదిగించుటలో పరాజయము పొందుట)

**కీర్తి :**

**? నీ కీర్తిని గూర్చి నీకు శ్రద్ధ వహిస్తావా? ఎందుకు?**

ఒక వ్యక్తి యొక్క కీర్తి అనేది సహజంగా ప్రజలు తనను ఏమి అనుకుంటున్నారు అనేది. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వము అతను నిజంగా ఏమైయున్నాడో తెలియజేస్తుంది. కొన్ని సార్లు అతని కీర్తి తన వ్యక్తిత్వము కన్నా మంచిగా ఉండవచ్చు లేక చెడ్డగాను ఉండవచ్చు.

కొంతమంది కీర్తి అనేది అంత ప్రాముఖ్యం కాదు అని అంటారు. ఎందుకంటే వ్యక్తిత్వమే ముఖ్యం. ఏది ఏమైనా కీర్తి అనేది ప్రజలు ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వమును గూర్చి

చెప్పుట. ఇప్పుడు ప్రజలు ఒక వ్యక్తిని గూర్చి చెడుగా చెప్పుకుంటున్నట్లయితే, ఒక వేళ వారి అభిప్రాయం తప్పు అయినప్పటికి అతను నడిపించలేడు.

నాయకుడు తన కీర్తి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తన వ్యక్తిత్వ విషయంలో అనుమానంకు కారణాలను ఇచ్చు అవకాశం ఇవ్వకూడదు. అతను అందరు అతనిని నమ్ముతున్నారు అని అనుకోవచ్చు. ఎవరూ తనను గూర్చి చెడుగా అనుకోవటం లేదు అని అనుకోవచ్చు. కాని అది సత్యము కాదు. కొంతమంది నాయకుని కీర్తిని తప్పుచేయుటకు ప్రయత్నిస్తుంటారు. అనేక మంది ప్రజలు దూషణ మాటలను త్వరగా వింటూ ఉంటారు. కారణం ఇతకు ముందే అనేకమంది నాయకులు తప్పులు చేయటం చూశారు కాబట్టి.

రెండు విషయాలలో నాయకులు జాగ్రత్తగా ఉండాలి. అవి తమది కాని డబ్బు విషయంలో మరియు వారికి వ్యతిరేకమైన లింగము విషయములో. ఈ రెండు విషయమైన దూషణలు చాలా వేగంగా ప్రాకి. త్వరగా నమ్మి నాయకుని యొక్క మంచి పేరును. గౌరవాన్ని త్వరగా చెడగొడతాయి.

(అపోస్తులుడైన పౌలు ధనమును ఒక సంఘమునుండి మరియొక సంఘముకు బదిలీ చేస్తున్నాడు. అతనికి ఇతర సంఘములకు ఇచ్చుటకు తనతో పాటు వ్యక్తులు కావలసివచ్చింది. ఎందుకంటే యదార్ధతను చూపించుటకు. మనము దేవుని ముందు యదార్ధముగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. ఇతరులకు కూడా మన యదార్ధతను కనపరచాలి.)

**? నీ కీర్తిని జాగ్రత్తగా కాపాడుకొనుటకు కార్యరూపంలో చేయవలసినవి ఏమిటి?**

ఈ పాఠమును బట్టి విద్యార్ధులు తమ లక్ష్యాలను ఏవిధంగా మార్చుకోవాలనుకుంటున్నారో పంచుకోనివ్వండి.

**అయిదు ప్రకటనల సారాంశము**

1. విశ్వాసము సత్యమును గూర్చిన దృడత్వము.
2. బలమైన నాయకత్వానికి బలమైన విశ్వాసము అవసరము.
3. యదార్ధత అనేది నిలకడగా క్రియలలో స్వభావములో విశ్వాసమును కలిగిఉండుట.
4. ప్రజలు తనని వెంబడించాలి అంటే నాయకుడు నమ్మకత్వాన్ని. విలువలను కలిగి ఉండాలి.
5. కీర్తి అనేది ప్రజలు నీ వ్యక్తిత్వమును గూర్చి ఏమి అనుకుంటున్నారు అనేదే!

*ఎసైన్మెంట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెంట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

# పాఠము - 7
# వ్యక్తిగత ప్రాధాన్యతలు

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్థమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులను ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**పరిచయము :**

అనేక మంది ప్రజలు ప్రతీరోజు వారు ఏమిచేయుచున్నారో కూడా అలోచించకుండా చాలా తీరిక లేకుండా ఉంటున్నారు. వారు ఏమిచేయుచున్నారో దానిలో వారు స్పష్టంగా ఉంటున్నాము అని అనుకునంటున్నారు. కాబట్టి దానిని గూర్చి ఏమి అలోచించవలసిన అవసరం లేదు చర్చించుకోవలసిన అవసరం అంతకన్నా లేదు అని అనుకుంటారు.

**? ఒక వ్యక్తి ప్రాధాన్యతలగురించి ఆలోచించకపోతే ఏమి జరుగుతుంది?**

మనము చేయు పనులు కన్నా శ్రేష్టమైనవి చేయవలసి ఉన్నవి.

మనము చేయు విధానముకన్నా శ్రేష్టమైన విధానములు ఉన్నాయి.

మనము పొందుకొనే ఫలితాలకన్నా మరి శ్రేష్టమైన ఫలితాలు పొందుకోవచ్చు.

పైన చెప్పబడినవి సత్యమైతే మనము మంచిగా చేయునట్లు ఏవిధంగా నేర్చుకుంటాము?

జాన్ మాక్స్వెల్ను బట్టి సాధారణ ఆలోచనా స్థాయి ఏమనగా....

అంతర్జాతీయ ఆలోచనా విధానము యొక్క క్రమమునకు సోమరియైన గురువు

ప్రణాళిక బద్దమైన ఆలోచన యొక్క శక్తిని విడుదల చేయుటలో క్రమము లేకుండుట

ప్రసిద్ధిచెందిన ఆలోచన యొక్క అంగీకారముతో కూడిన ప్రశ్నకు చులకనైనది.

పంచుకొను ఆలోచనకు ప్రోత్సాహకరమైన అంగీకారముకు చాలా గర్వించుట

చివరి ఆలోచనల యొక్క తిరిగి వచ్చిన సంతోషమునకు సమర్పణ లేకుండుట.

నీ ప్రాధాన్యత ఏదో నీకు ఖచ్చితంగా తెలిసినప్పుడు అనేకమైన నిర్ణయాలు చాలా సులభముగా ఉంటాయి. ప్రాధాన్యతలు నీ లక్ష్యాలను నిర్ణయిస్తాయి మరియు నీవు నీ లక్ష్యాలను చేరుకునే విధానము, అవకాశములు తెలిసికొనుటకు ప్రాధాన్యతలు బలపరుస్తాయి. మరియు వాటినుండి ఎన్నుకొనబడతాయి.

ఏ వ్యక్తికి స్పష్టమైన ప్రాధాన్యతలు లేనట్లయితే సరియైన లక్ష్యాలు కాని దానికి అవకాశాలచేత చెడిపోతాయి.

**? ప్రతీ క్రైస్తవుడు కలిగి ఉండవలసిన కొన్ని ప్రాధాన్యతలు?**

**క్రైస్తవుల మూల ప్రాధాన్యతలు :**

ప్రతీ క్రైస్తవుడు తనను నడిపించే విలువైన కొన్ని వ్యక్తిగత ప్రాధాన్యతలను కలిగి ఉ ంటాడు.

మొదటిగా... నీ వ్యక్తిగత రక్షణ మరియు దేవునితో తనకున్న సంబంధము అనేవి ప్రాముఖ్యమైన ప్రాధాన్యతలు. ఈ విలువతో రాజీపడే దేనిని నీవు పట్టించుకోకూడదు. ఇది దేవునికి సంపూర్ణ విధేయతను సూచిస్తుంది.

జాన్ వెస్లి ఈవిధంగా నేర్పినాడు. మన జీవితాలకు దేవునిచిత్తమేదో కొన్ని విషయాలు మనకు తెలుసు. దేవుడు మనలను మంచి చేయుటకు మంచి వారిమిగా

ఉండమంటున్నాడని మనకు తెలుసు. కాబట్టి ఏ నిర్ణయమును గూర్చియైన అలోచిస్తున్నప్పుడు. అది మంచిదిగా ఉండునట్లు మంచిదిగా చేయుటకు మంచిదానిని ఎన్నుకొనవలెను. మనలను మనము మన కార్యములలో పరిశుద్ధంగా ఉండుచోట మనలను ఉంచుకోవాలి.మనము ఎక్కడ నివసించాలను కుంటున్నామో అక్కడ ఈ పద్ధతులను ఎక్కడైతే మనము పనిచేస్తామో. ఎక్కడ మనము వివాహము చేసుకుంటామో. ఏ చదువు కోసం మనము చూస్తామో. ఏ వ్యాపారము మనము చేస్తామో. ఏ సంఘమునకు మనము వెళతామో. ఏ సంతోషాన్ని మనము కోరుకుంటామో. మరియు ఏ స్నేహితుల మధ్య మనము ఉన్నామో అక్కడ మనము అన్వయించుకొనవలెను.

రెండవదిగా.... పరిచర్య జీవితము దేవుని పిలుపునకు మనపై అధికారము ఉన్నది. మన జీవితంలో ఈ పాఠము యొక్క నడిపిపులో దాని ఫలితం ఉంటుంది. ఆయన నీ అభిప్రాయములను మార్చవచ్చు. మరియు నీ లక్ష్యముల వైపునుండి నీకొరకు తన లక్ష్యముల వైపుకు మళ్ళిస్తాడు. నీవు దేవుని చిత్తములో మాత్రమే నెరవేర్చగలవని గుర్తుంచుకో!! నీ

జీవితములో నీ లక్ష్యాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ దేవుని చిత్తము విషయములో సగము దృష్టి మాత్రమే పెట్టుటకు ప్రయత్నించకూడదు.

(ఒక వ్యక్తి కాపరిగా పిలిపించుకోవాలి అని అనుకున్నాడు. కాని తన కుటుంబమునకు ఎలా పోషించుకోవాలో తెలియదు. తనకు విమానాశ్రయములో మంచి ఉద్యోగము ఇచ్చుటకు సిద్దముగా ఉన్నారు. తాను ఆ ఉద్యోగమును చేయుటకు సిద్దపడినాడు. తాను ఆదివారము కూడా సంఘమునకు రాకుండా పనిచేయవలసి వచ్చినది. కాని ఈ విధంగా అన్నాడు. ఇది (విమానాశ్రయము) నా సంఘము అని అన్నాడు. " తాను కాపరిగా పిలువబడుటకు దేవుని పిలుపును వెంబడించలేకపోతున్నాను. కాని తాను తన ఉద్యోగమును విడచిపెడితే దేవుడు పోషిస్తాడు అనే విశ్వాసము లేదు. ఆయన విమానాశ్రయములో 30సం॥రాలు పని చేసినాడు. చివరకు నెలసరి పెన్షన్‌తో పదవి విరమణ చేసినాడు. మరియు తన ముసలితనములో దేవునికి ఏదో చేయాలని అనుకున్నాడు. ఇతను సరియైన ప్రాధాన్యతలను కలిగిఉన్నాడా?)

యేసుప్రభువు ఈవిధంగా చెప్పినాడు. "నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయే నాకు ఆహారమై ఉన్నది. మరియు ఆ పని తుదముటించెను (యోహా. 4:34)

దేవుని చిత్త విషయములో నీ ఆహారము ఏమై ఉన్నది? అది నిన్ను తృప్తిపరచుచున్నదా? కాబట్టి అదే నిన్ను ప్రోత్సాహపరుస్తుంది.

*ఈ పాఠ్యభాగములో వాటి ప్రాముఖ్యతను తెలుపునట్లు ప్రాధాన్యతల పట్టికను తయారుచేయటం అంత అవసరమైనది కాదు.*

మూడవదిగా... క్రైస్తవునికి మరియొక ప్రాధాన్యత కుటుంబము. ఒక వ్యక్తి తన కుటుంబానికి సహకారిగా ఉండకపోతే అతను నిందార్హుడు (1తిమో. 5:8).

నాయకుడు తన కుటుంబానికి ఆర్ధికంగా మాత్రమే సహకారిగా ఉంటే సరిపోదు. వారి ఆత్మీయ వ్యక్తిత్వాలకు. మరియు ప్రతీ అవసరాలు తీర్చువాడై ఉండాలి. కుటుంబముతో పాటు పరిచర్య పనులలో వెనుకబడి ఉండకూడదు. నీ కుటుంబ వ్యవహారములతో నీవు వైరుధ్యం పెట్టుకొనుట దేవుని చిత్తము కాదు. ఎందుకంటే ఆ భాద్యతలు దేవుని చిత్తములో భాగములు. కొన్ని సార్లు పరిచర్యలో గొప్ప పనులు సాధించినవారు. తమ కుటుంబజీవితంలో మంచి మాదిరిగా

ఉండలేకపోవచ్చు. తన కుటుంబమును సరిగా పట్టించుకోని వ్యక్తి యొక్క పరిచర్య తప్పుగాను ఉంటుంది.

(యెహోషువా అనేక మతములచే ప్రభావితం చేయబడిన ప్రజలు వలసవచ్చిన

రాజ్యానికి నాయకుడుగా ఉన్నాడు. వారు దేవుడు తమకు వాగ్దానము చేసిన దేశానికి వస్తున్నారు. ఆ ప్రజలు దేవునియొక్క నిబంధనకు కట్టుబడే సమయం వచ్చింది. యెహోషువా వారితో మీరు ఎవరిని సేవిస్తారో తేల్చుకోమని చెప్పినాడు. కాని వారు చెప్పేంత వరకు ఆగకుండా ఈ విధంగా యెహోషువా అన్నాడు మీర ఎవరిని సేవించినా సరే “నేను నాయింటివారు మాత్రము యెహోవాను సేవించెదము.” (యెహోషు. 24:15). ఇది బలమైన నాయకుని విశ్వాస ఒప్పుకోలు. ఒక వేళ ఆ ప్రజలందరూ వేరే దేవుణ్ని సేవించుటకు ఎన్నుకొన్నా సరే. యెహోషువా వారికి నాయకుడుగా ఉండబోవటం లేదు. యెహోషువా మాత్రం దేవునికి నమ్మకత్వముగా ఉండు విషయములో రాజీపడలేదు. అతని బలము. మరియు విశ్వాసము తనని మంచి నిర్ణయము చేయునట్లు చేసినాయి)

నాల్గవదిగా... స్థానిక సంఘమునకు ప్రాధాన్యత ఇవ్వవలెను. స్థానిక సంఘము అనేది క్రీస్తు శరీరమై లోకములో దేవుని పరిపూర్ణతయై ఉన్నది (ఎఫెస్సి. 1:23). దేవుడు సంఘమును అభివృద్ధి చేసి తన ఉద్దేశాన్ని నెరవేర్చుకుంటాడు.( ఎఫెస్సి. 4:11-13). సంఘము చేత నిత్యము మహిమపరచబడతాడు (ఎఫెస్సి3:21). కాబట్టి ప్రతీ క్రైస్తవుడు తన సామర్ధ్యములు మరియు పరిచర్యపిలుపు సంఘము యొక్క వ్యక్తిగతమైనవి అని అనుకోకూడదు. అతను సంఘమునకు అంకితం చేయబడిన వ్యక్తి కాకపోతే తన జీవితంలో దేవుని సంఘమును కట్టాలి అనే దేవుని చిత్తమును పూర్తిగా నెరవేర్చలేనివానిగా ఉండిపోతాడు.

పైన చెప్పబడిన ప్రాముఖ్యతలు చెప్పుటకు సులువుగానే ఉంటాయి. కాని జీవితానికి అన్వయించుకొనుటకు మరియు జీవితం కోరుకొనునది చేయుటకు చాలా కష్టం.

కొన్నిసార్లు మనము మన కుటుంబ వ్యవహాల విషయంలో మరియు పరిచర్య విషయాలలో. వ్యాపారవిషయాలలో కొంచెం తీరికలేకుండా ఉంటాము. ఎల్లప్పుడు ఏదో ఒక బిజీలో ఉంటూ మన ప్రాధాన్యతల గురించి ఆలోచించుటకే సమయముండదు. మన కార్యములు ప్రతిస్పందననుండి రావాలి. నీవు ఆగి ఆలోచించలేనంల తీరికలేకున్నట్లయితే నీవు చేసే పనులు తప్పుగా ఉండి ఉంటాలి. నీవు చెప్పుచున్నట్లు నీ ప్రాధాన్యతలను అనుసరించి నీవు నడచుకోవటం లేదు.

**? నిత్యము నీ ప్రాధాన్యతలను అనుసరించి నడచుట ఎందుకు ఎల్లప్పుడు కష్టమౌతుంది.**

**పరాటో పద్దతులు :**

ఈ పరాటో పద్దతులు అనే పేరు విఫ్రిడో పరాటో తర్వాత వచ్చింది. ఆర్దికపరమైన ఇటలీ వ్యాపారస్తుడు దీనిని గమనించినాడు. 80 శాతం భూమి 20 శాతం ప్రజలతో

నిండిపోయింది. 80 శాతం బఠానీలు తన తోటలోనుండి 20శాతం ప్యాడ్లు వస్తాయి. అతను ఈ శాతంను ఎంతో అధికంగా చూసినాడు. వేరే వ్యక్తులు ఈ పద్ధతిని నాయకత్వముకు. సమయానికి. వ్యాపారానికి అన్వయించినారు.

20% కంపెనీలో అమ్మేవారు 80% అమ్ముతున్నారు.

20% కొనుగోలు చేయువారు 80% కొనుగోలు చేస్తున్నారు.

20% కొనుగోలు చేయువారు 80% ఫిర్యాదులు చేస్తున్నారు.

20% మందులు వాడువారు 80% మందుల వనరులను వాడుతున్నారు.

20% విధ్యార్ధులు 80% ఉపాధ్యాయుల సమయాన్ని తీసుకుంటున్నారు.

20% మంది సంఘ సభ్యులు 80% సంఘ పనులను చేస్తున్నారు.

20% మంది సంఘసభ్యులు 80% ఆర్ధిక సహాయమును చేస్తున్నారు.

పైన ఇవ్వబడిన ప్రకటనలు అప్పుడప్పుడు చూపించే శాతాలు. ఉదాహరణకు. 80% కంపెనీ 20% అమ్మకాలు చేసినట్లయితే 80% సంఘ సభ్యులు 20% పనిని మాత్రమే చేయగలరు.

ఎక్కువమంది 20% వారి ప్రయత్నము 80% విజయాన్ని ఇస్తుంది. ఎక్కువ మంది ప్రజల దృష్టి వారి ప్రయత్నం ఉన్నతంగా ఉండేలా చూడాలి. మంచి ఫలితాన్ని ఇచ్చు వాటిపై తమ సమయమును. పనులను కేటాయించాలి. తక్కువ సమయము తక్కువ ఫలితాన్ని ఇచ్చే వాటిపై కేటాయించాలి.

తరగతి నాయకుడు కనపడు వాటినే ఉదాహరణగా విద్యార్ధులకు అర్ధమైయ్యే రీతిలో చూడాలి. ఒక పేపరుపై పెద్ద పెట్టెను గీయాలి. 20%గా 80% గా దానిని వేరుచేయండి అలాగే వేరే పేపరులో కూడా చేయాలి. ఇప్పుడు ఒక పేపరుకి మరియొక పేపరును చూపిస్తూ ఉదహరించండి. 80% మంది ప్రజలు ( పేపరులో ఎక్కువ భాగం ఉన్న దానిని చూపిస్తూ) కంపెనీలో 20% ( పేపరులో తక్కువ భాగం ఉన్న దానిని చూపిస్తూ) పనిచేస్తున్నారు. 20% మంది ప్రజలు ( పేపరులో తక్కువ భాగం ఉన్న దానిని చూపిస్తూ) కంపెనీలో 80% ( పేపరులో ఎక్కువ భాగం ఉన్న దానిని చూపిస్తూ) పనిచేస్తున్నారు.

ఎక్కువ తీరిక లేకుండా ఉన్న నాయకుడు కొన్ని పనులను మానుకోవాలి. కొన్ని పనులన వదులు కోవటం వలన వచ్చే నష్టం ఏమిటి?

అనేకమంది కాపరులు తమ 20% సమయమును 80% మంది ప్రజలకు కేటాయిస్తారు. మరియు 80% సమయమును 20% మంది ప్రజలకు కేటాయిస్తారు. ప్రశ్న ఏమంటే వారు

సరియైన ప్రజలపై వారి దృష్టిని ఉంచుతున్నారా? సాధారణంగా మనము ప్రజల సమస్యల విషయములోనే ఎక్కువ సమయమును వినియోగిస్తుంటాము. మనము వారి రక్షణ విషయాలలో తక్కువ సమయాన్ని ఇస్తుంటాము. ఎందుకంటే వారు అప్పటికే మంచిగా చేస్తున్నారు. ఎవరైతే మనకు ఎక్కువ స్పందిస్తారో వారికే మన సమయమును కేటాయివ్వాలి.

మరలా పెట్టె ఒకటి ఉపయోగించి 80% పని చేస్తే 20% ఫలితమే వచ్చినట్లు గీయవలెను. 20% పనిచేసినట్లయితే 80% ఫలితము వచ్చినట్లు అవుతుంది.

*సాధన : నీ పనులను భాధ్యతలను చిట్టాతయారు చేయుము. కొంచెము ఫలితానిచ్చే పనిని చేస్తావా? ఏ పనిని ఎక్కువగా చేస్తుంటావు?*

ఆవస్యకత యొక్క సమతూలనము మరియు ప్రాముఖ్యత

కొంతమంది ప్రజలు చాలా తీరిక లేకుండా ఉంటారు. మరియు వారి పనులు అన్నీ వారు చేయలేరని అనుకుంటారు. వారు చూసిన ప్రతీ పనిని వారు తీసుకుంటుంటారు. మరియు అ పనులన్నీ అవసరమే అని అనుకుంటుంటారు. తమపై ఆధారపడిన వారిని నిరుత్సాహపరుస్తామేమోనని బాధపడుతుంటారు. కాని వారు ప్రతీది సమయానికి ముగించరు. తరచుగా వారు ఒత్తిడికి గురియై అలసిపోతుంటారు. వారు ప్రణాళిక వేసుకోటానికి. శిక్షణకు. అభివృద్ధికి. సమయము తీసుకోరు. ఎందుకంటే త్వరగా చేయుటకు వారికి కొంత ఉ ంటుంది.

మనకు ఆవస్యకతకు మరియు ప్రాముఖ్యతకు సమతూలనము ఉండాలి.

ఒక వ్యక్తి పని నాలుగు భాగాలుగా విభజించవచ్చు.

ఆవశ్యకత మరియు ప్రాముఖ్యత విషయాలు మన దృష్టిని సులువుగా తీసుకుంటాయి. ఈ భాగము వర్తమానమును సిద్దపడుట. ఇతరులకు సహాయపడుట. మందుల సహాయము. మరియు త్వరితమైన అవసరతలకు డబ్బును సంపాదించుట.

అవసరమైన పనులు కాని ముఖ్యము కానివి. సాధారణంగా బాధ్యతలు తీసుకొని చేయకూడనివిగా ఉండుట. కొన్నిసార్లు వ్యక్తిగత పనులు పరిచర్యకు సంబంధము లేకుండా ఉంటాయి. అవి ఎక్కువ ఫలితం నియ్యని వ్యాపారసంబంధమైనవి కావచ్చు. లేక ఎక్కువ ప్రాధాన్యతన ఇచ్చే వాటి సమయమును తిని వేస్తుండుట. అవి వాటిసమయములో జరుగవలసిన ప్రాముఖ్యమైన పనులు కావచ్చు. వాటివలన ఏమి నష్టపోయేది ఉండదు. కొన్ని పనులు నెరవేర్చవలసి ఉండి నెరవేరని పనులు ఉంటాయి.

అత్యవసరము కాని పనులు అయితే ప్రాముఖ్యమైనవి కొన్ని సార్లు నిర్లక్ష్యం చేస్తుంటాము.

ఈ పనులు త్వరగా జరగవు. కాని చాలా విలువైనవిగా ఉంటాయి.

ఉదాహరణకు చదువులు. (ఉపాధ్యాయుడు లేక విద్యార్థి) వివిధ రకాల శిక్షణలు. భవనములు కట్టుట. వ్రాసిన ప్రతులను విడుదలచేయుట. ఇవి ఇప్పుడు పూర్తికావు. అయితే ఎక్కువ కాలం లాభమును చేకూర్చుతాయి. మనము అత్యవసరమైన వాటిపై దృష్టి ఉంచుటక ప్రయత్నించుతాము. నాయకుడు భవిషత్తులో విలువైన వాటికొరకు తన సమయమును మరియు వనరులను దాచిపెట్టవలసిన అవసరత ఎంతైనా ఉంది. ప్రతి రోజు తనకు సాధ్యమైనంత దాచిపెట్టవలెను.

సంస్థకు చేసే పనులు రెండు భాగాలుగా ఉన్నాయి.

“ఎ”. కార్యములు సంస్థను నూతన అభివృద్ధిలోనికి నూతన అవకాశాలలోనికి తీసుకువెళ్ళుట.

“బి”. ప్రస్తుతం చేసే పనులను జాగ్రత్త చేసుకొనుట. ఒక నాయకుడు సరియైన రీతిలో “ఎ” పనులు చేయనట్లయితే తన సమయమును. దృష్టిని “బి”కి ఇవ్వవలసి ఉన్నది. ప్రతీ వ్యక్తి తన నాయకత్వములో ఈ పద్దతిని అన్వయించుకోవలెను.

ముసలి జ్ఞాని ఈవిధంగా చెపుతున్నాడు. ఒక పాత చక్రము మడ్డిని కలిగి ఉంటుంది. ఇది మన సమస్యల విషయమై ఇప్పుడు బాధపడుటకు శోదించబడుతున్నట్లు ఉంటుంది. కొంతమంది నాయకులు ఒక సమస్యనుండి మరియొక సమస్యకు వెళుతుంటారు. కాని భవిషత్తుక ఏమి దాచిపెట్టరు. వారు ఏమి చెపుతారు అంటే శిక్షణ ఇచ్చుటకు సమయము లేదు అంటారు. కాని వారి పరిస్థితి ఎప్పుడు శ్రేష్టముగా మారదు.

చాలా కాలంగా విజయాన్ని సాధిస్తున్న సంస్థలు సమయమును. కనుగొనుట లేక వెతుకుటలో వనరులను. అభివృద్ధిని. శిక్షణను సంపాదిస్తుంటారు. సంస్థలు వాటి ఫలితాలను పరిస్థితులను అవి పోగొట్టుకోవు.

సాధన:ప్రతీ విధ్యార్ధి తన పనులను మరియు నెరవేర్చు భాద్యతలను ఒక చిట్టా తయారు చేయుము. పైన తెలుపబడిన విధముగా ఒక పెట్టెను గీయుము. ఆ పెట్టెలో నీ పనులను విభజించుము. నీవు ప్రాముఖ్యమైనవై ఏ అత్యవసరము కాని విషయాలను నిర్లక్ష్యం చేస్తున్నావో కనిపెట్టు. నీవు ప్రాముఖ్యము కాని మరియు అత్యవసరము కాని వాటిపై సమయము వ్యర్ధం చేస్తున్నావా?

**ప్రాతినిద్యం :**

సమస్తము జరుగునట్లు చూడటం నాయకుని లక్షణం. కాని తనకు తానే అన్నీ

చేయడు. బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తాడు. అయినప్పటికి అన్నీ పనులు చక్కగా జరుగునట్లు చూడటం అతని పనియై యున్నది. అతను ఎల్లప్పుడు వారికి శిక్షణ మరియు అభివృద్ధి విషయములో భద్రత విషయంలో శ్రద్ధ వహించినట్లయితే భవిషత్తులో వారు ఇంకా ఎక్కువగా పని చేస్తారు.

పనిని ఇతరులకు అప్పగించుటలేదు కారణం అది అంత ప్రాముఖ్యము కాదు. అది అప్పగించబడుతుంది అంటే వేరే వారు చేయగలరు లేక చేయుటకు శిక్షణ పొందియున్నారు. ఎందుకంటే అది నాయకుడు చేయుటకు ఉంచినది కాదు.

కొన్ని పనులు అప్పగింపదగినవి కావు. ఎందుకంటే నాయకుడు మాత్రమే వాటిని చేయగలడు. అతను సంస్థకు ప్రతినిధిగా ఉండి (పాతినిద్యం వహించి) దానికొరకు ఎవరూ మాట్లాడలేని విధంగా మాట్లాడతాడు. మరియు అతను భవిషత్తు విషయముకూడా ఆలోచిస్తాడు. అతను అవకాశములను. అపాయములను మరియు రాబోయే మార్పులను గమనించి ఇతరులు చేయుదానికన్నా మంచిగా చేస్తాడు.

నాయకునికి ప్రత్యేకమైన సామర్ధ్యములు ప్రత్యేకమైన పనికొరకు ఉండవచ్చు. కాబట్టి ఆ పనులను సాధారణంగా ఇతరులకు అప్పగించడు. ఏది ఏమైనా నాయకుడు ఇతరులకు అప్పగించదగినది తనతో ఉంచుకోగూడదు. కొంతమంది నాయకులు ఇతరుల పనివిషయమై అస్సలు తృప్తి చెందరు. కాని తాను మాత్రమే మంచిగా చేయగలను అని అనుకుంటాడు.

కొంతమంది నాయకులు అన్నీ పనులు తామే చేసుకుంటారు. ఇతరులకు ఆ పనులను అప్పగించుటకు ఇష్టపడరు. ఒకవేళ అప్పగించినా తాను అన్ని పనులు చూచుకుంటూ నిర్ణయాలు తానే తీసుకుంటూ ఉంటాడు. ఇది మంచి నాయకత్వం కాదు. నాయకుడు తన బృందమును కట్టుకుంటూ వారి ఆలోచనలు మరియు బలమును వినియోగిస్తూ లక్ష్యములను ఏర్పరచి విధానాలను అభివృద్ధి చేస్తూ నిర్ణయాలు తీసుకొనుటలో పాలుపంచుకుంటారు.

మంచి నాయకుడు పనులను మాత్రమే అప్పగింపడు. నాయకత్వమును కూడా అప్పగిస్తాడు. పనులు నడిపించుటకు ఇతరులకు అవకాశమిస్తాడు. మనము సరియైన రీతిలో ఏవిధంగా చేయాలో. ఏమి చేయాలో చెప్పినట్లయితే వారు నడిపించుటను ఆటంకపరచడు.

నాయకుడుగా తన ప్రాధాన్యతలు ఏర్పాటు చేస్తాడు. తాను కొన్ని ప్రశ్నలను పరిగణలోకి తీసుకోవాలి. ఎవరు సహాయము చేయగలరు? అనేక పనులు చేయుటకు ఇతరులకు ఉ న్ననూ వారు చేయరు. నీవు సమృద్ధిగా నడిపించుటలేదు.

నేను లేకుండా ఏ ఏ పనులు జరుగవు? నాయకుడు ఆ పనులపై దృష్టిని నిలపాలి.

ఉదాహరణలు బృందము యొక్క అభివృద్ధి. దర్శనమును బదిలీ చేయుట. భవిషత్తు ప్రణాళికలు. ఈ పనులు నాయకుని వల్ల మాత్రమే జరుగవు. అయితే సాధారణంగా నాయకుడు లేకుండా కూడా జరుగవు.

**త్యాగము :**

నాయకునికి చాలా మంచి అవకాశాలు ఉంటాయి అని కొందరు అనుకుంటుంటారు. ఆయనకు ఉన్న అధికారముతో ఏమైనా చేయవచ్చు అని అనుకుంటారు.

వాస్తవము ఏమంటే బృందము యొక్క విజయము కొరకు నాయకుడు అనేకమైన వాటిని త్యాగము చేస్తాడు. బృందము విజయము పొందకుండ నాయకుడు విజయము పొందలేడు.

ఒక నాయకునిగా స్థానములో ఎదుగవచ్చు. అతని ఆధిక్యతలు. బహుమానాలు. మరియు బాధ్యతలు పెరుగవచ్చు.

ఉదాహరణకు, వ్యాపారములో అట్టడుగు స్థాయిలో ఒక వ్యక్తి కొన్ని గంటలుగా పని చేయుచున్నాడు. తన బాధ్యతలను మించి తనను ఏ తప్పు పట్టుటకు అవకాశం లేదు. సంస్థలో ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఒక నాయకుడు వచ్చే ప్రతీ ఆటంకమును ఎదుర్కొనుటకు ప్రతీ అవసరతను తీర్చుటకు ఎన్నో గంటలు పనిచేస్తాడు. తాను తన వ్యక్తిగత అవకాశములను ఎన్నింటిని వదులుకొని ఉండవచ్చు. కొన్ని సమయాలలో తాను విశ్రాంతి తీసుకొనవలసి ఉన్నా లేక సంతోషంగా గడపాలని అనుకున్నా. కాని సంస్థ యొక్క అవసరత కోసం పనిచేయుటకు వాటన్నిటిని త్యాగము చేస్తాడు. నాయకులు ఏ సమయములోనైనా పగలుకాని రాత్రి గాని ఏదైనా సమస్య వస్తే తాను వచ్చి తీరాలి. ఆ నాయకుడ్నే పిలుస్తారు.

ఒక వ్యక్తి బాధ్యతలు పెరిగినప్పుడు. తాను సంస్థలో గోప్ప నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. కాని తాను తన వ్యక్తిగత అవకాశాలను వదులుకోవలసి వస్తుంది. ఈ విషయం పిరమిడ్స్‌ను ఉదహరణగా తీసుకొని చెప్పవచ్చు. అడుగు భాగములో ఒక వ్యక్తికి కొంత బాధ్యత మాత్రమే ఉంటుంది కాని ఏన్నో అదికారాలు ఉంటాయి. ఎందుకంటే తాను ఎంతవరకు అప్పగించుకోవాలో నిర్ణయిస్తాడు. తన బాధ్యతల విషయంలో ఎదిగినప్పుడు. తన వ్యక్తిగత ఆధిక్యతలు తగ్గుతాయి.

**బాధ్యతలు ఆధిక్యతలు :**

ఆటగాళ్ళను ఆలోచించండి. మంచిగా రాణించే ఆటగాడు తన డబ్బును. పేరునబట్టి ఆనందించవచ్చు. ఏది ఏమైనా రోజు కొన్ని గంటలపాటు ఖచ్చితంగా ఆహారమును

తగుమాత్రము తీసుకొనుటను. వ్యాయామము. శిక్షణ. సామర్థ్యమును పదును పెడుతుంటాడు. మంచి వాయిద్యకారుడు కూడా ఈవిదంగానే చేయాలి.

ఒక వ్యక్తి తన్నుతాను ఒక  మంచి డాక్టరు గాని మంచి ప్రొఫెసర్ కావటానికి సంవత్సరాల తరబడి తర్ఫీదును పొందుకుంటాడు. ఇతరులవలె తన సమయమును డబ్బును ఖర్చుచేయడు. అతను తన జీవితంలో అనేక సంతోష సమయాలు వదులుకోవలసి వస్తుంది. తన లక్ష్యమును సాదించుకొనుటకు సాధారణ అవసరాల విషయంలో తన్నుతాను వంచించుకుంటాడు. ఒక వ్యక్తి వ్యాపారమును మొదలుపెట్టుటకు ఇష్టపడుతున్నట్లయితే దానికి తగిన వనరులను తన ఉద్దేశము నెరవేర్చుట కొరకు కూడబెట్టుకుంటాడు. తాను సంపాదించినవి అంతా ఖర్చుపెట్టడు. తాను భవిషత్తుకొరకు తన లాభానంతటిని దాచిపెడతాడు. తన స్నేహితులు ఖర్చుపెట్టినట్లు తన డబ్బును ఖర్చుపెట్టడు. తాను ఉంటున్న జాగ్రత్త విషయమై తన స్నేహితులు తనను హేళన చేయవచ్చు.  కాని భవిషత్తులో అతను వారు చేసిన దానికన్నా ఎక్కువ చేస్తాడు.

ఒక వ్యక్తి భవిషత్తులో నాయకుడు కావాలి అంటే ఇప్పుడే దానికొరకు కావలసినవి అన్ని సమకూర్చుకుంటూ ఉంటాడు. త్యాగము అనేది ఈ అభివృద్ధి స్ధానం నుండే ప్రారంభమౌతుంది. భవిషత్తులో అభివృద్ధి చెందుటకు ఇప్పుడే సమకూర్చుకుంటుంటాడు. శిక్షణ తీసుకొనుట యందు. పరిచర్యా అబ్యాసము. మరియు నాయకులతో సమయమును గడుపుట.

నీ బాధ్యతలు అంత ప్రాముఖ్యమైనవిగా కనబడకపోవచ్చు. కాని అవి ప్రజలలో నీ కీర్తిని నీ మీద ఆధారపడేటట్లు నీ సామర్ధ్యాన్ని పెంచుతాయి.

*ఈ క్రింద ఇవ్వబడిని పాఠ్య భాగములను చర్చించుము. ఈ ప్రకటనల అర్ధమేమిటి? ఏమేమి అన్వయింపులు చేసుకోవచ్చు.*

త్యాగము చేయుటకు అంగీకరించుటు సాధించుటకు తొలి మెట్టు. ప్రాధాన్యత కొరకు భద్రత. భవిషత్తు కాపుదల కొరకు ఆర్ధిక భద్రత. వ్యక్తిగత ఎదుగుదల కొరకు త్వరితమైన సంతోషము. దృష్టి ఉంచేది విశాలమగుటకు. మరియు శ్రేష్టమైన దానికొరకు అంగీకరించుట.

నీ ప్రాధాన్యతలను ఉద్ధేశపూర్వకముగా అబ్యాసము చేయుట. కొంత విషయానికి ముందు ఒక అలవాటు కావచ్చు. దానిని ముందుగా క్రమముతో అబ్యాసించుట.

అపోస్తులుడైన పౌలు ఈ అటగాళ్ళ విషయమై ఒక సమర్పణ కలిగి ఉండుటను వివరించినాడు. వారు ఉన్నతంగా త్యాగము చేసినారు కాబట్టి ఉన్నతమైన విజయమును

సాధించగలిగినారు.(1కొరిం.9: 25-27). పౌలు చెపుతున్నాడు వారు ఈ లోకము మరియు తాత్కాలిక గౌరవము కోసం చేస్తున్నారు. కాని మనము నిత్య బహుమానము కోసం ప్రయాసపడుతున్నాము. వారి ఉద్దేశము కన్నా మన ఉద్ధేశము ప్రత్యేకముగా ఉన్నది. కాని అది తక్కువ కాకుండా చూసుకోవాలి.

*ఈ పాఠము వలన తమ జీవితంలో ఏవిధమైన మార్పును కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

**అయిదు ప్రకటనల సారాంశము**

1. నీ లక్ష్యాలను చేరుటకు నీవు ఎంచుకున్న మార్గము మరియు నీ ప్రాధాన్యతలు నీ లక్ష్యాన్ని నిర్ణయిస్తాయి.

2. ప్రాధాన్యతలు నీ అవకాశములు గుర్తించి వాటిలోనుండి ఎన్నుకొనుటకు ప్రోత్సహిస్తాయి.

3. దేవుని చిత్తములోనే నీ నెరవేర్పును పొందుకుంటావు.

4. మంచి నాయకుడు పనులను మాత్రమే ఇతరులపైకి బదిలీ చయడు. తాను నాయకత్వమును కూడా పంచుకుంటాడు.

5. నాయకుడుగా తన స్ధానాన్ని ఎదిగింపజేసుకుంటాడు. తన ఆధిక్యతలు తగ్గిపోయి బాధ్యతలు ఎక్కువ అవుతాయి.

*ఎసైన్మెంట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్దతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెట్ సి:* తరువాత తరగతిలోకి వెళ్ళే ముందు 1సమూయేలు 13-15 అద్యాయాలు చదువవలెను. సౌలు యొక్క నాయకత్వపు సమస్యలు ఏమిటి?

# పాఠము -8
# నాయకత్వపు అంతస్తులు

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్ధమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులను ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

*ఈ పాఠము అధికారిక స్థాయిలను గూర్చినది కాదు. కాని ఇది ప్రభావితము యొక్క అంతస్తులు.*

**పరిమిత నాయకత్వం :**

కొంతమంది నాయకుల అభివృద్ధి పరిమితముగా ఉంటుంది. ఈ పరిమితులు నాయకునిని ఎతైన శిఖరములకు వెళ్ళుటను ఆపుతాయి. లేక తాను ఉన్న స్థితిలో మంచిగా చేయకుండా చేస్తుంది.

ఈ క్రింద పరిమితులు కలిగిన నాయకత్వం ఊహా చిత్రాలలో నాయకులును ఈ క్రింద  ఉదహరిస్తున్నాము.

కేరల్ వ్యక్తిగత సమస్యలు కలిగి ఉన్నాడు.( ఆర్థిక మరియు కుటుంబ సంబంధములు) దానివలన అతను విజయం సాధిచలేకపోతున్నాడు. తనకున్న సమస్యలను బట్టి  సంస్థపై దృష్టి ఉంచలేకపోతున్నాడు. తన గృహ ఇబ్బందులను బట్టి తన పనిలో కొంత అటంకము కలుగుతుంది.

నడిపించుటకు బదులు విలియం సంస్థ యొక్క ఓటమి విషయమై ఇతరులపై నిందలు వేస్తున్నాడు. తాను చేయవలసిన లేక తీసుకోవలసిన నిర్ణయాలు ఇతరులు తీసుకొనువరకు వేచి ఉంటున్నాడు. మరియు సంస్థను విజయపదంలో నడిపించు బాధ్యత తనదికాదు

అన్నట్లు అనుకుంటుంటాడు. తన సంస్థయొక్క ఓటమి విషయాలను తాను అదుపులో ఉంచకపోవటం వలననే అని చెపుతుంటాడు.

సాలీ తాను ఎదుగుటకు ఇష్టపడటం లేదు. తప్పులను తిరస్కరిస్తుంది. తన తోటివారు తనను ప్రశ్నిస్తే కోపపడుతుంది.

మార్టిన్ తన సంస్థతో తృప్తిచెందుతున్నాడు. అభివృద్ధిచెందించే అవసరత లేదు. ఏ మార్పులు అవసరం లేదు అని అనుకుంటాడు. ప్రపంచము మారుతున్నప్పుడు తన సంస్థకూడా ప్రభావవంతముగా ఉంటుంది.

రోనాల్డ్ తాను మాత్రమే ఈ సంస్థకు కావలసిన నాయకుడుని అని అనుకుంటాడు. అందరిని తన నడిపింపును వెంబడించాలి అని అనుకుంటాడు. తనకు బృందము అవసరము లేదు. సహాయకులు మాత్రమే కావాలి అని అనుకుంటాడు. ప్రజలు తనకు ఎక్కువగా ఎందుకు సహాయము చేయరో అతనికి అర్ధంకాదు.

ఎవీస్ తాను ఎదుగునట్లు ఒక సంస్థను ఆరంబించినాడు. ఈ కంపెనీ తన లాభము కొరకు మరియు తన గొప్పతనమును చాటుకొనుట కొరకు. తాను లేకుండా గొప్పకాకుండు నిమిత్తము సంస్దకొరకు ఏ ప్రణాళికను రూపొందించడు.

పౌలు బలహీనమైన వ్యక్తిత్వము కలిగి ఉన్నాడు. తాను ఎప్పుడైతే ఒత్తిడిని లోనైనాడో తాను నిలబెట్టుకోలేని వాగ్దానాలు తాను చేస్తుంటాడు. ఇతరముల కొరకు

ఉన్న డబ్బును వాడతాడు. మాటతప్పుతాడు. అబద్దాలు చెపుతాడు. తన కీర్తిని పోగొట్టుకుంటాడు.

తనకు భద్రత చేకూర్చి వాటి విషయములో త్వరలోనే పరిమితిని కలిగి ఉంటాడు. తన వ్యక్తిగత పరిమితులను అధిగమించకపోతే ఏమాత్రమూ విజయము సాదించలేడు. వారు మార్పుచెందుటకు ఇష్టపడకపోతే. వారు తొలగింపబడేంత వరకు ఆ సంస్థలు అభివృద్ది కావు.

**? పైన తెలిపిన ప్రతీ ఊహా నాయకుల్ని ఈ ప్రశ్న అడుగుదాము. “ సంస్థ అభివృద్ధి అగుటకు ముందు ఏ మార్పులు చోటుచేసుకోవాలి?”**

సౌలు – పరిమితి గల నాయకుడు

సౌలు ఇశ్రాయేలీయులపై మంచి రీతిలో తన నాయకత్వమును ప్రారంబించినాడు. తాను వినయముతో ఈ స్ధానానికి తగిన వాడనుకాను అని అనుకున్నాడు.

సౌలు ఇశ్రాయేలీయులలో మొదటి రాజు. ఆ సమయములో అతను రాజుగా

నియమించబడినాడు. ఆ రాజ్యానికి రాజధాని లేదు. పన్ను లేదు. సైన్యం లేదు. ప్రభుత్వం లేదు. తాను రాజ్యం కోసం పనిచేస్తూనే ఉన్నాడు. కాని కొంతమంది అతనిని రాజుగా అంగీకరించలేకపోయినారు.

మొదటి సంక్లిష్ట పరిస్థితి ఏమంటే శత్రువులు రాజ్యమును ముట్టడించినప్పుడు ఇశ్రాయేలీయులతో స్నేహం కుదుర్చుకోవటం. ఈ వార్తను ఎవ్వరూ సౌలు దగ్గరకు తీసుకొని వెళ్ళలేదు. తాను తన పొలమునుండి ఇంటికి వచ్చినప్పుడు తాను తెలుసుకున్నాడు. తాను మోసకరమైన కార్యమును చేయపూనుకొని ఆశ్చర్యపరిచే ఒక నిర్ణయాన్ని చేసినాడు. ఒక కాడి ఎడ్లను తీసి ఇశ్రాయేలీయుల దేశములోని నలుదిక్కులకు దూతలచేత వాటిని పంపి ( 1సమూయే. 11:7) తాను రాజ్యములోని ప్రజలందరికి యుద్ధము చేయుటకు ఆజ్ఞ ఇచ్చినాడు. యుద్ధమును గెలచినాడు.

మొదటి విజయము తరువాత. కొంతమంది ప్రజలు సౌలును అంగీకరించని వారిని చంపాలని అనుకున్నాడు. సౌలు ఈవిధంగా చెప్పినాడు దేవుడు నాకు విజయమిచ్చినాడు. మరియు ఇది పగతీర్చుకొను సమయము కాదు.  ఇలాంటి స్వభావము అతను ఎక్కువ సమయము ఉంచుకొనకుండుట చాలా బాధాకరము.

సౌలు త్వరగానే దేవునికి అవిధేయత చూపినాడు.  ఎప్పుడైతే ప్రవక్త ఇతని దగ్గరకు వచ్చాడో సౌలు ప్రజల తప్పు పనికై తప్పుమోపబడినాడు. అయితే నాయకుడు గా ఆ బాధ్యతను తనపై వేసుకోలేదు. (1సమూ. 15:21). ఆ ప్రవక్త సౌలుతో దేవుడు తనకు లోబడే మరియొకనికి రాజ్యాన్ని అప్పగిస్తాను అని చెప్పినాడు.

సౌలు పరిపాలనంతటిలో అధికారాన్ని తన చేతిలో ఉంచుకొనుటకు ఆసక్తి చూపినాడు. తాను పశ్చాత్తాపపడి తిరిగి దేవునికి ఇష్టుడవుటకు ప్రయత్నించలేదు. దేవుడు మరియొకరిని తన స్థానములో ఉంచుట అనే విషయాన్ని అంగీకరించలేకపోయినాడు. ఒకవేళ తాను పశ్చాత్తాపపడినట్లయితే అతని ఆత్మ రక్షణ పొందుకొని ఉండేది. దేవుడు మరలా తిరిగి ఉ ంచేంతవరకు ఉండుటకు అతను దేవునిని సేవించవచ్చు. మరియు మంచి గౌరవముతో అతని పనిని ముగించి ఉండవచ్చు. పాతసామెత ఈ విధంగా ఉంది. నాయకుడు తన పాలనా చివరి సం॥రాలు ఉండినదానిని బట్టి గౌరవముగా ముగిస్తారు. వారు సరియైన విదముగా పాలించలేని సమయాలలో స్థానం కోసం యుద్ధము చేస్తుంటారు.

యుద్ధ దినములలో సౌలు ఈ విధంగా చెప్పినాడు. యుద్ధము ముగియు వరకు ఎవ్వరూ తినుటకు వీలులేదు. అయితే నా శత్రువులపై పగ తీర్చుకొందును.

(1సమూ. 14:24) ఆ ఆజ్ఞ అవివేకమైనది. ఎందుకంటే యుద్ధము జరిగిన తరువాత అందరూ చనిపోయినారు. ఆ ఆజ్ఞ వ్యక్తిగతమైనదిగా కనపడుచున్నది. అతని ఆలోచనలో ఆ యుద్ధము వ్యక్తిగతమైనదిగా ఉన్నది.

సౌలు ఏ తప్పు చేయలేదు అనే మీమాంసలో ఉండిపోయినాడు. అతని కుమారుడు యోనాతాను చంపబడినాడు. ఎందుకంటే అనుకోకుండా ఆజ్ఞను మీరినాడు. అయిననూ యోనాతాను పనివలన గొప్ప విజయాన్ని పొందుకున్నారు.

మరియొక యుద్ధము సమయములో సౌలు సమూయేలు ప్రవక్త వచ్చి ప్రార్థించి బహిరంగముగా బలిని అర్పించి దేవుని సహాయము కోరుకొనుటకు వేచియున్నారు. దినములు గడచినవి. అనేకమంది సౌలు యొక్క ప్రజలు భయము చేత వెళ్ళిపోవుచున్నారు. సౌలు బలిని ఇచ్చుటకు నిర్ణయము తీసుకున్నాడు. యాజకుడు మాత్రమే ఆ పని చేయుటకు అధికారము పొందినాడు. సౌలు బలి ఇస్తున్నప్పుడు సమూయేలు వచ్చినాడు. అతను సౌలును గద్దించినాడు. కాని సౌలు ఆ బలిని ముగించమని వాదన పెట్టుకున్నాడు. దానిని బట్టి ప్రజలు ఏ తప్పు జరుగలేదని అనుకుంటారు. (1సమూ. 15:30). దేవుని అమోదం కన్నా ప్రజల అభిప్రాయముకే సౌలు ఎక్కువ విలువ ఇచ్చినాడు. ఇతరుల విజయము విషయములో ఎక్కువ మత్సరపడుతూ. ఉండేవాడు. ప్రత్యేకముగా దావీదు విషయములో ఎక్కువగా ఒర్వలేని వాడుగా ఉన్నాడు. దావీదు తనకు ఏమి హాని తలపెట్టకపోయినప్పటికి తాను ఎక్కువ సమయము మరియు వనరులు దావీదును వేటాడుటలో ఖర్చు చేసినాడు.

సౌలు తన నిలకడలేని స్థితిని బట్టి తన ప్రజల అవిధేయత. యదార్థత లేని స్థితి విషయంలో ఎప్పుడు దోషారోపణ చేస్తూ ఉండేవాడు. మరియు ఇతరులను గూర్చి అబద్ధాలను నమ్మినాడు (1సమూ. 24:9). తాను తప్పు సలహాలను నమ్మినాడు. అందరూ తనకు వ్యతిరేకమని తనకు కావలసిన ఏ సమాచారము తనకు అందిచడం లేదని నేరారోపణ చేసినాడు (1సమూ. 22:8).

సౌలు కుమారుడైన యోనాతాను తన తండ్రి కన్నా చాలా వ్యత్యాసముగా ఉన్నాడు. దావీదు కాబోయే రాజుగా యోనాతాను గుర్తించి. ఆ సత్యాన్ని అంగీరించినాడు. దావీదును యోనాతాను ఎందుకు అసహించుకోడో సౌలుకు అర్థమయ్యేది కాదు. యోనాతాను మరియు దావీదు మంచి స్నేహితులు. తండ్రియైన సౌలు దేవుని యందు నమ్మకాన్ని కోల్పోయినప్పటికి తాను మాత్రం విజయము పొందునట్లు దేవుని యందు నమ్మికయుంచేవాడు. తన తండ్రి తప్పులను బట్టి యోనాతాను యుద్ధములో మరణించినాడు.

సౌలు తన జీవితమంతా యుద్ధాలతోనే గడచింది. ఎప్పుడైతే ఒక వ్యక్తి బలముగా కనిపించినాడో తన సైన్యములో చేరమని ఒత్తిడి చేసేవాడు (1సమూ. 14:52). దీని అర్ధం ఏమిటంటే ఇతరుల అవసరతలు. వారి ఇష్టాలను తెలుసుకోకుండా తన ఇష్టాన్ని ఇతరులపై ఉంచి ప్రతీ ఒక్కరిపై ఒత్తిడిని తీసుకువచ్చేవాడు. తనకు సరిపోయినంత సహాయము ఉన్నదని ఏనాడు అనుకోలేదు. దీనిని బట్టి ప్రజలు సౌలును విసర్జిస్తూ వచ్చేవారు.

మనము సౌలుకు మరియు దావీదుకు మధ్య చాలా వ్యత్యాసము చూడగలము. దావీదు అందరిని అకట్టుకునేవాడు. సౌలును అందరూ విసర్జించినారు. దావీదును తన తోటివారు ఎంతగానో ప్రేమించేవారు. ఉదాహరణకు, తాను ప్రేమించిన స్థలమునుండి నీరు తీసుకు వచ్చుటకు దావీదు కొరకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయనివారు అతని యొద్ద ఉన్నారు. దావీదు తన వారియొక్క పనులు ఎంతో గొప్పవిగా ఉండేవి. దేవుడు మాత్రమే పూజింపదగినవాడుగా దావీదు ఎంచేవాడు (2సమూ. 23-15-17). సౌలు ప్రతీసారి తన ప్రజలు యదార్ధవంతులు కాదని నేరారోపణ చేస్తూ ఉండేవాడు. కాని తన పట్ల యదార్ధంగా ఉన్న దావీదును మాత్రం నమ్మలేదు.

**నాయకత్వపు స్థాయిల విషయంలో జాన్ మాక్స్‌వెల్ యొక్క వివరణ :**

నాయత్వపు ప్రభావము యొక్క స్థాయిలను జాన్‌మాక్స్‌వెల్ ఈ విధంగా వివరించినాడు. ఈ స్థాయిలు వారి అంతస్తులను సూచించదు. తాను ఉన్న స్థానములోనే ఒక మంచి నాయకునిగా అందరి చేత అంగీకారము పొందువానిగా ఉంటాడు.

మనము కోరుకునే ఈ స్థానాలు అన్నీ జాన్ మాక్స్‌వెల్ రచనలనుండి వచ్చినవి కావు.

**1. నాయకత్వపు స్థానము :**

ఒక వ్యక్తి యొక్క నాయకత్వము స్థానమున ద్వారా ప్రారంభమౌవచ్చు. ఒక స్థానములో ఉన్న అనేకులు తాము నాయకులం అవుటకు మరి ఏమి వారికి అక్కరలేదు అని అనుకుంటారు. ప్రజల నమ్మకత్వాన్ని సంపాదించుకోవాలి అని ఏమాత్రమూ అనుకోరు. ఈ నాయకులు తమకు సహాయము తన అధికారము బట్టి కలుగుతుంది అని అనుకుంటారు. తమ లక్ష్యాలు ప్రజలతో పంచుకోవటాన్ని బట్టి వారు సహాయమును పొందుకుంటారు అని అనుకోకుండా డబ్బు చెల్లించుటద్వారా. మరియు శిక్షలు అమలు చేయుటద్వారా తమ పనులు చేయించుకొనవచ్చు అని అనుకుంటారు. ఈలాంటి నాయకత్వం సాధారణంగా చూడవచ్చు కాని వీరు ఏమాత్రము అనుకున్న రీతిలో ఫలితాలను పొందుకోలేరు.

క్రొత్తగా నాయకునిగా ఉన్న వ్యక్తి ఆ సంస్థయొక్క చరిత్రను. సంస్కృతిని తెలుసుకోవాలి.

తాను ఇంతకుముందు చేసిన పనిని బట్టి పొందుకున్న పొగడ్తలను తెలియజేయకుండా నూతన అలోచనలు ప్రజలముందుకు తీసుకు రాకూడదు. సంస్థయొక్క విలువలను పంచుకుంటన్నట్లు చూపించగలగాలి.

ప్రజలు ఉంటున్న స్ధానాలలో వారు ఏవిధంగా రాణించగలరో నాయకుడు తెలుసుకొనగలిగి ఉండాలి. తన స్థానవిషయములో వారు అనుకొనిదాని కన్నా తన స్థానంలో ఉంటూ ఎక్కువ చేసి చూపించగలగాలి. తన ప్రజలు మంచిది అని గుర్తించునట్లు కొంత మార్పును తీసుకురావలెను.

**2) నాయకత్వపు అనుమతి :**

ఈ స్థానము అనుమతిని సూచిస్తుంది. ఎందుకంటే నాయకుని ఏమి వెంబడించాలో ప్రజలకు తెలిసి ఉండాలి. నాయకుడు ఈ స్థాయిని చేరుకొనాలి అంటే ప్రజలతో మంచి సంబందాన్ని కలిగి ఉండాలి. ఉద్యోగం వలె కాక. తాను ప్రజల జీవితాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. సంస్థ చూపించు కఠినమైన విధానము నుండి ప్రజలను కాపాడుతుండాలి. వ్యక్తిగతంగా వారు విజయము సాధించునట్లు మార్గమును చూపించాలి.

**3. ఉత్పత్తి నాయకత్వము :**

ఎప్పుడైతే నాయకుడు ఈ మూడవ స్థానములో ఉంటాడో ప్రజలు సంబంధమును బట్టి వెంబడించటం కాక. మంచి ఫలితాలను బట్టి వెంబడిస్తారు. నాయకుని సహాయము వలను వారు తమ లక్ష్యములను సాధించగలుగుతున్నారు. కాబట్టి తన ద్వారా జరుగుతున్న కార్యములను బట్టి నాయకునిని ఇష్టపడుతుంటారు. అనుకరిస్తారు. ఎందుకంటే నాయకుడు. సంస్థ మరియు అదే సమయములో వ్యక్తిగతముగా ప్రజలు కూడా విజమును సాధిస్తుంటారు. ఈ స్థాయిలో నాయకుడు ప్రజలతో లక్ష్యములను గూర్చి పంచుకుంటుంటాడు. ప్రణాళికలు రూపొందిస్తూ లెక్క అప్పజెప్పే విషయంలో తానే అన్ని విషయములలొ పూర్తి భాద్యత వహిస్తూ ఉంటాడు.

**4. ప్రజల ఎదుగుదల :**

ఈ నాలుగవ స్థాయి ఏమనగా ప్రజల ఎదుగుదల. ఎక్కడైతే ప్రజలు నాయకునితో సంబంధం కలిగి ఉండుట ద్వారా నాయకులుగా తయారు అవుతారో తాను సాదించిన ఫలితాలను వారు నమ్ముతారు. వారికి వ్యక్తిగత సంబంధం ఉంటుంది. మరియు వారు తమ వ్యక్తిగతంగా సాధించిన వాటిని వారు తెలియజేస్తారు. ఈ స్థానములో నాయకుడు20% స్పందిచే వ్యక్తులలో ఖర్చుచేస్తుంటాడు. తాను తన నాయకత్వపు నడిపింపులో సహాయం చేసే

ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకుంటాడు.

**5. వ్యక్తిత్వము :**

ఈ అయిదవ స్థానమును జాన్ మాక్స్‌వెల్ వ్యక్తిత్వము అని పిలుచుచున్నాడు. ఎందుకంటే తన వ్యక్తిత్వమును బట్టి . ఈ నాయకుడు అందరికి తెలిసినవాడుగా ఉంటాడు. తన కీర్తిని బట్టి అందరికి తెలిసినవాడిగా ఉంటాడు. ప్రజలకు తెలియకముందు నుండి అతనిని వెంబడిస్తూ ఉంటారు.

తన ప్రజలందరితో ఒకే స్థితిలో ఉండడు. ఉదాహరణకు కొంత మంది ప్రజలు తన అధికారాన్ని బట్టి మరియు అతను ఉన్న స్థాయిని బట్టి వెంబడిస్తుంటారు. మరి కొందరు అతని విజయవంతమైన పనిని చూసినారు కాబట్టి అతనిని వెంబడిస్తూ ఉంటారు.

నాయకుడు తన స్థాయి ఏమిటో గుర్తించి మరియొకు స్థాయిలోకి వెళ్ళే అవసరత ఉందని తెలుసుకోవాలి. తాను ఉన్న స్థాయిలో విజయము ఉన్నది కదా అని ఆ స్థాయితోనే తృప్తి పడకూడదు. ఉదాహరణకు కొందమంది నాయకులు ప్రజలు ఎక్కడ నడిపించుటకు ఇష్టపడుతుంటారో ఆ రెండవ స్థాయిలో ఉండుటకు ఇష్టపడుతుంటారు.

**విడచి పెట్టుట :**

కొన్ని సార్లు ఎదిగే నాయకులు ఒక సంస్థనుండి మరియొక సంస్థకు వెళుతుంటారు. మరియు పరిపక్వమైన నాయకుడు కూడా కొన్ని సార్లు తాము ఎక్కువ సమయము పనిచేసిన స్థలమునుండి వేరొక స్థలములోకి వెళ్ళుటకు ఇష్టపడుతుంటారు.

**నాయకునికి ఆ సంస్థను విడచి పెట్టుట సరియైనది అని ఎలా తెలుస్తుంది?**

కొన్ని సార్లు పరిచర్య చేసే నాయకులకు దేవుడు తమను వేరే స్థలములోకి పరిచర్యకు పిలుచుచున్నట్లు తెలుసుంది.దేవుడు తన చిత్తమును స్పష్టముగా తెలియజేయుటకు తెలియజేయుటకు ఇష్టపడుతుంటాడు. ఒక వ్యక్తి తన లోపల భావోద్రేకా మాట మాత్రమే వినకూడదు. అవి దేవుని నడిపింపు ద్వారా స్థిరపరచబడాలి. సాధారణంగా దేవుడు మార్పును కోరుకున్నట్లయితే తాను పరిస్థితులలో ప్రత్యేకమైన మార్పులను చేసి లేక ఆ మార్గమును స్థిరపరచుటకు మార్గమును చూపుతారు. మరి కొన్ని విషయాలు కూడా విడచిపెట్టాలా లేక అవసరము లేదా అని తెలుసుకొనిటకు ఉంటాయి.

*అధికారులకు లోబడుటకు ఇష్టపడని కారణంగా విడచి పెట్టకూడదు. ఎక్కువ డబ్బు ఇస్తున్నారు కదా అని నూతన స్థానము కోసం వెళ్ళకూడదు. నీ నిజాయితికి. మరియు నమ్మకాలకు రాజీపడి వేరే సంస్థలో పని చేయుటకు వెళ్ళకూడదు.*

*పై స్థాయి కోసం కుటుంబము యొక్క బాధ్యతలను. ప్రాధాన్యతలను విస్మరించి వెళ్ళకూడదు. సాధ్యమైనంత వరకు నీ కుటుంబమునకు మంచి సంఘమును. మరియు పిల్లలకు మంచి పాఠశాల* అందుబాటులో ఉండునట్లు చూసుకోవలెను. నీ కదలిక నీ కుటుంబానికి మంచి చేకూర్చేదిగా ఉండాలి.

నూతన స్థాయి నీ భద్రతను మరియు నాయకత్వములో ఎదుగుదలను ఇచ్చేవిగా ఉండాలి. మరియు ఆ నూతన స్థాయి నీ సామార్థ్యమునకు మరియు భద్రతకు అనుకూలంగా ఉండునట్లు చూసుకోవాలి. నీవు వదిలి వెళ్ళే ప్రజలు ఒక వేళ తప్పువారైనప్పటికి వారితో మంచి సంబందం కలిగి ఉండునట్లు సాధ్యమనంత వరకు కృషిచేయవలెను. వారితో కఠినమైన మాటలు ఎప్పుడు చెప్పకూడదు. సమయము గడిచే కొలది వారు నీ తప్పులు మరచిపోయి నీ యొక్క సామర్థ్యమును తెలిసికోవచ్చు. నీవు మరలా తిరిగి వారితో మంచి సబంధం పెట్టుకొనుట మంచిది ఎందుకనగా భవిషత్తులో వారే నీకు మంచి సహకారులుగా ఉండవచ్చు. కాబట్టి ఎవరితో శత్రుత్వమును పెట్టుకోకూడదు.

**దేమా :**

దేమా అపోస్తులుడై పౌలుతో పరిచర్యలో తిరిగినాడు. ఇతను పరిచర్యలో భాగస్తుడుగా ఉంటూ క్రొత్త స్థలాలకు సువార్తను తీసుకు వెళ్ళుటలో పాలిభాగస్తుడుగా

ఉంటూ అనేక అద్భుతాలను మరియు అనేకులు క్రీస్తులోకి వచ్చుట చూచినాడు. క్రొత్త సంఘాలు ప్రారంభమౌతున్నాయి. పరిచర్య గొప్పగా విస్తరిస్తుంది. అసమయములో క్రొత్తనిబంధనను వ్రాసినారు. దానిలో కొన్ని వారి అనుభవాలు కూడా జోడించినారు.

ఈ దేమా పేరు కూడా నూతన నిబంధనలో వ్రాయబడి ఉన్నది. విచారకరమైన విషయం ఏమంటే తాను కలిగి ఉన్న ఆ గొప్ప అవకాశమును తాను గుర్తించలేక పోయినాడు. తనను గూర్చి పౌలు ఈ విదంగా చెప్పినాడు, దేమా ఈ లోక స్నేహమును ప్రేమించి వెళ్ళిపోయినాడు అని చెప్పినాడు (2తిమో. 4:10).

**జిమ్ కాలిన్ – నాయకత్వము యొక్క స్థాయిలను గూర్చిన వివరణ :**

సేవాతత్వం అనే పాఠములో జిమ్ కాలిన్ యొక్క నాయకత్వమును గూర్చిన వివరణను మనము చూసినాము. ఈ పాఠములో అయిదవ స్థాయిలో ఉండే పాఠమును నేర్చుకుంటాము.

ఈ పాఠములో స్థాయిల మద్య ఉన్న వ్యత్యాసమును చూస్తాము.

ఇక్కడ మనము నాయకత్వము యొక్క అయిదు స్థాయిలను వివరణను చూస్తున్నాము. మాటలు తిరిగి వచ్చిననూ వివరణలో మరలా మరికొన్ని విషయాలు కలుపబడతాయి.

**1. స్థాయి – వ్యక్తిగత గొప్ప సామర్థ్యము :**

ఈ వ్యక్తి తన సామర్థ్యము. తెలివి. నైపుణ్యత. మరియు మంచి పనితనమున ప్రదర్శిస్తాడు. తాను నాయకత్వపు స్థాయిలో ఉండకపోవచ్చు. కాని తన మంచి పనులు ఇతరులపై ప్రభావమును చూపుతాయి.

**2. స్థాయి – బృందముతో పంచుకొనుట :**

ఈ వ్యక్తి తన సామర్ధ్యమును లక్ష్యములను సాధించుటకు అందరితో పంచుకుంటాడు. మరియు బృందముతో మంచిగా పని చేస్తాడు. తాను ఆ బృందముకు నాయకుడు నాకప్పటికి కాని తాను పాల్గొనుటను బట్టి అందరిని ప్రభావితం చేస్తాడు.

**3. స్థాయి – సహా అధికారి :**

ఈ వ్యక్తి ప్రజలను మరియు వనరులను లక్ష్యం కోసం సమకూర్చుతాడు. తాను లక్ష్యములను ఎర్పాటుచేయడు గాని నాయకునిద్వారా ఏర్పాటుచేయబడిన లక్ష్యమును అంగీకరిస్తాడు. తాను ఉన్న పరిస్థితులలో అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించునట్లు చూస్తాడు.

**4. స్థాయి – ప్రభావవంతమైన నాయకుడు :**

నాయకుడు సంస్థ ఎదుగునట్లు ప్రజలకు సహాయము చేస్తూ దర్శనమును పంచుకుంటుంటాడు. అతను లక్ష్యములు ఏర్పాటు చేయుటలో సహాయము చేస్తాడు. వారు తమ దర్శనములకు కట్టుబడి తమ సామర్థ్యమును వినియోగించునట్లు ప్రోత్సహిస్తుంటాడు. లక్ష్యములను సాధించుటకు తనకు అప్పగించిన దానిని బట్టి సరిపుచ్చుకోడు. తాను వనరుల విషయమై బాధ్యత తీసుకొని వనరులకు సమకూర్చి దానికున్న ఉద్దేశాన్ని నెరవేర్చుటకు ఇష్టపడుతుంటాడు.

**5. స్థాయి – కార్యనిర్వాహకుడు :**

ఈ వ్యక్తి నాల్గవ స్థాయి నాయకత్వపు లక్షణాలను కలిగి ఉంటాడు. కాని మరియొక ప్రాముఖ్యమైన వ్యక్తిత్వమును కూడా కలిగి ఉంటాడు. ఎందుకంటే తాను సంస్థకు కట్టుబడి ఉంటాడు మరియు అతనికి వ్యక్తిగత వినయము మరియు లక్ష్యము కూడా ఉంటుంది. తాను ఆ సంస్థ యొక్క ఎక్కువ కాలపు గొప్పగా ఉండునట్లు కట్టుతాడు.

వినయము అనగా అతని చేతకాని తనము మరియు పిరివి వాడు అని కాదు లేక నిశ్చయత లేనివాడు అని కాదు. వినయము సహజంగా అతనిని బలవంతునిగా మరియు ఒక గురి కలిగినవానిగా చేస్తుంది. ఎందుకనగా అతను తనను గూర్చి కాక సంస్థను గూర్చే

ఎక్కువగా ఆలోచిస్తాడు.

5వ స్థాయిలో కార్యనిర్వహకుడుగా ఉంటూ సంస్థను గొప్పదిగా చేస్తాడు. అతను వినయము గలగాడు అనగా అర్థం తనను గూర్చి కాక సంస్థను గూర్చే ఎక్కువగా శ్రద్ధవహిస్తాడు. సంస్థను తనను మంచిగా చూపించుకొనుటకు ఉపయోగించుకోడు. కాని తనను తాను సంస్థకు అప్పగించుకుంటాడు.

**దావీదు – పరిమితులను అధిగమించినవాడు :**

దావీదు అనేక రంగాలలో రాణించినాడు. దావీదు గొర్రెల కాపరి. పాటలు వ్రాసేవాడు. పాటలు పాడేవాడు. వీణ వాయించువాడు. ఆరాధన నాయకుడు. ప్రవక్త. యుద్ధ వీరుడు. మరియు రాజు.

దావీదు ఒక పెద్ద కుటుంబములో చిన్న కుమారుడు. చిన్న కుమారుడు గొప్ప నాయకుడు అగుట చాలా అరుదు. తన కుటుంబము దావీదు నాయకుడు అగుట ఇష్టము లేదు. కాని దేవుడు అతనిని ఎన్నుకున్నాడు.

దావీదు మొదటి పని గొర్రెలను కాయుట. ఇది అంత ప్రాముఖ్యమైన పనిగా అనిపించుకోదు. కాని ఇది అతనిని గొప్ప పనికోసం సిద్ధపరచింది. ఎలుగుబంటిని బట్టి సింహమును బట్టి తన గొప్ప భాద్యతను విడచి వెళ్ళలేదు. తన బాధ్యతను నెరవేర్చుటకు దేవునియొక్క శక్తి మీద ఆధారపడినాడు. దేవుని సహాయముతో సింహమును ఎలుకబంటిని చంపినాడు.

ప్రతీ భద్రత కలిగిన నాయకుడు వలె. తాను శిక్షణ పొందుతున్నట్లు తెలియకయే శిక్షణ పొందినాడు. తన విజయవంతమైన జీవితము దేవునియందు విశ్వాసముంచుట ద్వారా ఎదిగినది.ఎలాంటి భయము తనను ఆపలేనంతటి నాయకుడుగా అతను మారిపోయినాడు.

గొర్రెలను కాపాడు విషయంలో ఎంతో జాగ్రత్త కలిగిన దానిని బట్టి దావీదు ఎంత వ్యత్యాసముగా ఉన్నాడో ఊహించండి. అతను ఎలుకబంటి మరియు సింహము వచ్చినప్పుడు పరుగెత్తి ఉండవచ్చు. వేరే ఏదో మార్గం ఉందని కూడా అతను అనుకొనలేదు. ఆ తరువాత గొల్యాతు యొక్క సవాలు వినిన తరువాత అతను గొల్యాతును ఎదుర్కొనుటక ఏ ఆలోచన ఉండి ఉండకపోవచ్చు.

దేవుడు దావీదును అభిషేకించుటకు సమూయేలును పంపించినాడు. అభిషేకించుట అనగా దేవుడు దావీదును ఏర్పరచుకొని. అతని పిలుపును నెరవేర్చుటకు ఒక ప్రత్యేకమైన

సహాయమును అందించుట. తన పెద్దకుమారుణ్ని రాజుగా ఎన్నుకోనందుకు దావీదు తండ్రి ఎంతో ఆశ్చర్యపోయినాడు. సమూయేలు ఈవిధంగా చెప్పినాడు. మనుష్యుడు అతని ఎత్తును రూపమును లక్ష్యపెట్టును కాని దేవుడు హృదయమును చూస్తాడు. (1సమూ. 16:7) ఈ విధానము దేవుడు ఒక వ్యక్తిని

నాయకుడుగా ఎన్నుకున్న ప్రతీసారి ప్రజలను ఆశ్చర్యపరుస్తూనే ఉంటుంది.

ఈ భూమి మీదు దావీదుకు వచ్చిన ప్రతీ సవాలు ఆయనకు గొప్ప అవకాశములు. ఏది ఏమైనా దావీదు యొక్క వ్యక్తిత్వమును బట్టి ఒక వ్యక్తి ఆ అవకాశములను గ్రహించగలిగినాడు. గొల్యాతు యొక్క సవాలును వేలమంది వినినారు. కాని దావీదు మాత్రం అది ఒక అవకాశముగా చూసినాడు. అతను ఆ సదావవాశముచే ప్రోత్సహించబడినాడు మరియు దానికన్నా ఎక్కువగా దేవుని మహిమను గూర్చి ఆలోచించి ఈ విదంగా అన్నాడు. ఏవిధంగా ఈ ఫిలిష్తీయుడు దేవుని సైన్యమును తిరస్కరిస్తున్నాడు?

నాయకత్వం అనేది ప్రభావితమైనది. ఆరోజు దావీదు గొల్యాతును చంపినాడు. అతను సైన్యమునకు నిజమైన నాయకుడు. ఎందుకంటే సైన్యము అతని విజయము వెంబడి నడచినది. అతని విజయము వారు విజయము సాధించగలరన్నా నమ్మకమును కలిగించినది.

దావీదు సౌలునకు సైనికుడుగా మారినాడు. అతను వివేకముగా ప్రవర్తిస్తున్నాడు కాబట్టి అతని ప్రభావము ఎక్కువైంది. ( 1సమూ. 18:14). పడిపోయిన సౌలు దావీదు పట్ల అన్యాయముగా ప్రవర్తించినను అతను మాత్రం యదార్థంగానే ఉన్నాడు. ఇది దావీదు వ్యక్తిత్వము ఎదిగింపజేసుకొనే సమయము. కొన్ని సార్లు ముందున్న నాయకులచేత మంచి విలువలు కలిగిన నాయకులు ఇబ్బందులు పడుతుంటారు. యౌవ్వనులైన నాయకులు సహనము లేకుండుట చేత తమకు ముందున్న నాయకుల గౌరవాన్ని తీసివేయుటకు ప్రయత్నిస్తుంటారు.

ఎప్పుడైతే సౌలు, దావీదును చంపుటకు చూసినాడో దావీదు కొండలలో దాగుకొనుటకు వెళ్ళిపోయినాడు. ఎంతో మంది అతనితో ఉండుటకు కూడివచ్చినారు. ఎందుకంటే సౌలు క్రింద ఉన్న పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నాయి (1సమూ. 22:2). సౌలు వారిని అన్యాయముగా చూసినా వారు దొంగలు కాదు. వారు ఇంకా ఇశ్రాయేలీయుల శత్రువులతో పోరాడుచూనే ఉన్నారు. అయితే సౌలు వారిని శత్రువులుగా ఎంచి వారిని వేటాడుటకు ఎక్కువ సమయమును కేటాయిస్తూ వచ్చాడు.

దావీదు రైతులను దొంగలనుండి కాపాడుతరూ వచ్చినాడు (1సమూ. 25:14-16). ఒకసారి దావీదు అహారము కోసం గ్రడ్డిని కాపాడినవారియొద్దకు ప్రజలను పంపినాడు.

అయితే వారి నాయకుడు నాబోతు అగౌరపరచినాడు. వారు తమ నాయకుని యొద్దనుండి పారిపోయిన బానిసలు అని చెప్పి ఏమి ఇవ్వకుండా పంపినాడు. అప్పుడు దావీదు కోపపడి నాబోతును చంపుటకు ప్రజలను కూడబెట్టినాడు. దారి మధ్యలో సమాధాన పరచుటకు నాబోతు భార్యయైన అభిగయేలు కలిసినది. ఇంత వరకు ఎలాంటి విధ్వంసం సృష్టించలేదని అమె గుర్తుచేసింది. ఆమె ఈవిధంగా చెప్పింది నీవు ఏదో ఒక రోజు రాజువు తప్పక అవుతావు. కాబట్టి నీ కీర్తకి భంగం కలిగేది సాధారణ మానవుని వలె ఏదీ చేయకుము (1సమూ. 25:30-31). దావీదు ఆమె సలహాను విన్నాడు. దావీదు అప్పటికే రాజు అగుటకు అభిషేకించబడినాడు. కాబట్టి అతనికి తెలుసు తాను రాజు కావలసి యున్నదన్న విషయం. అయినప్పటికి అలా జరుగుటకు చాలా సమయము పట్టేటట్లు ఉన్నది. దావీదు బలవంతముగా నాయకత్వమును తీసుకొనుటకు శోదించబడినాడు కాని అతను దేవునియందు నమ్మిక ఉంచినాడు.

తనను ఇష్టపడేవారిని ఆ నాయకుడు ఆకర్షిస్తాడు. కొన్ని సంవత్సరాల తర్వాత దావీదు గొల్యాతును చంపుతాడు. కొంతమంది తనతో ఉన్న వ్యక్తులు కూడా ఈలాంటి వారిని చంపినారు. గొప్పకార్యములు చేసినారు.

దావీదు యొక్క జీవితమును తాను బెత్సెబాతో చేసిన పాపము వెంటాడుతూనే ఉన్నది. ఆ తరువాత ఆ పాపమును కప్పుకొనుటకు కొన్ని పనులు చేయవలసి వచ్చింది. దావీదు యొక్క పాపము తనను నమ్మినవారి ఎందరి జీవితాలనో నాశనం చేసింది. తాను పాపము చేసిన తర్వాత తన నాయకత్వపు బలము కొంత తగ్గినట్లు మనము చూడగలము. తాను తీసుకోవలసిన కొన్ని నిర్ణయాల విషయంలో ఓడిపోవుటను బట్టి తరువాత రాజునకు వాటిని విడచి పెట్టవలసి వచ్చినది (1రాజు. 2:5. 6).

*ఈ పాఠము వలన తమ జీవితంలో ఏవిధమైన మార్పును కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

*మాక్స్‌వెల్ వివరణలోనుండి విద్యార్థి అయిదు స్థాయిలను మరియు కొల్లిన్స్ వివరణలోనుండి అయిదు స్థాయిల వివరణలను తరువాత పాఠముకొరకు సిద్దపరచవలెను.*

*సైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్దతులను నీ జీవితానికి*

*ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెట్ సి:* తరువాత తరగతిలోకి వెళ్ళే ముందు 1రాజులు 12 అద్యాయము చదివి ఈ ఇద్దరి రాజులను గూర్చిన వివరణ ఉన్నది. ఆ ఇద్దరి తప్పులను గూర్చి వ్రాయవలెను.

# పాఠము - 9
# సంబంధము మరియు ఒడంబడిక

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాద్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తు పెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్థమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులను ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**పరిచయము :**

క్రీడాకారుల బృందమునకు సామర్థము మాత్రమే సరిపోదు అని కోచ్ కి తెలుసు. క్రీడాకారులందరూ తమ సామర్థ్యము కొలది ఆడునట్లు ప్రోత్సహించాలి.

కోచ్ క్రీడాకారుల బృందముతో మాట్లాడి వారు మంచిగా వారి సామర్థ్యము కొలది ప్రయత్నించునట్లు చేయుట చాలా ప్రాముఖ్యము. ఎందుకంటే వారు ప్రోత్సాహ పరచబడుట వలన మంచిగా చేయుటకు సహాయపడుతంది. క్రీడాకారులు వట్టిగా మెలుకువలు నేర్చుకొనినూ విజయము పొందుటకు అది సరిపోదు.

ఈ పద్దతి క్రీడాకారులకు మాత్రమే కాదు. కాని ప్రతీ సంస్థకు ఇది వర్తిస్తుంది. ఒక సంస్థ విజయం సాధించాలి అంటే ఆ సంస్థకు సంబందించిన వారందరూ దానికి కట్టుబడి ఉండాలి. నిజంగా కట్టుబడి ఉండుట అనగా దానికి అవసరమైనది మాత్రమే చేయుటకాదు.కాని వారి ఆలోచనలు మరియు సామర్థ్యమును ఉపయోగించి విజయమునకు దోహదపడుట.

కట్టుబడి ఉండుట అనేది ఒడంబడికకు కార్యరూపం దాల్చుతుంది. ఒక వ్యక్తి కట్టుబడి. పాలుపొంది. మరియు సంబంధమును కలిగి ఉంటాడు.

**ఒడంబడిక యొక్క దృష్టాంతములు :**

ఈ క్రింద ఒక సంస్థకు తన శక్తికి మించి ఏవిధంగా చేయాలో కొన్ని దృష్టాంతాలు ఇవ్వబడినాయి. ఈ కథ చివరిలో ఎందుకు అనే ప్రశ్న వస్తుంది కాబట్టి ఆ బృందము చర్చించుకొని ఆ కథలో ఉన్న వ్యక్తి అలా ఎందుకు. ఏమి చేశాడో కారణాలు కనుగొనవలెను.

ఒక పెద్ద కలప కారాగాలములో జార్జ్ అనే ఒక వ్యక్తి వ్యాపారము కొరకు పని చేస్తూ ఉండేవాడు. అతని పని ఏమంటే వాహనాలలోకి సరుకును ఎత్తుటలో సహాయపడుతుంటాడు. ఆ కారాగారంలో బోర్డు పడి ఉండుటను గమనించినాడు. కాబట్టి ఆ కొనుగోలు చేయువారికి సహాయము చేసిన తరువాత అతను వెళ్ళి మరలా ఆ బోర్డును చక్కగా అమర్చినాడు. తన యజమాని ఆ పనిచేయమని అతనికి చెప్పకపోయినప్పటికి తాను చేసినాడు. ఎందుకు జార్జ్ ఆ పనిని చేశాడు.?

మిఖాయేలు ఒక మంచి  అంతర్జాతీయ బాస్కెట్ బాల్ టీమ్ కొరకు ఆడుతున్నాడు. ఆట ఆడుతున్న సమయములో ఆ బాస్కెట్‌ను చిన్నగా చేస్తున్నాడు. కాని అది మంచి విధానంలో ఉండి చేయటంలేదు. వెంటనే తనకన్నా మంచి విదానంలో ఉండి మార్కులు తెచ్చు వేరొక ఆటగానికి బంతిని విసరివేసినాడు. ఎందుకు మిఖాయేలు తనకు తాను మార్కులు సంపాదించుటకు ప్రయత్నించలేదు?.

ప్యోటర్ గ్యాస్ స్టేషన్‌లో పనిచేసేవాడు. గ్యాస్‌ను కొనుగోలుదారులకు కార్లలో పెట్టేవాడు. ఎక్కువ కొనుగోలు దారులు ఉన్నప్పుడు ప్యోటర్ సమయమును తగ్గించుటకు వేరే కొనుగోలు దారునియొద్దకు పరుగెత్తేవాడు. ప్యోటర్ ఎందుకు పరుగెత్తినాడు?.

ఆదివారము రోజున హరోల్డ్ చర్చి పైకప్పు చెట్టుపడుట వలన విరిగి పోయినట్లు కనుగొనినాడు. సోమవారము రోజున తన యొద్ద ఉన్న పరికరములతో వచ్చి ఆ పైకప్పును బాగుచేసినాడు. ఎందుకు హరోల్డ్ పైకప్పును బిగించినాడు?.

ఎలిన్ ఒక కిరాణ షాపులో క్యాషియర్‌గా పనిచేస్తూ ఉంటుంది. ఒక మద్యాహ్న సమయములో విశ్రాంతి తీసుకొనే ముందు ఒక నూనె పాకెట్ లీక్ అయి నేలమీద పోతుండటం చూసింది. విశ్రాంతి తీసుకొనుటకు బదులు. నేలమీద పోయిన నూనెను శుభ్రం చేసింది. ఎలిన్ ఎందుకు తాను విశ్రాంతి తీసుకోకుండా శుభ్రం చేసింది?.

కార్ల్ సంఘపెద్దగాను మరియు సండేస్కూల్ ఉపాధ్యాయునిగా ఉండేవాడు. ఒక ఆదివారము  ముందుగా వచ్చి మరుగుదొడ్డి శుభ్రముగా లేకుండుట చూసినాడు.

తాను మిగతా వారు రాకముందు ఆ మరుగుదొడ్డిని శుభ్రము చేసినాడు. కార్ల్ ఎందుకు మరుగుదొడ్డిని శుభ్రము చేసినాడు?.

(ఒక వేళ వ్యాపారము యొక్క యజమాని మాత్రమే విజయము గూర్చి శ్రద్ధ వహిస్తే. ఆ వ్యాపారము మంచిగా సాగదు. ఒక వేళ సంఘ కాపరి మాత్రమే సంఘము విజయవంతముగా నడవాలంటే ఆ సంఘము ఒడిపోతుంది. ఒక వేళ కోచ్ మాత్రమే క్రీడాకారుల బృందము గెలవాలి అని అనుకుంటే అది ఓడిపోతుంది.)

**ఒడంబడికను అర్ధంచేసుకొనుట :**

ఒక వ్యక్తి ఒడంబడిక కలిగిఉన్నాడు అంటే దానికి ఆ వ్యక్తి శాయశక్తుల కృషిచేయాలి. ఏది అవసరమో దాని మాత్రమే కాదు. తాను తన ఆలోచనలు మరియు సామర్ధ్యము ఆ సంస్ధకోసం వాడుతుంటాడు. తాను ఒక దానికి తగిన సమయము మాత్రమే ఇచ్చుట కాదు. మరియు ఒక ప్రత్యేకమైన పనిని కూడా చేయుట. ఒక్క తన చేతులు మాత్రమే కాదు తన మనస్సు మరియు కూడా పాల్గొంటుంది.

ఈ క్రింది ఇవ్వబడిన వాక్యాలకు అర్ధం ఏమిటి?

ఎప్పుడైతే తల. హృదయము. చేతులు మరియు అలవాట్లు క్రమములో పెట్టుకుంటాడో అతీతమైన స్ధాయిలో యదార్ధత . నమ్మకత్వము. ఉత్పాదకత ఎంతో ఫలభరితంగా ఉంటుంది.

కొన్నిసార్లు నాయకులు ప్రజలు బాగా పనిచేస్తారు అని అనుకుంటారు. ఎందుకంటే వారు అధికారము క్రింద ఉంటున్నారు. మరియు జీతము తీసుకుంటున్నారు కాబట్టి. కాని వాస్తవము ఏమిటంటే ఎప్పుడైతే పనివారు ఆ సంస్ధ విషయమై వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నప్పుడు అది సాద్యమౌతుంది. ఒదంబడిక లేని పనివారిపై ఆధారపడే సంస్ధ కొంచెం పనిమాత్రమే చేయగలుగుతుంది. ప్రజలకు సంస్ధ యొక్క లక్ష్యమును పంచుకోకుండా ఉన్నట్లయితే ఎవరూ తమ సమయముకు వనరులకు కట్టుబడి ఉండరు.

సంస్ధలో పని చేయు ప్రజలు ఒకే స్ధాయిలో కట్టుబడి ఉండరు. వారు అనేక స్ధాయిలలో ఉండవచ్చు.

ఎక్కువగా వారిపై ఆధారపడుచూ, సంబంధం కలిగి ఉండు వారిని నాయకుడు మెచ్చుకుంటాడు. కొంతమంది ఎందుకు సంబంధం కలిగి ఉంటారో మరికొందరు ఎందుకు ఉండరో నాయకునికి అర్ధంకాదు. కాని అందరిని ఒక సంబంధం కలిగి ఉండే స్ధాయికి తీసుకురావటం నాయకుని పని.

ప్రజలను సంబంధం కలిగి ఉండు స్ధాయిలోనికి తీసుకువచ్చుటకు నాయకుడు తప్పకుండా మంచి సమయాన్ని తప్పక కేటాయించాలి. అది ఒక నాయకుని ప్రాముఖ్యమైన

పని. తాను చేయునంత ఎవరూ చేయలేరు. నాయకుడు వారి సంబంధము ఎక్కువగా ఉండునట్లు చూడటమా? లేక దాచిపెట్టటమా?

సంఘములు డబ్బును కలిగి ఉంటారు కాని వారు ఇవ్వరు. సంస్థలో ప్రజలు ఉంటారు కాని వారు అందుబాటులో ఉండరు. వ్యాపార రంగములో మంచి ఆలోచనలను కలిగిన ఉద్యోగస్తులు ఉంటారు కాని వారు వాటిని పంచుకోరు.

కొన్ని సార్లు తమకు బయటనుండి ఆర్థిక సహాయం చేయువారి కొరకు ఎదురు చూస్తుంటారు. ఏదిఏమైనా వారి సంఘాలలో ఆర్థిక సహాయం చేయగలిగిన వ్యక్తులు ఉంటారు కాని వారు చేయరు. మరియు సంఘములో ఇచ్చువారు ఉన్ననూ వారు ఇవ్వరు. సమస్య ఏమంటే సంబంధం కొరవ అవ్వటం. సంఘములోని ప్రజలు ఆ సంఘం తమది అన్నట్లు అనుకోరు.

సంబంధం అనేది వారి మద్య ఉన్న బంధమును తెలియజేయునది. ప్రజలు తాము కలిసి ఉన్నామన్న భావన కలుగనప్పుడు వారు సంబంధమును కలిగి ఉండలేరు. సంస్థ ద్వారా, నాయకుని ద్వారా గుర్తించబడనివారుగా ఉండిపోతారు.

కుటుంబమును గూర్చి ఆలోచించండి. ఆ కుటుంబములోని వ్యక్తులు ఎలాంటి బహుమానాలకోసం ఆశించకుండా ఒకరినొకరు సహాయంచేసుకుంటారు. వారు ఎందుకు అలా చేస్తారు? ఎందుకంటే వారు ఒక కుటుంబములో భాగమని. మరియు వారు కలిసి ఉంటారు.

సంస్థలోని ప్రజలు వారు ఏమిచేయగలరో దానిని చేయకున్నట్లయితే. వారు కలిసి ఉన్నామన్న భావన వారు కలిగి ఉండరు. ఒక వేళ ఒక వ్యక్తి కలిసి ఉన్నట్లు అనుకున్నట్లయితే సంస్థ లక్ష్యాలే తన లక్ష్యాలు. సంస్థ యొక్క వసరతలే అతని అవసరతలు. ఆ సంస్థ విజయమే తన విజయము.

సంఘములలోని ప్రజలు కలిసి ఉన్నాము అన్న భావన వారికి ఉన్నట్లయితే వారు ఎన్నడూ ఆ సంఘమును విడచివెళ్ళరు. ఇతర సంఘాలు నీ విధానమును అనుకరించవచ్చు. అనగా నీ ప్రజలతో నీవు మంచి సంబంధమును కలిగి ఉన్నావని అర్థం.

కొన్ని సార్లు ఈ సంబంధమే సమస్య అని కొంతమంది నాయకులు గుర్తించరు. వారు ఏమి అనుకుంటారు అంటే వారికి శిక్షణ కావాలి అని అనుకుంటారు. ఒక వ్యక్తి తాను ఏమిచేయాలో దానిని చేయుటకు శిక్షణ అవసరలేదు సమస్య ఏమంటే తాను సంభందమును కలిగిలేడు.

సంస్థలో సంబంధం కలిగిలేరు అని అనుటకు కొన్ని గుర్తులు.

నాయకుడు వివిధ స్థలాలలో వ్యక్తులకు భాద్యతలు అప్పగించుటకు ఇబ్బంది పడుతుంటాడు.

ప్రజలు నిర్ణయాలు తీసుకొనుటలో పాలు పంచుకోరు.

సమస్యలలో ఉన్నప్పుడు ప్రజలు విడిచిపోతారు.

ప్రజలు తమ సంస్థ గురించి బయటివారితో విమర్శలు చేస్తుంటారు.

ప్రజలకు సంస్థయొక్క విజయంతో పనిలేదు.

సంస్థలో తమకు తామే వేరైపోతుంటారు.

ఎవరికైతే తాము కలసి ఉన్నామన్న భావన కలుగదో, తాను వారందరి కంటే విభిన్నమైన వ్యక్తిని అని తనని గూర్చి మరియు సంస్థను గురించి ఇతరులతో మాట్లాడుతాడు. సంస్థ ఏమిచేయాలో దానిని గూర్చి మాట్లాడుతాడు. మనము అనే మాటకు బదులు వారు అనే మాటను ఉపయోగించి మాట్లాడతాడు.

నాయకుడు ఇలాంటి వారిని కలసి ఉంచటం సరియైనది కాదు. వారికి మరియు సంస్థలో ఉన్న వారికి దూరంగా వారిని ఉంచాలి. వారిని చేరుటకు మరియు సమాజానికి కూడా  కష్టతరమైన ప్రజలుగా ఉంటారు. అర్థంకాని ప్రజలకు తాను చేయునది రహస్యంగానే నాయకుడు ఉంచాలి. వారు సలహాలను గాని ఫిర్యాదులను గాని వినుటకు ఇష్టపడరు. ఎప్పుడైతే సంస్థ ఇలా ఉంటుందో. నాయకుని ఇష్టమే వాస్తవం అని గ్రహిస్తారు. ప్రజలు వారి తప్పులను కప్పి పుచ్చుకొనుటకు నాయకుని నాయకత్వమును చూసి చూడనట్లు ఉంటూ మిగిలిన వాస్తవాలన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజలు నాయకత్వమునకు సంబందం కలిగి ఉండకపోయినట్లయితే సత్యమును మరియు ఒక విషయమును తెలియజేయుటకు భయపడుతుంటారు.

సంస్థలో చిన్న చిన్న విభాగాలు అభివృద్ధి కావచ్చు. నాయకత్వము నుండి మరియు మార్పులనుండి ఒకరికొకరు కాపాడుకునే ప్రజలు కూడివచ్చి ఉండవచ్చు.  సంస్థలో అపాయమున్నదని ప్రజలు భావించినప్పుడు. వారు తమ వ్యక్తిగత సమస్యల గురించే గాని సంస్థ యొక్క సవాలను గూర్చి పట్టించుకోరు. ఎప్పుడైతే శత్రువుతో తలపడుతున్నప్పుడు వారు మంచి రీతిలో స్పందిచరు.

కొన్నిసార్లు సంస్థ యొక్క మీటింగ్‌లో ప్రజలమద్య సంబందం ఏలా ఉన్నదో తెలియజేస్తారు. అయితే కొన్ని సార్లు ఆ మీటింగ్స్‌కి ప్రజలు దూరంగా ఉంటారు. అది

ఎప్పుడు జరుగుతుంది అంటే.....

1) ప్రజలు ఆ మీటింగ్‌ను అంత ఉపయోగం లేనిదిగా ప్రాముఖ్యము లేనిదిగా అనుకున్నప్పుడు.

2) వారు పాల్గోనుట వలను ఏమి వ్యత్యాసము ఉండదు అని అనుకున్నప్పుడు.

3) తమ లక్ష్యములు తమ నాయకులతో మరియు వారు జోక్యం చేసుకొనుటకు ఇష్టం లేనప్పుడు.

కొన్ని సార్లు సంస్ధ నాయకులుగా మారే యౌవనులను పోగొట్టుకుంటుంది. ఎందుకంటే వారు స్దిరమైన నాయకత్వాన్ని కలిగి ఉండే భాగస్తులుగా వారిని చూడలేకపోతున్నారు. ప్రజలను ప్రభావితం చేస్తూ వారి స్ధాయిలకు పరిమితమౌతున్నారు. వాటినే గట్టిగా పట్టుకొని ఉంటుంన్నారు. మరియు సంబంధం కలిగి లేని వారికి అవకాశము ఇవ్వటం లేదు. యౌవనులైనవారు తమకు అవకాశము ఇచ్చు సంస్ధలోనికి వారు వెళ్ళిపోతుంటారు. దేవుని ఆమోదం కన్నా ప్రజల ఆమోదం కోరి తమ స్దాయిని అంటిపెట్టుకున్న వారిని యేసుప్రభువు తాను నివసించిన కాలంలో అట్టివారిని గద్దించినాడు.

ఎందుకంటే వారి ప్రాధాన్యతలు తప్పుగా ఉంటున్నాయి కాబట్టి. వారు ఎప్పుడైతే ఆ స్ధాయిలోకి వెళ్ళినారో అప్పుడు వారు దేవుని ఇష్టమును నిర్లక్ష్యం చేయుట మాత్రమే కాక యేసుప్రభువు కూడా విసర్జించినారు.

**రెహబాము :**

(1రాజు. 12. 1-16) యౌవనుడైన రెహబాము రాజుగా మారినాడు. అనుభవము కలిగిన పెద్దవారు ప్రజలకు సేవచేయుమని సలహా ఇచ్చినారు. (7) నీవు వారికి సేవచేసినట్లయితే వారు నీకు సేవచేస్తారు. ఈ సలహా యొక్క అర్ధం ఏమంటే రాజు ప్రజలతో సంబంధం కలిగి వారి అవసరతల విషయమై శ్రద్ధకలిగి ఉండుట. అప్పుడు ప్రజలు ఆ రాజ్యము ప్రజలకొరకే ఉన్నట్లు భావిస్తారు.మరియు ప్రజలు కూడా రాజుకు విధేయత చూపుతారు. వారు వారి లక్ష్యాలను, సమస్యలను, అవసరతలను మరియు రాజ్యము యొక్క పనిని పంచుకుంటారు. ఎందుకంటే రాజ్యమే వారికొరకు ఉన్నది.

రెహబాము తన అధికారం సరిపోతుంది అని అనుకున్నాడు. అధికారం సరిపోతుంది అని అనుకొవటం అనగా సంబందం అవసరం లేదని అనుకొవటం. ప్రజలను గూర్చి ఆలోచించకుండ వారిని కఠినంగా పరిపాలిస్తానని రెహబాము చెప్పినాడు.

చాలమంది రెహబామును విడిచి వేరైనారు ఈ రాజును గూర్చి మాకు ఏమి లాభం

లేదు మా గూర్చి మేము చూసుకుంటాం. ఈ రాజు మాకు అక్కరలేదు అని చెప్పినారు (16.వ). సంస్థలలోని ప్రజలు సంబంధం కలిగి ఉన్నామన్న భావన కలుగనప్పుడు సంస్థ లక్ష్యాలను గూర్చి ఆలోచించక తమ సమస్యల పట్ల వారే శ్రద్ధ తీసుకుంటారు. వారు ఒక వేళ సంస్థను విడచిపెట్టనప్పటికి వారి సొంత లక్ష్యాలే వారు చూసుకుంటారు.

రెహబాము యొక్క స్పందన ఏమనగా అధికారమును ఉపయోగించుట. తాను మారి ప్రజల సమస్యలను అర్థంచేసుకునే స్థితిలో లేడు. అతను పన్ను వసూలు చేసే వానిని పంపినాడు. అది పనిచేయకపోతే తాను సైన్యమును పంపుటకు ఇష్టపడినాడు. కాని దేవుడు వారిని ఆపినాడు. రాజ్యము తిరిగి కట్టబడలేదు.)

**యెరోబాము :**

యెరోబాము తిరుగుబాటు దారుడు. సొలోమోనుకు అవిధేయత చూపునట్లు ప్రయత్నించినాడు. తాను ఏ విషయములోనూ విజయము పొందుకోలేదు. మరియు తాను తిరుగుబాటు దారునిగా చంపబడకుండునట్లు ఐగుప్తుకు వెళ్ళినాడు. సొలోమోను చనిపోయిన తరువాత ఏవిధము చేతనైనా అధికారము పొందుకోవచ్చునేమో అని తిరిగి ఇశ్రాయేలుకు వచ్చినాడు. క్రొత్తరాజుతో మాట్లాడుటకు తెగలలోనుండి కొంతమందిని ప్రతినిధులుగా తీసుకొని మాట్లాడుటకు పంపినాడు.

రెహబాము వారితో మూర్ఖముగా ఈవిధంగా చెప్పుకున్నాడు. తాను మంచిగా పరిపాలిస్తానని ఆతనికి లోబడుట తప్ప వారికి వేరే దారి లేదని చెప్పినాడు. (1రాజు. 12. 13. 14). ప్రజలు చాలా కోపముగా ఉన్నారు. మరియు యెరోబాము పది గోత్రములను వేరుచేయుటకు సామర్థ్యము కలిగి ఉన్నాడు. ఆ రాజ్యము ఎన్నటికి ఏకముకాలేదు. ప్రజలు తిరిగి ఆరాదించుటకు యెరుషలేముకు రాకుండునట్లు యెరోబాము ప్రజలను విగ్రహారాధనకు మళ్ళించినాడు (1రాజు. 12. 26-28).

ఈ పరిస్థితులలో ఎవరు మంచి నాయకుడు? ఎవరు చెడ్డ నాయకుడు? ఇద్దరూ చెడ్డ నాయకులే. రెహబాము యొక్క మూర్ఖత్వంను బట్టి ప్రజలు అసంతృప్తి కలిగి ఉన్నారు.

యెరోబాము అధికారము కొరకు ఏదైన చేయుటకు సిద్దముగా ఉండేవాడు. దీనిని బట్టి ప్రజలను దేవునినుండి విడదీయుటకు కూడా వెనుదీయడు. ఇప్పటికి అనేక మంది నాయకులు తమ సొంత ప్రభావమును కట్టుకొనుటకు ప్రజల అసంతృప్తిని కూడా వాడుకుంటారు. కొన్నిసార్లు యదార్థత లేకుండుట. సణుగుటను ప్రోత్సహించుట. అవిధేయత మరియు అబద్ద సిద్ధాంతాంతలను నేర్పుట.

**సంబంధమును ఏవిధంగా కట్టాలి :**

ఏ నాయకుడైతే వ్యక్తిగత సంబంధమును కట్టుకోవాలి అని అనుకుంటాడో తాను మొదట స్నేహముతో ప్రారంబించాలి. వారి మంచిని మెచ్చుకోవాలి. తాను పనికి సంబందించని కొన్ని విషయాలు అప్పుడప్పుడు మాట్లాడుతుండాలి. తాను కొన్ని సార్లు వారి కుటుంబ మరియు వ్యక్తిగత విషయాలలో శ్రద్ధచూపించు వాడిగా ఉండాలి. ఆ నాయకుడు వారిని గౌరవంతో చూస్తూ వారికి విలువ ఇస్తునట్లు కనపరచాలి. తాను ఎవరికి ఏవిషయాలు.మరి ముఖ్యముగా నీవు పాపులర్ కాకూడదు అని అనుకుంటే వ్యక్తిగత పత్రికలు కూడా వ్రాయకూడదు. నీకు తెలియదు వాటిని ఎవరు చూస్తారో. నీవు సంభాషణలో ఇతరులను గూర్చి. ఎవరిని ఉంద్దేశించి మాట్లాడకుండా చూసుకోవాలి. తరువాత ఇతరులకు అసహ్యముగా ఉండే ఏ విషయాలు మాట్లాడకూడదు.

సంబంధం అనేది సమూహముగా ఉండునప్పుడు లేక ప్రసారాలు ఏర్పాటు చేయుటకన్నా వ్యక్తిగతంగానే ఎక్కువ సులువుగాను. ప్రభావితంగాను ఉంటుంది.

కొంతమంది నాయకులు తమ ప్రజలను ఆకట్టునట్లతే వారు తమను విడచి వెళ్ళరు. తననే వెంబడిస్తారు అని అనుకుంటుంటారు. కాని సంబంధమును కట్టుట అనేది. ప్రజలను ఆకట్టు కొనటం లేక ప్రజలచేత ఆకట్టబడటం దానికన్నా ప్రాముఖ్యమైనది. ఒక పాత సామెత ఈ విధంగా ఉన్నది. "నీవు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నావో వారికి తెలియనంత వరకు నీకు ఎంత తెలుసు అనేది వారు లెక్కచేయరు." అనేక ప్రశ్నలు అడుగుట చేత నడిపించుము. కాని మాయచేసికాదు. కాని మంచిగా వారిగురించి ఆలోచించాలి.

అనేక మంది నాయకులు వినుటలో చాలా బలహీనంగా ఉంటారు. ఎందుకంటే వారికి అన్నీ పరిస్థితులు అర్థం అవుతాయి అని. ఏమి జరగాలో కూడా తెలుసు అని అనుకుంటారు. మరియు ఇతరులను ఒప్పించుటకు సిద్ధముగా ఉంటారు. ప్రజలు వారి మాటలకు విలువ ఇవ్వకపోతే వారు ఎలాంటి సంబంధంను కలిగి ఉండరు. వినుటలో తప్పిపోవుట చేత మరియు. మెచ్చుకొనుటలో వెలితి ఉండుటను బట్టి. నాయకుడు విలువ ఇవ్వకపోవుటను బట్టి ప్రజలు తమ సామర్థ్యమును శాయశక్తుల చూపించలేరు.

కొన్నిసార్లు సంస్థలో ఉన్నవారి ఆలోచనలు చాలా బలంగా ఉంటాయి. వారు కోపముతోను విసుకుతోను మాట్లాడుతుంటారు.వారు తమ భావనలు వ్యక్తం చేసే అవసరత ఉన్న సమయంలో తాను వివిధ సలహాలు ఇచ్చే ప్రయత్నం చేస్తూ ఉండవచ్చు.

స్తెఫెను యమ్.ఆర్. కోవే ఈ విధంగా వివరిస్తూంటాడు :

1. సాధారణంగా ఒక వ్యక్తి ఎంతగానైతే ఉద్రేకముతో సంభాషిస్తాడో అమె గాని అతను గాని భావన అర్ధం చేసుకోలేని వారుగా ఉండి పోతున్నారు.

2. తాను అర్ధం చేసుకున్నానని అనుకోకపోతే ఏ వ్యక్తి సలహాకోసం అడుగడు. త్వరగా సలహాను ఇచ్చుటకు ఇష్టపడితే ఇంకా ఎక్కువ బావోద్రేవకములోకి వెళ్ళిపోతారు. లేక నీవు చెప్పేదానిని సులువుగా నిర్లక్ష్యం చేయటం కారణమౌతుంది. తరువాత నీవు అదే పరిస్థితులలో ఉన్నప్పుడు. దీనిని ప్రయత్నించు. భావోద్రేకాలో ఉన్న వ్యక్తి అలోచనలు మార్చుటకు బదులు. నీవు ఒక వేళ వారి అలోచనలకు అంగీకరించకపోయినప్పటికి. విను. తన పరిస్థితి అంతటిని. భావోద్రేకాలను అర్ధంచేసుకుంటున్నట్లు నిశ్చయత కలిగించు. (నీకు విసుకు చెందవచ్చు ఎందుకంటే....) వారు నిశబ్ధము అయిపోవుట నీవు చూస్తావు. మరియు వారు నెమ్మదిగా నీవు చెప్పేది వినుటకు ప్రారంబిస్తారు ఎందుకంటే నీకు వారి పరిస్థితి అర్ధమైనది వారు నమ్ముతున్నారు. వారిని నీవు అర్ధంచేసుకున్నావు అని వారు అనుకునేంత వరకు నీవు చెప్పేది ఏది వారు వినరు.

సహాయం చేయగలిగినవారు సహాయం చేయకపోయినట్లయితే, ప్రశ్నలు సంబంధమును కలిగి ఉండుటకు సహాయపడతాయి. ఒక వేళ వారు నీ విలువలను పంచుకున్నట్లయితే. నీవు లక్ష్యమును సాధించుటకు వారిని పొందుకొనగలవు. మనము ఎంత మంచిగా చేయగలమని నీవు అనుకుంటున్నావు? అని వారిని అడుగుము. మనము ఏమి చేయ ప్రయత్నిస్తున్నామని అడుగుము. మనము ఏ విధంగా ఇంకా మంచిగా చేయగలము? వారు నీకు తమ ఆలోచనలద్వారా సహాయం చేస్తారా? వారు కూడా పనిద్వారా నీకు సహాయం చేస్తుంటారు. వారి పనిని. ఆలోచనలను మెచ్చుకోకపోయినట్లయితే వారు సహాయం చేయుటకు కూడా ఇష్టపడరు. ఒక వ్యక్తి యొక్క ఆలోచన మంచిగా ఉన్నప్పుడు. తాను నీవు తెలివిగలవాడవని అనుకుంటాడు.

నాయకుడు ఫిర్యాదులను. తప్పుడు సమాచారమును ఆహ్వానించే వాడుగా ఉండాలి. భద్రత పూరితమైన సంబాషణే ప్రజలు చేస్తారు. అంగీకరించకపోవటం వలన శిక్షించబడతారు అని అనుకుంటే వారు తమ సలహాలను ఇవ్వరు.

సంబంధం అనేది కూడుకొనుటకు ముందు కూడికలు ఎంతో సహాయపడుతుంది. నీవు మార్పును కోరి ప్రజలముందు పెట్టుటకు ముందు. వ్యక్తిగతంగాను మరియు చిన్న చిన్న సమూహములుగా కూర్చి వారితో నీ ప్రణాళికను చర్చించుట చాలా మంచిది. వారు ఏమి అనుకుంటున్నారో అడుగుము. మరియు వారు చెపుతున్నది శ్రద్దగా విని వారు చెప్పుచున్న

ఆటంకములకు ఓపికగా సమాధానమివ్వు. దానివలను ఈ ఆటంకములు ముఖ్యమైన కూటములో మరలా ప్రస్తావించబడవు. ఆ ప్రధాన కూటమిలో ప్రజలు ఆ నాయకుని నిర్ణయాలకు ఆశ్చర్యపోరు. వారు ఏమి కోరుకుంటున్నారో వారికి తెలియాలి.

సాధారణంగా నాయకులు తమ నిర్ణయాలతో ప్రజలను ఆశ్చర్యపరచరు. ఒకవేళ తరచుగా నాయకుడు తన పనులచే ఆశ్చర్యపరుస్తుంటే. నాయకుడు వారి విలువలను ఏవిధంగా అందగా ఉంటాయో ఆ విలువల గురించి సరిగా వివరించడంలేదు. సంస్థ మీద నమ్మకముంచుట వలన బలముగా ఉంటుంది. ప్రజలు కూడా తమకు తెలియకుండా నిర్ణయాలు జరగవు అని భావిస్తారు. వారు దర్శనమును చర్చించుకొను అవసరమున్నప్పుడు తప్పక ఒకరికొకరు తెలియజేసుకుంటారు. అది ఆచరణలోకి తీసుకు వచ్చుటకు ముందే అది ప్రభావము చూపుతుంది.

నాయకుడు తనని ప్రోత్సాహపరచే సమాచారాన్ని ప్రజలలో ఉంచే ప్రయత్నం చేయాలి. ఆ సమాచారముతో వారు ప్రోత్సహిచబడకపోతే అతని దర్శనమును వారు పంచుకోలేరు.

ఈ క్రింద ఇవ్వబడిన సమాచారాన్ని అర్ధంచేసుకొని చర్చించుకొనుటకు కొంత సమయాన్ని తీసుకోండి.

కొంత విశ్వాసము కలిగిన విధానము ఎక్కువ అధీనములో ఉన్న అధికారుల చేత తయారు చేయబడింది. ప్రజలను ఉత్తేజ పరచే రాజకీయ వ్యవస్థ. స్వదేశీ రక్షణా విధానం. ద్వేషం. అంతర్గత పోటీతత్వం. పటిష్టమైన విధానం వట్టిగానే వేగంతో పోటీ పడవు. ఒకరి చేతిని తిరిగి కొనటం సులువు కావచ్చు. కాని వారి హృదయమును. మరియు ఆత్మను, ప్రాణమును కొనలేరు. విశ్వవ్యాప్తంగా వ్యాపార రంగములో పోటీ పడే వాస్తవివత ఈ దినాల్లో అవి అన్నియూ యదార్ధత లేని సంస్థలకు మంచి సృజనాత్మకమైన సామర్ధ్యం ఉన్నవారికి మరియు ఇష్టపూర్వకముగా పనిచేయువారికి కాదు గాని ఏ సంస్థలైతే వారి ఆకారాన్ని, విధానాన్ని మరియు అధికార విధానాన్ని ప్రజలకు అందగా ఉండి వారిని బలపరచుటకు మరియు నాయకుల జీవనము కొరకు ఉండే సంస్థలకే ఉంటుంది.

**వినియోగదారులు :**

**? సంఘము వినియోగదారులను కలిగి ఉంటుందా? వినియోగదారులు సేవచేయుట అనే విధానం పరిచర్యకు అన్వయించవచ్చా?**

ఒక విద్యార్థి 1పేతు.5:2-4 ను వారి బృందము కొరకు చదువవలెను.

దేవుడు కాపరులకు సంఘములో సేవచేయు పనిని అప్పగించినాడు. గొర్రెల కాపరి

తన గొర్రెలను ఏవిధంగా కాపాడతాడో ఆ విధంగా కాపరి సంఘము యొక్క అవసరతను వివేచించి వారిని జాగ్రత్తగా చూసుకొనవలెను.

ఈ పాఠములో మనము వినియోగదారుల సేవను గూర్చిన కొన్ని పద్ధతులను నేర్చుకుందాము. వ్యాపారములో విజయమును ప్రాధాన్యతగా ఉంచుకొని కాదు. కాని ప్రజల అవసరతలను ప్రధానముగా ఉంచుకొని సేవచేయవలెను. మన ప్రాధాన్యత ఏమంటే దేవుడు మనకు ఇచ్చిన పనిని నెరవేర్చుటే.

వ్యాపారమే గాని మరియు పరిచర్యే గాని ఏ సంస్ద అయినా ప్రజల అవసరతను తీర్చుటయే ప్రధానలక్ష్యం. కాబట్టి ప్రతీ సంస్థ స్పష్టమైన సేవాదృక్పదమైన దర్శనము కలిగి ఉండాలి. కొన్ని పద్ధతులు సంస్థకైన, పరిచర్య విజయముకైనా పనిచేస్తాయి.

ప్రతీ సంస్థకు మరియు పరిచర్యకు సేవా దర్శనము మరియు విలువలను కలిగి ఉండు విషయంలో స్పష్టంగా ఉన్నట్లయితే. ప్రతీ ఒక్కరు ప్రాముఖ్యమైన వాటిపైనే దృష్ఠి ఉంచి దేనిని కోరుకుంటున్నారో ప్రజలు కూడా దానినే చేయుటకు ఇష్టపడుతుంటారు.

గొప్ప గొప్ప కంపెనీలు వారి ప్రాముఖ్యమైన వినియోగదారులు వారి సొంత ప్రజలే అని గ్రహించినారు. నాయకులు ప్రజలపై శ్రద్ధకలిగి వారిని మనస్సుతో పనిచేయునట్లు చేయగలినట్లయితే వినియోగదారులను జాగ్రత్తగా చూసుకొనుటకు ప్రజలు వారియొద్దకు వెళతారు. నీ ప్రజలలో సృజనాత్మకమైన ఉత్సాహమును కలిగించుట ద్వారా వినయోగదారులనుండి యదార్ధతను పొందుకుంటావు.

చాలా మంది ప్రజలు ఎలాంటి ఫిర్యాదులు లేకుండా తక్కువ మన్నికైన ఆరాధనను అంగీకరిస్తుంటారు. ఎందుకంటే వారు శ్రేష్టమైన దానిని కోరుకోరు. దాని అర్ధం వారు తృప్తిపొందియున్నారు అని కాదు. శ్రేష్టమైన విధానం వచ్చినప్పుడు వెంటనే వారు దానికి అంటుకు పోతారు. కాబట్టి ప్రజలు ఫిర్యాదు చేయటం లేదు కదా అని నాయకుడు అంతా మంచిగా ఉన్నదని అనుకోకూడదు. ప్రజలు సంఘమును గాని సంస్థను గాని విడచి వెళుతున్నారు అంటే ఏదో కారణం ఉండో లేకనో కాదు. వారికి తృప్తి కలుగటం లేదని గ్రహించాలి. నాయకులు ఫిర్యాదులను వినుటకు నిదానించాలి.

సహజంగానే ఇక సంస్థ అందరికి అన్నిటిని ఇవ్వలేకపోవచ్చు. అది తప్పకుండా ఏదో ఒక విధంగా వారి అవసరతలను తీర్చాలి. ఏ విధమైన ప్రజలను నీవు అకట్టుకోవాలనుకుంటున్నావో ఆలోచించు. నెరవేర్చుటకు నీవు ఏమి చేస్తావు? ఏ అవసరతలు నీవు తీర్చాలి?

నాయకుడు శ్రేష్టమైన సేవను గ్రహించగలగాలి. అప్పుడు సరిచేసుకుంటూ, అభివృద్ధి

చేసుకుంటూ, సమస్యలను అర్ధంచేసుకొనుటకు ప్రజలతో మాట్లాడుతుండాలి. అవసరమైన శ్రేష్టతను మానకుండా అందిస్తున్నప్పుడు, శ్రేష్టమైన విధానములో సంస్థ ఎప్పుడూ అభివృద్ధి అవుతూనే ఉంటుంది. ఆగకుండా ఉండటం అనేది చాలా ప్రాముఖ్యము. ఎందుకంటే నీవు ఉన్నతమైన ఆకాంక్షను మనము కలిగి ఉండి దానిని సాధించలేనట్లయితే ప్రజలు నిరుత్సాహపడతారు.

సేవ ప్రారంభమైయేది సాధారణ స్నేహభావముతో. స్నేహ భావముతో ఉండుట అనగా ఆ వ్యక్తిని ఒక వ్యక్తిగా పరిగణిచుటే గాని వ్యాపారం నిమిత్తం కాకూడదు.

ఎప్పుడైతే వారికి సంబందించని సంభాషణ నీవు చేసినట్లయితే. నీవు వారితో స్నేహం కోరుకొని సంభాషణ చేస్తున్నావని భావిస్తారు.

స్నేహానికి మించి ప్రజల అవసరతలకు అనుకూలముగా ఉండు. ప్రజల అవసరతలను చూసి ప్రత్యేకమైన రీతిలో అసాధారణ రీతిలో వారికి సహాయము చేయుము.

**? నీ సంస్థను పరిగణలోనికి తీసుకొని. ఎలాంటి వారిని నీవు ఆకట్టుకోవాలి అని అనుకుంటున్నావు? ఎవరి అవసరతలు నీవు తీరుస్తావు?**

**? ఏ విధమైన వ్యక్తులు నీ సంస్థ చేత సేవచేయబడుతున్నారు. వారిలలో అనేక విధములైన ప్రజలు ఉన్నారా? వారు నీయొద్దకు వచ్చినప్పుడు వారు ఏమి కోరుకుంటున్నారు? వారి అలోచనలు మించి నీకు ఏమి సహాయం చేయగలవు?**

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను. మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

**అయిదు ప్రకటనల సారాంశము :**

1) సంస్థకు వారు వ్యక్తిగతంగా కట్టుబడి కలిగి ఉన్నామని అనుకొనినప్పుడు. ప్రజలు తమ శాయశక్తుల పనిచేస్తారు.

2) నాయకుడు మంచి సంబందం స్థాయిలోనికి తీసుకు వచ్చుటకు సమయాన్ని వారితో కేటాయించాలి.

3) ప్రజలు తమ శాయశక్తుల పనిచేయుటలేదు అంటే వారు ఆ సంస్దకు మంచి సంబంధం కలిగిలేరు అని గుర్తించాలి.

4) నాయకుడు తప్పకుండా ఫిర్యాదులను చెడు సమాచారమును ఆహ్వానించాలి.

5) నాయకులు తమ నిర్ణయాల వల్ల ప్రజలను ఆశ్చర్యపరచే విధంగా ఉండకూడదు.

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును*

*వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెంట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెట్ సి:* తరువాత తరగతిలోకి వెళ్ళే ముందు 1కొరిం. 12 అధ్యాయము చదవండి.

## పాఠము - 10
# బృందమును (జట్టు) కట్టుట

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్ధమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులను ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**పరిచయము :**

క్రింద ఇవ్వబడిన ప్రకటనను చర్చించలని బృందమును అడుగవలెను. దీని అర్ధమేమిటి? అది వాస్తవమా? ఎందుకు అది ప్రాముఖ్యము?

ఒక వ్యక్తే పని చేయుట వలన ఏమి సాధించలేడు.

**? బృందము (జట్టు) అనగా నేమి?**

బృందము అనగా వెంబడించే ఒక గుంపు కాదు. బృందము అనేది ఒక గొప్ప లక్ష్యము. ఒకే విలువలు. సహాయం చేయుట. మరియు నాయకత్వమును అంగీకరించి ఐక్యతతో ఉండేది.

నీ బృందము ఎవరు అనే దానిని గూర్చి ఆలోచించుట ప్రారంబించు. సంఘమంతా బృందము కాదు. ఉన్నత స్థాయిలో ఉండుట బృందము కాదు.

బృందము ఎందుకు అవసరము ?

బృందమునకు ఒక్కరి కన్నా ఎక్కువ వనరులు. ఆలోచనలు. బలము ఉంటుంది.

బృందము అనేది ఒక వ్యక్తియొక్క బలహీనతను కాపాడుచూ బలపరుస్తుంది. ప్రజలు సరియైన భాద్యతలు. స్థాయిలు కలిగి ఉండునట్లు నాయకుడు చూసుకోవాలి. అప్పుడు వారి బలమ ఎక్కువగా ప్రభావం చూపుతుంది. మరియు వారి బలహీనతలు హానికరముగా

ఉండవు.

బృందము ఒక పరిస్థితికి ఏవిధంగా స్పందిచాలో అనేక విధములను చూసిస్తుంటుంది. మనము కలిగి ఉన్న మేధస్సును మాత్రమే ఉపయోగించకూడదు. (ఊడ్రో విల్సన్ ఇంతకు ముందు అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ప్రసిడెంట్.)

ఒంటరిగా నీ లక్ష్యములను నీవు సాధించగలిగినట్లయితే. నీ లక్ష్యములు చిన్నవిగా ఉన్నాయి. గొప్ప లక్ష్యములు మంచి నాయత్వము కలిగిన మంచి బృందము అవసరం. ఎంత గొప్ప లక్ష్యముంటుందో అంత మంచి బృందము ఉండాలి.

బలమైన బృందము యొక్క అవసరతను వివరించుటకు జాన్ మాక్స్‌వెల్ కొండను ఎక్కే ఒక ఉదాహరణను ఉపయోగిస్తున్నాడు. దానిని ఆయన ఎవరెస్టు యొక్క పద్దతిగా చెపుచున్నాడు. సవాలు పెద్దదిగా ఉంటున్నప్పుడు బృందము యొక్క పనికూడా గొప్పగానే ఉంటుంది.

నీకు గొప్ప పనిని సాదించాలి అంటే గొప్ప బృందము కావాలి.

"దర్శనము గల బృందము" సాధించగలదు. ఐక్యముగా, అనుకూలంగా, ప్రోత్సాహకరముగా, మెచ్చుకొనేదిగా, గురికలిగినదిగా మరియు అనుభము కలదిగా ఉంటుంది.

బృందమంతా దర్శనమును దగ్గరగా, సరియైనదిగా ఉండాలి. బృందము గొప్పదిగా ఉండకపోయినట్లయితే. ఆసాధారణ రీతిలో గొప్పగా సాధించగలుగుతుంది అని చెప్పుకోవటం అవాస్తవం అవుతుంది. నీవు బృందమును అభివృద్ధిలోనికి మరియు సరియైన దర్శనమును సాదించుటకు అభివృద్ధి పరచాలి.

నీవు దర్శనమును అభివృద్దిలోనికి తీసుకు వచ్చుటకు ముందు. నీ బృందమును అభివృద్ధిలోనికి తీసుకురావలెను.

**బలమైన బృందము యొక్క అంశాలు :**

వ్యక్తిగతముగా బలముగా ఉన్నందున బృందము బలముగా ఉండదు. సామర్ధ్యమనేది సహాయపడకపోతే ఆ వ్యక్తిగత సామర్ధ్యము బృందమును గొప్పగా చేయదు.

బృందము అనేది ఒక గొప్ప లక్ష్యముతో సాధారణ విలువలతో సహాయపడుట మరియు నాయకత్వమును అంగీకరించుట ద్వారా ఐక్యపరచబడినది. సభ్యులు బృందము యొక్క లక్ష్యముతో కలసి వ్యక్తిగత లక్ష్యములు కలిగి ఉన్నట్లయితే. ఆ బృందము బలమైనదిగా ఉండదు. ప్రాముఖ్యమైన దానితో వివిద విలువలు కలిగి సభ్యులు అంగీకరించనట్లయితే ఆ

బృందము ఎక్కువ రోజులు బలముగా ఉండదు. వ్యక్తిగత బలహీనతలలో బృందముగా వారి సామర్థ్యమును పెట్టకపోతే ఆ బృందము బలముగా ఉండదు. ఒకే అధికారాన్ని వెంబడించకుండా సభ్యులు వ్యతిరేకించినట్లయితే ఆ బృందము బలముగా ఉండదు.

నాయకత్వము యొక్క విధానము బృందమును కట్టలేదు. నాయకుడు తన లక్ష్యాలకు సహాయము మాత్రమే కావలసి వస్తే త్వరగా మంచిగా ప్రజల అవసరత లేకుండా పోతుంది. త్వరగా తన ఆలోచనలు నెరవేరాలి అని అనుకున్నప్పుడు నాయకుడు బృందము బృందమును కట్టలేదు.

(అపోస్తులుడైన పౌలు సంఘము యొక్క ఐక్యత కోసం మానవ శరీరాన్ని ఉదాహరణగా చూపించినాడు (1కొరిం. 12). బృందము యొక్క లక్ష్యానికి కట్టుబడక సొంత ఇష్టానికి కట్టుబడి ఉన్నప్పుడు సమస్య ఎదురౌతుంది. వ్యక్తిగత ఇష్టము స్థాయి కొరకు శత్రుత్వమునకు తప్పుడు కారణమౌతుంది. వ్యక్తిగత ఇష్టాలు సభ్యుల మద్య సంబంధమును సరిగా ఉండకుండా చేస్తుంది. ఎవరి సహాయము లేకుండా వ్యక్తిగతంగానే తన లక్ష్యాలను సాదించగలమనే ఆలోచనతో సమస్య మొదలౌతుంది. మరిమొక సమస్య ఏమంటే తాము కాక  ఆ స్థలమును వేరే వారితో బర్తీచేయాలి అని అనుకోవటంలో సమస్య వస్తుంది.

**బలహీన బందము యొక్క నియమావళి :**

ఒక గొలుసు యొక్క బంధమును బట్టే గొలుసు యొక్క గొప్పతనమేమిటో అర్ధమౌతుంది. అలాగే బలహీనమైన సభ్యుని బట్టే బృందము యొక్క బలము పరిమితి చేయబడుతుంది. బృందములోని ప్రతి వ్యక్తి పాత్ర యొక్క  ప్రభావము ఆ బృందములోని ప్రతీ ఒక్కరియైన పడుతుంది. ఒక వ్యక్తి తన పాత్ర విషయంలో తప్పిపోయినట్లయితే. ఆ ప్రభావము ఆ పని వలన సహాయ కలిగే ప్రతీ వ్యక్తి పైన పడుతుంది.

నిదానంగా పని చేసే వ్యక్తిని బట్టి త్వరగా పని చేయుట వలన మరియొక వ్యక్తికి ఆ వ్యక్తి కారణంగా ఉపయోగము ఏమి ఉండదు.

కొన్ని పనులు ఏ నియమములు లేని వ్యక్తులను బట్టి జరుగుతుంటాయి. ఈలాంటి వాటిలో బలహీనమైన సంబందం కలిగిన పద్దతులు అన్వయించలేము.

ఉదాహరణకు బురదలో కూరుకుపోయిన ఒక ట్రక్‌ను తోస్తున్నావు అని అనుకుందాం. సహాయము చేయువారందరూ త్రోస్తున్నారు. మరియు బలవంతుడైన వాడు బలహీనుని బట్టి పరిమితి చేయబడటం లేదు.

ఈలాంటి పరిస్థితే పంట పొలములు. నెమ్మదిగా పనిచేయువారు వేగంగా పని

చేయువారిని ఆటంకపరచరు. నీకు ఎక్కువ సహాయం కావాలంటే ఎక్కువ మందిని కలుపుకోవాలి.

బలహీనమైన బందము యొక్క నియమములు ఎక్కడైతే వ్యక్తిగత నియమములు పూర్తిచేయు విషయంలో అన్వయించబడతాయి. అనేకమైన ఇటుక పొరలు ఒక వ్యక్తిని ఫిరంగులను కలుపుటకు ఎదురు చూచుచున్నట్లయితే అవి అన్నియు తన నెమ్మది వలన పని చేయుట ఆపివేస్తాడు.

ఆనేక సంస్థలలో వివిధ ప్రత్యేకమైన స్థాయిలు ఉంటాయి. ఇతరులకు అవసరమైన దానిని బట్టి అందరూ పనిచేస్తారు. అతను తన పని సరిగా చేయకపోతే. అది అందరిపై ప్రభావం చూపుతుంది. ఇతరులను కూడా పనిలో పెట్టుకొనుట ద్వారా సమస్య పరిష్కారము కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి స్తానాన్ని బర్తీ చేయగలడు. మరియు వేరే వారు వానికొరకు పనిచేయరు.

"ప్రతిబంధకము" అనే ఒక ఉదాహరణ ఉన్నది. ఎప్పుడైతే ఆ సీసా లేక మగ్గు నిండా నీరు ఉంచి తల్లక్రిందులుగా చేసినప్పుడు. ఆ నీరు త్వరగా క్రిందపడిపోదు. నీటి పారుదల ఆ సీసా యొక్క మూతి దగ్గర పరిమితి చేయబడుతుంది. అలాగే అనేక సంస్థలలో అనేక పనులు చాలా నెమ్మదిగా నడుస్తూ ఉంటాయి. కారణం కొన్ని పనులు చేయుటకు తగిన వ్యక్తి ఆక్కడ లేడు కాబట్టి.

ఒక వ్యక్తి బృందములో బలహీనమైన బందము కలిగి ఉన్నపుడు. ఆ వ్యక్తి ఆ బృందమును పరిమితి చేయకుండునట్లు తాను వేరే స్థాయిలోనికి వెళ్ళవలెను.

ఒక వ్యక్తి తన స్థాయి యొక్క భాద్యతలను నెరవేర్చలేకపోయినప్పుడు...

1) వేరే బృందము యొక్క సబ్యులు సరిగా పనిని చేయలేరు. 2) వేరే బృందమువారు బలహీనమైన బందమును మరలా పంపుతారు. 3) బృందము నాయకునిలో నమ్మకమును కోల్పోతుంది. ఎందుకంటే తాను సమస్యను సరిచేయలేక పోయినాడు. 4) నాయకుడు తాను నెరవేర్చగలిగిన తక్కువ వాటినే అంగీరిస్తాడు.

**? "ప్రతిబంధకము" అనే ఉదాహరణకు నీవు అనుకునే మరియొక పని ఏది?**

**చెడిపోయిన ఫలము యొక్క నియమావళి :**

ఎప్పుడైతే చెడిపోయిన ఫలము యొక్క ముక్కను ఇతర ఫలములతో ఉంచినట్లయితే. ఆ ఇతర ఫలములు చూడా త్వరగా పాడైపోతాయి. ఇదే స్వభావ విషయంలో ప్రభావం చూపే ఉదాహరణలు.

మంచి స్వభావము చెడు స్వభావము ఇతరులపై ప్రభావమును చూపుతాయి. అయితే చెడు వ్యక్తిత్వం త్వరగాను ఎక్కువగాను ప్రభావం చూపుతాయి.

ఎప్పుడైతే బృందములోకి ఒక సభ్యున్ని చేర్చుకుంటున్నామో. సామర్ధ్యము కన్నా స్వభావమును వ్యక్తిత్వమునే ఎక్కువగా పరిగణలోకి తీసుకోవాలి.

సరియైన వ్యక్తిత్వము కలిగిన వ్యక్తి శిక్షణ పొంది ప్రోత్సహించబడతాడు. కాని చెడు వ్యక్తిత్వము కలిగిన వ్యక్తి అలా చేయలేడు. చెడు వ్యక్తిత్వమును కలిగిన వ్యక్తిని తీసుకోకూడదు. మరియు నీవు అతనని మార్చగలవేమో ఆలోచించు. ఒక వేళ ఇదివరకే అతను మారుటకు ఇష్టపడకపోయినట్లయితే సాధ్యమైనత త్వరగా అతనిని తీసివేయవలెను.

**స్వాభావికముగా సమస్యలను సృజించువారిని గుర్తు పట్టుట :**

నాయకత్వములో ప్రాముఖ్యతను మరియు గౌరవాన్ని పొందుటకు ప్రజలపై దాడి చేస్తుంటాడు. (పై అధికారిగా కాదు) తాను ఒక వ్యక్తిని ఎన్నుకొని మరలా మరలా తన పై దాడి చేస్తుంటాడు. వారు వ్యక్తిగతంగా గాని మరియు సంస్థను గాని కూల గొట్టుటకు చూస్తారు. నాయకుడు అనేవాడు అట్టివారిని గుర్తించి ఇతరులను వారినుండి రక్షించాలి. వారిని బట్టి నీ యొక్క నిజమైన స్నేహితులు నిశబ్ధమై పోవచ్చు.

**వ్యక్తిత్వము:** తనకు ఇంతకు ముందు చెడగొట్టిన చరిత్ర ఉంటుంది. ఇప్పుడు కూడా చెడగొడుతున్నాడు. అతను ఫిర్యాదు చేసినప్పుడు అర్ధం లేనిదిగా

ఉంటుంది. తాను ఇప్పుడు ఉన్న నాయకున్ని పొగిడేటప్పుడు ముందు ఉన్న నాయకున్ని విమర్శిస్తుంటాడు. తాను క్రొత్త నాయకునికి స్నేహితుడుగా ఉన్నట్లు కనపడతాడు. తాను నిన్ను కూడా ఎక్కువగా పొగుడుతాడు. తాను ప్రజలలో తప్పులు పట్టటంలో ఇష్టపడుతుంటాడు. తాను ఒక సంఘముతో గాని సంస్థతో గాని ఎక్కువ రోజులు ఉండడు. తాను అబద్ద మాడతాడు. అతడు దూకుడుతో దుర్మార్గంగా ప్రవర్తిస్తుంటాడు. తాను తన డబ్బును చూపించుటతో ఇష్టపడుతుంటాడు. తన కారణమును బట్టి అన్యుడుగా ప్రవర్తిస్తుంటాడు. తాను తన సొంత ప్రణాళికతో వెళుతుంటాడు ఎవరికి లెక్క అప్పజెప్పడు. ఇతరులను కోపంతో, విసుకుతో విమర్శిస్తుంటాడు. తాను బలంగా ఉండుటకు కారణం భవిషత్తులో జరిగిన సంఘటనలు చెపుతుంటాడు.

ఎలాంటి ఒప్పుకోని విధానాన్ని కోపంతో వ్యతిరేకిస్తాడు.

**పొడవైన బల్ల యొక్క నియమావళి :**

క్రీడాకారుల బృందములో ఆటలో ఆడేవారు మాత్రమే కాక ఇంకా ఎక్కువ మంది

క్రీడాకారులు ఉంటారు. ఆటలో వివిధమైన సామర్థ్యమును చూపించుటకు మంచినాయకులకు విశ్రాంతిని కలుగజేస్తారు. ఒక పొడవైన బల్ల మీద క్రీడాకారులు ఆడుటకు సిద్ధముగా ఉంటారు. వారిలో అప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న చిన్న క్రీడాకారులు కూడా ఉంటారు.

సంస్థ అనేది బృందమును పెంచుకొనుటకు ఎల్లప్పుడు పనిచేస్తూనే ఉంటుంది. అభివృద్ధి అగుటలో యౌవనులైన నాయకులు ఉండాలి. బృందములోకి వచ్చుటకు ప్రత్యేకమైన సామర్థ్యముగల ప్రజలు కావలెను. సంస్థలో ఉన్న పొడవైన బల్ల క్రీడలలో ఉన్న బల్ల వంటిది. ఎందుకంటే బల్ల మీద కూర్చొనిన వారు తక్కువ అనుభవము ఉన్నవారు. సంస్థలో ఉన్న బల్ల క్రీడలలో ఉన్న బల్లకన్నా వ్యత్యాసము గలది. బృందములో ఉన్న సభ్యుల వలె అనుకూలముగా ఉండరు. కాని సహాయము చేయుటకు ప్రత్యేకించబడినవారు అదనంగా ఉంటారు.

ఏదో బృందములో అవసరమైన స్థాయిని వట్టిగా బర్తీ చేయకూడదు. బృందమును ఎదిగించుటకు అభివృద్ధి చేస్తూనే ఉండాలి. బద్రత మరియు సమర్పణ గల ప్రజలకై చూడుము. బృందము సహాయము చేయనిమ్ము. వారు మంచిగా చేసినట్లయితే వారికి భాద్యత అప్పగిచుము.

**? స్థానిక సంఘములో బృందమును పెంచుకొనుటకు మార్గములు ఏమిటి**? బాద్యతను వివరించండి. మరియు ఏ విధమైన వ్యక్తిని బల్లపై అవకాశమియ్యవచ్చు.

**ఏ విధంగా బృందములోని సభ్యులను నియమించాలి :**

మంచి బృందము మంచి వ్యక్తులను ఆకట్టుకుంటుంది. ఏరకపు వ్యక్తులను నీ బృందము ఆకట్టుకుంటుంది. ఎవరు చేరతారు?ఎవరు విడచి వెలతారు? నీ జట్టు లేక బృందము బలపడుతుందా? లేక బలహీనపడుతుందా? మార్పులను ఎలా చూపిస్తుంది?

బృందము యొక్క సబ్యులు ఇతరులతో ఉన్న వ్యక్తిగత సంబంధమును కలిగి ఉండుటను కూడా పరిగణలోకి తీసుకుంటూ కారణాలు కనుగొనుటకు సహాయపడవచ్చు. మంచి ఉద్దేశము. కారణము కొరకు పరితాపము. మరియు ముఖ్యమైన వాటిని చేయుటకు కోరిక కలిగి ఉండుట.

తరువాత ఆసక్తి విషయంలో ప్రోత్సాహపరచవచ్చు అని అనుకొనుటకు బదులు నియమిచునప్పుడే ఆసక్తి విషయమై చూడుము.

వేరే పాఠములు మనము చదువవలసినది. నాయకుని 5వ స్థాయిని గురించి. ఈ వ్యక్తి స్వార్ధంగా ప్రేరేపించబడుటకన్నా సంస్థ గొప్పగా విజయము సాదించాలన్నా ఆశయం కలిగినవాడు. నాయకుడు మంచి ఉద్దేశమును కలిగి ఉండాలి. మరియు ఎవరైతే దానిని

పంచుకుంటారో వారికొరకు చూడాలి.

బృందమునకు సహాయపడే వారి సహాయమును అడగాలి. వినాలి, పాల్గొనుటకు ఆహ్వానించాలి. బాధ్యతలను అప్పగించాలి. అప్పుడు నియమాలను విస్తరింపజేయాలి.

నీవు చేయు ప్రతీ దానిని "ఎవరు నాకు సహాయము చేయగలరు"? అని నీకు నీవు ప్రశ్నించుకోవాలి. నీతో మంచి సంబంధం కలిగి సామర్థ్యము గల చిన్న బృందముపై ఆధారపడి అభివృద్ధి చేయుము.

**? నాయకునికి మరియు భద్రత కలిగిన బృందము యొక్క సభ్యుని మధ్య సంభాషణను ఏవిదంగా వివరిస్తావు? ఏవిదంగా నాయకుడు శ్రద్ధను కలిగిఉంటాడు?**

**బృందము యొక్క పనికి మెట్లు :**

1) బృందమును కట్టుటకు నిర్ణయాలు తీసికొనుము – ఇది పొదుపును మొదలు పెడుతుంది.

2) సాద్యమైనంత వరకు మంచి బృందమును సమకూర్చుము – ఇది భద్రతను కలిగిస్తుంది.

3) బృందమును అభివృద్ధిలోనికి తీసుకు వచ్చుటకు ఖర్చుపెట్టుము – ఇది ఎదుగుదలను నిశ్చయిస్తుంది.

4) బృందముగా కార్యములను చేయుము – ఇది సమాజాన్ని కలిగి ఉంటుంది.

5) సభ్యులను అధికారముతో మరియు బాధ్యతతో బలపరచుము – నాయకులను లేపుతుంది.

6) విజయము వచ్చినప్పుడు ఆ గొప్పతనము బృందమునకే అపాదించాలి – ఇది నీతిని ఎత్తి చూపుతుంది.

7) పొదుపు చేయునప్పుడు చెల్లించు విషయములోను జాగ్రత్త కలిగి ఉండాలి – ఇది లెక్క అప్పజెప్పుటను సూచిస్తుంది.

8) నూతన అవకాశములను సృష్టించు – ఇది బృందము యొక్క సామర్ధ్యమును విస్తరింపజేస్తుంది.

9) విజయము కలుగుటకు అవసరమైన దానిని సమకూర్చు – ఇది మంచి ఫలితాన్ని సాధిస్తుంది.

**అబ్షాలోము :**

అబ్షలోము రాజైన దావీదు కుమారుడు. అతను దేశములో మంచి వివేకము మరియు

పేరును కలిగినవాడు. అతను ఎవరైతే రాజదానికి సమస్యలతో వస్తారో వారితో మాట్లాడుతూ. నేనే రాజునైతే నీ సమస్యలన్నీ తీర్చేవాడిని అని చెపుతుండేవాడు . అప్పుడు ప్రజలందరూ అబ్షలోము రాజైతే అన్నీ మంచిగా ఉంటాయి అని భావిచినారు (2సమూ. 15:3.4).

అబ్షలోము రాజునకు సహాయపడుతూ సమస్యలను పరిష్కరించవచ్చు. కాని దానికి బదులు యదార్ధతలేనివాడుగా ఉంటున్నాడు.ఎందుకంటే రాజు తన ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధానమును ఏర్పాటుచేయలేదు. ఒక వ్యక్తి యదార్ధముగా ఉ ండకుండా ఉండుటకు ఆ పరిస్థితి కారణమైనది. ప్రతీ నాయకుడు తన ప్రజల సమస్యలను తెలుసుకొని పరిగణలోకి తీసుకొనే మార్గము ఒకటి ఏర్పాటుచేయాలి.

అబ్షలోము తిరుగుబాటు చేయుటకు సమయమును ఎన్నుకున్నాడు. వేలమంది అతనితో కలసిపోయినారు. దావీదు ఏర్పాటు చేసుకొనిన స్నేహితులలో కొందరు కూడా అబ్షలోము వైపునకు మారిపోయినారు. తన కోరిక కొరకు కొందరిని చంపివేయుటకు కూడా అబ్షలోము ఆలోచనను కలిగి ఉన్నాడు. అతని ప్రాధాన్యత ప్రజల యొక్క లాభము కొరకు కాదు. తన సొంత స్థాయి కొరకు మాత్రమే....)

**బృందము యొక్క సభ్యుల అభివృద్ధి :**

బృందములోని సభ్యులకు ఏవిదమైన నాయకత్వము మరియు పైవిచారణ కర్తలు అవసరమై ఉన్నదో నాయకుడు తప్పక ఆలోచన కలిగి ఉండాలి. ఉద్రేక పూరితమైన ప్రారంబికునికి నడిపింపు అవసరము. దిక్కుతోచక ఉన్న వానికి కోచ్ అవసరం ( దారిని చూపించువాడు). నైపుణ్యత గలవానికి సపోర్ట్ అవసరం. మరియు వ్యక్తిగతంగా నెరవేర్చాలి అనుకున్న వానికి బాధ్యత అవసరం.

స్థాయి కొరకు నియమించుచున్నప్పుడు ఏవిధమైన వ్యక్తికి స్థాయి అవసరమో పరిగణలోకి తీసుకోవాలి. మాక్స్‌వెల్ ఈ రకమైన వ్యక్తులను వివరిస్తున్నాడు. ఎదుగుచూ ఉన్న వ్యక్తి, సాధారణమైన వ్యక్తి గాని ప్రత్యేకమైన వ్యక్తి గాని, విడుదలచేయువాడు గాని, నిర్వాహకుడు గాని, ప్రజల వ్యక్తి గాని, పేపర్లో ఉన్న వ్యక్తిగాని, నాయకుడు గాని, సహాయము చేయువాడు గాని, సృజనాత్మకంగా అలోచించే వ్యక్తి గాని లేక అనుకరించే వ్యక్తిగాని, ఎల్లపుడు విచారణకర్త గాని, అప్పుడప్పుడు విచారణ కర్తగా ఉండేవాడు గాని, బృందములో ఆడేవాడే గాని వ్యక్తిగతముగా ఆడేవాడే గాని, ఎక్కువ కాలం కట్టుబడి ఉండేవాడు గాని, తక్కువ కాలం కట్టుబడి ఉండేవాడు గాని...

నాయకుడు ఎల్లపుడు విజయమును బృందము కలిగి ఉన్నది అని పంచుకునే వాడుగా

ఉండాలి. విజయమును పంచుకునే ప్రజలు వారు శాయశక్తుల చేయుటకు ప్రేరేపించబడతారు.

బయటవారికి బృందమును చూపించేటప్పుడు నాయకుడు బృందము యొక్క తప్పిదములు బయటవారికి తెలియజేయకూడదు. నాయకుడు ఆ తప్పిదమును తనపై వేసుకొని తాను ఇంకా ప్రభావితం చేయు నాయకుడుగా ఉండగలగాలి. తాను బృందములోని సభ్యులను కాపాడినట్లయితే. వారు తన విషయంలో యదార్ధవంతులుగా ఉంటారు.

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను.మార్పును ఏ విధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

**అయిదు ప్రకటనల సారాంశము :**

*1) ఒక వ్యక్తి మాత్రమే పనిచేయుట వలన ఏనాటికి ప్రత్యేకతను సంపాదించలేదు.*

*2) బృందము అనేది ఒక గొప్ప లక్ష్యముతో కలసి ఉండే సమూహము. సాధారణ విలువలు. సహాయము చేసుకొనుట. నాయకత్వమును అంగీకరించుట.*

*3) దర్శనమును గొప్పదిగా చేయుటకు ముందు బృందము యొక్క అభివృద్ధి కొరకు పనిచేయాలి.*

*4) బృందములోని సభ్యునికి సామర్ధ్యము కన్నా వ్యక్తిత్వము చాలా ప్రాముఖ్యము.*

*5) బృందమును పెంచుకొనుటకు సంస్థ నిరంతరము పనిచేస్తూ ఉండాలి.*

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

## పాఠము - 11
# ఉద్దేశముతో పరిచర్య

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్థమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులకు ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**సంస్థ పరమైన గుర్తింపు మరియు ఉద్దేశము :**

సంఘములతో కలసి అనేక సంస్థలు తమ ఉద్ధేశాలను గూర్చి అలోచించే ప్రక్రియను కలిగి ఉండరు. ఎందుకంటే వారి ఉద్దేశము స్పష్టముగ ఉంది అని అనుకుంటుంటారు. కాబట్టే వారు చేయునది స్పష్టంగా ఉంది అన్న భ్రమలో వారు ఉంటుంటారు. వారి లక్ష్యములు వారి క్రియలద్వారా విజయము పొందినట్లుంటాయి.

అధికారులు పని మంచిగా జరగాలని కోరుకుంటారు. నాయకులు చేయు పని యొక్క అవసరతల విషయమై శ్రద్ధవహించాలి. మొదటిగా మనము చేయునది సరియైనదిగా ఉండాలి. మనము సరియైన పనులే చేయాలి. ఒక కాపరి ఒక అధికారిగా మాత్రమే ఉండకూడదు. కాని నాయకుడుగా ఉండాలి.

ప్రతీ సంస్థలో అభివృద్ధి ప్రక్రియ జరుగతూ ఉండుట అనేది ఎంతో ప్రాముఖ్యమైనది. అది సంఘమే కానింవ్వండి. సంస్థనే కానివ్వండి లేక పరిచర్యే కానివ్వండి. ఎప్పుడు అభివృద్ధి దీనిలో జరుగుతుండాలి.

సంఘము అనేది మంచి ఆరాధనా స్థలముగా ఉండాలని అనుకోవచ్చు. వారి సభ్యులపై శ్రద్ధను కలిగి ఉండుట. సమాజానికి సువార్తను అందించుట. అయితే ఆ పనులు క్రమముగా ఫలభరితంగా జరుగుటకు ఎలాంటి ప్రణాళికను కలిగి ఉండరు.

ఒక సంస్థ తనకు తాను స్వపరీక్ష చేసుకుంటరూ అభివృద్ధి అనే ప్రక్రియగుండా వెళ్ళాలి. మనకు ప్రాముఖ్యమైనది ఏమిటి? ఎందుకు ఈ సంస్థ ఉన్నది. విజయము పొందుట అనుటలో అర్థం ఏమిటి? ప్రత్యేకమైన విజయము పొందుటకు మనము కలిగి ఉండవలసిన ప్రణాళిక ఏమిటి? మన లక్ష్యములు సాధించుటకు మనము ఏమి చేయవలెను?

ఈ అయిదు ప్రశ్నలు సంస్థపరమైన అభివృద్ధి పొందుటకు మెట్లు.

సంస్థపరమైన అభివృద్ధి ప్రక్రియలో ఉన్న ఈ స్థాయిలు: విలువలు. ఉద్దేశములు. దర్శనము. లక్ష్యములు. ప్రణాళికలు. కార్యములు. మరియు సాదించుట. ఈ స్థాయిలు పూర్తిగా వేరుగా ఉన్నవి కావు. ఉదాహరణకు ఒక సంస్ద కార్యములు జరిగించుటకు వాటి విలువలను ఎరిగి అప్పటికే ప్రణాళికను కలిగి ఉన్నాయి.

క్రమము అనేది చాలా ప్రాముఖ్యము. దానిని వెంబడించే ప్రతీ ఒక్కటి తన స్థాయిలోనివాటిపై ప్రభావం చూపుతుంది. ఏ స్థాయిలో మార్పు అయినా అన్ని స్థాయిలలో మార్పులను తీసుకువస్తుంది. ఉదాహరణకు. ఒక సంస్థ దాని ఉద్దేశమును అర్థంచేసుకొనుటలో మార్పును కలిగి ఉన్నప్పుడు. అది తన లక్ష్యమును మరియు సాధించే దిశ కూడ మారుతుంది.

ప్రక్రియ అనేది ఒకే సారి జరుగదు. వారు మంచిగా అర్థంచేసుకున్న తరువాత విలువలు. ఉద్దేశములు మారవు. కాని ప్రతీ ఒక్కటీ చేస్తుంది. లక్ష్యములు నెరవేరినా లేక నెరవేరకపోయినా. క్రొత్త లక్ష్యములు నియమించుకోవాలి. తరువాత సంస్థ సాధించిన. లేక ఒడిపోయినా మరలా దర్శనమును స్పష్టంచేసుకొనుటకు వాని విలువలను. ఉద్దేశమును చూసుకోవాలి. నూతన లక్ష్యములను. క్రొత్త ప్రణాళికలను కలిగి ఉండాలి.

సంస్దలోని పలు విధాల కార్యక్రమాలు. మరియు విభాగములు. వివిధ స్థాయిలలో క్రమము ప్రకారం పనిచేస్తూ ఉండవచ్చు.

**? అనేక సంస్థలు తమ ఉద్ధేశాన్ని ఎందుకు వివరించవు?**

**స్థాయి 1 – విలువలను కనుగొనుట :**

విలువ అనేది మనము ప్రాముఖ్యముగా పరిగణలోనికి తీసుకొనేవి. వ్యక్తిగతమైనవి విలువగలవి. విలువలను పంచుకొనువారు గ్రూపులగా ఏర్పడినారు. సంస్థలు విలువగలిగినవి. అవి సేవచేయుటకు ఉనికిని కలిగి ఉన్నాయి.

క్రైస్తవునిగా వ్యాపారములో గాని పరిచర్యలో గాని. దేవునిని సంతోషపెట్టుట అనేది అంతిమముగా విలువైనది. సంస్థయొక్క విలువలు దేవునిని సంతోషపెట్టుటకే కలిగి ఉన్నాయి.కాబట్టి సంఘ విషయములో. సువార్తవిషయములో లేఖనానుసారమైన సత్యమునే

కలిగిఉన్నది.

సాధారణంగా మేము క్రైస్తవులము అని చెప్పుకోలేని సంస్ధలు కొన్ని మంచి విలువలను కలిగి ఉంటాయి. ఎందుకంటే అవి మానవుల అవసరాలను తీర్చుటకు ఉన్నాయి.

ఒక వ్యాపార సంస్ధ ఈవిధంగా విలువలను కలిగి ఉంది.: అన్ని విషయములలో యదార్ధత. నాణ్యతలో శ్రద్ధ వహించుట. సంబంధం. మరియు నేర్చుకొనుట.

ఏ వ్యాపారానికైనా. ఒక ప్రాముఖ్యమైన విలువ ఏమంటే లాభమును అర్జించుట. ఎందుకంటే లాభము లేకుండా ఏ సంస్ధ కూడా సేవ చేయదు. వ్యాపారానికి కూడా లాభముకూడా ప్రాముఖ్యమైన విలువ కాదు.

మరియొక పెద్ద వ్యాపారము ఈవిధంగా విలువలను కలిగి ఉన్నది. : బద్రత. సేవ. సంతోషము. మరియు విజయము. విజయము అనగా వ్యాపారము యొక్క లాభము. కాని అది ఇతర విలువలు లేకుండా కలిగి ఉండుటకు కాదు. ఇతర విలువలు పెరుగుట అనేది లాభాలను సాదించుటకు సాధ్యమైతుంది. ఎందుకంటే ప్రజలు వారి అవసరాలు తీర్చని వ్యాపారమునకు వారు వినియోగాదారులు కాలేరు.

మంచిది కాని విలువలను ఆధారం చేసుకొని ఉండుట సంస్ధ సాధ్యమే! అవిధమైన పరిమితి లేని ఒక వ్యక్తి లేక కొందరిని అసహిచుకుంటారు. అలాంటి సంస్ధలు చాలాకాలంగా బలంగా ఉంటాంయి. మరియు అవి ఎప్పుడు చెడగొట్టేవిగా ఉంటాయి. వారు లక్ష్యముల కోసం పనియి చేయుచున్నప్పుడు సంస్ధలో ఉన్న వారు ఏవిధంగా ప్రవర్తించలో విలువలు వివరిస్తాయి.

లక్ష్యములను సాధిస్తే సరిపోదు. ఒక వ్యక్తి అక్కడికి చేరుకొనుటలో తృప్తి కలిగి ఉండాలి. ఉదాహరణకు. మోసం చేసి ఆటను గెలుచుట ద్వారా ఒక వ్యక్తి సంతోషపడకూడదు. ఒక వ్యక్తి నిజంగా సంతోషించాలంటే మోసం చేయకుండా గెలవాలి. ఎందుకంటే తాను మోసం చేసాడు అంటే నిజమైన విజయంను సాదించుటకు తనను తానే మోసం చేసుకొంటున్నాడు.

నీవు కలిగి ఉన్న లక్ష్యము గురించి ఆలోచించు. నీ లక్ష్యమును నీవు చేరుకునే విధానములో నీకు ఎందుకు తృప్తిని పొందుకుంటావు?

ప్రాధాన్యత క్రమములో విలువలు నియమించబడినాయి. ఉదాహరణకు. ఒక వ్యాపారము యదార్ధతను మొదటిగా నియమించుకుంది. ఎందుకంటే యదార్ధత ఎట్టి పరిస్ధితులలో మరియొక విలువను సాధించుటకు త్యాగము చేయదు. మరియొక వ్యాపారము

సేవకు ముందు భద్రత పెట్టింది. ఎందుకంటే వారి అనుకూలత కన్నా వారి భద్రత ముఖ్యం.

విలువల క్రమము చాలా ప్రాముఖ్యమైనది. ఉదాహరణకు: వ్యాపారము విలువల లాభము మరియు విలువల యదార్ధత. యదార్ధత లేకుండుట ద్వారా పనివాడు లాభము పొందుకునే అవకాశం ఉన్నప్పుడు ఏమిచేస్తాడు? యదార్ధత ఉండుట వలన లాభము కలుగుతుంటే అతను ఏమి చేస్తాడు? విలువలన క్రమములో యదార్ధత అనేది లాభమునక ముందు ఉంటే ఏమిచేయాలో అతనికి తెలుసు. విలువల మధ్యలో బేధము ఏర్పడినప్పుడు సంస్థ మలచబడుతుంది.

సంఘము యొక్క ఉన్నత విలువ ఏమంటే దేవుని మహిమపరచుట. దేవునిని మహిమ పరచని ఏ లక్ష్యమును సాధించలేరు.

విలువల చిట్టా అనేది చాలా చిన్నదిగా ఉండాలి. (కేవలం 4-5) ఎందుకంటే ప్రజలు అనేకమైన వాటిపై దృష్టి ఉంచలేరు.

వ్యక్తిగత పరిశీలన ద్వారా సంస్థ విలువలను కనుగొంటుంది. అది అప్పటికే విలువలను కలిగి నడుస్తుంటుంది. అవి కనుగొనబడినవై ఉండాలి.

సంస్థలు విలువలను వట్టిగానే చెప్పకూడదు. కొన్ని సంస్థలు తాము చేయని విలువల గురించి అవి పాటిస్తున్నట్లు చెప్పుకుంటాయి. మరియు అ సంస్థలో పనిచేయువారికి. వినియోగదారులకు విలువలు అర్ధం ఏమిలేదని వారికి తెలుసు.

అవసరమైన విలువలు కొద్దిగానే ఉంటాయి. వట్టిగానే చెపుతారు. అందరికి తెలుసు. మరియు అన్ని పరిస్థితులలో అన్వయిస్తారు.

విలువలు ఎన్నుకున్నవి కావు ఎందుకంటే వారు మంచి ఫలితాలను సృష్టిస్తారు. విలువలు ఆ కారణాన్ని బట్టి ఎన్నుకున్నట్లయితే. వారు నటిస్తూ మరియ మంచి ఫలితము కోసం మార్చుతుంటారు. విలువలను వారు ఎన్నుకోలేదు ఎందుకంటే వారు మంచిగా పనిచేస్తారు. అయితే అవి చాలా ప్రాముఖ్యమైనవి.

కొల్లెన్ మరియు పోరస్ ముఖ్యమైన సిద్దాంతమును గూర్చి ఈ విధంగా ప్రకటనలు చేసినారు.

వారు ఈ పాఠములో మనము మాట్లాడుకుంటున్న "విలువలను" గూర్చి చెపుతున్నారు.

సంస్కృతి తో కలిపి అయోమయంలో పడకుండా ప్రాముఖ్యమైన సిధాంతమును గూర్చి చెప్పుట చాలా ప్రాముఖ్యం.

ప్రణాళిక, వ్యూహాలు, కార్యములు, పద్దతులు మరియు ప్రాముఖ్యము కాని ఆచారాలు,

అధిక సమయము, సంస్కృతులకు సంబందించినది మార్చుట, వ్యూహం మార్చుట, పదార్థాల విధానము మార్చుట, లక్ష్యములు మార్చుట, సామర్ధ్యములు మారుట, పరిపాలనా పద్దతులు మారుట, సంస్థయొక్క ఆకృతి మార్చుట, బహుమానాల వ్యవస్థ మారుట, అంతిమముగా ఒకటే విషయము, కంపెనీ ఎక్కువ సమయము వాటి ప్రాముఖ్యమైన సిద్దాంతాలను మార్చకూడదు. అదే దర్శనము కలిగిన కర్మాగారము.

కొన్ని సార్లు సంస్థ విజయము సాదించుటకు ఒక ఆలోచన ద్వారా మొదలౌతుంది. సంస్థలోని ప్రజలు సంస్థ ఉండేది అలోచనలను మరియు ఉత్పత్తులను ఇస్తుంది అని అనుకుంటారు. ఏది ఏమైనా ఆ ఉత్పత్తి గాని ఆలోచన గాని సంస్థయొక్క విలువలను నెరవేర్చదు. ఒకానొక సమయములో అవి వాటి అవసరతలు తీర్చలేదు. సంస్థ కొన్ని విలువలను కలిగి ఉండటం అనేది ఎంతో ఉత్తమము. అప్పుగు ఆ విలువలు ఏమేమి నెరవేర్చగలవో వాటిని నెరవేర్చనియ్యాలి.

(ఒక పని కలిగిన సంస్థ అనేక సంఘములకు ఆర్దికంగా సహాయం చేస్తుంది. ఎక్కువ డబ్బును సాదారణ అవసరతలకు వాడుతుంటారు. ఏది ఏమైనా నాయకులు స్ధానిక సంఘములను అభివృద్ధి పరచుట ప్రాముఖ్యమని వారు గమనించినారు. వారు ఎల్లప్పుడు పంపే ధనము వారి లక్ష్యములను సాదించుటకు అటంకముగా ఉన్నాయి. వారు వారి వ్యూహమును కార్యములను వారి విలువలకు సరిపోవునట్లు మార్చుకొనుట ప్రారంబించినారు. ఒకరి మీద ఆధారపడుట కన్నా వారు చేయు సహాయము వలన వారు బలముగా చేయు ఉద్ధేశము అని వారు గ్రహించినారు.)

వారు నిజముగా అనుకొనిన లేక ఆధారపడేది. అంతర్గతమైన మూలములు. (విలువలు) మార్చుకొనుటకు స్వీకరించి. అ విలువలను ఇష్టపూర్వకముగా అంగీకరించుట.

సంస్థ తాను చేయుచున్న ప్రతీ విలువలను సాధారణంగా స్ధిరంగా వెలుగులోనికి తీసుకురావాలి.

మంచి సంస్థల యొక్క పునాది స్ధిరమైన విలువలే. అది తప్పక తన సంస్కృతిలో తనకు తానుగా అభివృద్ధి అవుతుంది. బలమైన సంస్థ ఒక సంస్కృతిని కలిగి ఉంటుంది. సంస్థ కలిగి ఉన్న విలువలు ఆ బృందము యొక్క నాయకుడు కలిగి ఉన్నవి కావు. సంస్థ యొక్క ప్రజలు ఆ విలువలను గుర్తించి వాటిని నమ్మి. అనుసరించుట చాలా ప్రాముఖ్యం. సంస్థలోని ప్రభావితం చేయు ప్రజలు నిజంగా విలువలను నమ్మి వాటికి బలమును చేకూర్చనిదే. సంస్థ బలముగా ఉండలేదు. సంస్థ అనేది విలువలను కలిగిన ప్రజలను

ఎప్పుడు పైకి తీసుకు వెళుతూ ఉండాలి. విలువలను గౌరవిచని ప్రజలను నాయకులుగా ఏమాత్రము కొనసాగింపనీయ్యకూడదు. ఆ పరిస్థితులు విలువలను ప్రోత్సహిస్తూ బలము చేకూర్చుతున్నప్పుడు తప్పకుండా కొంతమంది వదిలి వెళ్ళుటకు ఇష్టపడుతుంటారు. మరియు మరి కొందరు అకర్షించబడతారు.

సంస్థలో బలమైన క్రమశిక్షణ అనగా మార్పులు చేర్పులు. సహనము. మరియు పట్టు విడుపు ఉండవు అని కాదు. ప్రజలు కట్టుబడి ఉన్నట్లయితే. వారు తప్పక క్రొత్తదనమును విలువలలో చూచుటకు ఇష్టపడుతుంటారు. బలమైన క్రమశిక్షణ అనగా సంస్థలోని ప్రజలు తాము చేయుచున్న ప్రతీ దానిలో విలువలకు బలమును చేకూర్చుతుంటారు. నీవు విలువలను సరియైన విధానములో ప్రదర్శించినట్లయితే మరియు ఇతరులను అవసరమైనప్పుడు ప్రదర్శింపజేసినట్లయితే విలువలు అనేవి వాస్తవికతను కలిగి ఉంటాయి. ఒక విషయం జరగాలని నీవు పలికిన విలువలకు వ్యతిరేకముగా క్రియలు చేసినట్లయితే నీవు పలికిన విలువలు సరియైనవి కాదు. మరి ఏవో నీకు ముఖ్యమైనవిగా ఉన్నాయి.

**స్థిరముగా ఉండునట్లు కట్టబడుట :**

కొల్లెన్ మరియు పోరస్ కొన్ని కంపెనీలు పడిపోవుతుండగా మరి కొన్ని స్థిరముగా ఎక్కువ కాలం ఉండుట ఎట్లో వారు చదివినారు. వారు ఈ శ్రేష్టమైన కంపెనీలను "దర్శనము కలిగిన కంపెనీలుగా" చెపుతారు.

పడిపోయే కంపెనీలకన్నా దర్శనము కలిగిన కంపెనీలు మంచిగా మూల సిద్ధాంతాలను బోధింపబడిన పనివారుగా ఉన్నారు. మత పరమైన బలమైన విలువలుగా కనబడేటట్లు ఉన్న సంస్కృతిని సృష్టిస్తుంది.

దర్శనము కలిగిన కంపెనీలు జాగ్రత్తగా వ్యక్తిత్వము మరియు అనుభవము. మూల సిద్ధాంతముల విలువలను కలిగి ఉన్న అధికారులను పడిపోయే కంపెనీల ఎన్నుకొనుట కన్నా సరియైన విధానములో ఎన్నుకొంటుంది.

దర్శనము కలిగిన కంపెనీలు తాము ఆధారపడే మూల సిద్ధాంతాలకు కట్టుబడి ఉండునట్లు తన ప్రజలను చూసుకుంటుంది. అవి. లక్ష్యములు. వ్యూహములు. ప్రణాళికలు. సంస్థపరమైన ఆకృతి ని పడిపోయిన కంపెనీలకన్నా జాగ్రత్తను వహిస్తాయి.

సంస్థ అనేది మూల విలువలను వారిలోనికి పంపు మార్గమును కనుగొనాలి. అన్వయించునట్లు చేయాలి. మరియు వాటిని అనుసరించుటలో ప్రోత్సహిస్తూ పొరపోట్లు ఉన్నట్లయితే వెనుక ఉండి సరిచేయవలెను. కంపెనీ యొక్క ప్రతీ కార్యములు. పద్దతులు ఒకే

విలువ కలిగి ఉండాలి. ఈ పద్దతులు స్థిరమైనవై పరస్పరం బలోపితం చేసుకుంటూ ఉ ండాలి.)

**స్థాయి 2 – ఉద్ధేశమును తెలిసికొనుట :**

కంపెనీ ఉద్దేశము ముఖ్యమైన విలువల మీద ఆధారపడి ఉంటుంది. ఈ ఉద్ధేశము అనేది ఇతర సంస్థల నుండి ప్రత్యేకముగా ఉండాలని లేదు.

ఉద్ధేశము అనేది నడిపిస్తూ నైపుణ్యతను ప్రేరేపిస్తుంది. సంస్థ అనేది దానియొక్క ఉద్ధేశమును ఎంతవరకు నెరవేర్చుతుంది అనే దానిని బట్టి తూకం వేయబడుతుంది.

ఉద్ధేశము కూడా మార్పుచెందనిది. తిరిగి పెట్టుట కన్నా లక్ష్యము సాధించినదాని వలే కాదు. ఉద్ధేశము అనేది ముగిసిపోయేటట్లు నెరవేర్చబడేది కాదు.

సంస్థ అనేది ఉద్ధేశమును నెరవేర్చుటకు కొన్ని సార్లు మార్చుకుంటుంది. నిజమైన ఉద్ధేశమును కాపాడుటకు నూతనత్వాన్ని తప్పక అన్వయించుకోవాలి.

విద్యుత్ మనకు అందుబాటులో లేక ముందు, గృహములలో ఆహార పదార్థాలు నిల్వఉంచే సాధనములు లేవు. కంపెనీలు గృహములకు రోజు పాలును సరఫరా చేసేవారు. పట్టణాలలో ఇప్పుడు ప్రతీ ఒక్కరూ తమ ఫ్రిడ్జ్‌లో పాలను అనేక దినాలుగా నిల్వ ఉంచుకుంటున్నారు. కంపెనీ పాలను సరఫరా చేయుటకు మాత్రమే ఉన్నట్లయితే అవి ఎక్కువ కాలం అవసరం ఉండేవి కావు. ఏది ఏమైనా కంపెనీ పదార్థాలు అనుకూలమైన విధానంలో విడుదల చేస్తున్నప్పుడు అది వేరే మార్గమును ఏర్పరచుకోవచ్చు. ఒక వేళ పాలు మరియు ఇతర పదార్థాలు అమ్మే సెంటర్‌ను వారు ఏర్పాటు చేయవచ్చు. పాలకు బదులు వివిధ రకాల పదార్థాలు గృహాలకు విడుదల చేయవచ్చు.

(ఒక సంఘ భవనము పొరుగు వారి యొద్దకు మార్చబడింది. అనేకమంది జాతులవారు ఈ పొరుగు ప్రాంతాలకు తరలివస్తున్నారు. సంఘమునకు ఈ నూతనంగా వచ్చిన పొరుగు ప్రాంతాల ప్రజలకు ఏవిధంగా సువార్త చెప్పాలో అర్థం కావటంలేదు. ఎందుకంటే సంఘమునకు ఆ పొరుగు వారికి ఇచ్చుటకు ఏలాంటి దర్శనము ఇచ్చే ఉద్దేశము లేదు. ప్రజలు సంఘ భవనమును అమ్మివేసి ఆ సంఘము వేరే స్థలానికి మారిపోయింది.

**స్థాయి 3 – దర్శనమును పంచుకొనుట :**

దర్శనము అనేది విషయములు ఏవిదంగా ఉండాలో వివరించేది. సంస్థ పూర్తిగా విజయము సాదించినట్లయితే అది దర్శనము వాస్తవంగా ఉన్నట్లు. నాయకుడు ఈ పాఠమును తన మనస్సులో ఉంచుకొని వివిధ రీతులలో సంస్థతో సంభాషించాలి.

దర్శనము అనేది ఈ ప్రశ్నము జవాబు అయి ఉన్నది. మనము పూర్తిగా విజయమును సాధించినట్లయితే విషయాలు ఏమై ఉంటాయి.?

నాయకుని సంభాషణ మరియు ప్రవర్తన అనేది. దర్శనము పట్ల తనకున్న సమర్పణ మరియు ఆసక్తి విషయంలో ప్రజలకు ఏలాంటి అనుమానం కలుగకుండా ఉండగలగాలి.

ప్రజలకు అర్ధమైనదానిని బట్టి కలిగిన సాధారణ వాస్తవికతతో వ్యక్తిగత విషయములను కొనసాగిస్తుంటారు. విషయాలు ఎలాగున్నాయో మరియు అవి ఎలాచేయాలో ప్రజలకు తెలుసు. ప్రజల వ్యక్తిగత ప్రశ్నలు వచ్చినప్పుడు వారు అర్ధం చేసుకొనిన విధానము వారిని అదుపులో ఉంచుతుంది.

ప్రజలు ఏది వాస్తవమైనది అనేదానిని గూర్చి వెంబడించువారు అలోచించునట్లు నాయకుడు ఒక అకారాన్ని  ఇవ్వాలి. ఏది సత్యము. ఏది వాస్తవము మరియు ఏది ప్రాముఖ్యము.– నాయకుడు ఈ ప్రశ్నపై ఒక గొప్ప మార్పును ఆలోచను తీసుకురావాలి. నాయకుడు ఎల్లప్పుడు విషయములు ఏవిధంగా. ఎలా ఉండాలో వివరిస్తూ ఉండాలి.

(కొంత మంది విశ్వాసులు సంఘమును పెద్ద పట్టణములోని బీద ప్రాంతములో ప్రారంబించినారు. వారి విలువలు సువార్త. స్ధానిక సంఘము. మరియు కుటుంబము.వారియొక్క ఉద్దేశము ఏమనగా ఆ బీద ప్రాంతములో సంఘమును ఏర్పాటుచేయాలి. వారి దర్శనము ఏమనగా ఆ ప్రాంతము మార్పుచెంది  దేవుడు ఉద్ధేశించినట్లుగా  సంఘములో వారి జీవితాలను  స్ధాపించాలి. వారి లక్ష్యము సంఘ జీవితమును వారితో ఒక ప్రత్యేకమైన మార్గములో సంభాషించాలి.

**స్ధాయి 4 – లక్ష్యమును ఏర్పాటు చేయుట :**

దర్శనమును సాధించుటకు లక్ష్యము అనేది ఒక ప్రత్యేక అడుగులాంటిది. అవి సులువుగా కొలత వేయదగినవి.

లక్ష్యములు అనేవి విలువలను ఆధారము చేసుకొని ఉంటాయి. ఎందుకంటే అవి విలువలు ఏవిదంగా వినియోగదారులను. బృందమును. సమాజమును. మరియు ప్రపంచమును ఏవిధంగా ప్రభావితం చేస్తాయో చూపిస్తాయి.

లక్ష్యములన్నియూ విలువలు ఏమేమి పనులను చేయగలదో చూచిస్తుంది.

బ్లాంచర్ లక్ష్యము మరియు విలువల మద్య సంబంధమును ఈవిధంగా వివరించినాడు. లక్ష్యము అనేవి భవిషత్తు కోసం. విలువలు ఇప్పటి కొరకు. లక్ష్యములు ఏర్పాటుచేయాలి. విలువలు జీవిస్తాయి. లక్ష్యములు మారుతాయి. విలువలు బండలాంటివి. నీవు వాటిని

లెక్కించలేవు. లక్ష్యములు ప్రజలను ముందుకు నడచునట్లు చేస్తుంది. విలువలు ప్రయత్నమును కాపాడుతాయి.

లక్ష్యములు స్థిరముగా ఉండవు. పరిస్థితులు మారినప్పుడు అవికూడా మారతాయి. విలువలు మారవు. కాని లక్ష్యములు మారతాయి కాబట్టి ఆయా పరిస్థితులలో్ట విలువలు బట్టి సేవచేయవచ్చు.

అమెరికా లోని ఒక కంపెనీ నడిపించే గుర్రాలను అమ్మే వాటిగా చేసినారు. ఎప్పుడైతే అటో మొబైల్ సాధారణమైనాయో. కొంత మంది ప్రజలు నడిపించే గుర్రాలను కొనుకున్నారు. ఎందుకంటే క్రొత్త పదార్ధాలను కొరకు తమ లక్ష్యమును తెలియజేయుటకు ఏ ఉద్దేశము లేదు. ఆ కంపెనీ నిలిపివేయదలచారు.

మంచిగా. ఉత్సాహముగా. అనుకూలముగా మరియు బృందము సకాలంలో ఉ ండుటకు తాళపు చెలి ఏమనగా. ప్రజలు లక్ష్యము కొరకు ఉండువారు కాక విలువల కొరకు ఉండువారుగా జాగ్రత్తపడవలెను.

ఒక మంచి బృందము ఒక గొప్ప లక్ష్యము కొరకు పురికొల్పబడుతుంది. ఆ లక్ష్యము ఆ బృందమునకు సాధ్యము కానంత పెద్దదిగా ఉండకూడదు. ఎందుకంటే అది నిజమైన లక్ష్యము కాదు. ఏది ఏమైనా. అది గొప్ప లక్ష్యమైనప్పుడు. విజయము కూడా గొప్పగానే ఉ ంటుంది. మరియు ప్రయత్నముకూడా చాలా ఎక్కువగా ఉండాలి. సంస్థలో లేని ప్రజలు ఆ లక్ష్యములు అసాధ్యము అని అనుకోవచ్చు. కాని ఆ లక్ష్యము బృందమందిచేత సాధ్యము చేయగలుగుటకు ప్రోత్సహించబడేదిగా ఉండాలి.

సాధించగల లక్ష్యములు సంతోషకరమైనవిగా ఉన్నప్పుడు దర్శనము వైపుకు మార్గము చూపేదిగా ఉంటుంది.

**? ఒక ప్రత్యేకమైన లక్ష్యము లేకుండా కష్టపడి పనిచేయుటవలను ఏమి జరుగుతుంది.?**

**స్థాయి 5 – వ్యూహాన్ని ప్రణాళిక వేయుట :**

వ్యూహం అనగా లక్ష్యమును సాధించుటకు చేయు పని. వ్యూహం అనేది పరిస్థితుల వాస్తవికతను పై ఆధారపడుతుంది. వనరులు. మరియు సామర్ధ్యము అనుకూలముగా ఉ ండుట. కారణం కలిగినది. కాని లక్ష్యములను సవాలు చేయునది.

వ్యూహం పద్ధతుల ఏర్పాటును కలిగి ఉంటుంది. సంస్థయొక్క ప్రజలకు విలువను ప్రదర్శిస్తూ ఉద్దేశమును నెరవేర్చే పద్ధతులు వెంబడించుటకు కావలెను. లేకపోతే ఎల్లపుడు నాణ్యతను చూడలేము.

(సంఘము ప్రజలకు ఏవిదంగా గొప్ప సందర్శకుడుగా ఉండాలో శిక్షణ ఇవ్వవలెను. బలిపీఠము దగ్గర కొందరితో ఏవిధంగా ప్రార్ధించాలి. నూతనంగా సంఘములోనికి వచ్చిన వ్యక్తికి ఏవిధమైన శిష్యత్వం అందిచాలి. సమూహములో ఏవిధంగా వస్తుపరమైన అవసరతలకు మరియు ఇతర ఆచారాలకు. ప్రతిస్పందించాలి?. ఈలాంటి విషయాలను గూర్చి సంఘము చర్చించుకొని ఒక ప్రణాళిక కలిగి లేనట్లయితే. వాటిని చక్కగా జరుగుటను మనము ఆశించకూడదు.)

లక్ష్యమును ఏర్పాటు చేయటం అనేది. వ్యూహంనకు ముందు వస్తుంది. అయితే ఎప్పుడైతే వ్యూహం రచించబడిందో లక్ష్యము కొంత సర్ధుబాటు చేసుకోవలసి వస్తుంది.

కార్యము జరుగుతున్నప్పుడు నీ కార్యముల ప్రభావమును చూసినట్లు వ్యూహం అనేది కొంద సర్ధుబాటు జరుగుతుంది. చాలా అరుదుగా వ్యూహం తిరిగి చూసుకోని విధంగా పూర్ణంగా ఉంటుంది.

తప్పు మార్గంలో మొదలుపెట్టుట కన్నా తప్పు మార్గమును అంటిపెట్టుకొని ఉండుట మహా చెడ్డ తప్పు.

వ్యూహంలోని పెద్ద మార్పులను బట్టి సమయము. పని. వనరులు ఎక్కువ కావచ్చు. కాబటి నీవు కార్యాచరణలోకి వచ్చేముందు. నీ వ్యూహాన్ని సాధ్యమైనంత వరకు మంచగా చూసుకో. నీవు చిన్నగా మొదలు పెట్టుటకు మార్గము ఉన్నచో. అప్పుడే అది పనిచేస్తుందో లేదో తెలుస్తుంది. కార్యము జరుగుతూ ఉన్నది మరియు చిన్నదైన దానిని పొడిగిచుటలో పెట్టుబడి పెట్టుట ఉత్తమము.

(దేశ సైన్యమును ఏర్పాటుచేసేది. యుద్ద సమయము వచ్చినప్పుడు ఎదురించుటకు. ఎక్కువ దేశములు ఎక్కువ సమయములు యుద్దములో ఉండరు. కాబట్టి ఇతర పనులకోసం సమయాన్ని వెచ్చించకుండా వేలమంది ప్రజలు ఒక ఉద్దేశము కోసం శిక్షణ పొందుతారు. సైన్యము యుద్దములో ఉండకపోతే దాని ఉద్దేశమును గ్రహించుట కష్టం. కొన్నిసార్లు స్పష్టమైన ఉద్ధేశము లేని కారణాన సైన్యమును క్రమము విషయములో మరియు పద్దతుల విషయములో ప్రజలను తీరికలేకుండా చేస్తుంది.

సంఘము స్పష్టమైన ఉద్ధేశము కలిగి లేనట్లయితే నియమాలను. పద్ధతులను మరియు జరిగే కార్యక్రమాలను అభివృద్ధి చేయుటలో మునిగిపోయి ఉంటుంది.)

**స్థాయి 6 – చర్య తీసుకోవటం :**

చర్య అనేది వ్యూహమును వెంబడించాలి. చర్య తీసుకోవటం అనేది సహాయము

చేయుట. పని జరుగుట. కార్యములను మేనేజ్ చేయుట. ఎల్లప్పుడు పద్ధతులను సర్దుబాటు చేయుట. ప్రజలను ప్రేరేపించుట. మరియు ప్రభావమును గమనించుటతో కలసి ఉండేది.

(పనిచేయు సంస్థ దేశంలో అనేక సంఘాలకు సహాయంచేస్తుంది. ఏదిఏమైనా వారి విలువలను గూర్చి ఆలోచిస్తే. సువార్త అందని ప్రాంతాలను దానిని తీసుకువెళ్ళే ప్రజలతో ఆ సంస్థ యదార్ధంగా మొదలు పెట్టినట్లు తెలుసుకుంది. సువార్తను వ్యాప్తి చేయుట అనేది వారి ప్రధాన విలువగా గుర్తించినారు. మరియు సువార్త అందని ప్రాంతాలలో సువార్త నిలబడటం వారి ఉద్దేశము. వారు నూతన లక్ష్యములను మరియు నూతన ప్రణాళికలను. కార్యములను ఏర్పాటు చేయుటకు నిర్ణయించుకొన్నారు. స్థానిక సంఘాలకు సహాయం అందించుటకు బదులు నూతన స్థలాలోకి సువార్త అందించు పని వారిని పంపుటకు వారు నిర్ణయించుకున్నారు.)

**స్థాయి 7 – విజయమును వ్యక్తంచేయుట :**

విజయము అనేది పెద్ద లక్ష్యమును సాదించుట కాదు. విజయమనేది మార్గములో అనేక లక్ష్యములు సాధించుట. సాధారణంగా దర్శనము వైపునకు వెళ్ళుటే విజయము. ఒక పనిచేయు సంస్థ శిక్షణా వ్యవస్థతో సంఘములను స్థాపించుటకు పనిచేస్తుంది. వారికి అనేకమైన పెద్ద పెద్ద సంఘములతో సంబందం ఉన్నది. వాటిలో అనేక సంఘములు పరిచర్య దృక్పదముతో మొదలు పెట్టబడినవి కావు. కాని పరిచర్య ప్రభావముతో బలపరచబడినవి. వారి విలువ సంఘములను అభివృద్ధి చేసి బలపరచటం అని ఆ సంస్థ నాయకులు గుర్తించినారు. కాబట్టి వారి ఉద్దేశ ప్రధాన్యత. సువార్త చెప్పి సంఘములను స్థాపించుట కాదు. కాని ఆ పని చేయునట్లు సంఘముల సామర్ధ్యమును ఎదిగింపజేయుట. వారు సంఘములను శిక్షణను అభివృద్ధిపరచుటలో దృష్టిని ఉంచినారు.)

(ఒక క్రైస్తవ బృందము మందు పానీయములు, మత్తుమందుకు అలవాటు పడినవారికి సువార్త ప్రకటించినారు. అనేక మంది మారినారు. వారు అనేక సంఘములను దర్శించినారు. కాని ఆ సంఘముల వారు వారిని అర్ధంచేసుకొని అంగీకరించినవారు లేరు. వారు నూతన సంఘమును స్థాపించినారు. ఆ బృందము ద్వారా నడిపింపబడి సువార్త చెప్పినారు. ఆ సంఘము వారి యొక్క విలువలు ఏమనగా సువార్తను ప్రకటించుట మరియు మత్తుపదార్ధములకు అలవాటు పడినవారిని మార్పులోనికి తీసుకురావటం. వారి ఉద్ధేశము సువార్తకు అవకాశం ఇవ్వటం. మారుమనస్సు పొందినవారికి శిష్యత్వంను నేర్పటం. వారి వ్యూహం ఏమనగా కార్యములను ప్రణాళిక వేసి. మత్తుపదార్ధలనుండి మారిన వారి ఆత్మీయ

అవసరతలు తీర్చుట.)

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను.మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

***5 ప్రకటనల సారాంశము :***

1) సంస్థ అభివృద్ధి యొక్క క్రమము ఈ స్థాయిలను కలిగి ఉంటుంది. విలువలు, ఉద్దేశములు, దర్శనములు, వ్యూహములు, చర్యలు మరియు విజయము.

2) విలువలనేవి ప్రజలు లక్ష్యములకోసం పనిచేయు సమయములో ఏవిదంగా ప్రవర్తించాలో వివరిస్తుంటాయి.

3) సంస్థ పూర్తిగా విజయమును సాధించినట్లయితే విలువలు వాస్తవికముగా ఉన్నట్లు.

4) లక్ష్యములనేవి దర్శనమును సాధించుటకు ప్రత్యేక అడుగులు లాంటివి.

5) వ్యూహం అనేది లక్ష్యమును సాధించుటకు కార్యము జరుగునట్లు ప్రణాళికను వేయుట.

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెట్ బి: ఇంతకు ముందు నెహెమ్యాను గూర్చి ఉదాహరణ చూసినాము. తరువాత భాగములోకి వెళ్ళబోయే ముందు. నెహెమ్యా. 1.2.4.6 చదివి. నెహెమ్యా యొక్క నాయకత్వము తీరు ఏవిధంగా ఉందో వ్రాయుము.*

# పాఠము - 12

# ప్రధానమైన మార్పు

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్ధుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్ధులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్ధమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్ధులకు ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**పరిచయము :**

ఒక ఆలయాన్ని కట్టుట ప్రారంబించేది. పునాది వేసిన తర్వాత మాత్రమే. అది ప్రాముఖ్యమైన నెరవేర్పు. ఒక సమూహము పండుగ చేసుకోటానికి కూడివచ్చారు అనేక మంది చాలా ఉత్సాహముతో దేవునిని ఆరాదిస్తున్నారు. కాని ఎప్పుడైతే వృద్ధుడైన ఒక వ్యక్తి పునాదులను చూశాడో. ఈ నూతన ఆలయము నిజమైన ఇంతకు ముందు ఉన్న ఆలయముతో పోల్చుకున్నప్పుడు. ఈ ఆలయ మహిమ చాలా తక్కువగా ఉన్నది. ఇంతకు ముందు ఉన్న పాత ఆలయము మహిమ ఇక ఎప్పటికి రాదని వారు ఏడ్చినారు. అ సమూహపు శబ్దములో ఏడ్పు. మరియు సంతోషము కలిగి ఉన్నాయి. అది మార్పునకు మంచి సమయము. మార్పు విషయమై ప్రజలు వివిధ రకములైన భావనలు కలిగి ఉన్నారు (ఎజ్రా 3:10-13).

**మార్పు యొక్క వాస్తవికత :**

ప్రపంచము త్వరితముగా మార్పుచెందుతుంది. టెక్నాలజీ చాలా ముందుగా త్వరితముగా ఉన్నది. నూతన పదార్ధములు వెలుగులోనికి వస్తున్నాయి. జీవితమును గూర్చి ప్రపంచములోని మరియు మతములోని ప్రజలు తమ అభిప్రాయములను మార్చుకుంటున్నారు.

మార్పులు సంస్థలపై ప్రభావమును చూపుతాయి. మార్పు చెందుతున్న పరిస్థితులకు

అనుగుణముగా సంస్థ వారి అవసరములను తీర్చవలెను. వారు తమ విలువలను మరియు ఉద్ధేశములను మార్చుకోకూడదు. కాని వారు తమ లక్ష్యములను. ప్రణాళికలను. కార్యములను మార్చుకోవలెను.

నాయకుడు తన సంస్థలో మార్పును నడిపించవలెను. ఒక వేళ నాయకుడు మార్పునకు సిద్ధపడకపోతే. తాను బయట మార్పులకు బాద్యత కలిగి సంస్థయొక్క బలవంతమును బట్టి అలస్యముగా అనుకరిస్తాడు. అనుకోని మార్పులవలన సంస్థ ఎప్పుడు క్షీణించి పోతుంది అని నాయకుడు వివరణ ఇవ్వకూడదు. అది మంచి నాయకత్వం కాదు. ప్రపంచములో మార్పులు కలిగి తన సంస్దకు మంచి జరుగిస్తుందని నాయకుడు వేచిఉండకూడదు. తన స్వాదీనములో లేని మార్పుల కారణమును బట్టి సంస్థ యొక్క క్షీణత విషయమై నాయకుడు ఊరికే అంగీకరించకూడదు.

భవిషత్తును చూచుట అనేది నాయకుని బాధ్యత అని అది ఎన్నడూ చెరిగిపోనిది అని ఒక వ్యక్తి చెప్పినాడు. దానిని పంచుకోవచ్చు. కాని రేపు అనేది ఒకటి ఉన్నదని ఈరోజే నిశ్చయిచు పని నాయకునిది. సంస్థకు భవిషత్తు ఉన్నదని నిర్ధారించి. భవిషత్తును నాయకుడు ఏర్పరచాలి. నాయకుడు దీనిని చేయకపోతే ఎవరూ చేయలేరు. నాయకుడు ఒక్కడే అధికారి అయినట్లయితే. ప్రస్తుత పరిస్దితులను విచారణ చేస్తూ ఉంటే నిజమైన నాయకుని పని చేయలేడు.

**? భవిషత్తును గూర్చి అలోచించే అవసరత నాయకునికి ఎందుకు?**

మార్పు చెందుతున్న ప్రపంచముపై ఫిర్యాదు చేయక. మారుతున్న ప్రపంచము యొక్క అవసరతను తీర్చుటక నీ సంస్థను మార్చు. మార్పు అనేది భాహ్యాపరమైన మార్పు మాత్రమే అవసరము. కాని సంస్థ యొక్క అభివృద్ధి కొరకే. ఓడిపోయిన సంస్థ మార్పు చెందుట సహజం. కాని విజయము పొందుచున్న సంస్థకూడా మరి ఉన్నతంగా స్దాయితో విజయము పొందుటకు మార్పు చెందవలెను. అన్ని మార్పులు ప్రాముఖ్యం కాదు. కాని మార్పు లేనిదే ఎదుగుదల ఉండదు.

కొందమంది అన్నియూ సాధారణంగా ఉంచుట ద్వారా సమస్యలను దూరంగా ఉంచవచ్చు అని అనుకుంటారు. వారికి ప్రతీ ఆలోచన సమస్యనే. ఎందుకంటే అది మార్పు కొరకైన ఒక సలహా.

మంచి నాయకుడు సమస్యలను వెంట నడచే అభివృద్ధి మార్గము అని అనుకుంటాడు. మార్పు యొక్క వ్యక్తి స్వయం తృప్తికన్నా లాఘవమును తీసుకొస్తాడు.

? సమస్యను ఏవిధంగా సదావకాశముగా చూడగలము?

**హిజ్కియా :**

(ప్రవక్త రాజైన హిజ్కియాకు తీర్పు రాబోతుంది అని చెప్పినాడు. కాని తన జీవిత కాలములో కాదు. హిజ్కియా తన కార్యములను బట్టి కలిగే ఫలితంను బట్టి వెంటనే కాక వచ్చే తరములో ఎంతో ప్రభావమును చూపుతుందని దానిని గూర్చి కొంచెం మాత్రమే ఆలోచించినాడు (2 రాజు 20:16-19).

నమ్మకమైన నాయకుడు తన క్రియలు భవిషత్తులో ఏవిదంగా ప్రభావితం చూపుతాయని ఆలోచిస్తాడు. కొన్ని ప్రాముఖ్యమైన ఫలితాలు కొన్ని సంవత్సరముల వరకు కనపడదు.కాని తన నిర్ణయాలతో నాయకుడు భవిషత్తును ఒక ఆకారములోనికి తీసుకువస్తున్నాడు అని తెలుసుకోవాలి.)

**మంచి మార్పు :**

మార్పు మంచిదా? ఎల్లప్పుడు కాదు. క్షీణించిపోవుట. నశించిపోవుట. కృషించిపోవుట. ఇలాంటివి అన్నీ మార్పులే. కాని ఇవి మంచి మార్పులు కావు.

మార్పు కోసం విషయాలను ఊరికినే మార్చకు. మార్పు అనేది లక్ష్యమును సంపాదించుటకు జాగ్రత్తగా జరగాలి.

ఎప్పుడైతే నాయకుడు ప్రారంబించినాడో, కొంత మార్పు అవసరమని సంస్థలోని ప్రజలు తెలుసుకోవటం అవసరము. ఈ మార్పులు చేయుట చేత నాయకుడు తమ విశ్వాసాన్ని ఎదిగింపజేస్తాడు. క్రమముగా కష్టతరమైన మార్పులను చేసినట్లయితే. ఆ మార్పులు మంచి ఫలితాన్ని తీసుకొచ్చినప్పుడు వారి నమ్మకం అధిక మౌతుంది. అనేక సంస్థలకు తమ ఆర్థిక వ్యవహారాలలో మార్పు రావాలి. కాబట్టి ఆ ధనమును మంచి ఫలితమునిచ్చే వాటికి ఖర్చుచేయవచ్చు. కొన్ని సార్లు ధనమును ఖర్చు చేయుట సంస్థయొక్క ప్రధానవిషయం కాకూడదు. ధనము యొక్క అవసరత కలిగినప్పుడు. గొప్ప మార్పు సంస్థలో తీసుకువస్తుంది.

సంస్థ ఎప్పుడైతే తన విలువలను. ఉద్దేశ విషయములో స్పష్టముగా ఉన్నప్పుడు సంస్థలో గొప్ప మార్పు చోటుచేసుకుంటుంది. అప్పుడు దాని ప్రణాళికలోను. లక్ష్యములలోను గొప్ప మార్పు కలుగుతుంది. ఇదే విధానము. అది అతి త్వరగా జరిగినట్లయితే. అనేక మంది ప్రజలు సహకరించరు కాబట్టి అది ఎంతో ఖర్చుతో కూడుకున్నదిగా ఉంటుంది. ఇది నాయకుడు ఒక్కడి వల్ల కాదు. ఎందుకనగా సంస్థలోని ప్రతీ వ్యక్తితో ఇది పంచుకొని ఉంటుంది కాబట్టి.

? ఎందుకు ఖర్చు చేయుట నిజమైన ప్రాధాన్యతను చూపిస్తుంది?

**పరిస్థితిని అర్థంచేసికొనుట :**

బృందమును గూర్చి మరియు తన గూర్చి వాస్తవికతను వివరించుట నాయకుని పనియై ఉన్నది. ఎప్పుడైతే పరిస్థితి విషమముగా ఉన్నదో. సమస్యను పరిష్కరించవలసిన అవసరత ఉన్నదో. అప్పుడు సరిచేయవలసిన విధానము అలోచించుటకన్నా ఎక్కువ సమయము తీసుకుంటుందని ఆలోచించాలి. మరియు దానియొక్క విలువ మనము అనుకున్న దానికన్నా ఎక్కువగా ఉంటుంది. తన నాయకులు నిశ్చింతగా ఉండునట్లు సమస్యను చిన్నదిగా చేయుటకు నాయకుడు శోదించబడతాడు. కాని చివరకు అది వారి పెద్దలను గాయపరుస్తుంది. నాయకుడు తన అలోచనలకు తప్పుగా అలోచించువారిని గట్టిగా వ్యతిరేకించవచ్చు. కాని అ నాయకుడు వారు చెప్పుచున్న అనుమానాలను. హెచ్చరికలను శ్రద్ధగా వినవలెను. తాను వాస్తవాలను సీరియస్‌గా తీసుకోవలెను. పరిస్థితులను కూడా పరిగణలోనికి తీసుకోకుండా ఉన్నప్పటికి అతని ఆలోచన చాలా బాగున్నదని అతను తలంచినట్లయితే. తనకు తాను. మరియు తనను నమ్ముకున్న వారిని నిరుత్సాహపరచిన వాడు అవుతాడు.

నమ్మదగిన సత్యమును రూఢీగా తెలుసుకోకుండా సరియైన మంచి నిర్ణయాన్ని తీసుకోలేవు.

నీకు ప్రణాళికను అభివృద్ధి చేస్తున్నప్పుడు. మనము ఆలోచించుటలో. ప్రణాళికల విషయములో. శిక్షణ విషయములో. మరియు నైపుణ్యత విషయములో ఎలా నూతన తరముతో ఏకీభవిస్తున్నాము? అని ఆలోచించాలి.

నీ దర్శనమును అభివృద్ధి చేసుకొనుటకు ఈ ప్రశ్న అడుగవలెను. నీకు కావలసిన సహాయము. ధనము నీవు కలిగి ఉన్నప్పుడు. ఏమి సాధించాలని అనుకుంటున్నావు? నీకు తెలియకపోతే నీకు దర్శనము లేదన్నట్లే!!

తరువాత ఇచ్చే భాగమును చర్చించుకోనివ్వండి. ఒక వ్యక్తి దర్శనమును కలిగి ఉన్నట్లయితే ఆ ప్రశ్న ఎందుకు చూపిస్తుంది. ఈ ప్రశ్నకు ఎందుకు జవాబు కావలసి వస్తుంది.?

**మార్పును ప్రతిఘటించుట :**

**ఏవిధమైన విషయాలను బట్టి ప్రజలు మార్పును ప్రతిఘటిస్తారు?**

ఈలాంటి విషయములను బట్టి ప్రజలు పరిచర్యలో మార్పులను తిరస్కరిస్తారు: ఈలాంటి విధానమును బట్టి గతంలో దేవుడు దీవిచినాడు. మనము వేరే ఏది చేయకూడదు. గతంలోని ఆత్మీయ నాయకులు ఈవిధంగా చేయమని మనకు సూచించినారు. వారు తప్పు అని నీవు

చెప్పకూడదు. నీక ఇంతకన్నా మంచి విధానములు అక్కరలేదు. మనము ఎక్కువగా ప్రార్థించాలి. మనము ఏ విజయము సాధించినాము అనేది అక్కరలేదు. అయన మనలను నమ్మకస్తులుగా ఉండాలి అని అనుకుంటున్నాడు. కాబట్టి మనము చేయునది యధావిధిగానే చేయవలెను.

అభివృద్ధికొరకు పూర్తిగా కట్టుబడని ప్రజలు ఈవిధంగా అంటుంటారు. మనము చేయుచున్న పని చాలా మంచిది. మరి ఎందుకు మార్పుచేయటం? అదనంగా పని పెట్టుకోవలసిన అవసరం లేదు.

మార్పును తిరస్కరించుటకు అనేక కారణములు ఉన్నాయి. ప్రతీ ఒక్కరూ ఒకే కారణమును కలిగి ఉంటారని అనుకోవద్దు.

ప్రజలు ఎప్పుడు మార్పును తిరస్కరిస్తారు అంటే.... 1) ఉద్దేశము అర్ధం కాకపోతే. 2) విధానముతో అంగీకరించకపోవటం. 3) విలువలను విస్మరించుట 4) క్రొత్తగా పుట్టుకొచ్చిన సమస్యలకు భయపడుట. 5) అనుకూనలంగా ఉన్న పరిస్థితులను ఆనందించుటను బట్టి. 6) పనిలో పోటీగా ఉండుట. 7) అదనంగా పోటీతత్వాన్ని లేక త్యాగమును తిరస్కరించుట. 8) ప్రాచీన ఆచారలకు, మనోభావాలకు అనుబంధం కలిగి ఉండుట.

**మార్పుకొరకు ప్రజలను సిద్ధపరచుట :**

మంచి నాయకుడు సాధ్యమైనంత వరకు తక్కువ నష్టము కలిగినప్పటికి. మంచి ఫలితముల కొరకు మార్పుగుండా తీసుకు వెళతాడు.

సంస్థయొక్క ప్రధాన బృందము. సంస్థయొక్క విలువలు మరియు ఉద్దేశము ద్వారా కనుగొనిన అడుగులద్వారా నడిపించబడాలి. ముగింపు అనేది వ్రాతలలో ఉంచాలి. నాయకత్వమును పంచుకొనుట అనేది తప్పనిసరి. లేనట్లయితే లక్ష్యముకొరకు వ్యక్తిగతసహాయము కోరినట్లుంటుంది. లక్ష్యమును పంచుకొనుట ద్వారా బృందము ఐక్యముతో ఉంటుంది.

సంస్థ యొక్క చరిత్రతో సంబంధం కలిగి ఉండుటను గుర్తుంచుకోవలసిన అవసరము ఉన్నది. ఇంతకు మందు విలువ లేనిదిగా ఉండి ఇప్పుడు అంత జరిగిపోయిందన్నట్లు ప్రవర్తించవద్దు. సాధించిన దానిని బట్టి భవిషత్తు ఏవిధంగా కట్టబడుతుందో చూపించాలి.

సంస్థయొక్క చరిత్రతో సంబంధం కలిగి ఉండాలని చెప్పుట ఎందుకు ప్రాముఖ్యము?

యౌవన నాయకుడు గతంలో పొందిన విజయములకు తప్పక విలువనివ్వవలెను. సంస్థ పంచుకున్న సహవాసమునకు విలువనివ్వవలెను. తాను సామర్ధ్యమునకు ఎదుగుదలకు

మాత్రమే విలువను ఇవ్వకూడదు.

ఆటలో మాదిరిగా మనకు వచ్చే మార్కులను స్థాపించుకోవాలి. పాయింట్లు అంటే ఏమిటో పోగొట్టుకొనినవి అంటే ఏమిటో బృందము తెలుసుకొనవలెను. పోల్చుకొనుటకు పాయింట్ల బోర్డు అవసరము. నిర్ణయము చేయుట, సర్దుబాటు కలిగి ఉండుట, విజయమును సాధించుట.

ప్రజలు నాయకుని దర్శనమును అంగీకరించుటే నాయకుని వ్యక్తిగత విజయమని గుర్తుంచుకొనవలెను. ప్రజలు నాయకునిపైన నమ్మకము కలుగనిదే నాయకుని ప్రణాళికను ఒప్పుకోరు. వారి యొక్క నమ్మకమును స్థిరముగా ఉంచుకోవాలంటే నాయకుడు యదార్థముగా నడచుకోవాలి. ఎప్పుడు వారిని మోసంచేయకూడదు. వారి నిర్ణయాలు ప్రభావితం చేయబడే సమాచారాన్ని దాచిపెట్టకూడదు.

నాయకుడు తన ప్రజల నుండి రెండు రకములైన నమ్మకాలను పొందుకోవాలి. 1) తన వ్యక్తిత్వంపై నమ్మకత్వం ఉండాలి. 2) పోటీతత్వము పై నమ్మకత్వము ఉండాలి. తనకు మంచి వ్యక్తిత్వం ఉన్నదని మాత్రమే కాదు. కాని తాను మంచిగా నడిపించగలడన్నా నమ్మకము కూడా ఉండాలి. మంచిగా నడిపించని మంచి వారుకూడా ఉన్నారు. మరియు మంచి సామర్థ్యము కలిగి నమ్మకస్తులు కానివారు కూడా ఉన్నారు. ప్రజలు దేనిపైన శ్రద్ధను కలిగి ఉంటున్నారో నాయకుడు దానిపైనే శ్రద్ధకలిగి ఉన్నాడని ప్రజలు తెలుసుకోగలగాలి ఒక వేళ తాను శ్రద్ధ వహించనట్లయితే. మార్పును తిరస్కరించుట ద్వారా తమను తాము వారి అభిప్రాయముల ద్వారా క్రియలద్వారా కాపాడుకుంటున్నారు.

మనము ఒక బృందమును యాత్రకు తీసుకు వెళుతున్నట్లయితే. పరిశోధన చేయాలి. అప్పుడు మాత్రమే దేనిని ఆశించాలో దానిని వివరించవచ్చు. కాబట్టి ఎల్లప్పుడు సిద్ధపడి ఉండాలి.

అత్యవసరతను బట్టి ఆయా సమయాలలో శాశ్వత మార్పులను చేయకూడదు. అత్యవసర పరిస్థితులలో ఆ పరిస్థితిని అర్థంచేసుకొనుటకు సమయమును తీసుకోవాలి. నిజమైన అపాయం ఏమిటి? నిజంగా ఏది అంతరించిపోతుందో, ఏది అంతరించిపోదో ఆలోచించాలి. శాశ్వతమైన పద్దతులు వ్రాయకుండా వెంటనే స్పందించుట ద్వారా ఏవి అపాయము నుండి తప్పించుటకు వాటిని పరిగణలోకి తీసుకోవలెను. సంస్థ నెమ్మదిగా ఉండుటకు ఏ సహాయము మనకు అందుబాటులో ఉంది?

(బ్లాంచార్డ్ నుండి కొన్ని సవరణలు. సేవకుడైన నాయకుడు 66-67.

మార్పును ఎదుర్కొనినప్పుడు ప్రజలు నమ్మకత్వము తగ్గిపోతుంది. వారు సిద్ధపడినట్లు సహాయము చేయుము.

ఆదే మార్పుగుండా పోవుచున్నప్పుడు ప్రజలు ఒంటరిగా ఉన్నట్లు భావిస్తారు.

రహస్యముగా వారి ప్రణాళికలను కాపాడుకొనుటకు వారు శోదించబడవచ్చు. అందరు కలసి పనిచేయునట్లు సహాయము చేయుము. ఆలోచనలను పంచుకొనుము అందును బట్టి వారు ఒంటరిగా ఉన్నట్లు భావించరు.

ప్రజలు మొదట వారు ఏమి కోల్పోతున్నారో ఆలోచిస్తారు. వారు ఏమి కోల్పోతున్నామని అనుకుంటున్నారో దానిని గూర్చి వారిని మాట్లాడనివ్వండి. పోగొట్టుకుంటున్నవి చిన్నవి వాస్తవమైనవి అని నటన చేయవద్దు.

ప్రజలు వారు ఏమి చేయగలరో దానికన్నా త్వరగా మార్పు జరిగినందుకు బాధ పడుతుంటారు. శిక్షణతో మరియు బలపరచుటతో సిద్దపరచుము. చిట్టా మారినది కాబట్టి అవి త్వరగా జరుగవు.

వివిధ రకముల స్థాయి ప్రజలు వివిధ రకములుగా మార్పును చదువుతారు. కాబట్టి ప్రజలను త్వరగా తీర్పు తీర్చవద్దు. ఎదుకంటే వారికి వివిధ రకములైన మద్దత్తు (గ్యారెంటీ) కావలెను.

మార్పు అనేది ఎల్లప్పుడూ స్థిరముగా కొనసాగనిదే ప్రజలు పాత పద్దతును అనుకరించుటకు మరలుతారు. సరియైన దిశలో ఎల్లప్పుడూ వారి సహాయము చేయాలి.)

**మార్పును ఆచరణలో పెట్టుట :**

కొన్ని ప్రత్యేకమైన విలువలను నాయకుడు నిర్వచించి స్పష్టముగా వాటిని తెలియజేయవలెను. ఆ తరువాత సంస్థ అంతయూ పనిచేయులాగున చూడవలెను.

నాయకుడు తనకు తాను సంస్థ అంతటిలో ఏకాధికారము తీసుకొనకుండా చేయలేడు.

ఈ క్రింద ఇవ్వబడిన భాగము సూచనలను వివరిస్తుంది.

సంస్థ యొక్క ప్రతీ విషయాన్ని వివరంగా పరిపాలన చేయుట నాయకుని పని కాదు. అలా జరిగినట్లయితే 1) అభివృద్ధి అగుటకు తనకు సహాయం చేసిన వారిని ఎదిరించినట్లే. 2) వ్యక్తిగతంగా వారు చూసుకొనే సంస్థయొక్క పనిని పరిమితి చేసినట్లే. ఏది ఏమైనా తాను 1) ప్రతీ కార్యము జరుగుతుంది అని తెలుసుకొనకుండా మరియు 2) ప్రతీ కార్యములో విలువలు ఏవిధంగా అన్వయించ వచ్చో వివరిచలేకపోతే సంస్థను మార్చలేడు. దీని అర్థం ఏమంటే తాను ప్రతీ డిపార్ట్‌మెంట్‌లో అన్ని తెలిసినవాడిగా మారిపోవాలి. అవసరమైన చోట

ప్రత్యేకమైన మార్పులను చేయవలెను. మరియు వారి వారి విభాగములో విలువలతో కూడిన పనిని, భాద్యతలను కొనసాగించుటకు నాయకులను తయారుచేయుము. నాయకుడు పరిపాలనను కొనసాగించినట్లయితే దానిని బట్టి సంస్ద యొక్క ఒప్పుకోలు గౌరవించబడుతుంది. కొనసాగించబడుతుంది. తెలియజేయబడుతుంది. మరియు కలసి పనిచేస్తుంది.

నాయకుడు విరామము లేకుండా విలువలను గూర్చి బోదిస్తూ ఉంటే సరిపోదు. తన సొంత కార్యముల విషయములో కూడా వారిని ప్రదర్శించుట కూడా సరిపోదు. వారు సంస్ద అంతటిలో అబ్యాసము చేయునట్లు చూసుకోవాలి.ఎవరైతే విలువలను నిజముగా నమ్మి వాటిని ఆచరణలో పెడతారో అట్టి వారిని సంస్థ అంతటిలోనుండి ప్రజలను కనుగొనాలి.

సంస్థ యొక్క ఖర్చులన్నీ వారు ఏది ఆలోచిస్తున్నారో అవి నిజంగా ప్రాముఖ్యమని సూచిస్తుంది. వారు సంపాదన దానిలో సరిపోకపోతే వారు చెప్పిన ఉద్దేశము నిజముగా వారి ఉద్దేశము కాదు. సంస్థయొక్క ప్రాముఖ్యమైన మార్పులు ఎల్లప్పుడు బడ్జెట్ లో మార్పును సూచిస్తుందని అర్ధం. ప్రభావవంతమైన నాయకుడు బడ్జెట్ కు వ్యక్తిగత దృష్టి నిలుపుతాడు.ఎందుకంటే అక్కడే సంస్థ నిజమైన మార్పును కనపరుస్తుంది.

**?నాయకుని పని ఏమి భోదిస్తుందో అనే దానిని గూర్చి ఏ విదంగా ఈ పాఠ్య భాగములోని సారాంశమును తెలియజేస్తావు?**

**గొప్ప లక్ష్యమును ఏర్పాటు చేయుట :**

సంస్థ చిన్న మరియు కొంచెంకాలపు లక్ష్యములను కలిగి ఉంటుంది. ఆ తరువాత వారి దర్శనము ఉద్దేశము స్పష్టంగా ఉంటుంది. ఆ తరువాత సంస్థను ప్రేరేపించే. ప్రోత్సాహపరచే గొప్ప లక్ష్యమును కలిగి ఉంటారు. పాఠములో నిర్వచించబడినట్లు విలువలు. మరియు ఉద్ధేశమును కనుగొను ప్రక్రియ గుండా వెళ్ళిన తరువాత ఆ సంస్ద పెద్ద లక్ష్యములను ఏర్పరచుకొని ఒక ఉద్ధేశపూర్వకమైన సంస్థగా ఉంటుంది.

గొప్ప లక్ష్యము సాదించుటకు అనేక సంవత్సరాలు పట్టవచ్చు. అది పెద్దదై బృందము యొక్క పని. సామర్ధ్యము. మరియు ప్రణాళిక యొక్క అవసరమైన సవాలు చేస్తుంది.

పెద్ద లక్ష్యము అర్ధంచేసుకోటానికి ప్రతీ ఒక్కరికి సులభమే! అది వ్రాయబడి. నొక్కి వక్కాణిస్తుంది. అది ఒక కల కాదు. కాని నిజమైన నిరీక్షణ కలిగినది.

గొప్ప లక్ష్యము సంస్దను ఐక్యపరుస్తుంది. అది నాయకుని చేత వెంటనే రుద్దకూడదు. ఎంతో చర్చించుకున్న తరువాత మాత్రమే రావాలి అప్పుడే సమర్పణ కలిగిన ప్రజలు దీనిని సరియైన లక్ష్యముగా చూస్తారు.

ఎప్పుడైతే లక్ష్యమును సాధించామో. దాని ఉద్దేశాన్ని అది సేవించదు. క్రొత్త లక్ష్యమును ఏర్పాటుచేయాలి. నాయకులు క్రొత్త లక్ష్యములను ఏర్పాటుచేసి నడిపించుటకు సిద్దముగా ఉండాలి.

**ఊపందుకొనుటను ఉపయోగించుట :**

ఇంతకు ముందున్న వేగమును కొనసాగించుటను "ఊపందుకొనుట" అంటారు. సంస్థకొరకు ఊపందుకొనుటను గూర్చి మాట్లాడినపుడు. ఇందకు ముందున్న విజయ పరంపరలో ప్రజలు మార్పు చెందుచూ కొనసాగుట అని అర్ధం.

నాయకునిగా తాను రాకముందు కలిగిన విజయమును బట్టి ఊపందుకున్న విషయాన్ని పరిగణలోనికి తీసుకోవలెను. ఏవిధంగా దానిని ఉపయోగించుకొని ఎదిగింపజేస్తావు?

ప్రస్తుతము ఉన్న విజయమును ఏవిధంగా ఊపందుకొంటుందనే దానిని పరిగణలోకి తీసుకోవాలి?. ప్రస్తుత మున్న విజయమును మరియొక ప్రయత్నములోనికి తీసుకొని వెళుటకు ఏవిదంగా ప్రజలను ప్రోత్సహిస్తావు?

దానికదే ఊపందుకొంటుందని ఏన్నడూ అనుకోకు. వట్టిగా దానిని తీసుకెళ్ళకు. నూతన విజయము కొరకు సమకూర్చి నడిపించు. ఊపందుకొనిన దానిని ప్రోత్సహించి నడిపించుటకు. ఉద్దేశపూర్వకముగా ఒక చిట్టాను తయారు చేయుము. విజయమును బహిరంగముగా పండుగ చేసుకొనుము. సంపాదనను బట్టి విస్తారముగా ఇచ్చుటకు ఇష్టపడుము.

ప్రోత్సాహరముగా ఉండే నీ ప్రజల అంశాలు ఏమిటి? ఊపందుకొను తత్వము వారికి ఏమి ఇస్తుంది.?

నిరుత్సాహ పరచే అంశాలను తొలగించుము. వారి నిరీక్షణ. ఉత్సాహము. తృప్తి యొక్క పరిమితులు ఏమిటి? ఏ విషయాలు విజయము పొందవు అని బావన కలిగి ఉండునట్లు చేస్తుంది?.

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను. మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

***5 ప్రకటనల సారాంశము :***

1) మారుతున్న ప్రపంచము యొక్క అవసరతలను తీర్చుటకు సంస్థ దాని లక్ష్యములను. వ్యూహములను. క్రియలను మార్చుకోవలెను.

2) భవిషత్తులోని అవసరతలను తీర్చుట వలన నాయకుడు సంస్ధకు భవిషత్తు ఉందని నిశ్చయత కలిగిస్తున్నాడు.

3) నాయకుని మీద నమ్మకము కలుగనిదే తన ప్రణాళిక విషయములో ఒప్పుకోరు.

4) మంచి నాయకుడు తక్కువ నష్టముతో మంచి ఫలితములు కలిగిన మార్పుగుంగా తీసుకు వెళతాడు.

5) సరియైన గొప్ప లక్ష్యము ప్రేరేపిస్తుంది. ప్రోత్సహిస్తుంది. మరియు సంస్ధలో ఐక్యతను కలుగజేస్తుంది.

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెట సి: ఇంతకు ముందు నెహెమ్యాను గూర్చి ఉదాహరణ చూసినాము. తరువాత భాగములోకి వెళ్ళబోయే ముందు. నెహెమ్యా. 1.2.4.6 చదివి. నెహెమ్యా యొక్క నాయకత్వము తీరు ఏవిధంగా ఉందో వ్రాయుము.*

## పాఠము - 13
# నాయకులను ఎదిగించుట

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్ధుల దగ్గరనుండి ఉపాద్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్ధులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్ధమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్ధులకు ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**నాయకులను నడిపించుటకు నేర్చుకొనుట :**

అనేకమంది నాయకులు తాము ఉన్న పరిదిని వకరు మాత్రమే తమ వ్యక్తిగత ఆక్షణ శక్తిని బట్టి ప్రజలను ప్రభావితం చేస్తారు. సంస్ధలో జరిగిన విషయలలో వ్యక్తిగతంగానే నడపిస్తాడు. వారు నాయకత్వపు విదానాన్ని అభివృద్ధిపరచరు. మరియు తనకు బలముగా నిలబడిన వారిని. దర్శనమును పంచుకొనిన వారిని నాయకులుగా నిలబెట్టలేకపోతాడు.కొన్ని సార్లు అతను బలములగా కనిపిస్తాడు కారణం సంస్ధపైన అంత అధికారం తనకు ఉంటుంది కాబట్టి. కాని సంస్ధ ఉన్న దానికన్నా ఎక్కువగా సంస్ధ అభివృద్ధి చెందదు.

నాయకులు అభివృద్ధి కానిదే సంస్ధ అభివృద్ధి కాదు.

నాయకులు తమ పరిధిని దాటకుండా సంస్ధ కూడా తన పరిధిని దాటదు. నాయకులు అభివృద్ధి అగుటకు మార్గం కలిగి ఉండకపోతే సంస్ధ చేరగలిగే స్ధాయిని చేరుకోలేదు.

(ఒక యౌవన నాయకుడు దేశం పై అధికారాన్ని కలిగి ఉన్నాడు. అ నాయకుడు తనకు పోటీపడేవారు లేకుండునట్లు శక్తిని కలిగి ఉండాలనుకున్నాడు. దానిని నేర్చుకొనుటకు. ఇందకు ముందున్న అనుభవముకలిగి. అనేక సంIIరాలుగా దేశమును నడిపించిన వ్యక్తి దగ్గరకు వెళ్ళినాడు. ఎవరూ నీయొద్దనుండి అధికారమును పొందుకోలేని విదంగా ఎలా చేయగలిగావు? అని ఆ వ్యక్తిని అడిగినాడు. వారు కలుపు మొక్కలు పెరిగే పొలము గుండా

వెళుతున్నారు. ఆ పాత నాయకుడు బెత్తంను కలిగి ఉన్నాడు. మరియు వారు ఆ కలుపులో గుండా నడచుచుండగా. ఆ నాయకుడు పొడుగుగా ఉన్న దానిని కొట్టినాడు. ఆతరువాత కొన్ని నిమిషాల తరువాత దానిని చూడగా ఆ యౌవన నాయకుడు నాకు అర్ధమైంది అని అన్నాడు.

కొంతమంది నాయక లక్షణాలు. ఆలోచనలు. సామర్ధ్యము గల నాయకులకు సహాయం చేయువారు అవసరంలేదు. వారికి తన ఆలోచనలను వెంబడించే ప్రజలు మాత్రమే కావలెను. నూతన నాయకుడు చేయలేని అభివృద్ధిని తానున్న చోట మంచి వాతావరణాన్ని సృష్టించగలడు. అక్కడ ఒక నాయకుడు మిగిలిన వారు సహాయము చేయువారు. అదనపు నాయకులు అవసరమైన చోట సంస్ధ పనిచేయు భాగములను. కార్యక్రమములను అభివృద్ధి చేయడు. యౌవనస్తులైన ప్రజలు. బలమైన నాయకులు ఉన్నచోట అవకాశముల కొరకు వెళ్ళిపోతారు.

నూతన నాయకులు రెండు ఉద్ధేశాలకొరకు అవసరమౌతారు. 1) తరువాత నాయత్వపు స్ధానము కొరకు సిద్దపరచుట. 2) సంస్ధను విస్తరింపజేయుట కొరకు తమకు తాము సేవ చేసుకొను నాయకులు అధికారమునకు. గుర్తింపుకు. బానిసలౌతారు. మరియు వారు తమ అధికారమును పోగొట్టుకుంటామేమోనని భయపడుతూ. వారు తిరిగి అస్ధానాన్ని పొందుకొనుటకు ఎంతో ప్రయత్నింస్తుంటారు.

(యూదయా దేశములో అందరికన్నా గొప్ప పాలకుడు హేరోదు రోమా సామ్రాజ్యము ద్వారా నియమించబడినాడు. అతను బలమైన నాయకుడు. అయితే అతను యూదుడు కాదు. అయితే ఆదేశంలోని అనేక మంది ప్రజలు అతనిని నాయకునిగా అంగీకరించడం లేదు. ప్రజలు అతనిని రాజుగా ఉండకుండా తొలగిస్తారేమోనని అయోమయంలో అనుకుంటూ ఉంటాడు. తనను రాజునుండి తొలగించుటకు ప్రయత్నించిన వారిలో కొందరిని చంపివేసినాడు. తన స్ధానములో ఉండుటకు అతను మరియొక వ్యక్తికి శిక్షణ ఇవ్వలేదు. అతను చనిపోయిన తరువాత. తన కుమారుడు అతనికి మారుగా రాజు అయినాడు. అయితే అతని పరిపాలన సరిగా లేనందున రోమీయులు అతనిని రాజుగా ఉండుటను నుండి తోలగించినారు. రోమీయులు రోమా గవర్నరును యూదులపై ఏర్పాటు చేసినారు. కాబట్టి యూదులు ఆ తరువాత ఎప్పుడూ రాజును కలిగి లేరు.)

విజయము చేకూర్చువాడు లేని కొద్దికాలపు విజయము ఎక్కువ కాలపు ఓటమి. నాయకుడు లేని తరువాత సంస్ధ సరిగా లేనట్లయితే. తాను పూర్తిగా తన భాధ్యతను నెరవేర్చలేదు.

నాయకునికి సహాయము చేయుట మాత్రమే కాక. ఒక నాయకునికి సేవచేయుచూ

ఒక ఉన్నతమైన నాయకుని స్ధాయికి ఒక వ్యక్తి సిద్దపడినాడు. ఆ ఉన్నతమైన నాయకుడు సంస్ధలో నాయకులను అభివృద్ధి చేయవలసి ఉన్నది. ఆ నాయకులు ఆలోచనలు. కార్యములు. నిర్ణయములు చేయువారై ఉండాలి.

సంస్ద ఎదుగుదలకు నూతన నాయకులు అభివృద్ధి చెందటం అవసరం. ఒక సంస్ధ నూతన శాఖలను. కార్యక్రమములను ఏర్పాటు చేయలేదు. లేదా నాయకులు లేకుండా ఇది చేయలేదు.

మంచి నాయకులను కలిగి ఉండుట అనేది చాలా ప్రాముఖ్యము. ఒక వేళ సంస్ధ కొన్ని నాయకత్వపు స్దాయిలనే కలిగి ఉండి వేరే వాటిని కలుపలేకపోయినట్లయితే అది విస్తరించదు. మంచి నాయకులను ఉంచుకొనలేదు. ఉదాహరణకు. ఒక మంచి ఆరోగ్యకరమైన సంఘము. నూతన పరిచర్యలు ప్రారంభించుటకు ఇష్టపడి సహకరించువారు ఉంటుంటారు. అట్టి వారికి నాయకత్వపు అవకాశములు కల్పించకపోయినట్లయితే సంఘము ఎన్నటికి అభివృద్ధి చెందదు.

అనేక నాయకులను అభివృద్ధి చేయుటలో ఓడిపోవుట. ఒకే వ్యక్తి తీసుకొన్న నిర్ణయాలు కరణమౌతాయి. ఎందుకంటే నాయకునికి పరిమితులు ఉంటాయి. కాని ప్రజలు అతనిని ఎక్కువ సమయము కలిగి ఉండాలని అనుకుంటారు.

(ఐగుప్తు నుండి ఇశ్రాయేలు ప్రజలను బయటకు నడిపించిన తరువాత మోషే ప్రజలను నడిపించే నూతన నాయకుడిగా ఉన్నాడు. ప్రజలు మోషే యొద్దకు తమ మధ్య ఉన్న సమస్యలను తీర్చమని ఆయన యొద్దకు వస్తుంటారు. నిజంగా వారు అనేక మంది కాబట్టి ఆ నూతన స్ధలములో అనేక సమస్యలు కలిగి ఉంటున్నారు. ఆ సమయములో వెంబడించుటకు ఏ మాదిరి గాని. నియమములు గాని. అర్హతలు గాని లేవు. దినమంతా వారి సమస్యలు మోషే ఒక్కడే నిలబడి తీర్చుట ఇత్రో చూసినాడు. మోషేతో ఇత్రో ఈ విధంగా సలహా ఇచ్చినాడు. సమస్యల స్ధాయిలను బట్టి వివిధ న్యాయవాదులను ఏర్పాటుచేయుము. అత్యవసరమైన సమస్యను మాత్రమే తన యొద్దకు తీసుకురావలెను. ఈ కార్యము నిజమైన ఆధికారముతో స్ధాపించబడింది.)

ఏ నాయకుడైతే ప్రజలను ఆకర్షించాలని అనుకుంటాడో తాను నాయకత్వపు సహాయమును కోల్పోతాడు. సంస్ధ వెంబడించువారిని అనేకులను ఇస్తుంది. లేదా నూతన నాయకులను అభివృద్ధి చేయుట ద్వారా వెంబడించువారిని ఎక్కువ చేస్తుంది.

నాయకులను అభివృద్ధి పరచుట అనేది ఉన్నతమైన నాయకుని భాద్యత మాత్రమే

కాదు. సంస్థలో ప్రతీ స్థాయిలో ఉన్న ప్రతీ నాయకులు. తమ భాద్యతలను పంచుకొనుట ద్వారా అభివృద్ధి చేయవలెను.

**? ఎందుకు బలమైన. ఎదిగే సంస్థకు అనేకమంది నాయకులు అవసరము?**

**పని చేయు శక్తిగల నాయకులను గుర్తించుట :**

పనిచేయు నాయకున్ని ఎన్నుకొనుట అనేది నాయకుడు చేయు ప్రాముఖ్యమైన నిర్ణయము. ఎన్నుకొను ప్రక్రియ అనేది జాగ్రత్తగాను స్పష్టంగాను ఉండాలి.

పనిచేయు నాయకునిలో చూడవలసిన కొన్ని వ్యక్తిత్వములు: వివేకము. భాద్యతను తీసుకొనుటకు ఇష్టపడుట. శక్తి. సృజనాత్మకత. అనుకూలత. మరియు నిస్వార్ధము.

మాక్స్‌వెల్ అభిప్రాయమును బట్టి. పని చేయునాయకునిలో ఈ లక్షణాలు ఉంటాయి : వారు. మార్పును కోరుకునే వ్యక్తి. ప్రభావితం చేయు వ్యక్తి. సంబంధములను కట్టేవ్యక్తి. కలుపుతాడు. విలువలను కలిపే వ్యక్తి. అవకాశాలు కల్పించేవాడు. మరియు ముగించువాడు. నిజమైన బలహీనతలు లేనివాని కొరకు చూడకు. నీకు కావలసినది ప్రత్యేకమైన బలము కలిగిన వ్యక్తి.

ఇంతకు ముందే ప్రేరేపించబడిన వారిని నియమించాలి. ప్రేరేపించబడని వ్యక్తిని మార్చగలనని ఊహించకు. నైపుణ్యత కన్నా వ్యక్తిత్వాన్ని బట్టి నియమించాలి. నైపుణ్యతను అభివృద్ధి చేసుకోవచ్చు. కాని వ్యక్తిత్వము అభివృద్ధి అవుతుందో లేదో తెలియదు. వ్యక్తిత్వము మాత్రమే పరిచర్యను దృష్టిలో ఉంచుకుంటుంది. ఒక వ్యక్తికి సరియైన వ్యక్తిత్వము లేకుండా ఒక స్థాయిలో ఉంచకూడదు. సంస్థ ప్రజలు తనను చూసి నడచుకొనునట్లు నాయకుడు అనే వ్యక్తి విలువలకు మాదిరిగా ఉండేవాడుగా ఉండాలి.

**? పని చేయు శక్తిగల నాయకుడ్ని నీవు ఏవిధంగా గుర్తుపట్టగలవు?**

**పని చేయు శక్తిగల నాయకుల్ని అకట్టుకొనుట :**

నాయకులు తమలాంటి దర్శనము గల నాయకులను అకర్షించుటకు ఇష్టపడుతుంటారు. కాని భద్రత కలిగిన నాయకుడు స్పష్టమైన దర్శనము కలిగి తన సామర్ధ్యమును బట్టి తమకు స్థానమును కలిగి ఉంటారు. అనేకమంది నాయకులు తమకు సహాయము కావాలని ఫిర్యాదు చేస్తుంటారు. కాని వారికి ఎలాంటి అకర్షనీయమైన పని గాని దర్శనముగాని ఉండదు. మరియు సహాయమును ఉపయోగించుకొనే ప్రణాళిక ఉండదు.

నాయకుని యొక్క నాణ్యత మరయు పని ఆకర్షించబడిన ప్రజలయొక్క నాణ్యత నిర్ణయిస్తుంది. నాయకుని యొక్క పోటీతత్వము మరియు విజయము. సామర్ధ్యము కలిగిన

ఇతర నాయకులను ఆకట్టుకుంటుంది.

ఒక నాయకుడ్ని వెబడించే నాయకుడు. తాను చేరాలనుకున్న స్థలమును చేర్చగలడని నమ్ముతారు.

పని చేయు నాయకులు గొప్ప దర్శనములను బట్టి గొప్ప లక్ష్యమలను బట్టి అకట్టుకుంటారు.

పని చేయు నాయకులు శిక్షణ పొందే అవకాశమును బట్టి ఆకట్టుకొనబడతారు.

**అభివృద్ధి చెందుతున్న నాయకుని మార్గం :**

నీ సంస్థయొక్క దిశను పరిగణలోకి తీసుకొనవలెను. సంస్థ యొక్క ప్రాముఖ్యమైన అవసరతలు ఏమిటి? వారి అవసరతలు తీర్చుటకు నాయకులను అభివృద్ధి పరచుము. నీ సంస్థ అభివృద్ధి అగుటకు కలిగియుండుటకు కలిగియున్న సంగతులు ఏమిటి? దానిని ఎదిగించుటకు నాయకులను నడిపించుము.

నాయకుల ఉన్నతమైన ప్రాధాన్యతను అభివృద్ధి పొందునట్లు చేయుము. సంస్థకు గొప్ప విలువైన ఆధారము ప్రజలే! ఆ సంస్థకు భవనములు మరియు ఇతరములు ఉండవచ్చు. అయినప్పటికి సామర్ధముగల నాయకులతో పాటు సమర్పణ కలిగిన ప్రజలు లేరు.

నాయకులు ఎదుగుటకు తగిన అనుకూల పరిస్దితులను కలిగించు. నిర్ణయములు తీసుకొనుటకు ముందుకొచునట్లు ప్రజలకు అవకాశమును కల్పించాలి. ప్రజలకు అనుమతి ఉన్నట్లయితే వారు కూడా సృజనాత్మకముగా ఆలోచిస్తారు. ప్రజలు ప్రోత్సాహపరచబడకపోతే. వారు తమ లక్ష్యములను వదిలివేస్తారు.ఎదుగు అవసరత నియమములను నిర్వచిస్తుంది. విజయము మరియు అభివృద్ధి యొక్క వివరణ.

నూతన కార్యక్రమములు. పనులు. శాఖలు మరియు సంస్థలు. ఇవి క్రొత్త నాయకులు ఎదుగుదల కలిగియున్న పర్యావరణాలు. కొన్నిసార్లు పనిచేయు నాయకులకు మంచి అవకాశములు కల్పించుటకు సంస్థ క్రొత్త విషయాలను ప్రారంబించాలి.

**నీ స్దాయికి మించి వెళ్ళి ప్రజలకు సహాయము చేయుట :**

ఒక స్ధాయిలో ఉన్న వ్యక్తి తన ప్రభావము పరిమితిగా ఉన్నదనుకొని కొన్ని ప్రత్యేవమైన భాధ్యతలనే చేస్తూ ఉంటాడు. కాని వాస్తవమేమిటంటే ఒక వ్యక్తి తన స్ధాయికి మించి కూడా పనిచేయవచ్చు. ఎలాగనగా 1) తాను కలిగియున్న బాద్యతలను పొడిగించబడి ఉన్నాయన్నా ఆలోచనతో 2) తనకు కావలసిన వాటికన్నా తీర్చవలసిన అవసరతలను గమనించినప్పుడు.

3) ఇతరులను ప్రోత్సహించుట ద్వారా సహాయము చేయుట ద్వారా సంబందమును స్థాపించుటను బట్టి. 4) తన తన పైన ఉన్నవారని అర్ధంచేసుకొని సహాయము చేయుటను బట్టి. ఇతరులకు శిక్షణ ఇచ్చే ఉన్నతాధికారులకే కాదు. సంస్థలో ఉన్న ప్రతీ నాయకునిపై ఈ భాద్యత ఉన్నది.

వారికి అభివృద్ధి కలిగిచే మంచి అవకాశము కొరకు ప్రణాళిక ఉండాలి. వివిద వనరులనుండి శిక్షణ భాగములు. అవకాశములును విజయవంతమైన నాయకులు పరిశీలించుట కొరకు. మరియు నాయకులతో సంభాషించుట అనేది ఎదుగుదలకు దోహద పడుతుంది. శిక్షణ అంతయు నీవే చయగలవ ఎప్పుడు ఊహించుకోకు. నీ యొద్ద లేని అనుభవముగలవారిని నీవు తీసుకొని రావలెను.

**దియోత్రిఫే :**

దియోత్రిఫే అనే వ్యక్తి స్థానిక సంఘములో నాయకుడుగా ఉన్నాడు. తన ప్రజలకు తాను మాత్రమే నాయకుడుగా ఉండాలను కుంటున్నాడు. తన కన్నా అపోస్తులులకు కూడా ఎక్కువ మర్యాద ఇవ్యకూడదు అని అంటుంటాడు. (3యోహా. 1:9). అపోస్తులులోనుండి అధికారులను అంగీకరించవద్దు అని చెపుతుంటాడు. మరియు సంఘము లోనుండి కూడా కొంతమందిని బయటకు పంపించినాడు.

గర్వము ఉన్న నాయకుడు తన ప్రజలకు వేరే వారిచేత ప్రభావితం చేయబడతారని భయపడతాడు. తమకు లాభాలను చేకూర్చే బోధలను ప్రభావములను అందకుండా చూసుకుంటాడు. చివరకు దేవుడు నియమించిన అధికారాన్ని తిరస్కరించుట ద్వారా దేవునికి విరోదముగా మారతాడు.

ఎంతో ఆసక్తి కలిగిన క్రొత్త నాయకుడు. శిక్షణా అవకాశము అనేది. బహుకరిచినది. మరియు అవకాశం కలిగినది. పనిచేయు కొంత మంది నాయకులు.

ఉన్నతమైన నాణ్యత గలిగిన శిక్షణ ఏర్పాటు చేయగలుగుతారు. వారితో నాయకులు పాల్గోనినట్లయితే. వారిని నడిపిస్తూ వారు నేర్చుకొనిన దానిని అన్వయించుకొనునట్లు చేయుట. ఎదుగుదల. అనుభవము అనేవి ఎంతో విలువైనవి.

సాధారణంగా ఉండే అటంకములు ఏవనగా ఒక వ్యక్తికి నూతన భాద్యతను ఇస్తున్నప్పుడు దానిని ఎలా చేయాలో నాకు తెలియదు లేక నేను దానిని చేయగలనో లేదో నాకు తెలియదు అని పని చేయు నాయకుడు చెప్పుటకు ప్రయత్నిస్తుంటాడు. పని చేయు నాయకుడు శిక్షణ కలిగి ఉండుటను బట్టి ప్రోత్సహించబడతాడు.

జాన్ మాక్స్‌వెల్. నూతన నాయకుడు అవుటకు ప్రారంభమౌతునప్పుడు ఈ అడుగులు ఇచ్చినాడు. వారు ఎదగాలి అని అనుకొనుటకు అధారమును కనుగొనుము. వారి బలమును గుర్తించుము. వారి నమ్మకమును బలపరచుము. అభ్యాసించుటకు అవకాశము కల్పించుము. ఎదుగుటకు శిక్షణ నివ్వుము. మరియు వారి భాద్యతలను ఎదిగించుము.

ఎక్కువగా పనిచేయువాటి పైన దృష్టి ఉంచుము.

యేసు ప్రభవు తన శిష్యులందరికి ఒకే విధమైన సమయమును ఇవ్వలేదు. ఒకరికాన్నా మరియొకరు వారసత్వముగా విలువలు కలిగి ఉంటారని నేను చెప్పుటలేదు. ప్రతీ ఒక్కరూ దేవుని పోలికలోనే ఉన్నారు. కాబట్టి అపరిమితమైన విలువలను కలిగిఉన్నారు. ఏది ఏమైనా నాయకుని శిక్షణ. ప్రతీ వ్యక్తికి ఒకేరకమైన భద్రతను కలిగించదు. మనము మంచిగా పనిచేయు విదముగా ఒకరికి శిక్షణ ఇచ్చినప్పుడు. మనము శిక్షణ ఇవ్వగలిగిన వారిని నిర్లక్ష్యం చేయుటవలన మనము ఇతరులకు ఆశీర్వాదకరముగా ఉంటాము. ప్రత్యేకమైన వ్యక్తులపై దృష్టి నిలుపకుండా మనము ఫలభరితంగా ఇతరులకు శిక్షణ ఇవ్వలేము.

ప్రాధాన్యతలు అనే పాఠములోని పరెటో పద్ధతిని జ్ఞాపకం చేసికొనండి. ఇరవై శాతం మంది ప్రజలు యనభై శాతం ఫలితాన్ని సాధిస్తారు. మరియు వారికి ఇంకా ప్రభావవంతమైన రీతిలో కూడా సహాయము చేయవచ్చు.

కొంతమంది నాయకులు ఆధారపడే వ్యక్తులను కలుపుకొనుట ద్వారా సాధించవచ్చు అని అనుకుంటారు. విజయముపై విచారణ నుండి సాధించుట మంచిది.

కుటుంబ విషయములో కూడా అంతే!! నాయకులను కూర్చుటకు బదులు వెంబడించువారిని సమకూర్చుతుంటారు. బలముపై దృష్టి ఉంచుటకు బదులు. ప్రజల బలహీనతలపై దృష్టిని నిలుపుతారు. మరియు వారి సమయమంతా ఇరవై శాతం మందికే కేటాయిస్తారు. ప్రజలనుండి వారు కొంత సమర్పణనే కొరుకుంటారు. ప్రతీ ఒక్కరూ సమానమనే పరిచర్యలను వారు అభివృద్ధి చేస్తారు. ఉన్నతమైన కోర్కెలు కలవారికన్నా తక్కువగా కోర్కెలు గలవారికే తమ సమయాన్ని కేటాయిస్తారు.

జాన్ మక్స్ వెల్ ఈ సలహాలను ఇస్తున్నాడు. బాతుల స్కూలుకి గ్రద్దలను పంపవద్దు. ఈ అంశము యొక్క సంధర్భాన్ని బట్టి అతను ఏమని అనుకుంటున్నాడని నీవు అనుకుంటున్నావు?

ముగించువారుగా ఉండునట్లు ప్రజలకు సహాయము చేయుము. ఒక ప్రోజెక్ట్‌ను ముగించుట నేర్చుకొనుటను నేర్పించుము. నీవు అకారాన్ని చూపించి. అవకాశము ఇచ్చి సహాయము చేసి, వారి సయమాన్ని క్రమపరచి, పనిచేయు జతవానిని ఇచ్చి మరియు

ముగించిన పనికి బహుమానము నిమ్ము.

విజయమును పొందుటకు మంచి అవకాశమును ఇమ్ము. కాని వారి కోసం చేయకు. ఏమి సాదించని ప్రజలతో సాధారణంగా నాయకులు చేసే కొన్ని తప్పులు

ఉంటాయి. వారిని అభివృద్ధి చేయుటలో తప్పిపోకు. మరియు వారు విజయము పొందుటకు కావలసిన పర్యావరణము కలిగించుము. వారికోసం వారు చేసుకొనునట్లు వారికోసం చేయకు. వారు చేయవలసిన వాటిని చేయకుండ ఉండుటను బట్టి ఇక వారికి ఎలాంటి అవకాశము ఇవ్వకుము. తప్పులు జరుగుటను బట్టి ఏమి పోగొట్టుకుంటున్నావో తెలుసుకొనవలెను.

ప్రత్యేకమైన లక్ష్యములు కలిగి ఉండుటకు సహాయము చేయుము. ప్రత్యేకమైన లక్ష్యములేని సాధారణ బాధ్యతలతో కూడిన పని కుంటుబడుతుంది.ప్రత్యేకమైన లక్ష్యములేని వ్యక్తి వట్టిగానే విషయములను సర్దుబాటు చేస్తూ సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటాడు. ఒక పని విదానము 4-6 ప్రత్యేకమైన విభాగములు, పనులు ఉండాలి. ఎక్కువ చిట్టా ఉండకూడదు.

గొప్ప లక్ష్యముకు కట్టుబడి ఉండునట్లు సహాయము చేయుము. వారు ఒప్పుకొనినట్లయితే. గొప్ప లక్ష్యము గొప్ప ప్రయత్నమును. సమర్పణను కలిగి ఉంటుంది.

గొప్ప లక్ష్యము కొరకు సామర్ధ్యము గల నాయకునిచే నడిపించబడుతుంది. అప్పుడు ఇతర నాయకులు కూడా ఆకర్షించబడతారు.

**? పైన ఇవ్వబడిన అభివృద్ధి విధానాలలో ఏవి నీకు సహాయపడతాయి.? ఎందుకు?**

**గిద్యోను :**

కొన్ని సార్లు పనిచేయు వ్యక్తి తన పనితనము తనకు తెలియదు. ఇశ్రాయేలీయులు అణచబడుచున్న దినాలలో గిద్యోను నివసించుచున్నాడు. మిద్యానీయులు ప్రతీ సం॥రము పంట చేతికి వచ్చే సమయానికి వచ్చి పంటను తీసుకు వెళ్ళేవారు. వారు అనుకుంటే దొంగతనము. దోపిడి. మరియు చంపుటకు కూడా వెనుకాడరు. ఎందుకంటే ఇశ్రాయేలీయులు వారిని ఎదురించలేకపోయేవారు.

గిద్యోను తన పొలములో పంటను మిద్యానీయులు రాకముందు వాటిని దాచిపెట్టేపనిలో ఉన్నాడు. తనకు ఆ సమస్యను పరిష్కరించే మార్గం తెలియదు.మరియు తాను నాయకుడుగా ఉంటాడని కూడా ఊహించలేదు. అతను ఏదో ఒక విధంగా జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్నాడు.

దేవుని దూత గిద్యోనుకు కనపడి ఈ విధంగా చెప్పినది. బలాడ్యుడా నీకు శుభములు అని చెప్పినది. (న్యాయా. 6:12). గిద్యోను ఆ శుభవచనము చెప్పుటతోడనే

ఆశ్చర్యపోయినాడు. ఎప్పుడైతే తాను ప్రజలను విజయపదములోని నడిపించాలని వినినాడో తాను అనర్హుడనని అనుకొనినాడు. తన కుంటుంబము ఆ గొత్రములో గొప్ప వారు కాదు. కనీసం అతని కుటుంబములో కూడా అతను నాయకుడు కాదు.

దేవుని యొక్క పిలుపు అనుకోకుండా ఈ విధంగా వస్తుంటుంది. కొన్ని సార్లు మన యొక్క నాయకత్వపు లక్షణాలు దేవునిపిలుపు మనకు వచ్చేంతవరకు మనకు తెలియదు. దేవుని పిలుపు మనము నెరవేర్చునట్లు మనకు సామర్థ్యమును ఇస్తాడు.)

**గురువుగా ఉండుట :**

శిక్షణ నుండి గురువు అనే స్థానం వస్తుంది.

గురువుగా ఉండే వ్యక్తిత్వాము ఈ క్రింద ఇవ్వబడినాయి.

అనుభవము మరియు జ్ఞానము కలిగియున్న వ్యక్తి మరియొక వ్యక్తికి శిక్షణను ఇవ్వగలడు. సాధారణంగా శిక్షణ ఇచ్చేవారు విద్యార్థికన్నా పెద్దవారుగా ఉంటారు. కాని తప్పనిసరి కానవసరం లేదు.

గురువు తన వ్యక్తిగత సమయమును మరియు ఏకాగ్రత తన విద్యార్ధిపై ఉంచుతాడు. బృందానికి సలహాలు మాత్రమే ఇస్తాడు.

గురువుకు మరియు విద్యార్థికి మద్య ఉన్న సంబంధము ఉన్నతముగా ఉంటుంది. లేదా నియమాలకు మించి ఉంటుంది. విధ్యార్థి తన గురువుకు గౌరవము ఇస్తూ తననే వెంబడించాలని అనుకుంటాడు. మరియు తన విద్యార్థి విజయము సాధించాలని గురువు వ్యక్తిగతముగా అనుకుంటాడు. ఆ సంబంధం అనేది లోతైనదై మంచి స్నేహంగా మారి జీవితకాలం అలానే ఉండవచ్చు. గురువు తో ఉన్న మంచి సంబంధమును బట్టే తన విజయానికి మూలము అని విధ్యార్థి అనుకోవచ్చు. విధ్యార్థి నైపుణ్యతను సాధించుట మాత్రమే కాదు. కాని గురువు యొక్క ప్రాధాన్యత మరియు వ్యక్తిత్వమును నేర్చుకుంటాడు. తాను నాణ్యత యొక్క స్థాయిని తెలుసు కుంటాడు. మరియు ఆ పని జీవితంలో ఇంకా ఏవిధంగా ఉపయోగపడతాయోకూడా నేర్చుకుంటాడు.

శిక్షణా సమయములో గురువు మరియు విద్యార్ది పని గురించి మాత్రమే నేర్చుకోరు. కాని వారిరువురు కలసి పని చేస్తారు. మొదటిగా విధ్యార్థి గురువును గమనించుచుంటాడు. క్రమముగా విధ్యార్థి ఎక్కువ బాధ్యతలను తీసుకుంటాడు. గురువు గమనించుచుండగా విధ్యార్ధి పనిచేయని సమయము ఒకటి వస్తుంది. ఆ గురువు సులువు తాను సిద్దపడిన సలహాలు వారికి చెప్పడు. కాని అవసరతను బట్టి బోధను చేస్తుంటాడు.

విద్యార్ది నేర్చుకొని ఎక్కువ బాధ్యతలు తీసుకున్నప్పుడు గురువు దానిని గమనించి ఇంకా ఎదుగుటకు సహాయము చేస్తాడు. గురువు అప్పుడు విద్యార్దికి సహకారముగా ఉండునట్లు విమర్శిస్తుండవలెను. విద్యార్ధి మంచిగా పని చేయునట్లు ఎల్లప్పుడు గురువు విద్యార్ధిపై ప్రతీసారి నమ్మకమును కనపరచాలి. విద్యార్ది వినయముతో వినుట చాలా ప్రాముఖ్యము. తాను తొందరపడి తనకు అన్నీ తెలుసు, నేనే ఇక విననవసరము లేదు అని అనుకోకూడదు.

గురువుకు కొంత సమయము కావలెను. ఒక ఎక్కువ కాలము సమయము జ్ఞానము నేర్చుకొని అన్వయించుకొనుటకు కావలెను. వివిధరకములైన పరిస్థితులను విధ్యార్ది ఎదుర్కొనుటకు సిద్దపడవలెను. కొంత వ్యక్తిత్వము అనేది కట్టబడాలి. ఒక సులువైన పనికి గురువుగా ఉండుటకు కొన్ని రోజులు అవకాశం ఉండవచ్చు. ప్రాముఖ్యమైన స్థాయికి గురువుగా ఉండుటకు సం॥లు పట్టవచ్చు.

ఒక వ్యక్తి కొంతమంది చేత శిక్షణ పొందుట సాధ్యమే! వారిలో ప్రతీ ఒక్కరినుండి వివిధ మెలకువలు నేర్చుకోవచ్చు. ఈ క్రమములో ఆ విధ్యార్ధి వివిధ వ్యక్తుల వ్యక్తిత్వమును తన వ్యక్తిత్వము ద్వారా చూపించ వలసి వస్తుంది. ఆ విద్యార్ది తన సొంత విదానములో పనిచేయుటకు మార్గమును కనుగొనవలెను.

గురువుగా ఉండి కొంత మంది శిష్యులను కలిగి ఉండుట అనేది యేసుప్రభువు మరియు యూదుల మత గురువులకు పోల్చవచ్చు. ఒక వ్యక్తికి గురువుగా ఉండుట అంటే ఆ విద్యార్ధి జ్ఞానమును నేర్చుకోవటము మాత్రమే కాదు. కాని వ్యక్తిత్వమును మరియు నాయకుని జీవిత విధానమును కూడా నేర్చుకొనుట.

అపోస్తులుడైన పౌలు భక్తుడు ఈ గురువు యొక్క రోల్‌ను తనతో ఎవరు పరిచర్యలో ప్రయాణము చేయాలో స్థాయిలు వారికి ఏర్పరచక ముందు నిర్ణయించులో చూపించినాడు. ఎందుకంటే గురువుతో ఉన్న సంబంధమును బట్టి. పౌలు తన కుమారుడుగా తిమోతీని ఏర్పరచుకున్నాడు.

నాయకులను ఎదిగింపజేయుటకు ఒక విధమైన నాయకత్వం కావాలి. అతను తన వ్యక్తిగత ద్యానము వలన నేర్చుకొనవచ్చు. ఇతరులను గమనించుట ద్వారా నేర్చుకోవచ్చు. మరియు వివిద గురువుల దగ్గరనుండి నేర్చుకోవచ్చు. కాని వ్యక్తిగత గురుత్వము ప్రత్యేకమైన రీతిలో విజయము కోసం సిద్దపరుస్తుంది.

నాయకులు అభివృద్ధిలో కొనసాగుటకు కొన్ని ప్రశ్నలు

*నాయకులకు దిశ చూపించుటకు నాయకుడు ఈ ప్రశ్నలను వాడుకోవలెను. వారు ఒక మీటింగ్ కు వాటిని వాడుకుంటారు.లేక ఎన్నుకొనబడిన వారు వివిధ సమయాలలో సంభాషించవచ్చు. కాని అప్పుడప్పుడూ తప్పక సంభాషణ జరగాలి.*

మన సంస్థయొక్క విలువలు ఏమిటి?

నీ ప్రజలను నీవు ఏవిధవగా సేవిస్తున్నావు?వారి అవసరతలు ఏమిటి? వారికి సహాయము చేయుటకు నీ ప్రణాళికలు ఏమిటి?

నీవు నడిపించే బృందములో ఉన్నవారు ఎవరు? వారి హృదయములు. మనస్సులు నిమగ్నమయినాయా?

నీ 5సం॥రాల ప్రణాళిక ఏమిటి? ఆవిషయం నీ బృందమునకు తెలుసా?

ఒక వ్యక్తి అభివృద్ది అగుటకు నీవు ఏమి వ్యక్తిత్వాలు చూస్తావు?(లేక బృందములో కలుపుటకు)

నీ గురి దేనికొరకు?............ (వ్యక్తికా లేక కార్యక్రమముకా?)

నీ కొలతలు ఏమిటి? అది అంత ప్రాముఖ్యమా?అతి ప్రాముఖ్యమైన వాటిని నీవు ఏవిదంగా కొలుస్తావు? నీ కొలత పెట్టిన విషయము అభివృద్ది అగుటకు నీవు ఏమి చేస్తావు?

నీకు నీవు అభివృద్ది చెందుటకు ఏమి చేస్తున్నావు?అభివృద్ధి అగుటకు ......... (వ్యక్తి లేక కార్యక్రమము)

ఈ దినము కన్నా భవిష్యత్తు ఏవిధంగా ప్రత్యేకముగా ఉండాలను కుంటున్నావు? నీ ప్రజలు అలానే ఉండాలనుకుంటున్నారా? వారు అలాగు ఎందుకు ఉండాలను

కుంటున్నారో నీవు వివరించినావా? దానిని ఎలా చేయలో వారికి తెలుసా? ఏవిధంగా నిమగ్నమవ్వాలి?.

నాకు చెప్పు ............. (వ్యక్తి) చేస్తాడు .................... (సంస్థకా లేక కార్యక్రమాలకా) (స్దానికులను తీసుకొని వారు వినునట్లు వారిని పొగడమనాలి.)

**ముగింపు మాటలు (సంభాషణ) :**

*బృందము క్రింద ఇవ్వబడిన ప్రశ్నలను చూడాలి. వాటిని అవగాహన చేసుకో. మరియు వాటిని చర్చించు.*

ఉన్నతమైన అధికారులచేత బలహీనమైన విశ్వాసమునకు ఆకారమిచ్చింది. ప్రపంచములో ఎంతో వేగముగా. నాణ్యత కలిగి అన్ని రంగాలలో ఎదుగుచూ పోటీ పడుతున్న సంస్థతో ఎవరూ అంత తొందరగా పోటీ పడరు. వారు కొంతమంది చేతిని మరియు

వెనుకను కొనవచ్చు. కాని వారి మనస్సును. హృదయమును. ఆత్మను ఎవరూ కొనలేరు.మరియు ఈ దినాలలో మార్కెట్‌లో ఉన్న పోటీ తత్వము. అది ఎవరి సంస్థలోనైతే సృజనాత్మకముగా. మంచి విధానములో తమ నైపుణ్యముతో స్వతాహగా సమర్పణ. యదార్థత కలిగి పనిచేయుచున్నవారికి ఇది సాధ్యమౌతుంది. ఏ సంస్థ అయితే ఆకృతిని. విధానమును. అధికారమును. నిటబెట్టుచూ ప్రజలకు అండగా ఉంటూ సేవ చేయుటకు ఇష్టపడినట్లయితే ఆ నాయకులు నిలబడగలుగుతారు. సాధించగలుగుతారు.

(ఒక ప్రేక్షకుడు ఆటల పోటీ యొద్దకు వెళ్ళి తిరిగి ఒక ఆలోచనతో లేక ఒక పిక్చర్‌తో ఇంటికి వచ్చినాడు. తాను ఒక బహుమతిని కలిగి ఉన్నాడు.

ఒక ఆటగాడు ఆటల పోటీకి వెళ్ళినాడు విజయము సాదించినాడు. తాను ఒక ట్రోఫీతో వచ్చినాడు.

ఒక ముసలివ్యక్తి ఆటలపోటీకి వెళ్ళినాడు. తాను విజయము సాదించుటకు శిక్షణ ఇచ్చిన ఆటగాళ్ళను చూచుటకు వెళ్ళినాడు. వారసత్వము లేక ఆస్థిని

కలిగిఉన్నాడు.

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను.మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెట్ బి: ఇంతకు ముందు నెహెమ్యాను గూర్చి ఉదాహరణ చూసినాము. తరువాత భాగములోకి వెళ్ళబోయే ముందు. నెహెమ్యా. 1.2.4.6 చదివి. నెహెమ్యా యొక్క నాయకత్వము తీరు ఏవిధంగా ఉందో వ్రాయుము.*

# పాఠము - 14
# సంస్కృతులను అధిగమించుట

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్థమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులకు ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**పరిచయము :**

సువార్త పరిచర్య ప్రపంచమంతటా వ్యాపించి ఉంటుంది కనుక కొన్ని సార్లు సంస్కృతిని అదిగమించవలసి వస్తుంది. ఎందుకనగా ఆత్మీయ ఐక్యత సంస్కృతిని అదిగమించి పరిచర్యను కొనసాగిస్తుంది.

ఒక వ్యక్తి తనది కాని వేరే సంస్కృతిలోనికి వెళ్ళి సేవచేయువానిని నాయకుడు అని అంటారు. ఎందుకంటే తనను ఆ శిక్షణ. మరియు స్థాయిని బట్టి అతని సంస్థ చేత పంపబడినాడు. మరియు కొన్నిసార్లు ఆ సంస్కృతి ఉన్నతమైనదిగా పరిగణలోనికి తీసుకొనబడుతుంది. కాబట్టి సంస్కృతిని అదిగమించి పరిచర్య చేయువారు నాయకుని శిక్షణ తీసుకొనవలెను.

**? ఒక సంఘములో ఒకటి కన్నా ఎక్కువ ఉన్న సంస్కృతిని బట్టి నీకు తెలిసిన ఉదాహరణలు ఏమిటి?**

**సంస్కృతిని అదిగమించిన నాయకత్వము యొక్క నిర్వచనము :**

ఒకటి కన్నా ఎంక్కువ సంస్కృతులు ఉన్నవారని నడిపించుట అనగా ఎవరైతే ఒకటి కన్నా ఎక్కువ సంస్కృతులనుండి వచ్చి విశ్వాసముతో సమాజానికి సేవచేయుచున్న వారికి ప్రేరేపణగా ఉండుట. మరియు నిన్ను వెంబడించుచూ విశ్వాసముతో కూడిన దర్శనమును

నీచేత ప్రోత్సహించబడి సాదించుట.

**1) విశ్వాసముతో కూడిన సమాజమును నిర్మించుట :**

మొదట జీవితమును కలసి పంచుకొనే సమాజమును నిర్మించుట. సమాజము నెరవేర్చే దర్శనమును కనుగొనవలెను. సంఘములను స్థాపించు ప్రయత్నములో సమూహమును స్థాపించుటకు ముందు సమాజము ఒక పరిచర్య బృందముగా ఉంటుంది. సమూహము అభివృద్ధి అగుచున్న కొలది సంఘ జీవిత విధానమంతయూ అన్ని కార్యక్రములతో కలసి అది విశ్వాసముతో నిండిన సమాజముగా ఉంటుంది. ఇది జరుగుటకు దానిని గూర్చి బృందము ఒక ఉద్దేశమును కలిగి ఉండాలి. ప్రత్యేకముగా బృందము విదేశీయులతో చేయబడి ఉంట మానసికముగా వారు మనలను తిరస్కరిస్తారు.

నమ్మకమనేది ఎలా అభివృద్ధి అవుతుంది? ఇది ఉద్దేశపూర్వకమైనది. ఇది కొంత నమ్మకముతో కూడిన అనుకూలమైన బలమై ఉండాలి. అనగా ఇది కొంత ఇబ్బంది కరమైనదిగాను, కొన్ని తెలియని తప్పులు మరియు చాలినంత ప్రేమ, సరిచేసుకొనుటకైన యదార్ధత ఇవన్నియూ సంబంధమును స్దిరపరుస్దాయి.

సంబంధము మంచిగా ఉంటుంది. మరియు అంతగా విశ్వాసము కట్టబడదు.

**? ఈ విధంగా ప్రజలను నమ్మటము అనగా అర్దమేమిటి?**

ప్రేరేపించుట అనగా అర్దం ఏమిటి? ఇది మంచిగా ఉండే మనోభావాల కన్నా ఎక్కువైనది. ఇది మన వ్యక్తిత్వమును మలచి. మరియు కార్యములను ప్రేరేపిస్తుంది.

ఇది నమ్మకము యొక్క సారము మరియు నైతికంగా కూడా ఉండవలెను.

**2) బలవంతపెడుతున్న నమ్మకము యొక్క దర్శనము :**

పరిచర్య నాయకత్వము కొరకు. బలవంతపెడుతున్న దర్శనములో సువార్తకూడా కలుస్తుంది. పరిశుద్దముగా జీవించుట. సంఘము. మరియు సువార్తీకరణ. ఇవి అన్నియూ త్వరగా ఒక క్రొత్త సంస్కృతిలో ఎలా కనపడతాయిని అనుకోవద్దు.

బలవంతము అనే మాట ఇక్కడ ఎందుకు వాడబడింది. పైన పేర్కొనిని లేఖనాను సారమైన దర్శనము యొక్క చిట్టాని సమర్పణ అని అంటారు.

**3) మార్గమున నడిపించుట :**

సమర్పణ కలిగిన ప్రజలతో నాయకుడే మాదిరిగా తన జీవితాన్ని నడిపిస్తున్నాడు. అప్పుడు దానిని విస్తరింపజేస్తాడు. నిజ జీవితంలో దర్శనము చూపించే విధానము బృందము ప్రదర్శించే విధముగా నాయకుడు సహాయము చేయాలి.

**4) వెంబడించుటకు ఇతరులను పిలచుట :**

అతను దర్శనమును వెంబడించునట్లు ఇతరులను పిలుస్తాడు. దీనిని అతను తన వ్యక్తిగత బాధ్యతగా చేస్తాడు. మరియు వ్యక్తిగతముగా విచారణ చేస్తూ. ఇతర విధానములో బోదిస్తూ. మరియు వివిధ పనుల కార్యక్రమాలలో పని చేయువారిని భాద్యతను తీసుకొనుటకు ఇతరులను పిలుస్తుంటాడు.

**5) ఎవరైతే వెంబడిస్తుంటారో వారిని బలపరుస్తుంటాడు :**

నాయకుడు నిజంగా బాధ్యతలను ఇస్తుంటాడు. ఇబ్బందులను ఆహ్వానిస్తూ. సృజనాత్మకతను అనుమతించుట. మరియు సృజనాత్మకతను సృష్టించుట.

**? నాయకత్వమును ఈవిధంగా చేరుకొనుటలో నీవు ఏమి చూస్తున్నావు? బలము ఏమిటి? కష్టాలు ఏమిటి?**

**అభివృద్ధి పొందించుటలో సాంస్కృతిక దర్శనము :**

కొన్ని సంస్కృతులలో ఒక వ్యక్తి అనేకసంవత్సరాలుగా నమ్మకస్తుడిగా ఉన్నయెడల మాత్రమే అతనిని నాయకుని స్థానానికి ఎదిగింపజేస్తారు. ఒక సంస్కృతిలో

ఉన్న నాయకుడు ఈ విధంగా చెప్పినాడు. ఒక వ్యక్తిని 10 సం॥లు గమనించిన తరువాత అతనిని నాయకుని స్థానమును ఇస్తాము. ఈ సంస్కృతులలో క్రొత్తగా వచ్చిన వ్యక్తి మరి అధిక స్థాయిలోకి వెళ్ళుట చాలా కష్టము. కొన్ని సార్లు పరిచర్యచేయువారు ఆ స్థానాలను పూర్తి చేయు విషయములో విసుకు చెందుతుంటారు. కారణం దానికి ప్రత్యేకమైన సామర్ధ్యము కావలెను. ఎందుకనగా తమ ప్రత్యేక సామర్ధ్యమును చూసి అతిశయించువారికి బదులు చాలా కాలముగా నమ్మకస్తునిగా ఉన్న వ్యక్తిని స్థానిక నాయకులు వాడుకొనుటకు ఇష్టపడుతుంటారు.

(తర్జుమా చేయుట ఒక పనిగా ఎంచుకున్న ఒక సంస్కృతిలో అర్నాల్డ్ మిషనరీగా పనిచేసినాడు. ఒక వ్యక్తి తనకు సరిగా తెలియకపోయినా. ఆవ్యక్తి మంచిగా పనిచేయువాడైతే అతనిని సంపాదించుటకు అర్నాల్డ్ ప్రయత్నించేవాడు.

ఇప్పుడు అర్నాల్డ్ ఒక సంస్థలో గొప్ప స్దాయి అయిను తర్జుమా చేయువాడుగా పనిచేయుచున్నాడు. నమ్మకస్తుడుగా ఉన్న సంఘ సబ్యుడు మాత్రమే తర్జుమా చేయువానిగా నాయకులు అనుమతిస్తారు. కొన్ని సార్లు ఎప్పుడైతే మంచి తర్జుమా చేయు వ్యక్తి సమూహములో కూర్చొన్నప్పుడు. తన పని సరిగా చేయని వ్యక్తికి బదులు అర్నాల్డ్ ప్రసంగము చేయవలసి వస్తుంది.)

కొన్ని సంస్కృతులలో సామర్థ్యము. చదువు కన్నా అనుభవానికి మరియు పెద్దతనానికి ప్రాధాన్యతనిస్తారు. తరచుగా మిషనరీలు మారుటకు అసక్తి చూపుచున్న యౌవనులకు శిక్షణ ఇస్తుంటారు.  మరియు పెద్దవారికన్నా సులువుగా వారికి శిక్షణ ఇవ్వవచ్చు. ఎక్కువగా సంఘాలలో యౌవన నాయకులను అనుమతించరు. ఎందుకనగా అది పాత నాయకులను అవమానించినట్లు అవుతుంది. యౌవన నాయకులు తప్పనిసరిగా సహనము. సున్నితమును.సహాయము చేయువారిగా పాత నాయకుల పట్ల కలిగి ఉండాలి. ముందున్న నాయకులు. యౌవన నాయకులకు బాధ్యతలను ఇస్తూ. నాయకత్వమును పెంచుటకు తోడ్పడుతుంటారు.

**? వయస్సును, అనుభవమును గౌరవించే శిక్షణ ఎలా ఇవ్వగలము?**

**అధికార స్థాయి  యొక్క  దర్శన  సంస్కృతి :**

నాయకున్ని ఎలా ఎన్నుకుంటాము? నాయకుడు ఎలా తన స్దాయిని కాపాడుకుంటాడు.? రెండు వ్యతిరేక సంస్కృతుల విధానములో నాయకుని స్దాయిలున్నాయి.

ఒక దర్శనము. నాయకుడు తన సామర్ధ్యమును . వ్యక్తిత్వమును బట్టి తన స్థాయిని వదిలివేశాడు. తాను నడిపించుచున్న ప్రజలచేత తాను ఎన్నుకొనబడి ఉండవచ్చు. తాను మంచిగా నడిపించుటను బట్టి నాయకునిగా సేవచేయాలనుకుంటున్నాడు. తనకు సరియైన అధికారము లేదు. కాని తాను కొన్ని బృందములకు లెక్క అప్పజెప్పవలసిన వాడై ఉన్నాడు. ఒక వేళ శారీరకంగా తాను పని చేయలేకపోతే. తాను ఆ పనికి రాజీనామా చేయవచ్చు. తాను సరీగా నడిపించకపోయినట్లయితే. తాను ఎన్నికలద్వారా వేరొకరిని ఎన్నుకొనవచ్చు. ఒక వేళ తాను అనైతికంగా గాని. అగౌరవంగా గానిప్రవర్తించినా. తాను నాయకునిగా కొనసాగుటకు అనర్హుడు. ముఖ్యముగా క్రైస్తవ సంస్ధలలో నాయకునిగా ఉండుటకు అర్హతను కోల్పోతాడు.

మరియొక రకమైన సంస్కృతి నాయకుడు తన స్థాయిని ఎందుకు ఇచ్చాడు అంటే. అతను సంస్ధలో అనేక సం॥రాల నుండి ఉన్నాడు. మరియు మర్యాదస్తుడుగా ఉన్నాడు. మరియు అతను కొంతమంది నాయకులచేత ఎన్నుకోబడినాడు. ఎన్నికలు జరిగినాయి.అది వాస్తవము కాదు.  ప్రజలు ఎన్నుకున్నది. ఎందుకంటే అతను అధికారులచేత ఆమోదించబడినాడు. క్రమముగా అతను అతనికి అధికారమంతయూ వస్తుంది. అతను సలహాలను వినవచ్చు. కాని అతని నియమాలను అదిగమించి నిర్ణయములు తీసుకోడు.అనేక సం॥లుగా నాయకత్వమును కలిగి ఉన్నతరువాత. అతను ఆ స్థాయిలో ఉండాలనేది అతని

చేతిలో ఉండదు. అతను లెక్క అప్పజెప్పుటను అదిగమించినాడు. కాబట్టి తన కార్యములను గూర్చి ఎవరికి జవాబు చెప్పనవసరములేదు. మరియు అనైతికత కానివ్వండి మరియు యదార్థత లేకుండుట అతని స్థాయిని తీసివేయలేరు. మరియు అతను ముసలివాడై తన పని చేయలేని వ్యక్తిగా ఉన్నప్పటికి. అతను తరచుగా తన బాద్యతలు నెరవేర్చుతున్నప్పటికి. అతను ఆ స్థానములో ఇంకా ఉండవచ్చును. తనను వెంబడించువారు పూర్తి స్థాయిలో అతనిపై పూర్తిగా నేరము మోపగలిగితే తప్ప అతనిని తొలగించలేరు. అతని సంస్కృతిలో మార్చుట అనే అధికారము ఆ నాయకుడు తనకు తానుగా తన తరువాత వారికి నాయకత్వమును ఇస్తే తప్ప సమాధానముగా జరుగదు. ఏ బృందమైన తన ఇష్టానికి వ్యతిరేకముగా నాయకత్వమునుండి తొలగించుటకు నిర్ణయము తీసుకున్నట్లయితే అది దూషణతోనే సాధ్యమౌతుంది. మరియు సహకారులుగా ఉండుటకు తిరస్కరిసేనే. న్యాయపరమైన చర్య. ప్రజలలో గందరగోళం. మరియు సంస్థను చీల్చాలి అనే ఇబ్బంది. ప్రభుత్వ నాయకునికి బదిలీ అనేది అవమానమునకు భావించవచ్చు.లేదా క్రిమినల్ ఆరోపణ. విచారకరం ఏమంటే సంస్థ యొక్క పరిచర్య వారి సంస్కృతిని మాదిరిగా తీసుకొనుట వలన క్రైస్తవ సాక్ష్యముకు చెరగని మచ్చగా ఉండిపోతుంది.

(ఫ్రాన్స్ కోల్స్ అనేక సంవత్సరాలుగా ఒక సంఘమునకు కాపరిగా ఉన్నాడు. తన ముసలి తనములో ఆరోగ్యము క్షీణించింది. తాను వేరే ఒక పట్టణముకు మరిపోయినాడు. మరియు సంఘము ముగ్గురు సహ కాపరులచే నడిపించబడుతుంది. ఫ్రాన్స్‌కోల్స్ తరచుగా సంఘమునకు వెళుతున్నా తన కాపరి స్థానాన్ని అలాగే కలిగి ఉన్నాడు.)

అన్నా యెరూషలేములో ప్రధాన యాజకుడుగా ఉన్నాడు. అతను రాజీనామా చేసినతరువాత అతని అల్లుడు కయిప అ స్థానాన్ని కలిగి ఉన్నాడు. ఆయన అధికార స్థానములో ఉన్నా. అన్నా తన ప్రధానయాజకుని అధికారము అలాగే ఉన్నది. ఎప్పుడైతే యేసుప్రభువు బందింపబడినాడో. సైనికులు మొదటిగా కయిపా దగ్గరకు తీసుకువెళ్ళలేదు. కాని అన్నా యొద్దకు తీసుకొని వచ్చినారు (యోహాను 18:12.13.24))

ఇతర సంస్కృతులలోని మిషనరీలు. కొంతకాలం ఆ సంస్థయొక్క అధికారాన్ని అర్థంచేసుకొనుటకు ఇబ్బంది పడుతుంటారు. ఆ వ్యక్తి పనిచేయలేకున్ననూ ఇంకా ఆ పదవిలో ఎందుకు కొనసాగుతున్నాడో తెలియదు. కమిటీలు బోర్డు మెంబరులు ఎందుకు ఆ ఉన్నత అదికారాన్ని వెంబడిస్తారో తెలియదు.

ఒక నాయకుడు వేరే సంస్కృతిలో పరిచర్యను కొనసాగిస్తుంటే. ఆ సంస్కృతికి తగిన

విధముగా ఏవిదంగా నిర్ణయములు తీసుకోవలెనను విషయము తప్పక ఆ నాయకుడు నేర్చుకొన వలసిన అవసరత ఉన్నది. ఎక్కువ ఓట్లు పొందుకొనుటలో ఏమీ ఉండదు. ఓటు అనేది అందరి విలువలు ఒకే విదంగాఉన్నట్లయితేనే పరిగణలోనికి తీసుకుంటారు. అది ఎవరూ నమ్మలేని విధముగా. కొంతమంది సంస్థ అంతటిలో గొప్ప ప్రభావమును కలిగి ఉంటారు. మరియు వారిని తృప్తిపరచుటకు సంస్థ అంతటి ఎదుటనే నిర్ణయములు తీసుకొంటారు.

**అధికార దూరం :**

కొన్ని సంస్కృతులలో నాయకులు సంస్థలోని ప్రతీ స్థాయి వ్యక్తులమధ్య సంబందంను కలుగజేయుటకు ఇష్టపడుతుంటారు. ఆ ఫ్యాక్టరీ యజమాని. ఆ ఫ్యాక్టరీ అంతా తిరుగుచూ తన పనివారితో మాట్లాడుచూ వారి పేర్లు గుర్తుంచుకొనుటకు ప్రయత్నిస్తుంటాడు. నాయకుడు ట్రక్‌ను నింపువిషయములోనో. లేక భవనమును శుభ్రము చేయు విషయములోనో సహాయము చేయుచుంటాడు.

వేరే సంస్కృతులలో నాయకుడు ఆ సంస్థలో ఉన్న ఎక్కువ మంది ప్రజలతో దూరమును కలిగి ఉంటుంటాడు. వారు తనతో నేరుగా మాట్లాడుటను ఇష్టపడరు. తాను ఏమాత్రమూ మనస్సుతో చేయు పని సరియైనది కాదుఅని అనుకుంటుంటారు. వారితో అతను సంభాషించినట్లయితే. వారు ఒక వేళ వారిపై దృష్టిని కలుగజేసుకుంటారేమో. వారు అంతగా స్వాతంత్ర్యముగా ఉండలేరేమో.....

(విదేశాలలో డ్యూయిన్ ఎల్మర్ ఒక బైబిల్ స్కూల్ కి ప్రసిడెంట్‌గా బాధ్యతలు కలిగి ఉన్నాడు. ఒక శనివారము సాయంత్రం ఆ గ్రౌండ్‌లోని గడ్డి కత్తిరించలేదని గమనించినాడు. కాబట్టి అది తాను చేసినాడు. ఈ పని విధ్యార్థులకు మాదిరిగా ఉండి. నేను చేయు పనిని గమనించిన వారుకూడా పనిచేయుటకు ప్రేరేపించబడతారు అని అనుకున్నాడు. ఏది ఏమైనా కొంతమంది తన తోటి స్టాఫ్ మరియు విద్యార్ధులు దీనిని గమనించినారు. వారు ఎంతో నిరుత్సాహపడినారు. వారు ఈ విధంగా చెప్పినారు ఇతని కార్యము విధ్యార్ధులను అలోచింపజేసింది.స్కూల్ అధికారులు చాలా బలహీనులుగా ఉన్నారు. కాబట్టే యాజమాన్యం ఆ గడ్డిని కోయమని ఎవరికి చెప్పలేదు. చిన్నగా అలోచిస్తున్న సంస్ధకూడా దానిని అన్వయించుకోవాలి. ఎందుకంటే ప్రసిడెంట్ ఈ లాంటి మెంటల్ పని చేయవలసి ఉన్నది. తాను బయట నిలబడి ప్రజలు పనిచేయనట్లు అధికారికంగా చూచుటవలన తాను రానున్న కొన్ని నెలలకు మంచిగా అన్ని విషయములను చక్కబెట్టినాడు.)

సందర్శించుటకు వచ్చిన అమెరికా మిషనరీ ఇద్దరు స్త్రీలు వంటచేయు గృహములో

వారు తింటూ ఉన్నారు. ఆ వంటచేసినవారిని తమతో కూడా బల్లపై కూర్చొని తినమని ఆ మిషనరీ చెప్పినాడు. కాని ఆమె వద్దని ఎంత చెప్పినా ఆమె తనతో బల్లపై తినువరకు అతను అడిగినాడు. ఆమె బల్లమీద తింటుందే గాని చాలా ఇబ్బంది పడుతుంది మరియు ఏమియు తినలేదు. ఉట్టిగానే వెళ్ళిపోవుటకు వేచి ఉంది.)

క్రైస్తవ నాయకులు ఇతర సంస్కృతి పని చేయుచున్నప్పుడు తప్పకుండా జాగ్రత్తగా క్రైస్తవ పద్ధతులను ఆ సంస్కృతిలో అవలంబింపజేయాలి. మనకు తెలుసు లోక స్థితిని మర్యాదను సంఘములోనికి ప్రవేశింపకూడదు (గలతీ 3: 28). ఇతరుల ధనస్థితిని బట్టి. స్థానాన్ని బట్టి ఇతరుల కన్నా మంచిగా మనము కొంతమందిని చూడటంలేదు. (యాకో. 2:1-4). యేసుప్రభువు ఈవిధంగా చెప్పినాడు. ఎవరైతే నాయకుడుగా ఉంటారో వారు సేకచేయువారు వలే ఉండాలి. ఎంత చిన్న పనియైనా సరే చేయుటకు సిద్ధముగా ఉండాలి.(యోహా. 13:14-16). తాను ఆచారాలను చేయకుండా ఉండటము ద్వారా ప్రజలను యేసుప్రభువు ఆశ్చర్య పరచినాడు (యోహా. 4:9; లూకా. 18:15-16).

మిషనరీలు ప్రజలందరికి మాదిరిగాను గౌవరమును ఇచ్చేవారిగాను సేవచేయుటకు ఇష్టపడినవాడిగా ఉండాలి. ఏది ఏమైనా వారు ప్రజలపై దయను. కనికరమును కలిగినవారిగా ఉండాలి. ఏవిదముచేయతనైననూ ఇతరుల ఆచారాలను. సంస్కృతిని అవమానించాలన్న ఉద్దేశములేదని వారికి చూపించాలి.

**మోషే :**

ఆ సమయములో మోషే గొప్ప శక్తిగల దేశానికి నాయకుడు అయ్యే అవకాశం వచ్చింది (ఐగుప్తు). కాని దానికి బదులు బానిసల దేశములో గుర్తింపు పొందుటకు ఇష్టపడినాడు (హెబ్రీ. 11:25). ఆ నిర్ణయము తీసుకునే సమయములో దేవుడు తనను ఒక గొప్ప నాయకుడుగా చేయబోవు చున్నాడని అతనికి తెలియదు. బానిసత్వము నుండి స్వాతంత్రులుగా ఒక దేశాన్ని నడిపించబోతున్నాడు. 40 సం॥లుగా వివిధ విరోధమైన భూభాగములగుండా, సైనికుల విరోదాలగుండా నడిపిస్తూ వచ్చినాడు. ఆ తరువాత ప్రభావవంతమైన ధర్మశాస్త్రాన్ని వారు మంచి వారిగా ఎదుగుట ఇచ్చినాడు. మరియు ఆరాధన విధానమును స్థాపిస్తూ అది క్రైస్తవలోకాన్ని సిద్ధపరచుటకు దారితీసింది.

ఇతని మొట్టమొదటి నిర్ణయము దేవుని ప్రజలతో జీవించుట. ఐగుప్తు యొక్క పాపపూరితమైన భోగములను, తప్పు మతాలను తిరస్కరించుట. ఒక వేళ తప్పు నిర్ణయాన్ని తీసుకున్నట్లయితే దేవుని ప్రజలతో లెక్కించబడేవాడు కాదు.

మోషే ఎన్నో పాఠములను నేర్చుకొనినాడు. ప్రజలను తనను వినుటకు ముందు. తాను దేవుని మాట వినే వాడు. తాను గొప్పవాడైనప్పటికి దేవుని మీద అధారపడటం నేర్చుకున్నాడు. అతని కోరిక దేవునిని తెలుసుకొనుట.(నిర్గ. 33:18). దేవుని కొరకు మాట్లాడుటకు అర్హత పొందినాడు.దేవుని సన్నిది లేకుండా వారు ఏమి చేయలేరు అనిగ్రహించినాడు.(నిర్గ. 33:15). దేవుని సన్నిధితో కూడిన సంతోషము లేకుండా వచ్చిన విజయము విలువలేనిది. తన నాయకత్వము ఆయన యొక్క మహిమ కొరకు కాదు అని మోషేకు తెలుసు.

మోషే ప్రజలను నడిపించుటకు ఇష్టపడినాడు. ఒకసారి దేవుడు తన ప్రజల పాపము నిమిత్తమై నాశనము చేసి వేరే ఇతర ప్రజలకు నాయకున్ని చేస్తానని చెప్పినప్పటికి మోషే ఒప్పక దేవునిని ఎదురించినాడు. మోషే ఈ విధంగా అన్నాడు వారి స్థానములో నా మీద నీకోపము రానివ్వు అని అన్నాడు. (నిర్గ. 32:32). నాయకుడు వేరే మంచి స్థానము కొరకు తన ప్రజలను వదిలి వెళ్ళవచ్చు. అతనికి నాయకుడైన మోషే లాంటి హృదయము లేదు.)

**వ్యక్తిగతమైన లక్ష్యములు మరియు బహుమానములు :**

అమెరికా వారు ఈవిధంగా అనుకుంటుంటారు. వ్యక్తిగత బహుమానాలు. మరియు గౌరవములు మంచి ప్రోత్సాహకరములు. కాబట్టి ఒక వ్యక్తి తన సొంత ప్రయత్నము చేత ఎవరినైనా సంపాదిస్తాడు.ఏది ఏమైనా బహుమానాలు సాధించటం అనేది బృందమునకు సంబందించినది అని అనేక సంస్కృతులు తెలియజేస్తున్నాయి. ఒంటరిగా లక్ష్యములను సాదించాలి అని అనుకొనువారిని వారు అటంకపరుస్తారు.వ్యక్తిగత విజయము గౌరవింపబడటము వారు ఒప్పుకోరు.

(జపాను వారు ఈవిధంగా చెపుతారు. పెరిగే గోరు ముందుకు వచ్చే కొలది వంగిపోతుంది. దీని అర్థం ఏమంటే బృందములో ఉండి పనిచేయుటకు బదులు తనకు తానే అందరి దృష్టి తనపై తెచ్చుకొనే ప్రయత్నము చేయకూడదు.)

ఇతర సంస్కృతిలో పనిచేయు నాయకుడు లక్ష్యములను, బహుమానముల యొక్క సంస్కృతి యొక్క విధానమును తెలుసుకొనవలెను. ఒక వేళ బృందముగా విజయము సాదించినవారికి మాత్రమే బహుమానములను అందజేయవచ్చు.

**సంస్కృతులను ఆక్రమించుకోవటమును తప్పించుకోవాలి :**

కొన్ని సార్లు క్రొత్త సంస్కృతిలోనికి తమ సంస్కృతిని గౌరవించు విధముగా సువార్తను తీసుకొని వెళ్ళలేకపోతుంటాము. ఈ సువార్తను గూర్చిన సంభాషణ అన్నిటికాన్న ఉన్నతమైన

సంస్కృతినుండి వచ్చినది. ఎంతోమంది సువార్త చెప్పే ప్రజలు విదేశీ సంస్కృతి చేత చుట్టబడి ఈ సువార్తకు స్పందిస్తున్నారు.

సంస్కృతిని గెలుచుకోవటం చాలా ఉపయోగము. దీని అర్ధ సంస్కృతి యొక్క విజయమును ఇతరుల యొద్ద నుండి అప్పుతెచ్చుకుంటునట్లు కాదు. సంస్కృతిని గెలుచుకోవటం ఎప్పుడు జరుగుతుంది అంటే ఇతరుల సంస్కృతి గొప్పదిగా ఉండి మనము కూడా ఈ సంస్కృతిని అనుకరించాలి అని అనుకున్నప్పుడు జరుగుతుంది.ప్రాముఖ్యముగా యౌవనస్తులు ఇతరుల సంస్కృతిని వస్త్ర ధారణలో. మాట్లాడుటలో. విలువలు కలిగిఉండుటలో అనుకరిస్తుంటారు. అదేవిదంగా ఇంతకు ముందు లేని నియమాలను బట్టి పని వేరే వ్యక్తికి బదిలీ అవుతుంది. కాబట్టి వారు క్రొత్త నాయకునితో పనిచేయగలరు.

సంస్కృతి వేరే వ్యక్తుల చేత స్వాదీనముచేయబడిన వాతావరణములో పాత విధానాలు అన్నియూ ప్రశ్నార్ధకమౌతాయి.క్రొత్త దానిని బట్టి పాత అధికారము మరియు ప్రభావము బలహీనమైపోతాయి. మరియు ఆ సంస్కృతిని అధిగమిస్తాయి. వేగంగా వాతావరణము మార్పుచెందుతున్న తరుణంలో. యౌవనస్తులకు చాలా అవకాశాలు కలుగుతాయి. గౌరవము నిచ్చుట అనే విధానము క్షిణించిపోతుంది. క్రొత్త తరము ద్వారా పాత సంస్కృతి తిరస్కరించబడుతుంది. యౌవనస్తులు తమకు తాము చరిత్రలో ప్రాముఖ్యతను పేరును. ఒక గుర్తును తమ ప్రజలు కలిగిఉంటారు. ఎందుకంటే వారు తమ సొంత సంస్కృతి యొక్క గౌరవమును పోగొట్టుకున్నారు.

వాస్తవమైన సంస్కృతి చేత ప్రభావితం చేయబడకుండా మిషనరీలు సంస్కృతి విలువలను ఎదిరించకూడదు. ఎక్కువ స్ధలాలలో విదేశాల సామాజిక ఇష్టాలన్నియూ సంస్కృతిని ఎప్పుడో ఆక్రమించుకోవటం మొదలు పెట్టినాయి.

దురదృష్టవశాత్తు. అనేకమంది మిషనరీలు సంఘాలలోకి ప్రవేశింపజేస్తూ సంస్కృతి పరమైన ఆక్రమణకు పాల్పడినారు.

లేఖనానుసారమైన సంఘమును కట్టవలసిన బాధ్యత మిషనరీల మీద ఉన్నది.

బలమైన సంఘము తనకు తానే బలపరచుకుంటుంది. ఎదుగుతూ ఉంటుంది. తమకు తాముగా ప్రచారము చేసుకుంటుంది.

ఎదురులేని అభివృద్ధి ఈ క్రింది వాటిద్వారా అటంకపరుస్తాయి.

1) ఎప్పటిని నుండో కొన్ని పద్దతులు ఉండుటద్వారా.

2) విదేశీ ఆచారాలను పరిచయం చేసి వాటిని కొనసాగించుటద్వారా.

3)నాయకత్వపు వ్యతిరేకత

4) నిర్ణయములు తీసుకునే విధానము

5) డబ్బును ఖర్చుచేయుటలో అవకతవకలు ఉండుట.

విదేశీయులు అంతర్జాతీయ నాయకులకు లేని వనరులతో మరియు సిద్ధపాటుతో వస్తారు. మిషనరీ నూతన సంఘములను కట్టుటలో పాల్గొంటాడు గాని నూతన

సంఘములను కట్టి కాపరిగా ఉండకూడదు. ఒక వేళ మిషనరీ మొదటి కాపరి అయినట్లయితే. అంతర్జాతీయ కాపరికూడా పూర్తిచేయలేనంతగా ఇచ్చుటలో. ఖర్చుచేయుటలో మంచి పాత్రను కలిగిఉంటాడు.

మిషనరీ ప్రత్యేకమైన రీతిలో సంపూర్తిచేయువాడుగా ఉండే విదీశీయున్ని చూడగలగాలి. ఎవరైతే ఆత్మీయంగా ఎదుగుతూ. సమర్పణను కలిగి ఉంటారో వారికి అతను ప్రత్యేకమైన శిక్షణను ఇవ్వవలెను. ఒకరు మాత్రం నూతన సంఘమునకు కాపరిగా ఉండవలెను.

స్థానిక సంఘకాపరులకు స్థానిక ప్రజలే అవసరమైతే తమ సొంత పని ద్వారానే అండగా ఉండాలి. ఒక వేళ విదేశీయుని చేత సపోర్టు చేయబడుతున్నప్పుడు. స్థానిక సమూహము ఆర్థిక విషయాలలో ఏవిధమైన బాధ్యతలను గాని లెక్క అప్పజెప్పే స్థితిని గాని కలిగి ఉండరు. అప్పుడు వారు ఈ సంఘము విదేశీయులతే గాని తమది కాదు అనే నిర్ణయములోనికి వస్తారు.

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను. మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

*ఎసైన్మెట్ బి: ఇంతకు ముందు నెహెమ్యాను గూర్చి ఉదాహరణ చూసినాము. తరువాత భాగములోకి వెళ్ళబోయే ముందు. నెహెమ్యా. 1.2.4.6 చదివి. నెహెమ్యా యొక్క నాయకత్వము తీరు ఏవిధంగా ఉందో వ్రాయుము.*

## పాఠము - 15
# ప్రదర్శన – ప్రతిస్పందన

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్థమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులకు ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**స్కోర్ బోర్డ్ :**

అంతర్జాతీయక ఆట స్థలములో అందరూ చూడగలుగునట్లు పెద్ద స్కోర్ బోర్డ్ గ్రౌడ్ ప్రక్కన ఉంచినారు. *ఆటను తిలకించే వ్యక్తి అట ఏవిధంగా ఉందో చూడాలనుకున్నాడు.* కాని స్కోర్ బోర్డ్ అనేది కోచ్‌కి మరియు అటగాళ్ళ బృందమునకు అవసరము.

**? కోచ్‌కి మరియు ఆటగాళ్ళకు స్కోర్ బోర్డ్‌ని చూడటం ఎందుకు అవసరము?**

ఆట ఏవిధంగా నడుస్తుందో అర్థంకొనుటకు స్కోర్ బోర్డ్ ఎంతో అవసరము. మరియు ప్రభావవంతముగా ప్రణాళిక వేయుటకు. నిర్ణయాలు తీసుకొనుటకు. సర్దుబాటు చేసుకొనుటకు. మరియు గెలుచుటకు కూడా సహాయ పడుతుంది.

సంస్థలో తన యొద్ద పనిచేయువారికి. తన పైన ఉన్న అధికారులకు స్కోర్ వివరించు సామర్ధ్యము నాయకుడు కలిగిఉండాలి.

ఏసంస్థలోను నాయకుని ప్రదర్శనను కొలచే పద్దతిని కలిగి ఉండరు. ప్రతీ ఒక్కరికి నాయకుడు ఏమిచేయుచున్నాడు అన్న అవగాహన ఉంటుంది. నాయకుడు తన సొంత ప్రదర్శనను కొలత వేసుకొని ఇతరులకు వివరించే సామర్థ్యం ఉండాలి. మరి ముఖ్యముగా ఎవరైతే తనను అస్థానములో ఉంచారో వారికి లెక్క అప్పజెప్పవలెను.

నాయకుడు కొలత వేసుకొను సామర్థ్యము కలిగి తన యొద్ద పనిచేయుచున్న వారిని

సరిచేయు సామర్థ్యము గలవాడుగా ఉండాలి. అయితే తాను చెప్పునప్పుడు ఎవరూ నిరుత్సాహపడకుండా. తనపై ప్రభావము చెక్కు చెదరకుండా ఉండునట్లు చూసుకోవాలి.

**? నాయకుడు తన వద్ద పనిచేయుచున్న వారి మనోభావములకు విలువనివ్వకుండా వారిని మందలిస్తే ఏమి జరుగుతుంది.?**

**బోర్డ్ తో పనిచేయుట :**

సంస్థలో సాధారణ ఉన్నత అధికారము కలిగిన బోర్డు డైరెక్టర్స్ ఉంటారు. కొన్నిసార్లు వారిని బోర్డ్ అఫ్ ట్రస్టీస్ అంటారు. సంస్థలోని కార్యనిర్వహకుడు సంస్థ అధ్యక్షుడు అవ్వవచ్చు. అవ్వకపోవచ్చు.

సంస్ద యొక్క ఉన్నతమైన నాయకుడు బోర్డ్‌కు లెక్క అప్పజెప్పవలెను.

అధికారులతో పరిష్కారముకాని విషయములు చివరిగా బోర్డ్ ట్రస్టీస్ ఆ క్లిష్ట పరిస్దితులను చర్చిస్తారు.

సంస్థయొక్క విజయము ఏవిధంగా పొందుకోవాలో బోర్డ్ దర్శనమును మరియు నిర్వచనమును వివరించుట ప్రాముఖ్యము. కొన్ని సార్లు సంస్థలో సమస్యలు తలెత్తుతాయి. ఎందుకనగా నాయకుడు మరియు తన స్టాఫ్ యొక్క సంస్థ కొరకైన దర్శనము. బోర్డు దర్శనమునకు వేరుగా ఉండుటను బట్టి సమస్య తలెత్తుతుంది.

కార్యరనిర్వహకుడు సంస్థయొక్క ఇతర స్టాఫ్‌ను విచారిస్తుంటాడు. బోర్డు సంబ్యుల దగ్గరనుండి నేరుగా వారు ఏ నడిపింపును పొందుకొనకూడదు. కార్యనిర్వహకుడు ఆ స్టాఫ్ విజయానికి బాధ్యుడు అవుతాడు. స్టాఫ్ సబ్యులు పరాజయం పొందినా. లేక తప్పులు చేసినట్లయితే తాను బోర్డుకు పిర్యాదు చేస్తున్నప్పుడు. తాను నడిపించుటలో ఓడిపోయినాడని చెప్పవచ్చు.

సంస్థయొక్క పనిని కార్యనిర్వహకుడు నడిపించుచున్నప్పుడు. జనరల్ బోర్డు లక్ష్యములు. పద్దతులు నెరవేర్చునట్లు తానే నిర్ణయములు తీసుకుంటాడు. బోర్డు సంస్థకు సాధారణమైన పద్దతులు, లక్ష్యములు ఏర్పాటు చేస్తారు.

బోర్డుతో మాట్లాడకుండా కార్యనిర్వహకుని ద్వారా ఏ ఏ నిర్ణయములు తీసుకొనవచ్చు?

అది బోర్డు మరియు కార్యనిర్వహకుని మద్య సంబంధం పై ఆధారపడి ఉంటుంది. నాయకుడు ఎక్కువ కాలముగా తన స్ధానములో మంచిగా చేస్తున్నట్లయితే అతను అనేక నిర్ణయములు తీసుకొనుటకు బోర్డు అనుమతినిస్తుంది. నాయకుడు నిర్ణయములు తీసుకున్నప్పుడు ఒక వేళ చెడు ఫలితాన్ని ఇచ్చినట్లయితే, బోర్డు జోక్యంచేసుకొని మరిన్ని నిర్ణయాలు

తీసుకొనుటకు అనుమతినిస్తుంది.

ఎప్పుడైతే నాయకుడు మంచి నిర్ణయాలు తీసుకొని మంచి ఫలితాన్ని కలిగి ఉన్నప్పుడు. బోర్డు అతనిని నమ్మి ఇంకా ఎక్కువ భాధ్యతలను ఇస్తుంది. తానుకూడా తనపై విశ్వాసము ఉంచుటద్వారా. భాధ్యత ఎదిగిన కొలది. సంపూర్తిగా వివిధ పరిస్థితులలో యాదార్ధముగా ఉండాలి. ఎల్లప్పుడు ప్రతీ విషయమును. మరియు సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్ళినట్లయితే సమస్య వచ్చినప్పుడు. వారు ఆశ్చర్యపోరు. మరియు వారి మాటలు విని అర్ధంచేసుకొనుటకు సమయమును తీసుకోవలెను.

**? సంస్థలో ఉన్నతమైన నాయకుడు బోర్డుకు లెక్క అప్పజెప్ప వలసిన వానిగా ఎందుకు ఉండాలి?**

**ఉజ్జియా :**

దేశమును అభివృద్ధి చెందిచిన గొప్ప వ్యక్తి ఈ ఉజ్జియా రాజు. వారి భూమి యొక్క సరిహద్దులను కూడా విశాలపరచాడు. సైన్యమును పెంచినాడు. మరియు పంట యొక్క విధానమును గూర్చి సలహాలు ఇచ్చినాడు. తాను 52సం॥లు పరిపాలన చేసినాడు.

ఆ సమయములో 40 సం॥లు ఏలినాడు. తన ప్రభావము ఎంతో అధికముగా ఉన్నది. అతను పరిపాలించిన ప్రజలు తన లాంటి రాజును ఎన్నడూ కలిగిలేరు. తన నిర్ణయము మంచి ఫలితాలను తీసుకు వస్తుంది. తాను ఇక ఎవరిమాట వినుటకు అవసరంలేదు అని అనుకొనుట ప్రారంబిచినాడు.

ఉజ్జియా తనను తాను అంతిమ అధికారము గలవానిగా చూసుకున్నాడు. తాను ఆలయముల ఆరాధనపై అధికారమును తీసుకొనుట మాత్రమే కాక ఆరాధనను నడిపించుటకు కూడా నిర్ణయిచుకున్నాడు.(2దినవృ. 26:16-21). దేవుడు దానికి అనుమతి నివ్వలేదు.ఎందుకంటే అనేక దేశాలలో రాజే దేవునిగా కొలవబడేవారు. ఎందుకనగా రాజులు యూదా గోత్రమునుండి వస్తారు. మరియు యాజకులు లేవీ గోత్రము నుండి వస్తారు. ఒకే వ్యక్తి రాజుగాను, యాజకునిగా ఉండలేడు. మరియు రాజు దేవుడుగా ఆరాధించబడడు.

ఉజ్జియా కుష్టువ్యాధి బారీన పడినాడు. తన ప్రతినిధుల ద్వారా పరిపాలిస్తూ అతని చివరి 11 సం॥లు వేరే గృహములో జీవించవలసి వచ్చినది. అనేక మంది ఎక్కువగా పరిపాలించిన నాయకులు తమ గర్వాన్ని బట్టి వారి అంత్యదినాలు విచారముగా ముగించవలసి వచ్చినది.

**ప్రదర్శన మరియు ప్రతిస్పందన యొక్క అవసరత :**

ఎవరైతే ఫిర్యాదు చేస్తారో వారి కోర్కెలు తీర్చబడతాయని మనకు ఎలా తెలుస్తుంది.? తన పనికి ఒక కొలత లేక సరిచూచు పనిని అప్పగించవలెను.

ఆ కొలమానము అనేది సాధారణంగా వివరంగా ఉండాలి. అవి సులువుగా అర్ధమైయేవిగా ఉండాలి. ఒక ప్రభావవంతమైన కొలమానము ఏమంటే. నాయకుడు ఎప్పుడైనా ఒక వ్యక్తికి తన పనిని గూర్చి క్లుప్తముగా తాను ఏమి చేస్తున్నాడు. మరియు ఏ విషయంలో అభివృద్ధి కావాలి అని చెప్పినప్పుడు ఆ కొలమానము ఉపయోగకరముగా ఉంటుంది. ఈ కొలమానము పూర్తిగా ఉన్నది కాదు. ఇది ఆ వ్యక్తియొక్క అన్ని విషయాలలో ఉన్న ప్రదర్శన కాదు. దీనికి బదులు నాయకుడు కొన్ని విషయాలలో నాణ్యత కలిగి తప్పులను సరిచేసుకోమని చెప్పబడి యున్నది.

అనేకమంది ప్రజలు రోజూ తమ ఆకారమును అభివృద్ధి చేసుకొనుటకు అద్దములో చూసుకుంటారు. అద్దము లేకుండా నీవు ఏమై ఉన్నావో నీకు తెలుసా? ఎదుటి వ్యక్తుల ప్రతి స్పందనను బట్టి నీవు ఆకర్షణీయంగా ఉన్నావా లేక ఎలా ఉన్నావో తెలుసుకుంటావు. ప్రదర్శన మరియు ప్రతిస్పందన మన పనికి అద్దం వంటిది.

మన ప్రదర్శనను గూర్చి చెప్పువారు ఉండుట అనేది మనము ఇంకా అభివృద్ధి చెందుటకు.మంచి ప్రణాళిక వేసుకొనుటకు మరియు సరిచేసుకొనుటకు ఎంతో అవసరము. అది త్వరగా జరుగుతుంది. దానికి ఏమి ఖర్చు కాదు. మరియు దానివలన ప్రజలు వెంటనే వెనుదిరుగు అవకాశం ఉన్నది.

ప్రజలు ఆమోదమును కోరుకుంటారు. ఇది ప్రజల సాధారణ అవసరత. ప్రజలు ఆమోదమును తెలియజేయుట చేత వారు నిరీక్షణ కలుగునట్లు ప్రోత్సహించబడుతున్నారు. ఒక వ్యక్తి తన ప్రదర్శన ద్వారా నిరుత్సాహ పడినట్లయితే. అతని ప్రేరణ క్షీణించిపోతుంది.

**? ఒక వ్యక్తి తన పనికి ఎన్నటికి ప్రతి స్పందన దొరకకపోతే ఏమి జరుగుతుంది.?**

**నాయకుని సిద్ధపాటు :**

ఇతరులకు ప్రదర్శన ఇచ్చి ప్రతి స్పందన పొందుకొనుటకు. నాయకుడు తనను తాను వినయముతో సరిచూసుకోవాలి. ఒక వేళ తానలో ఏ లోపం లేదని నిర్ధారించుకొనినప్పుడు. తాను ఇతరుల తప్పులను సహించలేదని అర్ధం.

నాయకుడు తనను తాను సరిచూసుకోవాలి. వినయముతో అభివృద్ధి చెందుతూ ఉండాలి. తాను తన సొంత తప్పుల విషయమై జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే తాను ఇతరులను సరిచేయుట సాధ్యంకాదు.

ప్రజలు తమ పని విషయాలలో తనకు లెక్కఅప్పజెప్పవలెనని నాయకుడు అనుకుంటాడు. కాని అతను ఎవరికి లెక్క అప్పజెప్పవలెనో దానిని పరిగణలోనికి తీసుకొనవలెను. ఒక వేళ అతను ఆ సంస్థలో ఉన్నతమైన నాయకుడు అయినప్పటికి తాను మరియొకరికి లెక్కఅప్పజెప్పవలెను. ఒక వేళ బోర్డు యొక్క అధ్యక్షులు కావచ్చు.సంస్థకు సహాయము చేయువారు కావచ్చు.మరియు తాను సేవించుచున్న ప్రజలు కావచ్చు. తాను తన లెక్క అప్పజెప్పు విషయమును అతను అర్ధంచేసుకొనవలెను. దీనిని బట్టి తాను నడిపించుచున్న ప్రజలనుండి సరియైన అవసరమైన లెక్కను పొందుకుంటాడు.

తన కొరకు పనిచేయుచున్న ప్రజలకు కూడా నాయకుడు లెక్క అప్పజెప్పవలసి యున్నది. ఎందుకంటే వారకి కావలసిన విజయము పొందుటకు అవసరమైన పరిస్తితిని వారికి కల్పించవలసిన బాధ్యత ఆ నాయకుని మీద ఉన్నది. ప్రజలకు అవసరమైనవి ఇవ్వలేనప్పుడు తన తప్పును ఒప్పుకొను అవసరత ఉందని నాయకుడు గుర్తించాలి.

**నెబుకద్నెజరు :**

ఈ వ్యక్తి తాను సాధించిన వాటికి ఎంతో గర్విస్తూ. తనని తాను హెచ్చించుకొనుచూ దేవునిని ఆరాదించని ఎంతో గర్వమున్న గొప్పరాజు. కాబట్టి దేవుడు అతనిని ఒక విధమైన జంతువు లాగా మార్చి 7 సం॥లు ఆడవిలో తిరుగులాడు వానిగా చేసినాడు. దీనిని బట్టి ఆ రాజు దేవుని శక్తికి అందరూ లోబడవలసినదే అని తెలుసుకున్నాడు. (దాని. 4:28-37)

ఆ సమయములో అతను జంతువుగా మారినాడు. కాబట్టి రాజుగా ఉండకుండా 7 సం॥లు గడ్డి మేస్తూ వచ్చినాడు. కాని తాను ఆ స్దానమునుండి తీసివేయబడలేదు. ఏ స్ధానములోనైతే సామర్ధ్యము పని చేయదో అలాంటి సంస్కృతి కలిగి ఉన్నాడు.

**హేరోదు అగ్రిప్ప :**

ఆ రాజ్యములో తిరుగుచూ ఆర్ధిక విషయాలలో తనపై ఆధారపడవలసినదిగా చెప్పుచూ వచ్చినాడు.ఎందుకంటే వారికి ఇతని ఇష్టంకావాలి. మరయు ఇతనిని వారు మహిమ పరచుచూ ఈవిధంగా చెప్పినారు. ఇది దేవుని స్వరమే గాని మనుష్యుని స్వరము కాదు. ఈ మాటను విన్న హేరోదు నేను సామాన్య మానవున్ని అని దేవునిని మహిమపరచకుండా ఆ మాటను అంగీకరించినాడు. మరియు తాను నిజముగానే దేవున్ని అని చెప్పినాడు. దేవుడు వెంటనే వానిని రోగముతో మొత్తినాడు. కాబట్టి వెంటనే ఆ స్ధలములోనే చనిపోయినాడు (అపో. 12:20-23). ఈవిషయం ఆ ప్రాంతమంతా త్వరగా ప్రాకింది.)

**పోత్సాహము మరియు అభినందనలు :**

ఒక వ్యక్తి యొక్క పని అనేక విధాలుగా చేయవచ్చు. ఆ వ్యక్తిని ఆటంకపరచకుండా పనిచేసుకోనివ్వాలి అంటే, అతనిపై నమ్మకముంచటమే. నీవు అతనికి ఏమి చేయాలి. ఎలాచేయాలో చెప్పినట్లయితే మంచిగా చేయుటకు అతనిని నమ్మనట్లు అవుతుంది. విమర్శించుటకంటే మంచి విధానములో ప్రోత్సహించుట చాలా ప్రభావితం చూపుతుంది. విమర్శించుట చేత చాలా మంది నిరుత్సాహపడుచున్నారు. ప్రజలు విమర్శింపబడుచున్నప్పుడు వెనుకంజ వేస్తుంటారు. వారి ప్రవర్తనును సరిచేయుటకు బదులు తీర్పు తీర్చుచుంటారు.

కొంతమంది నాయకత్వమును గూర్చి వ్రాయువారు. ఈవిధంగా వ్రాస్తుంటారు. ఒక వ్యక్తి ఎన్నో తప్పులు చేస్తూ కొన్నిటిని తప్పు చేస్తున్నట్లయితే. అతనిని మంచి విధానములో ఎదిగింపచేయు మార్గం ఏమంటే. తాను చేసిన మంచిపనులను ఎక్కువగా చెప్పుట చేసిన తప్పులను గూర్చి మాట్లాడకుండా ఉండుట. అతని ప్రదర్శన చేసిన పనులకు ఘనపరచవలసిన అవసరం లేదు. మంచి ప్రయత్నముతో చేయు ఈ పనియైన ఆ మంచి దిశను బట్టి ఏసమయములోనైనా పొగడ్తలు రాకవచ్చు. ఫలితం వచ్చునట్లు అతను కొన్ని తప్పులు చేసినా ఎక్కువగా మంచివి చేస్తుంటాడు.

ఎక్కువ మంది నాయకులు ప్రజలు చేయు తప్పులపై దృష్టి ఉంచి పెద్ద తప్పులు చేస్తుంటారు. వారు ప్రజలు చేయు మంచి పనిని గుర్తించరు. అవి సమస్యను కలిగించేవి కావు. వారు సమస్యలవిషయమై వెతుకుతుంటారు. తనను వెంబడించువారు తాము సాదించినవి పట్టించుకోడు అని అనుకుంటుంటారు.

(అపోస్తులుడైన పౌలు కొరింథీ సంఘస్తులకు వారి తప్పులను సరిచేస్తూ వ్రాస్తున్నాడు. ప్రాముఖ్యంగా ఆత్మీయ వరాలను వాడుకునే విషయములో. అయితే తాను ఈ పత్రికను ఏవిధంగా ప్రారంబించాడో చూడండి (కొరిం. 1:4-7). వారు అనేకమైన వరాలు పొందుకొని ఉన్నారని మొదటిలో వారిని అభినందిస్తూ. ఆతరువాత వారు ఆత్మీయ వరాలను తప్పుగా ఉపయోగించుటను గూర్చి అయన ఏవిధంగా కోపంచేస్తున్నాడో చూడండి. వారు తిరిగి మరలా మా కృపావరాలను తాను పట్టించుకోడా అనే మాట వారి నోటినుండి వస్తుందా? వారు ఆత్మీయకంగా మంచి అనుభవమును కలిగి ఉన్నారని వారిని పొగడలేదా? తాను వారి తప్పులు ఎత్తి చెప్పుటకు ముందు. వారి ఆత్మీయబలమును గూర్చి చెప్పలేదా?)

సాధ్యమైయ్యే మాదిరి: ప్రకటన గ్రంథములో (2-3) అసియాలోని 7 సంఘాలను గూర్చి చూడండి. ప్రతీ పత్రిక ఏవిదంగా ప్రారంభమైంది?

వివిధ రకాలుగా మన అభినందనలు తెలుపవచ్చు.

బౌచార్డ్ మరియు బౌల్స్ ప్రకారముగా విధానాలన్నియూ మంచిగానే ఉంటాయి. కాని రెండవ విదానము చాలా ప్రభావవంతముగా ఉంటుంది.

**1) ప్రణాళిక కలిగి ఉండటమా లేక అప్పటికప్పుడు చేయటము :**

ఉదాహరణకు ప్రణాళికతో ఉన్న సమూహముకు వారు పొందుకొను అనుమతి పత్రము ఉంటుంది. అనుకోకుండా చేయు వాటికి అనుకోని విధముగా బహుమానాలు ఉంటాయి.

**2) బృందముగా లేక వ్యక్తిగతముగా :**

బృందము వాటి విజయముకు ఘనత తీసుకువస్తుంది. వ్యక్తిగతముగా ఉన్నవారు ఘనపరచబడతారు లేక ప్రత్యేకమైన బహుమానమును పొందుకుంటారు.

**3) సాధారణ మైనది లేక ప్రత్యేకమైనది :**

సాధారణ సమూహపు మాదిరి ఏదనగా ఎప్పుడైతే ఒక వ్యక్తి తాను చేసిన పనియొక్క సమయమును బట్టి ఘనపరచబడతాడు. ఒక వినియోగదారునికి ప్రత్యేకమైనది చేసినప్పుడు ప్రత్యేకమైన అభినందన ఉంటుంది.

**4) అచారసంబంధమైనది. లేక ప్రత్యేకమైనది :**

బోనస్ ఇచ్చుట గాని అనుమతి పత్రము గాని. కొన్ని స్థలాలలో ఇవ్వటము జరుగుతుంది. ఇచ్చే బహుమానము ఒకరి అవసరత తీర్చుచున్నట్లయితే. దానిపట్ల చూపే ఆసక్తి వేరుగా ఉంటుంది.

ఒక వ్యక్తి సరీగా ప్రవర్తించకుండా మంచిగా చేయాలని ఆశగా ఉన్నప్పుడు. నీవు పూర్ణముగా అభినందించలేవు. కాని నీవు ప్రోత్సహిస్తావు. నీ అభినందన తాను భవిషత్తులో మంచిగా చేయగలడనే భావన. నమ్మకమును కనపరుస్తావు.

**? ఏ విధమైన ప్రదర్శనకు స్పందనను నీవు స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నావు.? ఇతరులకు నీకు ఏ విధానాన్ని వాడుతావు?**

**యోసేపు :**

యోసేపు తన సొంత సహోదరుల చేత అమ్మివేయబడినాడు. తాను తనపై వచ్చిన తప్పుడు నేరారోపణను బట్టి జైలు శిక్ష అనుభవిచవలసి వచ్చినది.

యోసేపు తనలో ఉన్న చేదు తనపై విజయము పొందుటకు అనుమతి నివ్వలేదు. తాను సహాయము లేకున్నా సేవచేయుటద్వారానే రాజుగా మారినాడు. తనను కాపాడిన

వ్యక్తి యొక్క ఆస్తిని చూసుకున్నాడు. (జాగ్రత్తగా కాపాడినాడు.). (ఆది. 39:4) ఆ తరువాత తాను ఆ చెరసాలపై అదికారిగా మారినాడు. దేవుడు యోసేపు యొక్క పరిస్దితిని మార్చినాడు. తాను ఐగుప్తులోనే గొప్ప స్దాయికి చేరుకున్నాడు. ఎప్పుడైతే యోసేపు సహోదరులు వచ్చినారో. వారిని క్షమించినాడు. ఎందుకంటే దేవుడు తన జీవితాన్ని తన స్వాదీనములో ఉంచుకున్నాడని గ్రహించినాడు (ఆది . 50-20). ఐగుప్తును. ఇతర దేశములను. మరియు కరువు నుండి తన కుటుంబమును కాపాడుటకు దేవుడు యోసేపును వాడుకున్నాడు.

అనేకమంది మంచిగా పనిచేయు నాయకులు తమకు జరిగిన అన్యాయమును బట్టి ఎంతో నిరుత్సాహము. చెందినారు. చేదును అనుభవాలను పొందుకున్నారు. ప్రజలు వారి మంచి అవకాశాన్ని తిరస్కరించినారు కాబట్టి వారికి మంచి స్దానము దొరకదని వారు నిశ్చయించుకున్నారు. యోసేపుకు తెలుసు దేవుడు తన జీవితాన్ని తన స్వాదీనములోనే ఉంచుకున్నాడు అని.

**విమర్శ మరియు సరిచేయుట :**

అనేకులు విమర్శను ఎదుర్కొనుట ద్వారా స్పందిస్తుంటారు అని గుర్తుంచుకోవాలి. విమర్శ అనేది తమ సొంత వ్యక్తిగత విలువను తీసివేస్తుందని వారికి తెలుసు. ఒకరు తమను విమర్శించినప్పుడు. వెంటనే తమ్మును తాము నీతిమంతులమని తీర్చుకొనుటకు స్పందిస్తారు.

ఒక పాత సామెత ఈ విధంగా ఉన్నది. నీ దగ్గర సుత్తె మాత్రమే ఉన్నట్లయితే. నీవు ప్రతీ సమస్యను మేకు లాగే చూస్తావు. కొంత మంది విమర్శను సుత్తె లాగే ఉపయోగిస్తారు. కాబట్టి కొంతమంది సమస్యలను సుత్తెలాగ ఉపయోగిస్తూ వాటికి పరిష్కారము చేయాలని అనుకుంటారు.

నాయకుడు తన ప్రజలతో నమ్మకముతో కూడిన మంచి సంబందమను అభివృద్దిపరచుకుంటూ ఉండవలెను అప్పుడే వారు తమకు నాయకుడు సహాయము చేస్తాడని అనుకుంటారు.

నాయకుడు ప్రజలను విమర్శించుటకు ముందు. వారిలో ఉన్న సామర్ధ్యము విషయమై వారిని మెచ్చుకొనవలెను. వారు మంచిగా పనిచేస్తారని గ్రహించవలెను. ఒక వ్యక్తి తప్పక మంచిగా పని చేయగలడని విశ్వాసము కనపరచవలెను. వ్యక్తితో నీ సంబందము యొక్క విలువను నిశ్చయించుకొనవలెను.

తనను గూర్చి నీవు ఏమి అనుకుంటున్నావో చూడాలను కుంటాడు. ఎప్పుడైతే నీవు సరిచేయుచున్నావో. తాను గుర్తులకోసం చూస్తుంటాడు. నీవు తనతో చర్చించిన దానికన్నా

నీవు అతనిని గూర్చి నీవు ఏమి అనుకొనుచున్నావో అదే ఎక్కువ ప్రభావము చూపుతుంది అని అనుకుంటారు.

తప్పుడు పనులు ఎంతగా ప్రభావమును చూపుతాయో దోషారోపణ చేయకుండా సాద్యమైనంత వరకు వివరించాలి. వీలైతే ఆ తప్పు నాయకుని మీదే వేసుకోవాలి. ఎల్లప్పుడు విశ్వాసమును మరియు మంచిని కోరుకుంటుండాలి.

**? పైన తెలిపిన విధానమును ఆధారము చేసుకొని నీవు ఒక వ్యక్తిని ఎలా సరిచేస్తావో ఉదాహరణ రూపములో చూపించు.**

తప్పుడు ప్రవర్తనను సంభాషణ ద్వారా సరిచేయుచున్నప్పుడు. అనేక తప్పులు చూపించుటకు బదులు ఒక సమస్యనే చూపించుటకు ప్రయత్నించు. అయిననూ వారితో అనేక విషయాలలో పొరపాట్లు ఉన్నప్పటికి. చివరికి వారు తమకు విలువలేదు అనే నిర్ణయానికి వస్తారు.

ఎప్పుడూ విషయాన్ని నిర్ణయించేయకూడదు. ఎప్పుడుకూడా ఇక సరికాదు. వల్లకారు. ఎప్పటికి అనే పదాలు ఒకరి తప్పులు గూర్చి మాట్లాడుతున్నప్పుడు చెప్పకూడదు. అవసరమైనంత వరకు మాత్రమే తప్ప అనవసరమైన మాటలు ఎక్కువగా చెప్పకూడదు. ఎప్పుడైతే ఒక వ్యక్తి సమస్యను చర్చిస్తున్నప్పుడు.( నీ పైన ఉన్న నాయకుడితో సహా) ఈ ప్రశ్నలను పరిగణలోనికి తీసుకొవాలి. తన జీవితంలో అతను ఎక్కడ ఉన్నాడు. తన పరిస్థితులను గూర్చి తాను ఏమనుకుంటున్నాడు. మరియు నిజంగా తనకు ఏమి కావాలనుకుంటున్నాడు.?

బృందము ఉద్దేశపూర్వకంగా తన తప్పులనుండి. ఓటమినుండి నేర్చుకోవలెను. తప్పులను గూర్చి అలోచించు. ఒకరిని దోషారోపణ చేయుటకు కాదు. దానినుండి నేర్చుకోటానికి. ఆ తరువాత ఆ తప్పును మనస్సులో ఉంచుకొని ఎలాంటి పనికి అనగా పాయింట్లు తగించుట లాంటి పనులు చేయకూడదు.

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను. మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

***5 ప్రకటనల సారాంశము :***

1) నాయకుడు తాను నడిపించుచున్న ప్రజల పనిని జాగ్రత్తగా చూస్తూ సరిచేస్తూ ఉండగలగాలి.

2) ఎప్పుడైతే నాయకుడు మంచి ఫలితములను ఇచ్చే మంచి నిర్ణయములను చేస్తాడో.

నాయకుని పట్ల విశ్వాసము బోర్డుకి కలుగుతుంది.

3)ప్రజల అమోదమును పొందిన దానిని బట్టి నిరీక్షణ ద్వారా ప్రోత్సహించబడినారు.

4) విమర్శన కన్నా మంచిగా ప్రోత్సహించటం ఎంతో ప్రాముఖ్యము.

5) బృందము ఉద్దేశపూర్వకముగా వారి తప్పులనుండి. మరియు ఓటమి నుండి నేర్చుకోవలసిన అవసరం ఉన్నది

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

## పాఠము - 16

# ప్రజలు మాట్లాడుకొనుట

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్థుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్థమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్థులకు ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**సంభాషణ యొక్క శక్తి :**

సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్లెములలలో నుంచబడిన బంగారు పండ్లవంటిది. (సామె.25:11). నిజంగా సరియైన స్థలములో సరియైన మాట మాట్లాడవలెను. మరియు మంచిగా చెప్పుట ఒక కళ. మంచిగా సంబాషించే నైపుణ్యతను అభివృద్ధి చేసుకొనవచ్చును.

నీ సంభాషణ యొక్క జ్ఞానమును బట్టి. నమ్మకమును బట్టి. మరియు సామర్థ్యమును బట్టి ప్రజలు నిన్ను ప్రజలు ఇష్టపడతారు.

పరిచర్యలో నీ యొక్క ప్రభావము నీవు ఇతరులను ప్రభావితం చేయుటపై ఆధారపడి ఉంటుంది. ఎక్కువ పరిచర్య సంభాషణ చేయుటలో సంకుచితముగా ఉంటుంది. బోదించుట, నేర్పించుట, కౌన్సిలింగ్ ఇవ్వటం మరియు ప్రోత్సహించుట అనేవి సంభాషణ ద్వారానే జరుగుతాయి.

ఎక్కువ మంది సేవకులు మంచిగా మాట్లాడువారు. ఒక వ్యక్తి మంచిగా సంభాషించువాడైతే అతను మంచి ప్రభావము చూపు నాయకుడుగా ఉంటాడు.

ఒక పాత సామెత ఈవిధంగా ఉన్నది. కలము మాటకన్నా గొప్పది.

**? దీని అర్థం ఏమి అనుకుంటున్నావు?**

శరీరముతో ఉన్న శక్తి కన్నా సంభాషణతో కూడిన మంచి ఆలోచన ఎంతో ప్రభావాన్ని చూపేదిగా ఉంటుంది. ఆయుధము కొంత మందిని పనిచేయుటకు బలవంతము చేయుచున్నది. కాని ఆలోచన వారి హృదయములను మరియు మనస్సులను గెలుచుకుంటుంది.

కాబట్టే కొన్ని ప్రభుత్వాలు మాట్లాడుకొనుటను పరిమితి చేసింది.

*విద్యార్ధి యాకోబు.3: 1-8 వరకు చదువవలెను ఈ వాక్యభాగములో చెప్పబడిని సంభాషణ గూర్చి చర్చించుకొనవలెను.*

యాకోబు పత్రికలో వ్రాయబడిన వాక్యభాగములో మాట్లాడే నాలుక యొక్క హానిని గురించి వ్రాయబడింది.

సంభాషణ లో ఉన్న శక్తి అది మంచిదిగా ఉండవచ్చు లేక హాని కలిగించేదిగా కూడా ఉండవచ్చు.

మానవుని సంభాషణను దేవుడు ఎన్నుకున్నాడు. ఆత్మ చేత బలపరచబడుట అనగా రక్షణా ప్రణాళికను సంపూర్తి చేయుట అని అర్ధం.

సంభాషణ యొక్క శక్తిని బట్టి. ఒక మాట్లాడేవాడుగా ఒక క్రైస్తవుడు ఎల్లప్పుడు జాగ్రత్తగా వాడుకోవాలి. క్రైస్తవ నైతికతను అనుకరిచాలి. ఎల్లప్పుడు సత్యము వైపే ఉండాలి. నీవు నమ్మని వాటి జోలికి పోవద్దు. సత్యము కాని విషయములను మాట్లాడుట ద్వారా ప్రజలను నీ స్వాదీనములో ఉంచుకోవాలని ప్రయత్నించకు. వారికి ప్రాముఖ్యమైన వాటినే వారితో మాట్లాడవలెను.

**స్నేహ భావం :**

నీవు మాట్లాడే విధానాన్ని బట్టే ప్రజలతో నీ సంబందం ఉంటుంది. నాయకుని వ్యక్తిగత సంభాషణ చాలా ప్రాముఖ్యము. నాయకుడు తమ్మును గౌరవించి అభినందిస్తాడుని ప్రజలు తెలుసుకోవాలి. తన ప్రవర్తన ద్వారా ప్రజలకు విలువ ఇస్తున్నట్లు వారు తెలుసుకోవాలి.

ప్రజలు అభినందించునట్లు మాట్లాడుట నేర్చుకోవాలి. కొంత మంది తమ సంస్కృతికి సంబందం లేనట్లు మాట్లాడుతుంటారు. కాని నీవు మాత్రం స్నేహ భావంతో మంచి ప్రవర్తన కలిగి ఉండునట్లు నిన్ను నీవే శిక్షణ నిచ్చుకోవాలి.

ప్రజలను నీవు గౌరవిస్తున్నావని అర్ధమగునట్లు ప్రజలతో స్నేహ పూరితమైన ప్రవర్తనను కలిగిఉండాలి. దానిని వారు గుర్తించ గలగాలి. అలా లేకపోతే నీ ప్రవర్తన నీ హృదయాన్ని అనుసరించి లేదని అర్ధం.

నీవు ఎవరికైనా శుభము చెప్పినప్పుడు నీకు ఇష్టము లేకపోయినా. లేక కరచాలనము చేయునప్పుడు. ప్రక్కకు చూసినా. నీవు వారిని గౌరవించుటలేదని వారికి అర్థమౌతుంది. నీవు నాయకుడవైతే. వేరే వారు నీతో మాట్లాడుట మంచి అవకాశముగా భావిస్తారు.

వారికి విలువ ఇస్తున్నామనే భావన వారిపై మనము ఇష్టం చూపుట ద్వారా . మరియు దృష్టినిలుపుట ద్వారా కలిగించాలి.

అందరితో అలా ఉండుటకు నీకు సమయము లేదని నీవు అనుకొనవచ్చు. కనీసం ఒక సెకెను  ఒక వ్యక్తిపై దృష్టి నిలుపుట అది ఎంతో విలువైనది.

తరగతి పని: *క్లాసులో ఉన్న విద్యార్ధులు ఒకరినొకరు స్నేహపూర్వకమైన గ్రీటింగ్స్ తెలుపుకొనుటను అభ్యాసము చేయాలి. నీవు ఈ సంస్కృతిని కలిగి లేనట్లయితే  మంచి కరచాలమును ఇవ్వండి. ఎదుటి వ్యక్తి కళ్ళలోకి చూస్తూ నీ స్వరములో స్నేహభావమును ఉంచుకొని. నవ్వవలెను. ఒక వ్యక్తి కూర్చొని ఉన్నప్పుడు మరియొక వ్యక్తి లేచి నిలబడి గ్రీటింగ్స్ చెప్పవలెను. దీనిని అందరూ అబ్యాసము చేయవలెను.*

**బహిరంగముగా మాట్లాడుటకు భయమును జయించుట :**

బహిరంగముగా మాట్లాడుటకు అనేక మంది భయపడుచూ ఉంటారు.

**? ఎందుకు అనేకమంది బహిరంగముగా మాట్లాడుతారు?**

బహిరంగముగా మాట్లాడుటకు ప్రజలు భయపడతారు ఎందుకంటే! 1) ఏమి చెప్పాలో వారికి తెలియదు. 2) మంచిగా చెప్పుటకు వారి అలోచలు కలిగి ఉండరు. 3) ప్రజలు వారి మాటలకు విలువనిస్తారో లేదో అన్న నమ్మకం వారికి ఉండదు.

భయమునకు మొదటి కారణమైన వాటిని ఆసక్తి చేత తొలగించవలెను. వర్తమానికుడు సంభాషించుటకు వర్తమానము తప్పక ఉండవలెను. నిన్ను ఎవరైనా బోదించమనిన లేక ఉపదేశించమనిన. నీవు సంభాషిచుటకు ప్రాముఖ్యమైనది నీవు పొందుకొనువరకు నీవు తప్పకుండా దేవుని సన్నిదిలో దేవుని ప్రేరేపణ కొరకు ప్రార్ధించవలెను.

భయమునకు రెండవ కారణమును సిద్ధపాటుచేత తొలగించుము. నీ ఆలోచనను ఏవిదంగా ఇతరులను చెపుతావో సమయము తీసుకొని ఆలోచించు. ఏవిదంగా ముగిస్తావో కూడా ప్రణాళిక కలిగిఉండు. చివరకు నీవు చెప్పే మాటలు నీవు కొరుకున్న  స్పందన వారిలో  కలిగించేదిగా  చూసుకొనవలెను.

భయమునకు మూడవ కారణమును విజయము యొక్క అనుభవము ద్వారా తీసివేయవలెను. నీవు మాట్లాడి మంచి స్పందన లబించిన తరువాత. నీవు భవిషత్తు కొరకు

నమ్మకమును కలిగి ఉంటావు.

(కొన్ని మిషనరీ కుటుంబాలు కలసి ఒక పెద్ద సువార్త సభలకు వెళుతున్నాయి. అధ్యక్షుడు వారిలో ఇద్దరు తండ్రులను ఈ విధంగా అడిగినాడు. వారు సిద్ధపడితే వారి కుమారులలో ఒకరు మిషనరీ జీవితంగూర్చి మాట్లాడతాడు అని చెప్పినాడు. ఒక తండ్రి తన 10 సం॥లు కుమారున్ని సిద్ధపరుస్తూ తనకు గుర్తుకు ఉన్న కొన్ని తమ జీవిత సన్నివేశాలను చెప్పమని చెప్పినాడు. వారు కలసి సిద్ధపడినారు. ఏమి చెప్పాలో గుర్తుండుటకు ఒక కార్డుమీదు కొన్నిపాయింట్లు వ్రాసి ఇచ్చినాడు. ఎప్పుడైతే తాను సమూహము ముందు నిలబడినాడో తాను దృఢవిశ్వాసముతో మాట్లాడినాడు. సమూహమంతయూ అతని మాటలకు ఎంతో సంతోషించింది. మరియొక తండ్రి తన కుమారునితో పాటు ఎలాంటి సిద్ధపాటు కలిగి లేదు. ఎప్పుడైతే సమూహము ముందు నిలచినాడో భయముతో వణికిపోయినాడు. ఏమిచెప్పాలో చాలా కష్టపడినాడు. తన ప్రదర్శనకు తానే సిగ్గుపడినాడు.)

**మాట్లాడే అంశమును ఎన్నుకొనుట :**

అంశమనేది ఆ సభకు సరిపోయేదిగా ఉండాలి. నిన్ను నీవే అడుగవలెను. నా ప్రసంగము నుండి వారు ఏమి కోరుకుంటున్నారు?

నీవు మాట్లాడే అంశము చాలా విలువైనదిగా ఉండాలి. నిన్ను నీవే అడుగుము. వారు దీనిని ఎందుకు వినాలి? ఈ ప్రసంగము వారికి ఏవిధంగా ఉపయోగపడుతుంది.

నీవు ఆ అంశముతో మంచి సంబందం కలిగి ఉండాలి. నిన్ను నీవే అడుగు. వారు నేను చెప్పిన దానిని ఎందుకు వినాలి? ఈ విధంగా నిన్ను నీవే అడుగుము. నీవు కొంచెం తెలిసిన ఈ అంశమును గూర్చి నీవు మాట్లాడటం అవసరమా? దీనిని గూర్చి నీవు త్వరగా తెలుసుకోవాలంటే. ఈ అంశమును గూర్చి ఎక్కువగా తెలిసిన వానిని అడుగుట చాలా మంచిది.

ఈ అంశము వినువారికి ఇష్టమైనదిగాను. మరియు అనుభవము ఉన్నదిగాను ఉ ండవలెను. వారు ఎందుకు పటించుకోవాలో నిన్ను నీవే అడుగుము. నేను వారిని ఎలా అర్థంచేయించగలను?

**ప్రసంగము ఆసక్తిగా ఉండునట్లు చేయుట :**

సమస్యను సృష్టించేవి ప్రజలను దృష్టి మళ్లిస్తాయి. కాని కొంతమంది వినువారు నీకు వ్యతిరేకము కావచ్చు. నీవు ఒప్పింపబడినట్లయితే ఆ అంశమును గూర్చి మాట్లాడు. కాని ప్రజలు నీవైపు తిరుగుటకు మాత్రం మాట్లాడకు.

నీకు క్రొత్తగా ఉన్న విమర్శనాత్మక విషయములను గూర్చి జాగ్రత్తగా ఉండవలెను. నూతనమైన ఆలోచనలు సరిచేయుటకు సమయము సహాయము చేస్తుంది.

నీ అనుభవములో ఉన్న కథలు మరియు నీవు నేర్చుకొనిన పాఠములు చాలా ఆసక్తిగా ఉంటాయి.కాని నీ గురించి నీవే మాట్లాడుకొనునట్లు ఎక్కువగా మాట్లాడకు. మంచిగా సిద్దపడుదామంటే తరచుగా పూర్తి బిజిగా స్దితి వస్తుంది. అప్పుడు అతని అనుభవములు మరియు తెలివి ప్రజలను ఆకర్షిస్తుంది.

ప్రసంగీకుడు ఎల్లప్పుడు లేఖనములను పరిశోదించుచూ అన్ని వేళలా బోదించుటకు వర్తమానములు కలిగి ఉండవలెను.

ప్రసంగీకుడు వినువారి దృష్టిని తరచుగా తన వైపు మళ్ళునట్లు చేసుకోవాలి. వారు వినుచున్నారని ఊహించుకోవద్దు.

వినువారు ప్రసంగీకుని వైపు మాత్రమే చూచుచుండుటయే వారు వినుచున్నారని అనుటకు నిదర్శనము. మరియు వారు మాటలకు తగిన విధముగా వారి హావభావాలను తెలుపుతుంటారు. మాటల ద్వారా. తలల ద్వారా స్పందిస్తూ సూటిగా చూస్తుంటారు. అటంకములను పట్టించుకోకుండా ప్రసంగీకుని భావాలకు స్పందిచాలి. నీవు ఎప్పుడైతే ఈ గుర్తులను చూస్తావో అప్పుడు వారు వినుచున్నారని అర్థం.

నీ ప్రసంగమంతటిలో వినువారి ఏకాగ్రత నీపై ఉండుటకు కొన్ని సార్లు కొన్ని ట్రిక్స్ వాడవలెను. ఉదాహరణలనేవి ప్రస్తుత ట్రిక్స్. ఆ ఉదాహరణలు బైబిల్ లోనివి కావచ్చు. చారిత్రికముగా ఉండవచ్చు. ఇవన్నీ ఆసక్తి కరముగా ఉండునట్లు చూచుకొనవలెను. మరియు కొన్ని సామెతలు కూడా చెప్పవచ్చు. జీవితంలో వచ్చే సమస్యలు. చారిత్రిక పరిస్దితులు. ప్రస్తుత పరిస్దితులు. మరియు దేశ పరిస్దితులు. లేక వ్యక్తిగత అనుభవములు.

*సాధ్యమైన మాదిరి: విద్యార్ది ఈ మధ్యనే చెప్పిన ప్రసంగమును తీసుకోవాలి. తాను దానిని పైన చెప్పిన వాటిలోనుండి ఉదాహరణగా ఉపయోగించినది. ఆ తరువాత విద్యార్థుల బృందము తాను చెప్పిన దానికి ఇంకా ఏమైనా కలుపవచ్చా అని చర్చించుకోవలెను. సమయము సరిపోయినంత ఉన్నట్లయితే. ఒక్కో విధానమున పరిశీలించి. వారికి ఇంకా ఏవిధంగా పైన చెప్పిన ఉదాహరణలద్వారా చెప్పవచ్చో విధ్యార్థులకు ఉపదేశించవలెను.*

ప్రాముఖ్యమైన విషయమును చెప్పుటకు ముందు. వారు వింటున్నారా లేదా నిర్ధారించుకోవాలి. వారి ఏకాగ్రతను కలిగి ఉండుటకు ఏదో ఒకటి చేయవలెను.

తాత్కాలికమైన ఆటంకం కలిగినప్పుడు ఏ విషయమును చెప్పకూడదు. ఒక వేళ

కొంత ఆటంకము కలిగినప్పుడు. ఆ ఆటంకము ముగిసేవరకు చెప్పినదే మరలా చెప్పవలెను. మరలా తిరిగి ఏకాగ్రతలోనికి తీసుకురావలెను.

(ఒలీవర్ ప్రసంగిస్తున్నప్పుడు. ఒక చిన్న బేబి తన తల్లిని పిలచుకుంటూ సంఘములో గుండా నడచుకుంటూ పోతుంది. సంఘములోని అనేకమంది ఆ పాపనే చూస్తున్నారు. ఆ చిన్న బేబి తన తల్లిని చేరు వరకు ఒలీవర్ తాను చెప్పినది మరలా చెపుతూనే ఉన్నాడు. అప్పుడు మరలా తన స్వరమునెత్తి ప్రజల ఏకాగ్రతను కలిగించుటకు మాట్లాడ సాగెను.)

**ప్రసంగమును ముగించుట :**

1) తిరిగి పిలుచు ప్రకటనలను సిద్దము చేసుకొనుము.

2) నీవు వారిని ఏమి గుర్తు పెట్టుకోవాలి అనుకొంటున్నావో వాటిని మరలా తిరిగి చెప్పుము.

3) సంక్షిప్త ముగింపు కలిగి ఉండుము.

4) నీ ప్రసంగములో నీవు చెప్పిన తప్పులకు క్షమాపణ కోరకుము.

5) వారి భావాలను సవాలుచేస్తూ ప్రసంగమును ముగింపుము.

**కన్నులతో సంబందం కలిగి ఉండుట :**

ప్రసంగీకుడు అన్ని భాగాలలో ఉన్న ప్రేక్షకులను గమనిస్తూ ఉండాలి. సాధ్యమైనంత వరకు వారిని కన్నులతో సంబందమును కలిగి ఉండాలి.

తయారు చేసుకున్న పాఠ్యభాగములు త్వరగా చదువుటకు వీలు ఉండునట్లు చూసుకోవాలి. దీనిని బట్టి ప్రసంగీకుడు ఎక్కువగా చదువవలసిన అవసరం ఉండదు.నీవు తయారు చేసుకున్న నోట్స్‌ను మంచిగా చదువు కొనినట్లయితే త్వరగా అవసరమైనవి ప్రసంగించవచ్చు.

**స్వరము స్పష్టముగా ఉండవలెను :**

నీవు మాట్లాడే మాట ఖచ్చితంగాను స్పష్టంగాను ఉండవలెను.

కావలసిన చోట కలుపగోలుగా మాట్లాడాలి.

వేగంగా, బలవంతముగా, స్వరము, శబ్దము....

ఇంతకు ముందున్న నాలుగు పదములను చర్చించుకొని కొన్ని ఉదాహరణలను కనుగొనవలెను.

వివిధ రకాలుగా లేకుండా స్వరమును వివిధ భావాలను తెలియజెప్పేదిగా ఉండాలి.

**ప్రేక్షకులతో సంబంధము :**

ప్రసంగము అనేది ప్రజలు ఒక వేళ తిరిగి మాట్లాడకపోయినా వారితో ఉన్న సంభాషణ. నీవు చెప్పే దాని విషయమై వారికి ఒక ఆలోచన ఉంటుంది. ఒక వేళ నీవు చెప్పేటప్పుడే వారు మారవచ్చు.

పెద్ద స్టేజీ, పెద్ద గ్రౌండ్, ఆ ప్రసంగికునికి గౌరవమును తీసుకు వస్తుంది. కాని స్టేజీ నుండి ప్రేక్షకులకు ఉన్న దూరం వారితో సంబంధం కలిగి ఉండుటకు కష్టమౌతుంది. ఒక వేళ సమూహము ఎక్కువగా లేనట్లయితే. స్టేజీ కూడా చిన్నదిగా ఉన్నప్పుడు ప్రజలకు దగ్గరగా ఉండి వారితో సంభాషించుటకు సులువుగా ఉంటుంది.

నీ విధానము అందరి చేత గౌరవపూర్వకముగా అంగీకరింపబడేదిగా ఉండవలెను. ఉదాహరణకు, నీవు మాట్లాడుటకు స్టేజీపై నిలబడినప్పుడు అందరూ వింటారు. కాని నీ విధానము అసాధారణగా ఉన్నట్లయితే నీ వర్తమానము వారు సీరియస్‌గా తీసుకోరు. కొన్ని నీ మాట్లాడే విధానము మరియు దుస్తులు, ప్రవర్తన అంగీకరించేవిగా ఉంటాయి. అందరూ కోరుకొనుదానికి బహుదూరముగా నీవు ఉన్నట్లయితే, వారు నిన్ను సరియైన ప్రసంగీకుడుగా భావించరు. ప్రేక్షకుల ఆలోచనా విధానమును అర్ధం చేసుకోవటానికి ప్రయత్నించాలి. ఏ ఉద్దేశము లేకుండా ప్రజలను తిరస్కరించరాదు. నీవు దేని గురించి అయినా వారికి కోపము వచ్చేవిధంగా ప్రవర్తించినట్లయితే అది నీవు చేయు పనిలో భాగముకాదు. నీవు ఏమి సాధించలేవు.

ఒకే ఒక ప్రసంగములో ప్రజల సమస్యలను. అపార్ధాలను పరిష్కరించుటకు ప్రయత్నించకూడదు.

ఒక ఉదాహరణ : నీవు ఒక బక్కెట్ లోనుండి ఒక సీసాలోకి పాలును పోయుచున్నట్లయితే, నీవు కొంచెము మాత్రమే జాగ్రత్తగా పోయాలి. లేకపోతే నేలమీద పాలు పడిపోతాయి. అదేవిధముగా ఒకేసారి అన్నీ సమస్యలను తీర్చుటకు ప్రయత్నించినట్లయితే వారు తీసుకోలేరు.

**వారు నీమీద జాలిపడు పరిస్థితి వారికి కల్పించకు :**

వ్యక్తిగతముగా నీ ప్రవర్తన ద్వారా గాని, చర్యలద్వారా గాని వారు సిద్ధపడనిదే ఉద్ధేశ పూర్వకముగా మాట్లాడకూడదు. నీ సొంత కారణమును బట్టి కాక పద్ధతులను పాటించాలి.

నీవు సాధించిన వాటి విషయమై గొప్పలు చెప్పుకొనుట మానివేయాలి. నీ వ్యక్తిగత విషయముల గూర్చి జాగ్రత్తగా ఉండుము అవి గొప్పలు చెప్పుకొన్నట్లు ఉండవచ్చు.

**ఒప్పించుట :**

1) ఒప్పించుట లేక మనోభావాల ప్రదర్శన. సమూహములో అధిక భాగము యొక్క ఉద్దేశము

2) నిర్ణయముల ఆడుగులతో వారిని నడిపించుము.

వారి ఉద్ధేశములు మార్చుటకు. వారు మరలా ఆలోచించాలి. నిర్ణయములకు అడుగులు...

ఎ) కష్టములను గూర్చిన జాగ్రత్త

బి) ప్రత్యేకమైన సమస్యను ఎదుర్కొనుట.

సి) సాధ్యమైన పరిష్కారమును పరిగణలోనికి తీసుకొనుట. వాటి అటంకములు.

డి) మంచి పరిష్కారమును నిర్వచించుట

ఇ) పరిష్కారము కొరకు చర్యను తీసుకొనుటకు ప్రణాళికను వేయుట.

3) ముందుగా పరిగణలోకి తీసుకొని ప్రజలను తృప్తిపరచుట.

4) మనోభావముతో ప్రోత్సహించుటకు ముందు కారణము మీద వాదనను కట్టుట.

**స్పష్టత మరియు ఐక్యత :**

మాట్లాడుటలో ఉద్దేశము అర్ధంకావలెను. ఇతరులకు తెలియజేయకుండా కొంత మంది ప్రేక్షకుల పొగడ్తలకోసం ఉద్ధేశపూర్వకముగా మాటలను ఉపయోగించకూడదు.

వర్తమానము సిద్ధపడిన క్రింద ఇవ్వబడిన కొన్ని పాయింట్లు కొన్నిటికి అన్వయింపబడవు.

1) ప్రతీ ప్రకటన వెంటనే అర్ధమగునట్లు చూసుకోవాలి. వినువారు మరలా వాటిని తిరిగి పొందుకోలేరు లేక ప్రసంగ వేగమును ఆపలేరు.

2) ఒక్క ప్రకటనలో అంశము ఉండునట్లు చూసుకొనుము.

3) ఆ ప్రసంగ ఉద్దేశములో లేని వాటిని తీసివేయవలెను.

4) అంశమునకు ప్రతీ ఆలోచనకు సంబందం ఉండునట్లు చూసుకోవాలి.

5) అంశమును ప్రసంగమంతయూ కనపడునట్లు చూసుకోవలెను.

6) పాయింట్లు మంచి క్రమములో ఉండునట్లు చూసుకోవలెను.

7) ప్రసంగించుటకు ముందు ప్రతీ పాయింటును మంచిగా జ్ఞాపకముంచుకోవలెను.

8) పాయింట్ల మద్య సంబందం ఉండునట్లు చూసుకోవలెను.

**వ్రాయుటను అభ్యాసము చేయుట :**

ప్రసంగీకుడు ప్రసంగములను. వ్రాయుటను. ఆర్టికల్స్‌ను వ్రాయుట అభ్యాసము చేయవలెను. ఈ అభ్యాసము స్పష్టంగా సంభాషించు సామర్ధ్యము అభివృద్ధి చెందుతుంది.

ప్రసంగము వ్రాయుట అనేది ప్రసగీకుడు వివరించుటకు అభ్యాసమైతుంది. ఎలా వ్రాయాలో తెలియకపోయినా వ్రాయటం ప్రారంభించినప్పుడు. ఆ ఆలోచనను మాట్లాడుటకు సిద్ధపడలేదని తెలుసుకోలేదు. వ్రాయుటలో ఏవిధంగా వివరించాలో పరిగణలోనికి తీసుకొనుటకు సమయమును తీసుకోవాలి.

వ్రాయునప్పుడు మరింత సమాచారమును అవసరమని తెలుసుకొనుటకు సహాయపడుతుంది. ఇచ్చే ప్రకటన సరియైనదో కాదో తెలియనప్పుడు. తాను పరిశోదించవచ్చు. నీ మాటలు వ్రాసినవే గాని. మాట్లాడినవేగాని పరిగణలోనికి తీసుకోవచ్చు అని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. నీవు చెప్పిన సంగతులు అలాలేనట్లయితే. ఇక ఎన్నటికి ప్రజలు నీవు చెప్పేవాటిపై ఆధారపడరు.

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను. మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

***5 ప్రకటనల సారాంశము :***

1) సంభాషించుటలో నీకున్న సామర్థ్యము నుండి నీ జ్ఞానము. నమ్మకము. మరియు సామర్థ్యము యొక్క ముద్ర ప్రజలు పొందుకుంటారు.

2) ప్రజలు గుర్తించునట్లు స్నేహభావమును. గౌరవమును చూపుము.

3) ప్రసంగీకుడు తన వర్తమానము ముగిసే వరకు ప్రజల ఏకాగ్రతను సంపాదించుకోవాలి.

4) ముద్రవేయించుకొనుటకు వారిని నిర్ణయాల అడుగులగుండా తీసుకెళ్ళవలెను.

5)వ్రాయుట అనేది ప్రసంగీకుడు ఆలోచనలను అభ్యాసము చేయుటకు ఉపయోగపడుతుంది.

*ఎసైన్మెట్ ఎ: ఈ పాఠములోనుండి జీవితమును మార్చు విధానమును ఒక భాగమును వ్రాయుము. అది ఎందుక ప్రాముఖ్యమో వ్రాయవలెను. అది ఏవిధంగా మంచి చేస్తుంది. దానిని తెలుసుకొనుట ద్వారా ఏమి చెడు జరుగుతుంది?*

*ఎసైన్మెట్ బి: నీ వ్యక్తిగత జీవితానికి ఈ పాఠములోని పద్ధతులను నీ జీవితానికి ఏవిధంగా అన్వయించుకుంటావు? ఈ పాఠము ఏవిదంగా నీ లక్ష్యములను మార్చగలదు? నీ ప్రవర్తన మారుటకు నీవు ఏవిధంగా ప్రణాళిక వేసుకుంటావు?*

## పాఠము - 17

## వ్యక్తిగత విషయములు : డబ్బు, సమయము మరియు దుస్తులు

*ఇంతకు ముందు వ్రాసిన ఎసైన్మెంట్ వాక్య భాగాలను విద్యార్ధుల దగ్గరనుండి ఉపాధ్యాయుడు సమకూర్చవలెను. తాను కొన్ని భాగములను చర్చించుకొనుటకు ఎన్నుకొనవచ్చును.*

*తాము గుర్తుపెట్టుకొన్నదానిలోనుండి 5 ప్రకటనల సారాంశమును వ్రాయగలగాలి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్ధులు వ్రాయుటకు కొంత సమయాన్ని కేటాయించవలెను. ఆ తరువాత వ్రాయబడిన ప్రకటనల సారాంశము యొక్క ప్రాముఖ్యత అందరికి అర్ధమగులాగున వాటిని చర్చించుకొనవలెను.*

*ఎప్పుడైతే ? గుర్తు కనపడిందో. తరగతి నాయకుడు తన తరగతి విద్యార్ధులకు ఇవ్వబడిన ప్రశ్నకు జవాబు ఇచ్చునట్లు అవకాశమియ్యవలెను.*

**వ్యక్తిగత విషయము 1 – డబ్బు నిర్వహించుట :**

**లెక్క అప్పజెప్పే నియమము :**

బృందముగా విద్యార్థులు మత్త.25:14–30 ను చదువవలెను.

**? డబ్బు నిర్వహించుటను గూర్చి ఈ వాక్యభాగము ఏమి చెపుతుంది?**

పరిచర్యకు డబ్బు అనేది చాలా అవసరమైన వనరులు. మంచి ఫలితాన్ని ఇచ్చుటకు డబ్బును సర్ధుబాటు చేసుకోవలెను. మనము నిర్వహణ చేసుకొనునట్లు డబ్బును అనుగ్రహిస్తున్న దేవునికి లెక్కఅప్పజెప్పవలసినవారమై ఉన్నాము.

రోడ్డు ప్రక్కన పడిపోయిన వానికి సహాయము చేసిన సమరియుని జ్ఞాపకం చేసుకొనండి. (లూకా. 10:30–35). ఈ ఉదాహరణ యొక్క ముఖ్య ఉద్ధేశము నీవు ఎదుర్కొను ప్రతీ వ్యక్తిని ప్రేమించమని చెపుతుంది. ఏది ఏమైనా నీవు ఆ వాక్యభాగములు చదువుతున్నప్పుడు నీ అలోచనలే వేరే సంగతులు కూడా రావచ్చు. ఈ విషయములు కాదు రచయిత ఆలోచన కలిగి ఉన్నది.

ఈ సమరయుడు గాడిదను కలిగి ఉన్నాడు. తాను ఆ దెబ్బలు తగిలిన వ్యక్తికి సహాయము చేయగలిగే డబ్బును కలిగి ఉన్నాడు. ఒక వేళ ఈ సమరయుడు ఆ దెబ్బలు తగిలిన వ్యక్తికి సహాయము చేయుటకు ముందు డబ్బును వ్యర్ధము చేసినట్లయితే ఏమిటి? .

తాను ఆ వ్యక్తికి సహాయము చేసి ఉండేవాడే కాదు. కొంత మంది ఇబ్బందులలో ఉన్నవారిపై సహాయము చేయు విషయములో ఇలాగు చెపుతుంటారు. ఇది సువార్త చెప్పుటకు అవసరం అని. కాని చాలా మంది తమ వనరులను సర్ధుబాటు చేసుకోకు కాబట్టి వారు అవసరతలో ఉన్న వారి పట్ల స్పందించరు. వారు ఎన్నడు ఇతరులకు సహాయము చేయువారిగా ఉండరు.

డబ్బును కనపడకుండా పోయే వాటికోసం వాడుతూ ఉండవచ్చు. మరియు దేవుని వాక్యముకొరకు మరియు నిత్యత్వము కొరకు వాడువారు ఉండరు. మన అవసరతలకు డబ్బును ఖర్చుపెట్టుకోవటం అవసరం. కాని సాధ్యమైనంతవరకు భవిషత్తు కొరకు ఖర్చు పెట్టుకోవాలి.

చాలా మంది ప్రజలు డబ్బును దాచిపెట్టుకోరు. కారణం వారికి సరిపోయినంత డబ్బు లేదని అనుకుంటారు. కాని ఉన్నకొంచెములోనే ఎల్లప్పుడు దాచుకొనుట నేర్చుకొనినట్లయితే. మెల్లగా అది పెద్ద మొత్తముగా మారుతుంది. ఒక రైతు తాను ఎంత పేదవాడైనా తాను మరలా నాటుటకు తగినన్ని గింజలు దాచిపెట్టవలసినదే. మనకు కలిగి ఉన్న వనరులను దాచిపెట్టుటకు మార్గమును కనిపెట్టుకొనవెను.

**? కొంత డబ్బును దాచిపెట్టుకొనుటకు ఏమేమి మార్గాలు ఉన్నాయి.?**

**విశ్వాసము అను నియమము :**

ఫిలిప్పి సంఘమునకు అపోస్తులుడైన పౌలు ఒక గొప్ప వాగ్ధానము చేసినాడు. వారు పరిచర్యకు సహాయము చేయుటకు ఎంతో త్యాగము చేసినారు. దేవుడు తమ అవసరతలు తీర్చును అనే వాగ్దానము చేసినాడు.(ఫిలిప్పీ. 4:19).

యేసుప్రభువు తన శిష్యులతో చింతతో జీవించవద్దు అనిచెప్పినాడు. కాని దేవుడు వారికి అనుగ్రహిస్తాడు(మత్త.6:25-34). వారికి ఉన్న సాధారణ అవసరతలకు ముందు దేవుని రాజ్యము వారి ఆస్థిగా ఉంటుంది.

విశ్వాసము అనగా మనకు మనము మనపై ఆధారపడు వారికి ఇచ్చుకొనుటకు బాధ్యత తీసుకోకూడదు అనికాదు. మనము ఇచ్చునట్లు తప్పక పనిచేయాలి.

(ఎఫెస్సి. 4:28). ఒక వ్యక్తి తన కుటుంబమునకు కావలసినవి ఇవ్వకపోతే. తాను విశ్వాసికి మాదిరి కానేకాదు.(1తిమో.5:8). పౌలు భక్తుడు తనను తన పరిచర్య బృందమునకు కావలసినవి ఇచ్చుటకు పనిచేయవలసి వచ్చినది. (అపో.20:34).

ఒక వ్యక్తి విగ్రహము వలే కూర్చొని దేవుడే ఇవ్వాలి అని ఎన్నడూ అనుకోకూడదు.

పని చేయుట వలనను లేక విలువైనది ఇచ్చుట ద్వారాను సంపాదించునట్లు మనుష్యులను సృష్టించారు.

విశ్వాసము అనగా మనము దేవుని ఆశీర్వాదము లేనిదే ఎన్నడూ బ్రతకలేము అని గ్రహించుట. మనకు పనిచేయు శక్తి. అవకాశము దేవుని నుండే వస్తాయి. అదే విధంగా మనము కష్టంద్వారా పొందుకోలేనివి దేవుడు అనుగ్రహిస్తుంటాడు. ఎందుకంటే మనము దేవునిపై ఆధారపడుతున్నాము కాబట్టి. మనము దేవుడు మనకు సహాయము చేయులాగున. నడిపించులాగున ప్రార్ధన చేయవలెను. మా అనుదిన ఆహారము నేడు మాకు దయచేయుము.

ఇతరుల పట్ల మనము దారాళముగా ఇచ్చువారము కావాలి. ఎందుకంటే 1) మనకు తెలుసు దేవుడు మనకు అనుగ్రహిస్తున్నాడని. మనకు ఉన్నదాని నుండి మనకు పని దొరకదు. 3) మనము దేవుని ఆశీర్వాదము పొందుకొనుటకు అర్హులము కాము. మరియు 4) మనము ఇచ్చుట ద్వారా దేవునిని ఎంతగా ప్రేమిస్తున్నామో అర్ధమౌతుంది. మనము స్వార్ధపరులముగా ఉండకూడదు. దేవుడు ఎంతో ఉన్నతుడు. దేవుడు మనకు ఇవ్వడు అన్నట్లు మనము పిసినారిగా ఉండుటకు అయన ఇష్టపడడు.

పరిచర్య చేయు నాయకుడు తన సొంత డబ్బునే కాదు పరిచర్య వనరులను కూడా నిర్వహిస్తుంటాడు. దేవుడు తన చిత్తప్రకారముగా పరిచర్యకొరకు దేవుడు డబ్బును అనుగ్రహిస్తుంటాడు. ఏది ఏమైనా తన చిత్తము ఎల్లప్పుడు. మనకు స్పష్టముగా ఉండకపోవచ్చు. కొంత మంది ప్రజలు ఒక ఇనిస్టిట్యూట్ ను నిర్వహించుటలో దృష్టి ఉంచుతారు. కాని వారు దేవుని స్పష్టమైన నడిపింపు పొందుకొనుటకు వేచియుండరు. కొన్ని సార్లు ప్రజలు మంచి పనులు చేయుటకు ప్రయత్నిస్తుంటారు. కాని వారు దేవుడు కోరుకొను మార్గములో వారు చేయరు. ఈ విషయాలలో మనము సరియైన వివేకమును పొందుకోము. కాని ఆర్ధిక లేమి స్థితి దేవుని చిత్తమును స్పష్టముగా తెలుసుకొనునట్లు చేస్తుంది.

**యదార్ధత అను నియమము :**

విశ్వాస నియమము యదార్ధత అను నియమములోనికి మనలను నడిపిస్తుంది.

దేవునికి ఇష్టముకానిది మనము ఎన్నడూ చేయకూడదు. ఎందుకంటే మనము ఆయనకు ఇష్టపూర్వకముగా ఉంటూ ఆయన చేత దీవించబడువారముగా ఉండాలి.

నీవు దేవునిపై ఆధారపడుచూ ఆయనయందు విశ్వాసముంచుచున్నట్లయితే. నీవు యదార్ధత లేకుడా పొందుకొను వాటిని నీవు విసర్జిస్తుంటావు. మనకు అవకాశము వచ్చినప్పుడు. నీవు ఈ ప్రశ్నను పరిగణలోకి తీసుకోవాలి. దేవుడు ఈవిధంగా అనుగ్రహిస్తాడా? ఒక వేళ

దేవుని యందు యదార్ధత లేకుడా

ఉండుట వలన నీవు పొందుకొనినట్లయితే. దేవుడు అనుగ్రహిచు మార్గము ఇది కాదు. ఒక వ్యక్తి తప్పు చేస్తూ పొందుకొనుచున్నట్లయితే తమ అవసరాలనిమిత్తం దేవునిపై అతను ఆధారపడుతున్నట్లు. ఆయన యందు విశ్వాసముంచుచున్నట్లు కాదు.

పరిచర్యలో ఉన్న వ్యక్తి తనది కాని డబ్బును నిర్వహిస్తుంటాడు. తాను తప్పకుండా తన సొంత డబ్బును మరియు పరిచర్య డబ్బును వేరుచేయవలెను.

కొన్ని సంస్కృతులలో ప్రజలు సులువుగా ఈ నియమమును అర్ధంచేసుకోరు. ఏది ఏమైనా పరిచర్యలో కానివ్వండి. మరియు ప్రభుత్వపరంగా కానివ్వండి. ఒక వ్యక్తికి ఆ స్ధానము ఇవ్వాలంటే తాను వేరు చేయగలడు అన్న నమ్మకం కలిగితేనేగాని ఆ వ్యక్తికి ఆ అధికార స్ధానం ఇవ్వరు.

ఒక వ్యక్తి ఇనిస్టిట్యూట్ డబ్బును తన సొంత అవసరాలకు వాడుకుంటే అతను పోగొట్టుకున్నాడు (1కొరి. 4:2).

ఇనిస్ట్యూట్ డబ్బుతో సరియైన లెక్కను కలిగిఉండుటలో జాగ్రత్త నిర్వహించవలెను. తాను ఒక్కడే పరిచర్య డబ్బును సేకరించి నిర్వహించకూడదు. ఖర్చుచేయు విషయములోను. మరియు లెక్కలు వ్రాయు విషయములలోను. కొంతమంది కూడా కలసి చేయవలెను.

**పరిచర్య కొరకైన సహాయము యొక్క నియమము :**

పరిచర్య ఆర్ధికంగా సహాయము చేయబడాలి అన్నట్లు నియమించినాడు. ఏది ఏమైనా పరిచర్య నాయకుడు ఎక్కడైతే పరిచర్యకు పూర్తి స్ధాయిలో సహాయము రావటంలేదో అక్కడ ఉండాలి.

క్రైస్తవ నాయకుడిగా తాను నాయకుని స్ధానము పొందుకొనుటకు. మరియు తాను తన సామర్ధ్యము కొలది తన ప్రయత్నం చేస్తాడు అనే దానికి డబ్బు కారణం డబ్బు కారణం కాకూడదు. నాయకత్వమునకు కారణం దేవునికి లోబడుటయే కారణం కావలెను. మరయు దేవునిని సంతోషపెట్టు కోరిక కలిగి ఉండాలి. మరియు ప్రజలకు సేవచేయాలి అనే ప్రేమను కలిగిఉండాలి (1పేతు. 5:2. 1కొరిం. 9:16. యోహా. 21:15-17).

ఎప్పుడైతే యేసుప్రభువు పరిచర్యకు తన శిష్యులను పంపించినాడో. వారికి ఈవిధంగా చెప్పినాడు. నీవు ఉచితముగా పొందుకున్నావు కాబట్టి నీవు కూడా ఉచితముగా ఇవ్వవలెను (మత్త. 10:8). పరిచర్యకు ఖరీదు కట్టుట తప్పు.

పరిశుద్ధ గ్రంధములో ఆత్మీయ వరాలను డబ్బు ఇచ్చి కొనుక్కొనే వానికి బలముగా

హెచ్చరిక చేసిన విషయము మనకందరికి తెలుసు (అపో. 8:18-23).

ఇతర పనులవలె పరిచర్య డబ్బును ఇవ్వదు. ఎందుకనగా సేవకు ఏ వస్తువును అమ్మునట్లు ఇది ఇవ్వదు. ప్రజలు ఇతర పనులలోనుండి వారు నిర్ణయించినది మాత్రమే పరిచర్య కొరకు సహాయము చేస్తారు.

పరిచర్య నాయకుడు పరిచర్య యొక్క విలువను తెలుపుట వలన మాత్రమే పరిచర్యకు సహాయము చేయునట్లు ప్రోత్సహించగలడు. మరియు దానికి కట్టుబడి ఉంటాడు. సాధారణంగా పరిచర్య మొదలు పెట్టకముందు ఎవరూ సహాయము కోసం ఎదురు చూడరు. తన పరిచర్యను గూర్చి రిపోర్టు ప్రతీసారి ఇస్తూ ఉండాలి. వాస్తవికంగా . యదార్ధంగా ఉండాలి. ఎక్కువ మంది ప్రజలు పరిచర్యకు సహాయము చేస్తూ ఉంటారు. ఎందుకంటే వారు పరిచర్య యొక్క విలువను తెలుసుకున్నారు కాబట్టి. పరిచర్య నాయకుడు తన అవసరతలను చెప్పి డబ్బును స్వీకరించు పనిచయకూడదు. కాని పరిచర్య ఫలితములను. మరియు పరిచర్య దర్శనమును వివరించుట ద్వారా డబ్బును స్వీకరించవలెను. తాను పరిచర్య చేయుచున్న ప్రజలతో మంచి సంబందం కలిగిఉండుటవలన తన సమర్పణ మరియు వారిని ఏవిదంగా అభినందిస్తున్నాడో తెలుస్తుంది.

కొంతమంది పరిచర్య సంస్థకు కాకుండా నాయకునికి వ్యక్తిగతముగా సహాయము చేయాలి అని అనుకుంటారు. సంస్థ పరిచర్యను కట్టకుండా తన సొంత సహాయమును కట్టుకొను విషయములో జాగ్రత్తగా ఉండవలెను. తన పని సంస్థను కట్టుట. నాయకుడు అప్పులను దూరంగా ఉంచాలి. అప్పుతీసుకొనుట అనేది భవిషత్తులోనుడి డబ్బును ఖర్చుచేయుట అవుతుంది. అప్పు అనేది భవిషత్తు కోసం నిర్ణయమును తీసుకొను స్వాతంత్ర్యమును తీసివేస్తుంది. అప్పుచేయుట అనేది నీవు భవిషత్తులో లేకుండానే దాని నిమిత్తమై నిర్ణయము తీసుకొనుట లాంటిది. అప్పుచేయుట అనేది భవిషత్తులో ఏమి అవసరమో తెలియకముందే దానిని గూర్చి భవిషత్తు వనరులను ఖర్చు చేయుట లాంటిది.

నాయకుడు వ్యక్తిగత అప్పులకు దూరంగా ఉండాలి. ఎందుకంటే భవిషత్తులో తీసుకోబోయే తన నిర్ణయాలను పరిమితం చేస్తుంది.

నాయకుడు సంస్థను అప్పులోనికి నడిపించకూడదు. దేవుడు ఇచ్చిన డబ్బును మాత్రమే ఖర్చు చేయాలి. దేవుడే అప్పు తీర్చుటకు ఇస్తాడు అనే అలోచన కలిగి అప్పు చేయకూడదు. దేవుడు మన ప్రతీ అవసరతలు తీర్చుతాడు. ఆయన నీవు అప్పు తీసుకోక ముందు కాదు. అప్పు తీసుకోకముందే సహాయము చేస్తాడు. దేవుని చిత్తమును వివేచించు స్దితిని అప్పు

తీసివేస్తుంది. ఎందుకంటే నీవు దేవుడు ఏమి అనుగ్రహిస్తాడో వేచి ఉండలేకపోతున్నావు.

*డబ్బు యొక్క నియమమును బట్టి ఏవిధంగా తమ గురిని. మరియు క్రియలు మార్చుకొనుటను కోరుకుంటారో విద్యార్ధులను పంచుకోనివ్వండి.*

**వ్యక్తిగత విషయము 2 – సమయ నిర్వహణ :**

లేఖనాను సారమైన సమయము యొక్క విలువ

బృందముగా విద్యార్ధులు కీర్తన 90:9–12 వరకు ఉన్న వాక్య భాగములు చదువవలెను.

**? ఈ వాక్యభాగములోనుండి జీవితము యొక్క కొన్ని ప్రకటనలు ఏమిటి?**

సమయము ఎంతో విలువైనదని లేఖనములు తెలుపుతున్నాయి. ఎందుకనగా జీవితమునకు ఒక సమయము నిర్ణయించబడినది. ఈ వాక్యభాగము మనకు తెలియజేయుచున్నది ఏమనగా. జీవితము ఎంతో త్వరగా గతించి పోతుంది కాబట్టి. మన దినములకు విలువ ఉన్నది.

జీవితము విలువైనది కాబట్టి సమయము కూడా విలువైనదే.

లేఖనములు సమయమును గూర్చి పరిమితి గల వనరులుగా చెప్పుచున్నది. యేసుప్రభువు ఈవిధంగా చెప్పినాడు. తాను సమయమును వ్యర్థము చేయక పని చేసినాడు. ఎందుకనగా పని చేయుటకు సమయము లేదు.(యోహా. 9:4). యేసుప్రభువు పరిచర్యను పొలము పనికి పోల్చిచెపుతున్నాడు.(మత్త. 9:37–38). పొలము పని త్వరగా జరిగిపోయే విధానములో ఉంటుంది.ఎందుకంటే ఆ పంట నష్టం కాకమునుపే జరిగిపోవాలి. పొలములో పనిచేయుటకు పనివారు తక్కువగా ఉండుటయే సమయము లేకుండుటకు కారణము. కాబట్టి యేసుప్రభువు కూడా సయముండగానే పరిచర్య జరగాలి అని అంటున్నారు. కారణం పనివారు కొద్దిమందే.

కోతకాలమందు నిద్రించు కుమారుడు సిగ్గుపరచు కుమారుడు (సామె. 10:5). దీనికన్నా ఎక్కువగా ఒక క్రైస్తవుడు తన పరిచర్య విషయములో తగిన కాలముందు పరిచర్య చేయకు. సమయమును వ్యర్థము చేయువాడు ఇంకా సిగ్గుతెచ్చువారు.

లేఖనములు ఈ విధంగా చెపుతున్నాయి. మనము సాధ్యమైనంతవరకు సమయమును మంచి విదానములో ఉపయోగించుకొనవలెను (ఎఫెస్సి. 5:16. కొలస్సి. 4:5)

అనేక అవకాశాలు సమయము లేకుండా ఉన్నాయి.

విద్యార్ధులు ఒక బృందముగా సామె. 6:6–11 వరకు చదువవలెను.

**? ఈ లేఖనములు సమయమును గూర్చి మరియు అవకాశమును గూర్చి ఏమి చెపుతున్నాయి.?**

సోమరిపోతు అవకాశములను కోల్పోతాడు ఎందుకనగా తనకు కష్టపడి పనిచేయు వ్యక్తిత్వము లేదు.

అపోస్తులుడైన పౌలు భక్తుడు పరిచర్యకు ఆర్థిక సహాయము చేయాలి అని చెప్పినాడు. (1కొరిం. 9:4-14; 1తిమో. 5:17. 18). ఏది ఏమైనా కొన్ని సార్లు తాను పనిచేసి పరిచర్యచేసినాడు ఎందుకంటే తాను సువార్తను ప్రకటించు నిమిత్తం ఎవరిని అడుగుటకు ఇష్టపడలేదు (1కొరిం. 9:18). ఒక స్థలములో అతను రాత్రింబగళ్ళు పనిచేసినట్లు తెలియజేయబడుతుంది. (1థెస్స. 2:9). కొన్ని సార్లు తనకు తాను మరియు పనిచర్య బృందముకు కూడా సహాయము చేయువాడుగా ఉన్నాడు. (అపో. 20:33. 34).

పౌలు పరిచర్య సహాయము చేయదగినది అయినా. పరిచర్య చేయుటకు ముందు తాను సహాయము కొరకు ఎదురు చూడలేదు. తాను ఉన్న సమయమును వాడుకొనుటకు ఇష్టపడుతున్నాడు. కాబట్టి అవసరమైనది అన్నిటిని చేయగలిగినాడు.

**ఉద్దేశపూర్వకముగా సమయమును వాడుట :**

కొంతమందికి ఎక్కువ కాలపు గురి ఉండదు. వారు భవిషత్తును దృష్టిలో పెట్టుకోకుండా ఎప్పటి పని అప్పుడే చూసుకుంటుంటారు. వారు అవసరమైన పనిని ఆ రోజుకు ముగించిన తరువాత. ఆరోజు అంతయూ ఏ ప్రాముఖ్యమైన పనిచేయక సమయాన్ని వృధాచేస్తుంటారు.

గురి కలిగిన వ్యక్తి సమయాన్ని వృదాచేయరు. ఎందుకంటే వారు భవిషత్తులోనికి చూస్తుంటారు. రాబోవు స॥లలో ఏమిచేయాలో తనకు తెలుసు. ఈ రోజు తాను చేస్తున్నది వట్టిగానే చేయటం లేదు. కాని తాను చేయుచున్న పనివల్ల దీర్ఘకాలపు గురిని సాదించబోతున్నాడు. సమయమునకు మించి ఆయన ఎక్కువ పని చేయస్తుంటాడు. కారణం అతనికి అంతగా పని ఉన్నది. ఆ రోజుకు తాను చేయవలసిన పని చేసి ముగించినతరువాత. మిగతా సమయమంతా దాని విలువను విడుదల చేయుటు సమయమును కేటాయిస్తారు.

ఇక వ్యక్తి ఉన్నతంగా పనిచేయాలని అనుకున్నప్పుడు. ఆ పని యొక్క నాణ్యత కొరకు సమయమును వ్యర్థము చేయరు. ఎందుకంటే తాను ఎల్లప్పుడు ఎదుగుచూనే ఉంటాడు. తాను ఉన్నతంగా చేయుటకు మార్గములను కనుగొంటూ ఉంటాడు. ఇతరులనుండి నేర్చుకొనుటకు ఇష్టపడుతుంటాడు. తాను చదువుతాడు. ద్యానిస్తాడు. తాను పని చేయని సమయమే ఉండదు.

బలముగా ఎదుగుచున్న నాయకుడు సమయమును వ్యర్థము చేయడు. ఇతరులకు సలహా ఇచ్చుటకు వేచి ఉంటాడు. తాను చేయమని చెప్పనిదే ఏదో చేయుటకు ఉన్నదని

ఊహించుకోడు. అక్కడ ముందుగానే పనులు చేస్తున్నట్లుగా అతనికి తెలుసు. ప్రజలతో మాట్లాడుటకు. మరియు ఏర్పాట్లు చేయుటకు. గమనించుటకు. నడిపించుటకు. కొన్ని రోజులకు చేయవలసిన పని చేసేసినందుకు తాను ఖాళీగా ఉండడు.

అనేకమంది ప్రజలు ఏమిచేయకుండా సమయమును వ్యర్ధంచేస్తుంటారు. ఎందుకంటే వారు చేయుటకు ఏమి లేదని అనుకుంటుంటారు. చాలా సమయముగా విగ్రహములా కూర్చొన్న వ్యక్తికి ఎక్కువ కాలపు గురి ఉండదు. ఉన్నతమైన పని చేయాలని అనుకొనువాడే బలముగా ఎదుగుచున్న నాయకుడు.

ఎవరో ఒకరు 30 రోజుల కొరకు నీకు మంచి అవకాశం ఇచ్చారనుకోండి. రోజుకు వెయ్యి డాలర్లు ఇస్తానని చెప్పినారు. వాటిని నీ ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెట్టుకొనవచ్చు. రోజుకు చివర్లో నీవు ఏమి కొన్నావో వాటిని ఉంచాలి. కాని నీవు ఆ రోజు కొనగా మిగిలిన డబ్బును తిరిగి ఇవ్వవలెను.

**? ఆ డబ్బును నీవు ఏలా ఖర్చు చేస్తావు.?**

నీవు ఒక వేళ తెలివిగలవాడవైతే ఆ 30 రోజుల తర్వాత నీక ఉపయోగపడే వస్తువులనే కొంటావు. నీవు ఆ డబ్బును విలువైన తిండికొరకో లేక వినోదము కొరకో వాడవు. ఖచ్చితంగా చెపుతున్నాను. నీవు ఆ రోజు చివరకు ఎక్కువ డబ్బు అతనికి తిరిగి మరల ఇవ్వవు.

సమయము అలాంటిదే. నీవు నీ సమయమును చివరకు అ ఉపయోగము లేని వాటికి ఖర్చు చేస్తుంటావు. లేదా విలువైన వాటికొరకు నీ సమయాన్ని వెచ్చిస్తావు.

ప్రతీ దినము చివర సమయములో ఏ సమయమునైతే నీవు వాడుకోలేదో ఆ సమయము వ్యర్థమైపోతుంది. నీవు తరువాత కొరకు ఉంచుకోలేవు.

ఈ పద్దతిని నీ జీవితమునకు. నిత్యత్వమునకు అన్వయించుకోవాలి. నీ జీవితకాల సమయములో నిత్యత్వము కొరకు దాచిపెట్టుకో.. నీ జీవిత అంతమందు. నిత్యత్వములో దాచిపెట్టుకోలేనివన్నీ పోగొట్టుకున్నట్లే.

**పెట్టుబడి యొక్క సమయము :**

ప్రాధాన్యతల పాఠములో ప్రాముఖ్యమైనవి, ప్రాముఖ్యము మరియు వెంటనే జరుగవలసినవి. వేంటనే జరుగనవసరము లేనివి పట్టికను మనము చూసినాము. ఆ పని త్వరగా అవసరము కాకపోవచ్చు. కాని భవిషత్తుకు ఎంతో ప్రాముఖ్యమైనది. ఉదాహరణకు, వ్యక్తిగత ధ్యానము మరియు ఇతరులకు శిక్షణ ఇచ్చుట సాధారణంగా ప్రాముఖ్యమే కాని

వెంటనే అవసరములేదు. ఇప్పుడు అవసరమైన వాటిపైనే సమయమును ఖర్చుచేయకు. భవిష్యత్తుకు కూడా సమయమును పెట్టుబడి పెట్టాలి. భవిషత్తులో ఎన్నో సంవత్సరాలు విలువైనవిగా ఉండువాటి కొరకు సమయమును వెచ్చించు.

చెట్టును నాటే వ్యక్తిలాగా ఉండాలి. కొన్ని సంవత్సరాలు ఎదిగేవరకు అది ఏమి విలువ చేయదు అని అతనికి తెలుసు. తాను ఇప్పటి కొరకు తాను చేయుటలేదు. తాను భవిషత్తు కొరకు చేస్తున్నాడు.

**ఆటంకములు మరియు అలస్యములు :**

దేవుడు ప్రతీ ప్రణాళికకు పైగా ఉన్నవాడు అని గుర్తుంచుకోవాలి. (యాకో.4:13-17) కొన్ని సార్లు పరిస్థితులు మారవచ్చు. ఆ సమయములో మన ప్రణాళిక కొంచెం ఆలస్యం అవుతుంది.

దేవుడు మన ప్రణాళికలను వేరే ఇతర ఉద్దేశాలను నెరవేర్చుటకు ఆటంకపరుస్తుంటాడు. మనము మన ప్రణాళికలను వేరే ఇతర వెంటనే జరుగవలసిన వాటికి ఇతరుల అవసరతలకు వదిలి వేయాలి. మనము మన సమయమును వ్యర్థము చేయుచున్నట్లు అనుకోకూడదు. ఎందుకంటే దేవునికి అన్ని తెలుసు ఆయన స్వాదీనములోనే అన్ని ఉన్నాయి.

కొన్నిసార్లు మన పని అలస్యమౌతుంది ఎందుకంటే ఇతరులు వారి పని ముగించవలసి ఉన్నది. ఆగిపోయి మన గంటలను రోజులను వ్యర్థం చేసుకోకూడదు. నీవు ఆగి ఉన్న సమయములో విలువైనది ఏదైనా ఉన్నట్లయితే దాని పనిచేసుకోవాలి.

అనేక దేశాలలో చాలా సమయము ప్రయాణాలకు. మరియు వరుసలో నిలబడి వ్యర్థంచేస్తుంటారు. ఆ సమయమును ఉపయోగించుకొనుటకు ప్రయత్నించాలి. ఎప్పుడు కూడా వ్రాసే. లేదా చదివే వస్తువులు నీదగ్గర ఉంచుకోవాలి అప్పుడు నీ సమయము వ్యర్థము కాదు. చాలా మంది చెపుతుంటారు సమయము లేనందున చదువలేక పోతున్నాము అని అంటున్నారు. అయినప్పటికి వారు అనేక గంటలు బస్సుల్లోను. మరియు వేచి ఉండే గదుల్లోను. కూర్చొని సమయమును వ్యర్థం చేస్తుంటారు.

(ఒక బాలుడు పేరు అబే. తాను తన కుటుంబమును పోషించుకొనుటకు కష్టపడి పనిచేయాలి. చెట్లను గొడ్డలితో నరికి చుట్టూ కంచె కట్టవలెను. తాను ఆ స్థలమును త్రవ్వుటకు మరియు ఆ చెట్లు లాగుటకు చాలా సమయమును వెచ్చిస్తుంటాడు. కొన్ని సార్లు ఒక పుస్తకం తీసుకొని చదువుకుంటుంటాడు. కొన్ని సార్లు రాత్రిపూట కాలే మంటల వెలుతురులో చదువు కొనేవాడు. తాను పెద్దవాడైన తరువాత. తాను చదివి లాయరుగా మారినాడు.

క్రమముగా ఇతను ప్రభుత్వ  స్థానాలలో ఎన్నుకోబడినాడు. చివరకు అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ప్రసిడెంట్ అయినాడు. (అబ్రహాం లింకన్)).

**సంబంధములు :**

సంబంధములు కలిగి ఉండుటకు సమయము అవసరము. క్రైస్తవులకు సంబందం కలిగి ఉండుట చాలా ప్రాముఖ్యము. దేవునితో తాను సంబంధం పెట్టుకొనుటకు సమయము కావలెను. (దేవుని కొరకు పనిచేయుట మాత్రమే కాదు.) కాని ప్రార్ధనలో ఆయనతో సమయము గడుపుట.ప్రతీ ఒక్కరు కుటుంబముతోను మరియు స్నేహితులతోను సంబందం  కలిగి ఉండుటకు సమయము తీసుకోవాలి. వారిని కలుసుకోవటానికి మాత్రమే కాదు. కాని వ్యక్తులకు విలువ నిచ్చుటలో కూడా  సంబందం కలిగి ఉండాలి.

మన పెట్టుబడి మంచి ఫలితములు ఇచ్చుటకు మాత్రమే కాదు. అది సంబందమును కలిగిఉండుటలో కూడా పెట్టుబడి పెట్టాలి. ప్రజలు విలువైన వారు కాబట్టి వారితో ఉన్న సంబందము కూడా విలువైనదిగా భావించాలి.

? **స్నేహితులతో మనము గంటల తరబడి చేసే సంభాషణ విషయం ఏమిటి? సమయము వ్యర్ధమగుచున్నప్పుడు. సమయమును పెట్టుబడి పెడుతున్నామని ఎలా అనుకోవచ్చు?**

సంభాషించుట అనేక రకాలుగా  చాలా విలువనది: ఆ సంభాషణ అభిప్రాయాలను మరియు విలువలను మార్చవచ్చు. అది సమాచారము అందించవచ్చు. అది ప్రేమను చూపించవచ్చు. అది ప్రోత్సహించవచ్చు. మరియు ఆదరించవచ్చు. వారిలో క్రొత్త ఉత్సాహాన్ని మరియు ఆత్మీయకంగా కట్టవచ్చు. ఏది ఏమైనా కొంతమంది ఎంతో సమయమును గడిపి కూడా ఏమి ఉద్దేశము మరియు ఉపయోగము లేకుండా కూడా ఉంటుంది.

యోహాను. 9:4 వచనములో యేసుప్రభువు యొక్క ప్రకటనను బట్టి వ్రాయబడింది.

రాత్రి వస్తుంది కాబట్టి సూర్యుని వెలుగు క్రింద ప్రకాశము. వెలుగు ఇంకా ఉండగనే పని చేయుము. వెలుగు ఉండి మానవుడు పని చేయగలిగి ఉన్నప్పుడే పని చేయుము.

*ఈ పాఠము వలన తమ జీవితంలో లక్ష్యములను.మార్పును  ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

**వ్యక్తిగత విషయము 3 – దుస్తులు :**

**పరిచయము :**

దుస్తులు అనేవి మానవ జీవితములో చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది. సాధారణ అవసరాలకు మించి ప్రతీవ్యక్తి తన దుస్తుల విషయములో నిర్ణయము తీసుకుంటాడు.

దుస్తులు అనేవి మొదటిగా తానేమిటో తెలియజేయునవి. కాబట్టి వ్యక్తియొక్క దుస్తులు తనను గూర్చి తాను ఏమిఅనుకుంటున్నాడో. మరియు తనను గూర్చి ఇతరులు ఏమి అనుకోవాలో తెలియజేస్తాయి. వ్యక్తి యొక్క వ్యక్తిత్వానికి దుస్తులకు సంబంధం లేకుండా లేదు. ఇది ఉద్దేశ పూర్వకమైన ఆ వ్యక్తి వ్యక్తిత్వము యొక్క ప్రదర్శన.

**బైబిల్ పరముగా పరిగణలోకి తీసుకొనుట :**

క్రైస్తవుల దుస్తులను ఏవిధంగా వేసుకోవాలి అను దానిని గూర్చి పరిశుద్ధ గ్రంధము తెలియజేయుచున్నది. 1తిమోతి. 5:2 లో నాయకులు వేరే లింగముతో మాట్లాడేటప్పుడు సంపూర్ణమైన పరిశుద్ధతను కలిగి ఉండాలి. నాయకునికి పరిశుద్ధమైన ప్రవర్తన ఉండాలి. ఆడవారుగాని మగవారుగాని వారు కనపడు విధానములో ఎలాంటి చెడు ఉద్ధేశాలను రేకెత్తించేవిగా ఉండకూడదు.

1 పేతు. 5:5లో తగ్గింపుతో ఉన్న వస్త్రధారణను గూర్చి చెప్పబడింది. అపోస్తులుడైన పౌలు భక్తుడు ప్రత్యేకమైన దుస్తులు గూర్చి చెప్పుటలేదు. తాను అలంకార భాషలో తగ్గింపు అనే దుస్తులు ధరించుకోవాలి అని చెప్పుతున్నాడు. ఏది ఏమైన తానుకూడా తగ్గింపుకు వ్యతిరేకముగా ఏలాంటి దుస్తులు వేసుకోకూడదు అని చెపుతున్నాడు.

కొంత మంది ప్రజలు ఇతరులకన్నా గొప్పవారము అను చెప్పుకొనులాగున దుస్తులను ధరించుకుంటారు. అనగా వాచీలు. నగలు. వివిధ రకముల డిజైన్‌తో చేయబడిన ఖరీదైన దుస్తులు. కొంతమంది ఇతరులు తాము విజయాలను సాదిస్తున్న గొప్పస్ధాయి వారమని తెలుసుకొనునట్లు వారి దుస్తులను ధరించుకుంటారు. ఇది సేవకుని లక్షణము కాదు. ఇతరులకన్నా మేము గొప్పవారమని చూపించుకొనే వ్యక్తిత్వము లోకపరమైన వ్యక్తిత్వము. దీనిని క్రైస్తవుడు తిరస్కరించవలెను.

నాయకుడు లేక కాపరి తాము నడిపించుచున్న వారి దుస్తులు కన్నా సాధారణ వస్త్రములు ధరించుకొని ఉండాలి. అది ఇతరులకన్నా గొప్పవాడిని అనే భావన కలుగనీయదు. కాని తాను సేవించుచున్న ప్రజలు తనను గౌరవించులాగున తాను వారికన్నా గొప్పవానిగా ఉండుటకు ప్రయత్నిస్తుంటాడు. ఉదాహరణకు ఖరీదైన రెస్టారెంట్‌లో వడ్డించే వాళ్లు తినేవారికన్నా మంచి డ్రస్ వేసుకొని ఉండవచ్చు. తమ సేవతో వారిని గౌరవించుటకొరకు. తాను వేయవలసిన చోట డ్రస్ వేసుకొనవలెను.

ఒక వ్యక్తి పెండ్లి వస్త్రము లేక పనిచేసి మురికి వస్త్రాలతో వస్తే నీవు ఏమి అనుకుంటావు? అదేవిధంగా మంచి కార్యమును నడిపించే నాయకుడు తాను మంచిగా కనపడులాగున

సిద్దపడకపోతే. తన వస్త్రములు అగౌరవాన్ని సూచిస్తుంది.

**? ఒక వ్యక్తి అందరి కన్నా గొప్పవానిగా ఉండునట్లు దుస్తులు వేయించిన వానిని మరియు సేవచేయుటకు సాధారణముగా ఉన్న వ్యక్తి అని ఏల వారి మధ్య తేడాను చూడగలము?**

ఉద్దేశపూర్వకముగా గాని లేక ఒకరిపై ఆధారపడే విషయమును బట్టిగాని ఏవిషయాలు ప్రోత్సహిస్తున్నాయి?

రోమా 12:10 లో ఈ విధంగా వ్రాయబడి ఉన్నది; సహోదర ప్రేమ విషయములో ఒకనియందు ఒకరు అనురాగము గలవారై, ఘనత విషయములో ఒకని కంటే ఒకడు గొప్పగా ఎంచుకొనుడి. ఈ వచనము దుస్తులను గూర్చి కాదు చెపుతున్నది. కాని మనము మన దుస్తుల ద్వారా ఇతరులకన్నా గొప్పవారముగా చూపించుకొనకూడదు.

దేవుడు ఏవిధమైన జీవితమును కలిగి ఉండాలని కోరుకుంటున్నాడో అలాంటి జీవితాన్ని ఒక క్రైస్తవుడు తన దుస్తుల ద్వారా చూపించవలెను. బయట తాను చూపించుకొను ప్రదర్శన కన్నా అంతరంగ జీవితము చాలా ప్రాముఖ్యము. కాని తన దుస్తులు తన వ్యక్తిత్వమున తెలియజేయునదిగా ఉండవలెను.

**సామాజిక మరియు ఆచరణాత్మక పరిగణలు :**

నాయకుడు తాను చక్కగాను. మరియు శుభ్రముగాను కనపడవలెను. తాను ఎప్పుడు కూడా తన స్నేహితులు. తాను నడిపించువారికి ఇబ్బంది కరముగా ఉండకూడదు.

**? శుభ్రతగా ఉండుట మరియు వ్యక్తిగతంగా చక్కగా ఉండుటను గూర్చి ఏమేమి కొన్ని వివరణలు ఇవ్వగలవు?**

ఒక వ్యక్తి తాను చేయుచున్న పనికి తగినట్లు తన దుస్తులు వేసుకొనవలెను. ఉదాహరణకు ఒక భవనమును కట్టే పనిలో సహాయము చేయుచున్నప్పుడు. తాను సంఘమునకు వెళ్ళుతున్నప్పుడు వేసుకొనే దుస్తులు దరించుకోనవసరంలేదు.

**వృత్తి పరమైన పరిగణలు :**

కొన్ని పనులను బట్టి (ఉద్యోగము) దానికి తగిన దుస్తులు వేసుకొనవలెను. కొంత మంది పోలీసులు, సైనికులు యూని ఫామ్స్ కూడా వేసుకుంటారు. అతను త్వరగా సహాయమును పొందుకుంటాడు. ఎందుకంటే తను త్వరగా రక్షకభటుడు అని అర్ధమౌతుంది. ఒక వేళ పోలీసు యూనిఫామ్‌లో లేకపోయినట్లయితే, తన ఉద్యోగమును కనుగొనుట చాలా కష్టం. అలాంటి సమయాలలో ఎల్లప్పుడు ప్రజలకు తాను పోలీసునని రుజువు చేసుకోవలసి వస్తుంది.

వైద్యుడు తాను హాస్పిటల్‌లో పనిచేయుచున్నప్పుడు వేరే విధమైన దుస్తులు ధరిస్తాడు. ఎందుకనగా తానను సులువుగా వైద్యుడుగా గుర్తించుటకు.

నీవు హాస్పిటల్‌కి వెళ్ళావనుకోండి. అక్కడ పనిచేయువారు నిన్ను పరీక్షించుటకు ఒక రూములో ఉంచినారనుకోండి. అప్పుడు మ్యూజిక్ వాయించేవాళ్ళు లాగా ఒక టిషర్ట్ మురికి ప్యాంట్‌తో అతని వెంట్రుకలు పొడవుగా మరియు తన మెడమీద ఒక బొమ్మ వేయించుకొని వస్తే నీవు ఏమి అనుకుంటావు? అక్కడ పనిచేయు వారు మరియొక రోగిని ఈ రూములోనికి పంపినారని అనుకుంటావు. కాని ఆవ్యక్తి నిన్ను పలుకరిస్తూ హలో! నేను డాక్టర్‌ని అని అంటే నీ స్పందన ఏమిటి?

**? పైన చెప్పబడిన కథలో ఎందుకు ఆ రోగి ఇతనిని నిజంగా ఇతను వైద్యుడేనా అని అనుమానించినాడు?**

ప్రజలు తమ పనిని బట్టి దుస్తులను కోరుకుంటుంటారు? వారు అనుకున్న దానికి వేరుగా దుస్తులు ధరించినట్లయితే తనపై విశ్వాసమును కలిగి ఉండుట చాలా కష్టతరముగా ఉంటుంది. ఇది కాపరులకు మరియు ఉపదేశకులతో కలసి చాలా స్ధాయిలకు ఉపయోగపడుతుంది.

నీవు ధరించుకొనే దుస్తులు నీవు ఏమై ఉన్నావో తెలుపుటలో చాలా జాగ్రత్త కలిగి ఉన్నావని అర్ధం. ఒక వేళ నాయకుడు వేసుకొనే దుస్తులే ఆటలు ఆడువారు వేసుకున్నట్లయితే, ఇంటి దగ్గర ఉండుట, లేక పనిచేయుట, ప్రజలు ఏమి అనుకుంటారు అంటే నీవు అంతగా నీ నాయకత్వమును పట్టించుకోవు అని అనుకుంటారు.

నాయకత్వము అనేది ప్రభావితము. నీవు కనపడు విధానమును బట్టి నీ సామర్ధ్యమును అనుమానించినట్లయితే, నీ ప్రభావితము చాలా తక్కువగా ఉన్నది. ఇది ఒక సులువైన పద్దతి. ఒక వ్యక్తి తాను ఏమై ఉన్నాడో తన ప్రదర్శనలోనే ఆర్ధమౌతుంది. ప్రతీ రోజు నీవు క్రొత్తగా అనేకులను కలుస్తుంటావు. అనేక మంది సులువుగానే వారిచేత ప్రభావితం చేయబడుతున్నావని అర్ధమౌతుంది. ఎందుకంటే వారు చూసేది మొదటిగా నీ దుస్తులే. నీ ప్రభావము తగ్గకుండా నీ దుస్తులను వేసుకోవాలి.

*ఈ పాఠములో దుస్తులను గూర్చిన నియమముల వలన తమ జీవితంలో లక్ష్యములను.మార్పును ఏవిధమైన కోరుకుంటున్నారో పంచుకోనివ్వండి.*

*ఈ పాఠములోని నీవు నేర్చుకొనిన నియమములు చదివి అన్వయించుకొని నిత్యము అభివృద్ధి చెందాలని సవాలును . మరియు ప్రోత్సహిస్తూ ఈ పాఠమును ముగించుటకు*

*ఇష్టపడుతున్నాను. ఈ పని అంతయూ దేవుని నామము మహిమ కొరకు మరియు నిత్యము బహుమానము కొరకు  విస్తరించబడాలని* జ్ఞాపకము చేయుచున్నాను.

ఈ క్రిద ఇవ్వబడిని ప్రకటనల ద్వారా విద్యార్ధులు ప్రోత్సహించబడి. ఉన్నతంగా తమ పనులలో ముందుకు కొనసాగాలని కోరుకుంటున్నాను.

ఇది లెక్క చెప్పువారిని విమర్శించుట కాదు. ఒక మనిషి బలమైన మరియొక వ్యక్తి పడిపోవుటను వ్రేలు పెట్టి చూపించుట కాదు. లేక చేయువారు ఇంకా మంచిగా చేస్తారని చెప్పుటకాదు. ఆ గొప్పతనమంతా చేదు తీపి అనుభవలముల గుండా వెళ్ళి. మరలా మరలా ఎన్నో ఇబ్బందులకు గురి అవుతారో. ఎవరైతే కేద్రముగా

ఉంటారో వారికే దక్కుతుంది. ఎందుకంటే ఎత్తు పల్లములు లేకుండా ఏ ప్రయత్నము ఉండదు. కాని ఎవరైతే పనులను చేయుటకు ఆసక్తి చూపుతారో వారికే! ఎవరైతే మంచిగా దైవీకంగాను. తనను తాను విలువైన కారణం కోసం ఖర్చు చేస్తారో. ఎవరికైతే చివరకు గొప్పగా సాధించగలనని తెలుసుకుంటారో.  ఎవరైతే ఓడిపోయి తక్కువగా ఉండిపోతారో. గొప్పగా చేయువారు కొంతనే పోగొట్టుకుంటారు. అయితే కష్టపడువారు ఏదిఏమైనా తన స్థానాన్ని పదిలంగా కాపాడుకోగలుగుతారు.

ఈ క్రింద ఇవ్వబడిన ప్రకటనలు. జింబాబ్వే అనే వ్యక్తి తాను విశ్వాసమును బట్టి హతసాక్షిగా మారిన తరువాత బయట పడిన తన వ్రాసిన పుస్తకాలలోనుండి తెలుపబడినవి.

నేను సిగ్గుపడనక్కరలేని సహవాసములో ఉన్నాను. మరణము తారాగణంచేసింది. నేను లైనును దాటిపోయినాను. నిర్ణయము తీసుకున్నాను. నేను ఆయన శిష్యుడను నేను వెనుకకు తిరుగను. ముందుకు కొనసాగుతూనే ఉంటాను.

నా గతము విమోచించబడినది. ప్రస్తుతం అర్ధవంతముగా గడచుచున్నది. నా భవిషత్తు బద్రముగా ఉన్నది. నేను జీవించుట చేత ముగించినాను. నడుస్తూనే ఉన్నాను. చిన్న ప్రణాళిక.  మెత్తని మోకాళ్ళు. రంగులు లేని కలలు. నెరవేరని దర్శనములు. మాటలు. తక్కువ స్దాయిలో జీవించుట. మరియు చెదరిపోయిన లక్ష్యములు.

నేను ఆదిక్యతను. ఫలభరితమును. స్దాయిని. ఎదుగుదలను. పేరుప్రఖ్యాతలను కలిగిలేను. నేను సరిగా. లేక మొదటి స్దానములో ఉండనవసరంలేదు. అలాంటి గుర్తింపు నాకవసరంలేదు. నేను విశ్వాసముతో జీవిస్తాను. నేను ఆయన సన్నిధిలో నేర్చుకుంటాను. సహనముతో నడుస్తాను. ప్రార్ధన చేత లేపబడతాను. పరిశుద్ధాత్మ శక్తి చేత పనిచేస్తాను.

నా ముఖము సరిగా ఉన్నది. నా నడక వేగముగా ఉన్నది. నా గురి పరలోకము.

నా దారి ఇరుకుగా ఉన్నప్పటికి, నా దారి కరుకుగా ఉన్నప్పటికి, నాతో ఉన్నవారు కొద్దిమంది అయినా గాని, నా సహాయము నమ్మదగినది. నా పని స్పష్టముగా ఉన్నది. నేను అమ్మబడను. రాజీపడను. దూరంగాపోను. వెనుతిరుగను. నిర్లక్ష్యము చేయను.

నేను త్యాగము యొక్క ముఖమును చూచుటకు వెనుకాడను. నేను శత్రువుల సముఖములో ఉండుటకు అసహ్యించుకోను. పేరు ప్రఖ్యాతి కోసం ప్రాకులాడను.

నేను వదిలిపెట్టను. అగిపోను. ప్రార్ధనా పరుడను. నింపబడినవాడను. వెల చెల్లించినవాడను. క్రీస్తును బట్టి బోధింపబడినవాడను.

నేను యేసుప్రభువుని శిష్యుడను. నేను నా శక్తి కొలది ఆయనను సేవించవలెను. నాకు తెలిసినంతవరకు బోదించాలి. నేను ఇంటికి వచ్చు వరకు పనిచేయాలి. మరియు ఆయన తన స్వాస్థ్యము కోసము వచ్చినప్పుడు. నన్ను గుర్తుపట్టుటకు ఆయనకు ఎలాంటి సమస్య ఉండదు. నా రంగులు స్పష్టంగా ఉంటాయి.

**దర్శనమును నిర్మించుట :**

**పునరుత్పత్తి పరిచర్యయొక్క క్రమము :**

**పరిచయము :**

సంఘము యొక్క విస్తరణ మరియు ఎదుగుదల (సంఘము యొక్క విజయము) యేసుప్రభువుని మహిమ కొరకే. దేవుని రాజ్య స్థాపన కొరకే...

ఎప్పుడైతే గొర్రాలి తనము దేవుని చిత్తమైనదో, అది క్రమపరచుటకా? లేక మంచి ఫలభరితముగా ఉండునట్లు సిద్దపడుటకు ఒక పరీక్షయై ఉన్నది.

ఇశ్రాయేలీయుల చరిత్ర మరియు సంఘము యొక్క విషయమై ఉన్నది. ఉపమానముల విషయమై ఉన్నది. (మత్త. 13:31-33). యేసుప్రభువుని వాగ్దానములు దీనిని ప్రోత్సహిస్తున్నాయి. చిన్న మందా భయపడకుము. దేవుని రాజ్యము మీకిచ్చుటకు దేవునికి ఇష్టమై ఉన్నది. నేను మీకు నిశ్చయముగా చెప్పునదేమనగా నాయందు విశ్వాసముంచువాడు. నేను చేయు పనులనే చేయును. నాకన్నా ఎక్కువ కార్యములు అతను చేయును. ఎందుకంటే నేను నా తండ్రి యొద్దకు వెళుతున్నాను. (యోహా. 14:12. 8. 16)

అవిధేయతను అడుగుట లేదు. దానికంటే ఎక్కువగా మనము అడగని వాటిని కూడా పొందుకుంటాము.

గొప్ప పని విషయములో యేసుప్రభువు అధికారాన్ని పంచుకున్నాడు. మరియొక చోట దేవుడు సంఘము ఎదగాలని కోరుకుంటున్నాడు. (మత్త. 28:18-20).

పరిశుద్ధాత్మ దేవుని రాక సంఘ ఎదుగుదలకు ఒక చిహ్నము మరియు నిశ్చయత. (అపో. 1:8).

క్రొత్తనిబంధన సంఘము యొక్క శక్తి మరియు అభివృద్ధి, సంఘము ఏవిధంగా ఎదగాలో తెలియజేస్తుంది. (చూపిస్తుంది)

మనము దేవుని శక్తి మీద ఆధారపడుచుండగా మన పరిచర్య విధానము ఏలా ఉండాలి. మరియు ఎదుగుదలను కోరుకొనుట. మరియు ఏవిధంగా సంఘము విస్తరిస్తుంది? మనము ఏమి చేస్తున్నాము?

సంఘ ఎదుగుదల మరియు విస్తరణ ఎదో గొప్ప అద్భుతము ద్వారానో లేక అనుకోని సంఘటనను సృష్టించో కాక సాధారణంగా క్రమ పద్దతిలో జరుగుతుంది. ఎప్పుడైతే ఉజ్జీవం వస్తుందో. క్రమము అన్వయించకపోతే. ముందున్న కాలములో ఫలితము చాలా చిన్నదిగా ఉంటుంది.

యేసుప్రభువు యొక్క పరిచర్య క్రమముగానే సాగింది. యెరుషలేము. అంతియొకయ. యరియు క్రమమైన పౌలు పరిచర్య ఉపమానాలద్వారా ఎదిగినది.

నెహెమ్యా కూడా క్రమముగానే పడిపోయిన యెరూషలేము గోడలను విజయవంతముగా కట్టినాడు.

ఈ క్రింది ఇవ్వబడినవి దర్శన నిర్మాణ క్రమము.( నూతన కార్యమును ప్రారంబించి ముగించుట) ఏదైతే దేవుడు నా పరిచర్యలో నాకు నేర్పించినది. నెహెమ్యా వలే ద్యానించుట ద్వారా అనుభవించినది.

**అడుగు 1 – అవగాహన చేసికొనుట :**

మంచి నాయకుడు మొదట మంచి వినువాడుగా ఉంటాడు. నీకు అసక్తి లేనట్లయితేనే తప్ప దేవుని పరిచర్యను విజయవంతముగా జరుపలేరు.

*హన్నాని అనే నా సహోదరుడు యూదా నుండి కొంత మందితో వచ్చినాడు. వారు చెరనుండి తప్పించబడిన వారిని గూర్చి మరియు యెరుషలేమును గూర్చి కూడా అడిగినాను.*

మరియు వారు నాకు ఈవిధంగా చెప్పినారు. చెరలో ఉన్న వారు జీవించుచున్న విధానము. చాలా కఠినముగా ఉంటుంది. యెరుషలేము గోడలు పడగొట్టబడినాయి. వాటి ప్రాకారాలు అగ్నితో కాల్చివేశారు. (నెహె. 1:2. 3).

నెహెమ్యా ప్రార్ధనా పూర్వకంగా హృదయమును. మరియు మనస్సును తెరచుకొని విన్నాడు. దేవుడు సమస్యలద్వారా. మాటలద్వారా. ఒప్పుకొనుటద్వారా. ఇతరుల అవసరతల

ద్వారా. చెప్పుచున్నది మనస్సు పెట్టి విన్నాడు.

నెహెమ్యా సమస్యలన్నిటిని గూర్చి విన్నాడు. ప్రశ్నలు అడిగి తెలుసుకున్నాడు. ఆసక్తి కలిగి ఉండు. వాస్తవాలను స్వీకరించు. కొన్ని సార్లు వాస్తవాలు వినకుండా నిర్ణయాలు తీసుకుంటాము. కొన్ని సార్లు కాపరులు మరియు. మిషనరీలు ఈ తప్పులు చేస్తుంటారు. కొన్ని సార్లు మన ప్రణాళికను కూడా నెట్టుతూ ఉంటాము. ప్రజలకు ఏమి కావాలో మనము అడిగి తెలుసుకున్నాము.

నెహెమ్యా ప్రేమచేత కదలి పోయినాడు.ప్రేమతో ప్రోత్సహించని ఏ పరిచర్యయైనా సహించదు.

**అడుగు 2 – ప్రార్ధన :**

దేవుని మనస్సు తెలుసుకొనుటకు ఒక సాధనము ప్రార్ధన.

ఈ మాటలు వినప్పుడు నేను కూర్చోండి ఏడ్చి కొన్ని దినములు దుఖ:ముతో ఉపవాసముండి. ఆకాశమందున్న దేవుని ఎదుట విజ్ఞాపన చేసితిని. (నెహె. 1:4)

నెహెమ్యావలే దేవుని మాటలతో ప్రార్దించాలి. మరియు దేవుడు ఇచ్చిన వాగ్దానాలు ఎత్తి ప్రార్ధించాలి. నెహెమ్యా వలే తగ్గింపుతో ప్రార్దించాలి. నెహెమ్యా తన పాపమును తన దేశముయొక్క పాపమును ఒప్పుకొనినాడు.

నెహెమ్యా స్పష్టమే దర్శనము కొరకు మరియు ప్రణాళిక కొరకు ప్రార్దించినాడు.రాజు ముందుకూడా తన మనస్సులో ఉన్న ప్రణాళికను బట్టి అడిగినాడు.

అలాగే పరిశుద్దుల సంఘములన్నిటిలో దేవుడు సమాధానానికే కర్తగాని అల్లరికి కర్త కాడు. మరియు అన్ని సంఘాలలో ఉన్న పరిశుద్దులు.(1కొరింది. 14:33).

ఆ దినాలలో యేసుప్రభువు కొండపైకి వెళ్ళి రాత్రంతా తండ్రియైన దేవునికి ప్రార్ధన చేసేవాడు. పగలు అయిన వెంటనే తన శిష్యులను తన యొద్దకు పిలచుకొని వారిలో 12 మందిని ఏర్పరచుకొని వారికి అపోస్తులులు అని పేరు పెట్టినాడు.(లూకా. 6:12.13)

ఆచరణాత్మకమైన వివేకము కోసం వెతకాలి. నైపుణ్యత విధానము ఈ విషయమును పూర్తిచేస్తుంది.

మీలో ఎవనికైనా జ్ఞానము కొదువుగా ఉన్నయెడల అతడు దేవునిని అడుగవలెను. అప్పుడు దేవుడు అనుగ్రహించును. (యాకోబు. 1:5).

**వివేచనని వెతుకు :**

ప్రియుడా ! ప్రతీ ఆత్మను నమ్మవద్దు......కాని ఆత్మలను పరీక్షించండి...అవి దేవునివో

కావో ..(1యోహా. 4:1)

**ఐక్యత కొరకు వెతుకు :**

మరియు మీలో ఇద్దరు వేడుకొను దేనిని గూర్చియైననూ భూమి మీద ఏకీభవించిన యెడల అది పరలోకమందున్న నా తండ్రి వలన అది వారికి దొరుకును (మత్త.18:19).

వారు ప్రభువును సేవించుచూ ఉపవాసముంటుండగా, పరిశుద్ధాత్మ – నేను బర్నబాను, సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను.(అపో. 13:2)

**నెహెమ్యా వలే కోరికతో ప్రార్ధించు :**

కాని అతనిని విశ్వాసముతో ప్రార్ధించనీ..ఎలాంటి అనుమానము లేకుండా. అనుమానము పడువారు సముద్రములో గాలికి కొట్టుకొని పోవు తరంగముల వలే

ఉండును.అలాంటి వ్యక్తి దేవుని యొద్దనుండి ఏదియూ పొందుకొనకూడదు. (యాకో. 1:6.7).

**నెహెమ్యావలే తగ్గింపుతో ప్రార్ధించు :**

మరియు ఉపవాసముతో ప్రార్థించి వారిపై చేతులుంచి వారిని పంపివేసెను. (అపో. 13:3).

ప్రార్ధన అనేది కొన్ని సార్లు చాలా సమయము పడుతుంది. ఎప్పుడైతే ప్రార్ధిస్తున్నామో. ఆ ప్రత్యేకమైన విషయము కొరకై భారము కలిగి ఉండాలి.మరియు దేవుడు నడిపే దిశగా మనము కదలిపోవాలి. కాని దేవుని చిత్తప్రకారమైన సమయములోనే జరుగుతాయి.

**అడుగు 3 – ప్రణాళిక :**

అద్భుతము కొరకు వేచి యుండుటను తిరస్కరించు నేను రాత్రియందు మడుగు దగ్గరకి పోయి ప్రాకారమును చూచిన మీదట వెనుకకు మరలి లోయ గుమ్మములో బడి వచ్చితిని. (నెహె. 2:15).

దేవుని కొరకు గొప్పకార్యములు చేయుటకు ప్రయత్నించు: దేవుని యొద్దనుండి గొప్పసంగతులు కోరుకొనుము. విలియం కేరీ చెప్పినాడు. ఒకసారి నీవు అడిగినట్లయితే నీవు దానిని స్పష్టముగా పొందుకొనినట్లే! అప్పుడు కార్యమును జరిగించుటకు ప్రారంభించు. కాని ప్రణాళికతో ప్రార్ధించుటను గుర్తుంచుకో...

ఈ క్రింద ప్రభావ వంతముగా ప్రార్ధించుటకు కొన్ని సూచనలు.

ఆచరణాత్మకమైన ప్రశ్నలు అడుగుము–ఏమిటి? ఎప్పుడు?ఎక్కడ? ఎవరు? ఎందుకు? ఎలా? ఏమీలేదని అనుకో..కాని సిద్దముగా ఉండు. కాని నీవు ఏమైతే చేస్తావో అది

హృదయపూర్వకముగా దేవునికి ప్రార్ధించుచున్నాను మనిషికి కాదు అనుకొని చేయుము.(కొలస్సి 3:23)

ఏ సిద్దపాటు చేయవలసిన అవసరం ఉంది?

బాధ్యతను ఎవరు తీసుకుంటారు?

ఇది ఎక్కడ జరుగుతుంది.?

దీని విలువ ఎంత? ఇది ఏలా జీవిస్తుంది?

వెల చెల్లించుటకు. పరిచర్యకు. పనికి ఎవరు బాధ్యత వహిస్తారు.?

ఇది ఎప్పుడు ప్రారంభమౌతుంది.?

ఈ పని స్టెప్ బై స్టెప్ గా పూర్తి అగునట్లు దాని మీద పనిచేయవలెను. సాధ్యమైనంత వరకు స్పష్టముగా ఉండుము. నెహెమ్యా ప్రార్ధన ద్వారానో. లేక ఉపవాసము

ద్వారానో విజయము పొందలేదు. కాని అతని ముందున్న గొప్ప పనిని చిన్న చిన్న పనిగా విభజించి ఎవరి పని వారికి కేటాయించుట వలన విజయము పొందుకున్నాడు.

ఎవరి పని వారికి అప్పగించుము. బాధ్యతలను అప్పగించుము. ప్రతీ ఒక్కరి పనిని స్పష్టముగా వివరించుము. ప్రత్యేకమైన లక్ష్యములను ఏర్పాటుచేయుము. ప్రత్యేక సమయము. భాద్యతలు మొదలగునవి.

ప్రణాళిక కలిగి ఉండాలని అనేక లేఖనాలలో ఆధాములు చూడగలము. నోవా. మోషే ( ప్రత్యేకముగా ప్రత్యక్ష గుడారమును కట్టేటప్పుడు. )యెహోషువా ( యుద్ధ ప్రణాళిక) దావీదు ( ప్రాముఖ్యముగా ఆలయము కట్టుటకు కావలసినవి సిద్దపరచుట) నెహెమ్యా. పడిపోయిన యెరూషలేము ప్రాకారములు కట్టుటకు ప్రజలను సమకూర్చుట.

ఇది దేవుని పని కదా ఆయనే దీవిస్తాడు అని అనుకొని ఏ ప్రణాళిక వేయకుండా కూర్చోరాదు. పరిచర్య ఎంత ప్రాముఖ్యమో. అంతగా ప్రణాళిక. సిద్దపాటు అవసరము.

**అడుగు 4 – కార్యములు :**

ఎప్పుడైతే ప్రణాళిక వేసుకున్నావో . క్రియలు చేయటం ప్రారంబించు.

అప్పుడు ప్రధానయాజకుడైనా ఎలియాషీబు లేచి యాజకులైన తన సహోదరులు కట్టుటకు.... (నెహె. 3:1).

ఎప్పుడైతే నీవు జాగ్రత్తగా ప్రణాళికను వేసుకున్నావో. అప్పుడు ఆ పని. ప్రణాళిక. అనవసరముగా అలస్యము చేయకు. ఆలస్యమనేది దేవుని ప్రజలు నిరుత్సాహపడునట్లు చేస్తుంది. అది నీ ఆసక్తిని పోగొట్టుతుంది. ఆ దేవుని చిత్త ప్రకారము చేసినట్లయితే. ఆయనే

తన కృప. శక్తి అనుగ్రహిస్తాడు. దేవుని పని దేవుని ప్రేరేపణతోనే జరుగ వలెనని గుర్తుంచుకోవాలి.

నెహెమ్యా వలే ఆసక్తితో పనిచేయి. నిర్లక్ష్యముతో కూడిన పని నాయకులలో కూడా నిరుత్సాహమును కలిగిస్తుంది.

నెహెమ్యా వలే ఐక్యతతో పనిచేయవలెను. ప్రజలు ఒకే మనస్సుతో తమకు అప్పగించిన పనిని వారు ఆసక్తితో చేస్తుంటారు.

నెహెమ్యా వలే త్యాగముతో పనిచేయవలెను. నెహెమ్యా తనకు తాను ఎలాంటి ప్రత్యేకతను కోరుకోలేదు. కాని ఎలాగైతే ప్రాకారములను కట్టువారు త్యాగముతో కట్టుచున్నారో ఆలాగే తాను కట్టుటలో తన వంతు తాను చేసినాడు. నిజమైన దర్శనము వెలను కలిగి ఉంటుంది. వేరే వాళ్ళు చెల్లించే దర్శనము  ఏమి ఉండదు.

నీ జీవితంలో చేయుచున్నప్పుడు. దేవుడు బహుమానాలు. సమయము. వనరులు అను తన సహాయముతో దీవిస్తాడు.

నెహెమ్యా వలే విశ్వాసముతో పని చేయుము. దేవుడు తరువాత అడుగులో ఏవిధంగా సహాయము చేస్తాడో తెలియనప్పటికి. మొదట అడుగులు నీవు వేయవలెను.

**అడుగు 5 – పట్టుదల :**

రాజ్యములో ఏ పని చేయాలన్నా . సహనము. నిలకడ. పట్టుదల కాలెను.

కాబట్టి నేను వారి యెద్దకు వర్తమానీకులను పంపుచూ ఈ విధంగా చెప్పినాను.నేను గొప్ప పనిచేయుచున్నాను కాబట్టి నేను రాలేను (నెహె. 6:3).

నెహెమ్యా మనకు పరిపూర్ణమైన సహనమును గూర్చి తెలియజేయుచున్నాడు. మనము గుర్తుంచుకోవలసిన నియమములు.

నెహెమ్యా వలే వ్యతిరేకత ఉంటుందని గమనించి స్దిరముగా ఉండు.

నెహెమ్యా వలే నూతన సమాచారాన్ని, ముప్పును, సవాలులను కొలత వేసుకొని సర్దుబాటుచేసుకో.

నెహెమ్యా వలే కట్టువారిని ప్రోత్సహించు. ప్రభావవంతమైన నాయకులు అధికారపూర్వకమైన ఆశావాదాన్ని అర్ధంచేసుకుంటారు. ఈ ఆశావాదము దర్శనములో నమ్మకత్వమును నిలకడను కలిగిస్తుంది.

నెహెమ్యా వలే అంతము వరకు సహించు. విడచిపెట్టకు. ప్రాముఖ్యమైన వాటిని వెంబడించు. కొన్ని సార్లు ఇది నెరవేర్చబడుటకు కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు కాబట్టి విశ్వాసముతో కూడిన పట్టుదల కలిగి ఉండుము.

నడచుటలో ఎలాంటి ఆశ్చర్యము ఉండదు. అయినప్పటికి అది మన నాణ్యతకు ఒక పరీక్షలాంటిది. అలసట లేకుండా నడచుట అనేది ఉన్నతమైన బహు యొక్క కొలత. ఒప్పుడైతే మనము శారీరకంగా గాని. మానసికంగా గాని బలహీనులమైనట్లయితే. మనము ఎల్లప్పుడు మన జీవితంలో అద్భుతము కొరకు చూస్తాము. ఇది మన శారీరక జీవితంలో ఈ ప్రయత్నము లన్నియూ. పరిశుద్ధాత్మ దేవుని పనికి కొంత ఆటంకమును కలుగజేస్తుంది. మనోభావాలు బలహీనముగా ఉన్నట్లయితే అది నైతికంగా నాశనమునకు తీసుకువెళుతుంది. మన ఆత్మీయ జీవితంలో మంచిగా పక్షిరాజు వలే పట్టుదల కలిగి ఉన్నట్లయితే (యెష. 40:31). మన ఆత్మీయ జీవితంలో  బలహీనంగా ఉన్నప్పటికి మంచి ఫలితాన్ని ఇస్తుంది.

విలియం కేరీ ఈ విధంగా అన్నాడు; ఎంతటి నిశ్చితమైన ముసుగులోనైనా నేను నెమ్మదిగా నడువగలను. దీని కొరకు నేనే ఏమైన వాగ్దానము చేయగలను. ఎన్ని సంవత్సరాలైనా తాను ఎన్నో గొప్ప పనులను దేవుని కొరకు సాదించినాడు.

**ముగింపు :**

నెహెమ్యా ఏనాడు నాయకుడుగా ఉండుటకు కోరుకొనలేదు. కాని వింతైన వ్యతిరేకతలు. సహనము ద్వారా. ప్రార్ధన. ప్రణాళిక. కార్యము. మరియు పట్టుదలతో తాను 52రోజులలో యెరుషలేము ప్రాకారములు పూర్తిచేసినారు. అది అతని వారసత్వము అయినది. నీవు ఏ వారసత్వమును వదిలివెళతావు?